teluguislam.net

كتاب إتباع السنة

٢

تفهيم السنة

## ఖుర్ఆన్ హదీసుల వెలుగులో

# ప్రవక్త (సఅసం) విధానం




రచన
ముహమ్మద్ ఇక్బాల్ కీలానీ

**Ethabaye Sunnath ke Masail** كتابُ إتِّباعِ السُّنَّة

Pravaktha Vidhanam (Telugu)

| | | |
|---|---|---|
| Writer | : | Muhammad Iqbal Kailani |
| Translator | : | Mohd. Azizur Rahaman |
| Edited by | : | Hafiz MD. Abdul Rawoof Umari |

*All Rights Reserved with Publishers*

| | | |
|---|---|---|
| First Edition | : | October 2002 |
| Second Edition | : | October 2012 |
| Copies | : | 3000 |
| **Price** | : | **Rs. 60/-** |

**Published by**

**HADITH PUBLICATIONS**

**S. Abdul Wahid**

H.No. 8-4-549/314, Netaji Nagar,

Erragadda, Hyderabad-18 (A.P.) India. Phone: 23700081

***Copies can be had from*** పుస్తకాలు లభించు చిరునామా:

**AZIZUR RAHMAN YUNUS**
S/o. **H.Md. Abdur Rawoof Umari**
# 80-11/129E-5-1,
Abbas Nagar, Karnool-2
Cell: 9849492445 Cell: 8121217938

**NIZAM MOHIUDDIN**
# 51-987A, Plat No.17,
SBI Colony, Near Water Tank
Kurool .-518 003. Tel : 251525

**DECCAN TRADERS**
Moghalpura, Near Water Tank
Hyderabad.
Tel: 040-66490230

**HAFIZ FAROOQ MADANI**
Islamic Guidence Centre,
Haill, KSA.
Cell: 00966502985504

**FAROOQ KHAN**
H.No. 11-1-25, B.R.P. Road,
Islampet, Vijayawada -520001
Phone: 9849378668

**MD. ABDUL KALAM**
H.No. 16-415/29, Gangula Thota,
Machilipatnam
Krishna Dist.-521002
Cell : 9848067611, 9640230442

**SYED NOOR**
Al-Ahasaa- Al Afoo,
Kingdom of Saudi Arebia
Cell: 00966507947212

**MOHD. ALI & SON'S**
Moter Parts, RS Road, Nandyal
Kurnool Dist.
Cell: 9949787587

teluguislam.net



# విషయ సూచిక


| క్రమసంఖ్య | అధ్యాయం | పుట |
|---|---|---|
| 1. | తొలి పలుకులు | 08 |
| 2. | బిద్ అత్ (కొత్త పోకడలు) | 21 |
| 3. | హదీసు వివరాల సంక్షిప్త బోధన | 43 |
| 4. | సంకల్పం | 47 |
| 5. | సున్నత్ నిర్వచనం | 48 |
| 6. | సున్నత్ - ఖుర్ఆన్ వెలుగులో | 51 |
| 7. | సున్నత్ మహత్తు | 57 |
| 8. | సున్నత్ ప్రాముఖ్యం | 61 |
| 9. | సున్నత్ యెడల భక్తి ప్రపత్తులు | 70 |
| 10. | సున్నత్ వుండగా సొంత అభిప్రాయమా? | 73 |
| 11. | ఖుర్ఆన్ అవగాహనకై సున్నత్ ఆవశ్యకత | 77 |
| 12. | సున్నత్‌ను పాటించటం అవశ్యం | 85 |
| 13. | ప్రవక్త సహచరుల దృష్టిలో సున్నత్ | 95 |
| 14. | ఇమాముల దృష్టిలో సున్నత్ | 103 |
| 15. | బిద్అత్ నిర్వచనం | 108 |
| 16. | బిద్అత్ ఖండించదగినది | 109 |
| 17. | బలహీనమైన, కాల్పనికమైన హదీసులు | 117 |

# హదీస్ పబ్లికేషన్స్

## పరిచయం

దైవ ప్రవక్త (స)వారి ప్రవచనాలను తిరస్కరించటానికి ఉద్యమించిన విరోధుల దుష్ట యత్నాలు క్రొత్తవేమీ కావు. కానీ ప్రస్తుత కాలంలో ధర్మం గురించి విసుగు చెందిన, పాశ్చాతుల ఆలోచనా సరళికి చెందిన, అన్ని విధాల కట్టుబాట్లను విడనాడదలచుకున్న అనేక మంది భ్రష్టులు కట్టుదిట్టంగా నూతన విధానాలతో ఆ దుష్కార్యాన్ని నెరవేరుస్తు న్నారు. ప్రవక్తగారి ప్రవచనాల గురించి అజ్ఞానం వల్ల, ఆ దుర్మార్గుల వలలో అతి తేలిగ్గా చిక్కుకుంటున్నారు. సన్మార్గ అనుసరణ కొరకు దివ్య ఖుర్‌ఆన్ బోధనలు మాత్రమే సరిపోతాయని, దైవప్రవక్తగారి ప్రవచనాల అవసరం లేదని భావించటం భ్రష్టత మరియు మూర్ఖత్వం అవుతుంది. స్వయంగా దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన ప్రవచనాల ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి నొక్కి చెప్పారు. తన అంతిమ హజ్‌యాత్ర సందర్భాన ప్రసంగిస్తూ దైవప్రవక్త ఈ విధంగా వక్కాణించారు.

నేను మీ మార్గదర్శకం కొరకు మీ యందు రెండు ఆధారాలు విడిచి వెళ్ళు చున్నాను. మీరు ఆ రెండింటినీ దృఢంగా పట్టుకుని ఉన్నంతకాలం మార్గభ్రష్టులు కాజాలరు. ఆ రెండు ఇవి. **1.** అల్లాహ్ యొక్క గ్రంధమైన దివ్య ఖుర్‌ఆన్, **2.** ఆయన ప్రవక్త యొక్క (సున్నత్) సదాచార విధానం, ప్రవచనాలు (హదీస్).

కనుక స్పష్టమయ్యేదేమిటంటే సన్మార్గ దర్శనం మరియు సత్య ధర్మానుసరణ కావాలంటే దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసులు (ప్రవక్తగారి ప్రవచనాలు), ఈ రెండూ తప్పనిసరిగా కావాలి. ఇస్లాం ధర్మ ఆధారాల ద్వారా తెలిసేదేమిటంటే ఇస్లాం ధర్మశాస్త్ర నిర్మాణంలో దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసులు, ప్రవచనాలు ఒకే స్థాయికి చెందిన రెండు దృఢమైన ఆధారాలు. అందుకని పవిత్ర హదీసులను, ప్రవచనాలను సందేహాస్పదాలుగా వర్ణించి తిరస్కరిస్తే పూర్తి ఇస్లాం ధర్మాన్నే తిరస్కరించినట్లవుతుంది.

అందుకే దివ్య ఖుర్‌ఆన్ వలె పవిత్ర హదీసుల, ప్రవచనాల ప్రాముఖ్యతను స్పష్టపర్చటం, వాటిని బోధించటం తప్పనిసరి. ఈ విధంగా ఈ ముఖ్య బాధ్యతను నెరవేర్చటానికి క్రీ.శ. 1987లో ఈ సంస్థ యొక్క ఒక శాఖ హైదరాబాదు-ఇండియాలో స్థాపించబడింది. ఈ సంస్థ లక్ష్యాలు ఈ క్రింద అతి క్లుప్తంగా ఇవ్వబడుచున్నవి.

1. ఇస్లాం ధర్మంలో, ధర్మశాస్త్ర నిర్మాణంలో దైవప్రవక్తగారి హదీసుల, ప్రవచనాల యదార్థ స్థానాన్ని మరియు వాటి ప్రాముఖ్యతను స్పష్టపరచటం.
2. దైవప్రవక్తగారి ప్రవచనాలకు విరుద్ధంగా చేయబడిన దుష్టాచారాలను, కల్పించ బడిన అపోహలను ఖండించి దుర్మార్గుల చేత సృష్టించబడిన అనుమానాలను, సందేహాలను నిర్మూలించటం.
3. దివ్య ఖుర్‌ఆన్ మరియు పవిత్ర హదీసుల వెలుగులో ఇస్లాం ధర్మ బోధనలను సులభ రీతిలో సామాన్య ప్రజల వద్దకు చేరవేయటం.

teluguislam.net



ఈ ఉత్తమలక్ష్యాల సాధనయే మా ధ్యేయం. ఇందు గురించి మేము చేయదలచు కున్న దేమిటంటే, పవిత్ర హదీసుల ప్రసిద్ధ గ్రంథాల ముఖ్య అధ్యాయాల ఆధారంగా సులభ భాషలో, సామాన్యరీతిలో ప్రవచనాలతో పాటు వాటి అనువాదం ఉండునట్లుగా, క్లుప్తంగా మరియు అందమైన రూపంలో పుస్తకాలు తయారుచేసి ప్రచురించాలి. ఈ విధంగా మేము తయారు చేసిన పుస్తకాల్లో సత్య స్వచ్ఛ ప్రవచనాలతో పాటు, అంతకంటే కొద్దిగా తక్కువ స్థానానికి చెందిన, ఆమోదిత, స్వీకార యోగ్యమైన ప్రవచనాలు కూడా పేర్కొనబడినవి. "ఇత్తెబాయె సున్నహ్ (ప్రవక్త-సలసం-విధానం)" అనే ఈపుస్తకంలో సంగ్రహించిన ప్రతి హదీసులో దాని ప్రామాణికతతో బాటు హదీసు నెంబరు కూడ ఇవ్వటం జరిగింది. హదీసు తరువాత ఇవ్వబడిన ఈ నెంబరు అల్లామా నాసిరుద్దీన్ అల్‌బానీ (రహ్మ.అలై)గారి పరిశోధనానుసారం హదీసు గ్రంథాల ప్రామాణికత / బలహీనత అనే విభజన జరగక పూర్వం ఇవ్వబడినది. మన దేశంలో ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న హదీసు గ్రంథాలు సాధారణంగా పై కోవకు చెందినవే.

అందుకే మేము పాదసూచిక (ఫుట్‌నోట్)లలో ఇవ్వబడిన రెఫరెన్సులకు సంబంధించి అల్లామా నాసిరుద్దీన్ అల్‌బానీ (రహ్మ)గారు హదీసుల పరిశోధన జరిపి, సహీహ్ (ప్రామాణికమైన), జయీఫ్ (బలహీనమైన) హదీసు గ్రంథాలను విభజన చేసిన తరువాత ఇచ్చిననెంబర్లను తీసుకున్నాము. ఇలాంటి విలక్షణం మనదేశంలో ఉన్న హదీసు పుస్తకాలలో ఇంకా సర్వసామాన్యం కాలేదు. అంటే పైన మూలంలో ఒక నెంబరు ఉంటే క్రింద పాదసూచికలో వేరొక నెంబరు ఉంటుంది. పాదసూచికలో ఉన్న నెంబరు అల్‌బానీ గారిది. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరని కోరుతున్నాము.

అల్లాహ్ దయవల్ల మా ధార్మిక సంస్థ అతి స్వల్పకాలంలో ఊహించిన విధంగా ప్రోత్సాహకరమైన ప్రగతి సాధించింది. ఈ సంస్థ ఇస్లాం ధర్మానికి సంబంధించిన వివిధ అంశాలపై 29 పుస్తకాలను ప్రచురించింది. దానికి తోడుగా ఈ ధార్మిక సంస్థ ఉర్దూ భాషలోనే కాక ఆంగ్లం మరియు తెలుగు, హిందీ భాషలలో కూడా వివిధ అంశాలపై ధార్మిక పుస్తకాలను ప్రచురించి, ఇస్లాం ధర్మసేవలో నిమగ్నమై ఉంది.

వివిధ అంశాలైన ప్రళయ సంకేతాలు, ఇస్లాంలోస్నేహం-విరోధం, వారసత్వ హక్కుల ఆదేశాలు, వర్తక వివరాల ఆదేశాలు, దివ్యఖుర్‌ఆన్ ప్రాశస్త్యం, కారుణ్యప్రవక్త విశిష్ఠత, ఇస్లాంలో మస్జిదుల వ్యవస్థ, సద్వర్తనల ఆదేశాలు మొదలగు నవి కూడా అల్లాహ్ దయ తలిస్తే - ప్రచురింపబడతాయి. అల్లాహ్ అనుగ్రహం వల్ల, దైవ ప్రవక్తగారి ప్రవచనాల ప్రచారం చేయటం, వాటిని కాపాడటం, విరోధుల దాడి నుండి వాటిని రక్షించటం మొదలగు లక్ష్యాలతో మేము చేయు కృషి ఇస్లాం సేవలో ఒక ప్రముఖ భాగం మరియు ప్రయోజనకారి కాగలదని ఆశిస్తున్నాం. మా ప్రయత్నాలు అల్లహ్ అనుగ్రహంపైనే ఆధారపడి ఉన్నాయి. మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము. మా మనసు ఆయన పట్లనే లగ్నమై ఉన్నది.

అల్లాహ్ మనందరిని ఖుర్‌ఆన్, హదీసులపైన అమలు పరిచేవిధంగా సద్బుద్ధిని కలిగించాలని ఆశిస్తున్నాము. ఆమీన్. - అజీజుర్రహ్మాన్ యూనుస్, హదీస్ పబ్లికేషన్స్

# ఓ విశ్వాసులారా!

## అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (సలసం)ను విశ్వసించిన వారలారా! నా విన్నపాన్ని కాస్త శ్రద్ధగా ఆలకించండి!!

ఆ మహాప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) -

★ ఎవరిపైనయితే దేవుడు తన కరుణానుగ్రహాలను కురిపించాడో .

★ ఎవరికొరకైతే దైవదూతలు కారుణ్య వేడుకోలు చేస్తారో .

★ ఎవరి వయస్సు గురించి దేవుడు తన పవిత్ర గ్రంథంలో ప్రమాణం చేశాడో .

★ ఎవరి జీవితాన్నయితే దేవుడు అత్యుత్తమ ఆదర్శంగా ఖరారు చేశాడో

★ ఎవరినయితే విశ్వసించే వాగ్దానం 'ఆత్మావస్థ'లో దైవప్రవక్తలందరిచే తీసుకోబడిందో.

★ ఎవరికయితే అల్లాహ్ మేరాజ్ (గగన యాత్ర) భాగ్యాన్ని అనుగ్రహించాడో.

★ ఎవరి తదనంతరమైతే మరో ప్రవక్త ప్రళయ దినం వరకూరాడో.

★ ఆయన (సలసం) ప్రసన్నుడైతే దేవుడు కూడా ప్రసన్నుడవుతాడు.

★ ఆయన (సలసం) అప్రసన్నత దేవుని అప్రసన్నతకు మూలం.

★ ఆయన (సలసం) విధేయతే దేవుని విధేయత.

★ ఆయన (సలసం) అవిధేయతే దేవుని అవిధేయత.

★ ఆయన (సలసం) నిర్ణయాల్లో ఏ ఒక్క దానిపై విముఖత చూపినా అది సమస్త సత్కార్యాలను నాశనం చేసి వేస్తుంది.

★ ఆయనను (సలసం) మించిపోయేందుకు ఎవరికీ అనుమతి లేదు.

★ ఆయన (సలసం) సమక్షంలో హెచ్చు స్వరంతో మాట్లాడటం కూడా తమ ఇహపరాలను నాశనం చేసుకోవటమే.

★ ఆయన (సలసం) విధేయతలో స్వర్గముంది, అవిధేయతలో నరకముంది.

teluguislam.net


**మనమంతా :-**

ఆ మహనీయ ముహమ్మద్ (సఅసం) అనుయాయులం. మనమంతా ఆ మహనీయుడు (స) నేర్పిన సద్వచనాన్నే (కలిమానే) పఠించాము. మన సంబంధం ఆ అగ్రజుని (స) తోనే ఉంది. మరలాంటప్పుడు మనం వేర్వేరు కుంపట్లు పెట్టుకోవటం, వేర్వేరు తెగలుగా విడిపోవటం, వేర్వేరు ధార్మిక సముదాయాలుగా చీలిపోవటం, ఆయా పేర్లు చెప్పుకుని గర్వపడటం, ఇదంతా ఏమిటి?

దైవం మరియు దైవప్రవక్త (స) పై విశ్వాసముందని చెప్పుకునే సోదరులారా! దైవప్రవక్త (స) సంప్రదాయం "ఇది" అని స్పష్టంగా తెలిసిపోయిన మీదట కూడా మనం మనసు మెచ్చే పంథాల (మస్లక్‌ల)ను, పద్ధతులను పట్టుకు వ్రేలాడటం న్యాయమా?

దైవాన్ని, దైవప్రవక్త (స) ను విశ్వసించే ప్రజలారా! కాస్త నా మాటను వినండి:

" నా విధానం పట్ల వైముఖ్య ధోరణిని ప్రదర్శించిన వానితో నాకెట్టి సంబంధం లేదు" (బుఖారీ, ముస్లిం) అని దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చినట్లు ఆయన ప్రత్యక్ష సహచరుడు హజ్రత్ అనస్(రజి) తెలియజేశారు.

ఓ విశ్వసించిన వారలారా! మనం మహాప్రవక్త (సఅసం) వారి ఉపదేశాన్ని విన్నాము కదా! మరి దీనికి మనం ఇచ్చే సమాధానం ఏమిటి? కాస్త ఆలోచించండి!

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

*అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో*

# తొలి పలుకులు

**الحمد لله رب العالمين و الصلاة والسلام على عبده ورسوله محمد سيدالمرسلين وعلى آله و صحبه ومن اهتدي بهديه الى يوم الدين اما بعد!**

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ వస్సలాతు
వస్సలాము అలా సయ్యదిల్ ముర్సలీన్
వల్ ఆఖిబతు లిల్‌ముత్తఖీన్, అమ్మాబాద్...........

ఇస్లాం ధర్మంలో దైవానికి విధేయత చూపటం ఏ విధంగా విధ్యుక్త ధర్మమో అదే విధంగా దైవప్రవక్త (సఅసం)కు విధేయత చూపటం కూడా విధ్యుక్త ధర్మమే. అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు. مَنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ(سورة النساء:80)

" ఎవరయితే దైవప్రవక్త (సఅసం)కు విధేయత కనబరచాడో అతడు దైవానికి విధేయత కనబరిచాడు." (అన్ నిసా: 80)

సూరయే ముహమ్మద్‌లో ఇలా ఆదేశించబడింది:

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَلَا تُبْطِلُوا أَعْمَالَكُمْ(محمد:33)

" ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (సఅసం)కు విధేయత చూపండి. (విధేయతా వైఖరి నుండి విముఖులై) మీ కర్మలను వృధా చేసుకోకండి." (ఆయత్ నెం - 33)

ఈ విధేయత అవశ్యం కావడానికి గల కారణాన్ని కూడా పరమ ప్రభువు స్వయంగా విశదీకరించాడు. وَمَا يَنْطِقُ عَنِ الْهَوَى إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَى(سورة النجم :3)

"ముహమ్మద్ (సఅసం) ఏం చెప్పినా తన మనోవాంఛలను అనుసరించి చెప్పటం లేదు. పైగా తనపై అవతరింపజేయబడే 'వహీ'ప్రకారమే చెబుతాడు." (అన్ నజమ్ - 3)

ఉదాహరణకు మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పూజా చేయడంలో అల్లాహ్ తనకు జిబ్రయీల్ (అలైహిస్సలాం) ద్వారా నేర్పిన పద్ధతినే తన అనుచర వర్గానికి నేర్పారు. అల్లాహ్ తన సందేశహరుడైన జిబ్రయీల్ ద్వారా తనకు తెలియజేసిన నమాజు వేళలనే ప్రవక్త (స) వారు తన అనుయాయులకు నమాజు వేళలుగా

నిర్ధారించారు. మహాప్రవక్త (సఅసం) వారి పవిత్ర జీవితం ద్వారా ఇలాంటి ఉదాహరణలు అనేకం మనకు లభిస్తాయి. అనేక విషయాలలో దైవం నుండి వహీ (సందేశం) అందే దాకా ఆయన తన సహచరుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవారు కారు. హజ్రత్ ఔస్ బిన్ సామిత్ (ర.అ) తన సతీమణి అగు హజ్రత్ ఖౌల (ర.అన్హా) ను తనకై హరామ్ (నిషిద్ధం) గా ప్రకటించినపుడు (జిహార్ చేసినపుడు), హజ్రత్ ఖౌల (ర.అన్హా) ఆందోళనా భరితమయిన మనసుతో మహాప్రవక్త (సఅసం) సన్నిధికి వచ్చి సమస్యకు పరిష్కారం అడిగారు. కాని మహాప్రవక్త (స) తక్షణం సమాధానం ఇవ్వలేదు. దైవ సందేశం వచ్చిన మీదటే ఆమె సందేహానికి సమాధానం చెప్పారు. ఆత్మను గురించి ఆయన్ని (సఅసం) ప్రశ్నించగా, హజ్రత్ జిబ్రయీల్ ద్వారా జవాబు అందిన మీదటే ఆయన బదులు ఇచ్చారు. ఒకసారి అన్సార్ వర్గానికి చెందిన ఒక వ్యక్తి వచ్చి ఇలా ప్రశ్నించాడు - " ఓ దైవ ప్రవక్తా (సఅసం)! ఏ వ్యక్తయినా తన భార్యను పరాయి మగాడితో కలిసి ఉండగా చూస్తే ఏం చేయాలి? (సాక్ష్యాలు లేకుండా) నోటి మాటగా ఆరోపిస్తే, మీరు నన్నే మందలిస్తారు. ఒకవేళ (ఆగ్రహంతో) హతమారిస్తే పరిహారంగా నాకు మరణదండన విధిస్తారు. పోనీ ఊరుకోవాలా అనుకుంటే ఆత్మాభిమానం పీడిస్తూ ఉంటుంది. (ఇక నేనేం చేసేదీ?)" అప్పుడు దైవప్రవక్త (సఅసం) తన ప్రభువు వైపుకు మరలి, "ఓ దేవా! ఈ సమస్యకు పరిష్కారం చూపు" అని ప్రార్థించారు. ఫలితంగా సూరయె నూర్‌లోని ఆయతులు. (6-9) అవతరించాయి. అప్పుడు ఆయన (సఅసం) పృచ్ఛకునికి సమాధానం ఇచ్చారు.

దైవప్రవక్త (సఅసం) కు విధేయత అనే విషయాన్ని చర్చించేటప్పుడు ఒక విషయం మనసులో దృఢంగా నాటుకొని ఉండాలి. అదేమంటే; ప్రవక్త (స) కు విధేయత అనేది. కేవలం ఆయన (స) బ్రతికున్నంత కాలానికే పరిమితం కాదు, ఆయన పరమపదించిన మీదట కూడా -ప్రళయకాలం వరకు కూడా - ముస్లింలు ప్రవక్తకు విధేయులై ఉండటం తప్పనిసరి. సూరయె సబాలో అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు.

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا كَافَّةً لِلنَّاسِ بَشِيرًا وَنَذِيرًا(سورة سبا :28)

"(ఓ ముహమ్మద్ - సఅసం!) మేము మిమ్మల్ని సమస్త మానవజాతి కొరకు శుభవార్తాహరునిగా, హెచ్చరించే వానిగా చేసి పంపాము." (ఆయత్ నెం. 28)

అల్ అన్ ఆమ్ సూరాలో ఇలా అనబడింది-

أُوحِيَ إِلَيَّ هَذَا الْقُرْآنُ لِأُنْذِرَكُمْ بِهِ وَمَنْ بَلَغَ(سورة انعام:19)

" (ఓ ప్రవక్తా ! వారితో ఇలా అను ) ఈ ఖుర్‌ఆన్ ద్వారా మిమ్మల్నీ, ఇంకా ఇది ఎవరెవరి వద్దకు చేరుతుందో వారందరినీ నేను హెచ్చరించడానికి ఇది నా వద్దకు వహీ ద్వారా పంపబడింది." (ఆయత్ నెం:19)

సహీహ్ బుఖారీలోని ఈ హదీసు చాలా ముఖ్యమైనది -

'తిరస్కరించిన ఆ వ్యక్తి తప్ప నా అనుచరవర్గంలోని వారంతా స్వర్గంలో ప్రవేశిస్తారు' అని దైవప్రవక్త (సఅసం) ప్రవచించారు. 'తిరస్కరించిన వాడెవడు?' అని ప్రత్యక్ష సహచరులు ప్రశ్నించగా, ఆయన (సఅసం) ఇలా సమాధానమిచ్చారు:- " నాకు విధేయత చూపిన వాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. మరి నాకు విధేయత చూపనివాడు తిరస్కారి అయ్యాడు" (బుఖారీ). ఆయన (స) విధేయత పట్ల విముఖులైన వారు ఎట్టి పరిస్థితిలోనూ విశ్వాసులు కాలేరని అల్లాహ్ తన స్వయంపై ఒట్టేసుకుని మరీ చెబుతున్నాడు.

فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّى يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا
فِي أَنْفُسِهِمْ حَرَجًا مِمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا (سورة النساء65)

"మరైతే ( ఓ ముహమ్మద్!) నీ ప్రభువు సాక్షిగా! వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంతవరకు, ఇంకా - నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి తమ మనస్సులలో కూడా ఏమాత్రం సంకోచం లేకుండా దానిని యధాతథంగా శిరసావహించనంత వరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు"

(అన్ నిసా - 65)

తేలిందేమంటే విశ్వాసం మరియు విధేయత - ఇవి రెండూ అవినాభావ సంబంధం కలవి. అవశ్యమైనవి. విధేయత ఉంటే విశ్వాసమూ ఉంటుంది. విధేయత లేనిదే విశ్వాసమూ లేదు. దైవప్రవక్త (సఅసం) విధేయతకు సంబంధించిన ఖుర్ఆన్ వాక్యాలను, హదీసులను అధ్యయనం చేసిన మీదట ఇస్లాం ధర్మంలో 'సున్నత్ అనుసరణ' ఏదో పాక్షిక అంశం కాదని, పైగా అదొక మౌలిక అంశం అన్న నిర్ణయానికి రావటం ఏమాత్రం కష్టం కాదు.

**విశ్వాసాలను, ఆచరణలను రక్షించే సాధనాలు ఖుర్ఆన్, హదీసులు**

దైవగ్రంథాన్ని, దైవప్రవక్త (స) సంప్రదాయాన్ని ఉపేక్షించిన కారణంగానే విశ్వాసాలలో, ఆచరణలలో చెడుగు జనిస్తుంది. వహదతుల్ వజూద్, వహదతుష్షహూద్, హులూల్, తసవ్వురే షేఖ్, ఇతాఅతెషేఖ్ మఖామె, విలాయత్, బాతినీ - జాహిరీ ఇల్మ్, మరణానంతరం మహనీయుల కార్యాచరణ, వసీలా, ఇల్మెగైబ్, ఆత్మల సాక్షాత్కరణ వంటి మిథ్యా విశ్వాసాలు ఎక్కడ పొడసూపాయి? రస్మెఫాతిహా, ఖుల్, చాలీస్వా, ఖుర్ఆన్ ఖానీ, ఉరుస్, మహఫిలే మీలాద్, సమాహ్ వంటి ఇస్లామేతర ఆచార దురాచారాలు ఎక్కడ పుట్టి పెరిగాయి? అని ప్రశ్నించుకుంటే లభించే జవాబు ఒక్కటే - దైవగ్రంథం మరియు దైవ ప్రవక్త సున్నత్‌కు ప్రాముఖ్యం ఇవ్వని సముదాయాలలో మాత్రమే ఈ లేనిపోని నమ్మకాలు, కొంగ్రొత్త పోకడలు తలెత్తాయి. వీటికి ఆమడ దూరాన సురక్షితంగా

teluguislam.net



ఉండాలంటే దైవగ్రంథాన్ని, దైవప్రవక్త విధానాన్ని దృఢంగా పట్టుకుని, తదనుగుణంగా చిత్తశుద్ధితో నడచుకోవటమే శరణ్యం! హిజ్రీశకం 218లో మామూనుర్రషీద్ పరిపాలనా కాలంలో కొన్ని మిథ్యా విశ్వాసాలు పొడసూపాయి. "ఖుర్ఆన్ మఖ్లూఖ్ (ఖుర్ఆన్ సృష్టితము) అనే దానిని మామూన్ రషీద్ తన రాజ్య పరిధిలోని పండితులందరిచేత ఒప్పించజూశాడు. అయితే ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ ఈ కథాకథిత విశ్వాసం ముందు కదలని కొండలా నిలబడిపోయారు. కారాగారంలో నిర్బంధించి నానా విధాలా ఆయన్ని వేధించారు. కొరడా ఝుళిపించారు. ఖుర్ఆన్ సృష్టితమా? సృష్టితం కాదా? అని మాటి మాటికి ఆయన్ని ప్రశ్నించసాగారు. కాని సహనమూర్తి ఆయన ఇమామ్ అహ్మద్ బిన హంబల్ (రహ్మ.లై) నోట మాటి మాటికీ వెలువడిన సమాధానం ఇదే:

أعطوني شيئا من كتاب الله وسنة رسوله حتى أقول به

"మీరు దైవగ్రంథం ద్వారాగానీ, దైవ ప్రవక్త (సఅసం) సున్నత్ ద్వారా గానీ ఈ మేరకు నిదర్శనం తీసుకురండి. అప్పుడు నేను ఒప్పుకుంటాను."

పరమార్థం లేక పారదర్శకతతో కూడిన ఏ సలహా కూడా ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ గారిని దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞకు విరుద్ధంగా రాజీపడేలా చేయలేదు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించి ఉన్నారు.

فإني قد تركت فيكم ما إن اعتصمتم به لن تضلوا أبدا كتاب الله وسنة نبيه

"నేను మీ మధ్య ఒక వస్తువును వదలి వెళుతున్నాను. మీరు దానిని గట్టిగా పట్టుకుని ఉన్నంత కాలం మార్గ విహీనతకు లోను కారు. అదే దైవగ్రంథం మరియు ఆయన ప్రవక్త యొక్క విధానం."

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై)గారి ఈ దృఢచిత్తం మూలంగా యావత్తు ముస్లిం సమాజం శాశ్వత ప్రాతిపదికపై ఈ ఉపద్రవం నుండి సురక్షితంగా బయటపడ గలిగింది. కాని నేడో?! నేడు ఇలాంటి మిథ్యా విశ్వాసాలు, కొంగ్రొత్త విధానాలు నవీన పోకడలు దావానలంలా ముస్లిం సమాజంలో వ్యాపిస్తున్నాయి. వీటి బారినుండి భద్రంగా ఉండే మార్గం ఒక్కటే - ఖుర్ఆన్ హదీసులను ఖచ్చితంగా అనుసరించడం! ప్రజా జీవితాల్లో ఖుర్ఆన్ హదీసుల బోధనలను ప్రవేశపెట్టడం!!

## ముస్లిం సమాజం ఐక్యతకు మూలాధారం ఖుర్ఆన్ హదీసులే.

ముస్లిం సమాజంలో ఐకమత్యం అవసరాన్ని, ప్రాముఖ్యాన్ని గురించి వేరుగా చెప్పనవసరం లేదు. మనలో గల అంతః కలహాలు, వర్గీకరణలు ప్రాపంచికంగానూ, ధార్మికంగానూ మనల్ని ఇప్పటికే పూరించలేని నష్టాన్ని కలిగించాయి. ఈ విషయాన్ని

చాలా కాలంగా మనం మన చర్మచక్షువుల్లతో వీక్షిస్తూనే ఉన్నాము. దైవగ్రంథం మరియు దైవప్రవక్త (సఅసం) విధానాన్ని హెచ్చుతగ్గులు లేకుండా పాటించడంలో స్వయంగా మన కాల్పనిక వర్గీకరణలే ప్రధాన అడ్డంకిగా నిలుస్తున్నాయి. ఏదేని విషయంలో దైవగ్రంథం-దైవప్రవక్త విధానానికనుగుణంగా మనం ముందడుగు వేస్తున్నంతలోనే ఫలానా ఫికహ్ ప్రకారమే ముందుకు సాగాలన్న ఒత్తిడి ఒక వర్గం తరపున తేబడుతుంది. మరొక ఇమామ్‌ను అనుసరించేవారు. దాని ప్రకారమే ముందుకు సాగాలని పత్రికా ప్రకటనలు చేస్తారు. తత్కారణంగా ముందుకు సాగే బదులు మనం వెనక్కి తగ్గాల్సివస్తోంది. ఇస్లామీయ సిద్ధాంతాలను, నియమ నిబంధనలను ముస్లిం సమాజంలో ప్రవేశపెట్టే ముందు, ఇస్లాం ధ్వజవాహకులమని చెప్పుకునే వ్యక్తులు, సంస్థలు 'దైవగ్రంథం - దైవప్రవక్త విధానం' ఆధారంగా ఒక అవగాహనకు రావటం అవసరం. ఇది లేకుండా ఎన్ని ప్రయత్నాలు జరిగినా అది వృధా ప్రయాసగానే మిగిలిపోయే ప్రమాదముంది. పరమ ప్రభువు అయిన అల్లాహ్ దివ్య ఖుర్‌ఆన్‌లో అనైక్యతను, వర్గీకరణలను గురించి వారించటంతో పాటు స్వచ్ఛమైన ధర్మాన్ని - అంటే దైవగ్రంథం, దైవప్రవక్త విధానం ఆధారంగా ఐక్యం కండని కూడా ఆదేశించాడు. ఆలె ఇమ్రాన్ సూరాలో అల్లాహ్ ఈ విధంగా ఆదేశిస్తున్నాడు.

وَاعْتَصِمُوا بِحَبْلِ اللَّهِ جَمِيعًا وَلَا تَفَرَّقُوا (سورة آل عمران:103)

"అందరూ కలిసి దేవుని త్రాడును గట్టిగా పట్టుకోండి. విభేదాలలో పడకండి." (ఆలిఇమ్రాన్:103)

ఈ వచనంలో ముస్లింలకు విభేదాలకు, చీలికలకు దూరంగా ఉండమని తాకీదు చేయటం జరిగింది. దాంతోపాటు దైవ త్రాటిపై (అంటే దివ్యఖుర్‌ఆన్ ఆధారంగా) సంఘటితమై ముందుకు సాగాలని కూడా ఉపదేశించబడింది. దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ పదే పదే దైవప్రవక్త విధేయతను గురించి నొక్కి వక్కాణించాడు. దేవుని త్రాడును గట్టిగా పట్టుకోండన్న ఆదేశంలో కూడా "కితాబ్, సున్నత్" అనే రెండు విషయాలు వచ్చేస్తాయి. కనుక ఖుర్‌ఆన్ వెలుగులో కోరబడిన సమైక్యతకు, సంఘటితత్వానికి అసలు సిసలు ప్రాతిపదికలు ఖుర్‌ఆన్ హదీసులేనన్నది సుస్పష్టం. ఇవి గాక ఇతరత్రా ప్రాతిపదికలపై ముస్లిం సమాజం సమైక్యత వాంఛనీయమూ కాదు, సంభవమూ కాదు.

లేత కొమ్మలపైన, కోమలమైన రెమ్మలపైన నిర్మితమైన గూడు అట్టేకాలం నిలవదు.

వర్గీకరణ మన జీవితపు ముఖ్య వ్యాపకం కాదనుకుంటే, సమైక్యత మరియు ఏకాభిప్రాయ సాధనే మనకు ప్రియతమ మైనట్లయితే మనం ఎట్టి పరిస్థితిలోనయినా దైవ గ్రంథం మరియు దైవ ప్రవక్త విధానం వైపుకు మరలక తప్పదు.

teluguislam.net


## తఖ్లీద్‌ను అవుననటం లేక కాదనటం గురించి..........

తఖ్లీద్ మరియు అదమ్ తఖ్లీద్‌కు సంబంధించిన విషయం చాలా పాతది. ఇరువైపుల వారు తమ తమ వాదనకు అనుకూలంగా ఎన్నో ఆధారాలను, నిదర్శనాలను సమర్పిస్తూ ఉంటారు. మా వరకు మేము వీటిని ముఖ్యాంశంగా తీసుకోము. తఖ్లీద్ లేక అదమ్ తఖ్లీద్‌లకు అనుకూలంగా ఆధారాలను సేకరించి ఒకరి ఆలోచనకు బలం చేకూర్చటమో, మరొకరి ఆలోచనను బలహీనపరచటమో మా ఉద్దేశ్యం కానే కాదు. దీని అవసరం కూడా లేదు. నేడు పాఠశాలల్లో, కాలేజీలలో చదువుకునే మన నవతరానికి తెలిసిందేమిటో కాస్త ఆలోచించండి. ముస్లింల దేవుడు ఒక్కడేననీ, ప్రవక్త ఒక్కరేననీ, గ్రంథం ఒక్కటేననీ, ఖిబ్లా ఒక్కటేననీ, ధర్మం కూడా ఒక్కటేననీ వాళ్ళు చదువుకుని వస్తారు. కాని క్రియాత్మక జీవితంలో ముస్లింలు ఎన్నో ముఠాలుగా, వర్గాలుగా చీలిపోయి ఉండటం చూసి, ధర్మావలంబన విషయంలో వాళ్ళు సందిగ్ధానికి లోనవుతారు. ఏ విధంగానయితే మనకు దేవుడు, దైవప్రవక్త, దైవధర్మం, ఖిబ్లా ఒక్కటిగా ఉన్నాయో అదే విధంగా జీవన విధానం కూడా ఒక్కటేనని మనం మన నవతరానికి నిరూపించవలసిన ఆవశ్యకత ఉంది.

ఆ విధానం లేక ఆ మార్గం ఏది? దీనికి సమాధానం చాలా సులువు. ఇస్లాం ధర్మం రెండు మౌలిక అంశాలపై నిలబడి ఉంది. ఒకటి: దైవగ్రంథం, రెండవది: దైవప్రవక్త (సఅసం) గారి సున్నత్, మహాప్రవక్త (స) పరమపదించక మునుపు ఇస్లాం ధర్మం సౌజన్యంతో మనకు ఏదైతే ప్రాప్తించిందో దాన్ని విశ్వసించటం, దాని ప్రకారం అమలు చేయటం యావత్తు ముస్లిం సమాజానికి విధిగావించబడింది. దీంతో లేశమయినా విభేదించేందుకు ఆస్కారం లేదు. కాగా; మహాప్రవక్త (స) వారు పరమ పదించిన తరువాత ఇస్లాం ధర్మం పేరుతో జరిగిన హెచ్చు తగ్గులున్నాయే, వాటిని విశ్వసించవలసిన అవసరం గానీ, ఆచరించ వలసిన పనిగానీ లేదు. ఆలోచించండి - హంబలీ ఫికహ్‌ను అనుసరించే ఒక వ్యక్తి మిగిలిన మూడు ఫికహ్‌లను పరిత్యజించినా అతని విశ్వాసం (ఈమాన్)లో ఏమాత్రం వ్యత్యాసం ఏర్పడటం లేదు. అలాగే హనఫీ ఫికహ్ ప్రకారం నడచుకునే వ్యక్తి మిగిలిన మూడు ఫికహ్‌లను పట్టించుకోకపోయినా అతడు ముస్లిం కావడంలో ఎలాంటి తేడా రావటం లేదు. కాగా; ఉమ్మతె ముహమ్మదీయ (సఅసం)లో శ్రేష్ఠ సముదాయంగా విశ్వవిఖ్యాతి గాంచిన ప్రవక్త ప్రత్యక్ష సహచరులు (సహాబాక్రామ్ రజి అల్లాహు అన్‌హుం) మాత్రం క్రోడీకరించబడిన ఈ నాలుగు ఫికహ్‌లలో ఏ ఒక్క తరహా ఫికహ్ ప్రకారమో అమలు చేయలేదు. మరి సహాబా గురించి మహాప్రవక్త (సఅసం) ఏమన్నారో తెలుసా?! సహాబాక్రమ్ (ర.అన్‌హుం)ల కాలం అన్నిటికన్నా శ్రేష్ఠమైనది (ముస్లిం షరీఫ్). ఈ చర్చవల్ల

తేలే సారాంశం ఏమిటంటే; దైవగ్రంథం తరువాత యావత్తు ముస్లిం సమాజానికి లభించే ఉమ్మడి సొత్తు, సమస్త ముస్లిముల విశ్వాసాల, ఆచరణల కేంద్ర బిందువు "సున్నతె రసూల్ (సఅసం)" మాత్రమే. అది ఇమామ్ అబూ హనీఫా (రహ్మా.లై) గారి ద్వారా మనకు చేరినా, ఇమామ్ మాలిక్ (రహ్మా.లై) గారి ద్వారా చేరినా, ఇమామ్ షాఫయి (రహ్మా.లై) ద్వారా అందినా, ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మా.లై) ద్వారా అందినా లేక మరే ఇమామ్ ద్వారా అందినా సున్నత్ సున్నతే. ఆ సున్నతే మనకు ప్రామాణికం. సున్నతె రసూల్ (సఅసం) గురించి క్షుణ్ణంగా తెలిసిన మీదట కూడ, "నేను అనుసరించే ఫికహ్‌లో ఇలా లేదు గనక నేను దీన్ని స్వీకరించలేను" అనే ధోరణి ప్రబలినపుడు ముఠాతత్వాలు, వర్గతెగలు ఆవిర్భవిస్తాయి. వాస్తవానికి ఈ సంకుచిత వైఖరే ధర్మంలో వైపరీత్యాలకు, ఉపద్రవాలకు దారి తీస్తుంది.

ఇక్కడ మేము పాఠకుల దృష్టిని ఈ పుస్తకంలోని "సున్నత్ మరియు గౌరవ ఇమాములు" అనే అధ్యాయం వైపుకు మరలింపదలిచాము. ఈ అధ్యాయంలో సున్నత్ గురించి పలువురు ఇమాములు వెలిబుచ్చిన అభిప్రాయాలను పొందుపరచటం జరిగింది. ప్రమాణ బద్ధమైన రీతిలో సున్నత్ ముందుకు వచ్చిన మీదట తమ సొంత పలుకులను, అభిప్రాయాలను నిస్సంకోచంగా విడనాడాలని దాదాపు ఇమాములందరూ చెప్పేశారు. ఇమామ్ అబూహనీఫా (రహ్మా.లై) గారైతే ఇంకో అడుగు ముందుకు వేసి, "ధర్మంలో దైవ ప్రవక్త (సఅసం) సున్నత్ మినహా మిగతాదంతా అపమార్గమే, ఉపద్రవమే" నని కరాకండీగా వక్కాణించారు. నిజంగా మనం ఇమామ్ అబూహనీఫా (రహ్మా.లై) గారి అనుయాయులమే అయితే, చిత్తశుద్ధితో ఆయన చెప్పిన దానిని పాటించాలి.

చివరిగా ఒక మాట – ప్రముఖ ఇమాములు షరీయత్ సూత్రాల అన్వయింపు విషయంలో చేసిన కృషి, ఇంకా వారు క్రోడీకరించిన ఫికహ్ అమూల్యమైన జ్ఞానఖని అన్నది నిర్వివాదాంశం. ఏఏ, అంశాల గురించయితే ఖుర్‌ఆన్ హదీసులలో స్పష్టమైన ఆదేశాలు లేవో వాటి విషయంలో – ఖుర్‌ఆన్ హదీసుల వెలుగులో జరిగిన అన్వయింపు (ఇజ్తెహాద్) కృషి కొనియాడదగినది. ఆ కృషి ఇమామ్ అబూహనీఫా (రహ్మా.లై) గారిదైనా ఇమామ్ మాలిక్ (రహ్మా.లై) గారిదైనా ఇమామ్ షాఫయి (రహ్మా.లై) గారిదైనా, ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మా.లై) గారిదైనా వాటి ద్వారా ముస్లిములంతా ప్రయోజనం పొందవలసిందే. వర్తమానంలోనే కాదు, భావిలో కూడా దీని ( ఇజ్తెహాద్) ఆవశ్యకత ఉంటుంది. మారుతున్న పరిస్థితులను, కాలపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని 'ఇజ్తెహాద్' ప్రమాణాలకు తగ్గస్థాయిలో ఉన్న ధర్మవేత్తలకు 'ఇజ్తెహాద్' చేసే అవకాశం (ఎదురయ్యే సమస్యలకు షరీయత్ పరంగా పరిష్కరించే అవకాశం) ఎల్లకాలం ఉంటుంది. ఈ అవకాశాన్ని ప్రజా సామాన్యం సద్వినియోగం చేసుకోవాలి కూడా.

teluguislam.net

## సున్నత్ అనుసరణ మరియు పాక్షిక విషయాలు

ధర్మంలోని ఆదేశాలు, సూత్రాలన్నీ ఒకే స్థాయికి చెందినవి కావు. వాటిలో కొన్ని మౌలికమైనవైతే, మరికొన్ని పాక్షికమైనవి. సాపేక్షికమైనవి కూడా ఉన్నాయి. అటువంటప్పుడు చిన్న చిన్న విషయాలను ప్రాతిపదికగా చేసి రభస చేయటం, వీటి సాకుతో వేర్వేరు ముఠాలు కట్టడం, వేరే కుంపట్లు పెట్టుకోవటం అజ్ఞానంతో, అవివేకంతో కూడిన చేష్ట అనిపించు కుంటుంది. అయితే ఈ సందర్భంగా విస్మరించరాని విషయం కూడా ఒకటుంది. అదేమంటే - మహనీయ ముహమ్మద్ (సఅసం) గారి ఆజ్ఞలన్నీ అవి పెద్దవయినా, చిన్నవైనా, మౌలికమైనవైనా, ద్వితీయ శ్రేణికి చెందినవైనా అవి అనవసరమైనవి. అర్థరహితమైనవి మాత్రం కావు. ప్రవక్త (స) గారి కొన్ని సున్నత్‌లను పాక్షికమైనవని తలంచి వాటిని చాలా తేలిగ్గా తీసుకోవటం, లేక వాటి ప్రాముఖ్యతను తగ్గించటం లాంటి ధోరణులు నిస్సందేహంగా దైవప్రవక్త (సఅసం) సంప్రదాయాన్ని కించపరచటంతో సమానం. దైవాన్ని, దైవప్రవక్త (సఅసం)ను విశ్వసించిన ఏ వ్యక్తీ ఇలాంటి అపచారానికి పాల్పడేందుకు అనుమతి లేదు. తాను కోరిన దానిని అవసరమైనదిగా తనకు నచ్చని దానిని అనవసరమైనదిగా విభజించి, తాను తలచిన దానిని అవలంబించే , తాను ఇష్టపడని దానిని విడనాడే అనుమతి అతనికి లేదు. ఒకే సమయంలో సున్నతులన్నింటినీ విశ్వసించవలసిందిగా షరీయత్ కోరుతుంది. దిగువ స్థాయి సున్నత్‌ను ఆచరించలేకపోయిన వ్యక్తి, ఉన్నత స్థాయి సున్నత్‌ను మాత్రం ఎలా ఆచరించగలుగుతాడు? "ఒక సత్కార్యం చేస్తే, దాని ఫలితంగా దేవుడు మరో సత్కార్యం చేసే సద్బుద్ధిని వొసగుతాడు. అదే ఒక పాపం చేస్తే, దానికి శిక్షగా మనిషి రెండో పాపంలో చిక్కుకుంటాడు" అనునది మహనీయుల ఉవాచ. కాబట్టి చిన్న చిన్న సున్నతులను పాటించే వారికి అల్లాహ్ పెద్ద సున్నతులను సయితం పాటించే సద్బుద్ధి నొసగటంలో అతిశయోక్తి లేదు. కాని తద్భిన్నంగా ఎవరయితే తక్కువ స్థాయి సున్నతులను "పాక్షిక విషయాలు" అని చెప్పి ఉపేక్షించే దుస్సాహసం చేస్తారో వారి నుండి పెద్ద పెద్ద సున్నతులను పాటించే శక్తిని కూడా దేవుడు లాక్కుంటాడు. పరిస్థితుల ఈ స్వరూపం ఏర్పడకుండా ఉండేలా మనం జాగ్రత్త పడాలి. అలాంటి స్థితి నుండి దేవుని శరణు కోరాలి.

## దైవప్రవక్త (సఅసం) యెడల గల ప్రేమాదరణలకు నిజమైన ప్రమాణం - సున్నత్ అనుసరణ

దైవప్రవక్త (సఅసం) యెడల ప్రేమాదరణ ప్రతి ముస్లిం విశ్వాసంలో అంతర్భాగం పైగా అదే అసలు ఈమాన్. దైవప్రవక్త (స) స్వయంగా దీని గురించి ఇలా వక్కాణించారు. "ఏ వ్యక్తయినాసరే అతడు నన్ను తన తల్లిదండ్రులకన్నా, తన సంతానంకన్నా, సమస్త మాన వులకన్నా అధికంగా ప్రేమించనంతవరకూ (సంపూర్ణ) విశ్వాసి కాజాలడు" (బుఖారీ ముస్లిం).

ఒక సహచరుడు ప్రవక్త గారి పవిత్ర సన్నిధికి వచ్చి ఇలా విన్నవించుకున్నాడు. "ఓ దైవ ప్రవక్తా ! నేను తమరిని నా ధన ప్రాణాలకన్నా, ఆలుబిడ్డలకన్నా అధికంగా ప్రేమిస్తాను. నేను ఇంట్లో నా ఆలుబిడ్డల మధ్య ఉన్నప్పుడు మీ విరహం నన్ను ఎంతో కలతకు లోను చేస్తుంది. ఉండబట్టలేక పరుగులు తీస్తూ మీ వద్దకు వచ్చేస్తాను. మిమ్మల్ని దర్శించాక నా మనసు కుదుట పడుతుంది. అయితే నేను నా మరణాన్ని, తమరి (సఅసం) మరణాన్ని తలచుకున్నప్పుడు ఆలోచన పరిపరి విధాలా ఉంటుంది. తమరు స్వర్గంలో ప్రవక్తలతో పాటు ఉన్నత స్థానాలలో ఉంటారాయె! నేను ఒక వేళ స్వర్గంలో ప్రవేశించినా తమరి సహచర్యానికి నోచుకోలేక పోతాను. తమరి దర్శన భాగ్యం లభించకుండా పోతుందన్న ఆలోచన కలుగగానే ఎంతో ఆవేదనకు గురవుతూ ఉంటాను." దీనికి సమాధానంగా అల్లాహ్ ఈ ఆయతును అవతరింపజేశాడు.

وَمَنْ يُطِعِ اللَّهَ وَالرَّسُولَ فَأُولَٰئِكَ مَعَ الَّذِينَ أَنْعَمَ اللَّهُ عَلَيْهِمْ مِنَ النَّبِيِّينَ وَالصِّدِّيقِينَ وَالشُّهَدَاءِ وَالصَّالِحِينَ وَحَسُنَ أُولَٰئِكَ رَفِيقًا (سورة النساء:69)

"ఎవరైతే అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయత చూపుతారో వారు అల్లాహ్ అనుగ్రహానికి పాత్రులయిన వారితో ఉంటారు. అంటే ప్రవక్తలు, సత్యసంధులు, షహీదులు, సజ్జనులతో పాటు, ఎవరికి దొరికినా ఈ స్నేహితులు ఎంతమంచివారు!" (అన్ నిసా: 69)

ఆ సహచరుని ప్రేమాదరణకీ, విరహవేదనకు బదులుగా అల్లాహ్ ఈ ఆయతును అవతరింపజేసి, మీరు నిజంగానే ప్రవక్త (స) యెడల అంతగా ప్రేమ కలిగి ఉంటే ప్రవక్త (సఅసం)కు విధేయత చూపండనీ, ఆయన ఆజ్ఞలను శిరసావహించండని స్పష్టం చేశాడు. ప్రవక్త గారి ప్రియ శిష్యుల జీవితాలపై కాస్త దృష్టిని సారించండి. దైవప్రవక్త (సఅసం) పట్ల గల ప్రేమాదరణకు సాక్ష్యంగా వాళ్ళు ఎన్నెన్ని త్యాగాలు చేశారో ఆలోచించండి! దైవప్రవక్త (స) గారి పవిత్ర జీవితంలోని ఒక్కో కోణాన్ని వారు తరచి చూశారు, ఒక్కో పలుకును వారు శ్రద్ధగా ఆలకించారు, ఒక్కో ఆచరణను వారు శ్రద్ధగా గమనించారు. ఆపైన మనస్ఫూర్తిగా వాటి ప్రకారం అమలు చేశారు. ప్రవక్త (స) గారు ఎలా నిదురించేవారు? ఎలా మేల్కొనేవారు? అన్న పానీయాలను ఎలా తీసుకునే వారు? ఎలా కూర్చునేవారు? ఎలా లేచేవారు? కరచాలనం ఎలా చేసేవారు? నమాజు, రోజాలు ఎలా పాటించేవారు? వ్యక్తిగత వ్యవహారాలను ఎలా నెరవేర్చేవారు? రాజ్య వ్యవహారాలను ఎలా చూసేవారు? – ఇత్యాది విషయాలను ప్రవక్తగారి ప్రియ సహచరులు శ్రద్ధగా గమనించేవారు. వాటిని హెచ్చు తగ్గులు లేకుండా తమ దైనందిన జీవితంలో ప్రవేశపెట్టేవారు. ఆ విధంగా వారు "విధేయత" యొక్క అత్యుత్తమమైన ఉదాహరణలను నెలకొల్పి దైవప్రవక్త(స) యెడల తమకు గల ప్రేమాభిమానాలకు సార్థకత చేకూర్చారు. కనుక ఆయన (సఅసం) ప్రేమ కోరేదేమిటంటే; జీవితపు సమస్త వ్యవహారాలలో అడుగడుగునా – ఆయన్ని (స) అనుసరించాలి. ఆయన యెడల

teluguislam.net


విధేయత కనబరచాలి. దైవప్రవక్త (స) గారి సున్నత్‌ను అవలంబించే కాంక్షలేని ప్రేమ అసలు ప్రేమే కాదు. అదొక మోసం ! కాపట్యం!! దైవప్రవక్త (సఅసం) కు విధేయత చూపే రీతులు నేర్పని ప్రేమ ప్రేమే కాదు. అది వట్టి దగా! బూటకపు ప్రదర్శన !! దైవప్రవక్త (సఅసం) గారి సున్నతుల దరిదాపులకు కూడా మనల్ని చేర్చలేని ప్రేమ ప్రేమే కాదు. అదొక వంచన! కల్లబొల్లి మాట!!

## వంకలు పెట్టి వెన్ను జూపకండి

నహీహ్ హదీసులతో పాటు బలహీనమైన హదీసులు, నిరాధారమైన హదీసులు కూడా కలగలసి ఉన్నాయని వంకలు పెట్టి, హదీసులను సందేహాస్పదంగా ఖరారు చేసి 'సున్నత్ అవలంబనా' బాధ్యత నుండి తప్పించుకోజూడటం సముచితం కాదు. వాస్తవానికి ఇది హదీసు విద్య పట్ల గల అవగాహనా మాంద్యానికి తార్కాణం. కాస్త ప్రశాంత మనసుతో ఆలోచించండి – మీరెప్పుడయినా మార్కెట్టు నుండి ఏదైనా మందు కొనవలసి వచ్చినప్పుడు, మార్కెట్‌లో అసలీ మందులు, నకిలీ మందులు కూడా విక్రయించబడుతున్నాయన్న భయం కొద్దీ అసలీ మందులను కొనే సంకల్పాన్ని విరమించుకుంటారా? అలాంటి విపత్కర పరిస్థితుల్లో చేయాల్సిందేమిటీ? మార్కెట్టును గాలించి, అసలీ ఏదో, నకిలీ ఏదో, పరికించి లేదా సమీపంలోని డాక్టరు సహాయాన్ని తీసుకుని అసలీ మందును కొనుగోలు చేయాలి. అంతేగాని మందుకొనే ఉద్దేశ్యాన్నే విరమించుకొని రోగగ్రస్తుణ్ణి మృత్యువాతన పడవేయ కూడదు. ఏ విధంగానయితే తౌహీద్‌తో పాటు ఉనికిలో నున్న షిర్క్ – తౌహీద్‌ను అనుసరించ కుండా సాకుగా మారలేదో, మరే విధంగానయితే మంచితో పాటు ఉనికిలోగల చెడు మంచిని విడనాడటానికి ఆధారం కాజాలదో అదే విధంగా ప్రామాణిక హదీసులతో పాటు ప్రపంచంలో ఉనికిలోనున్న బలహీన హదీసులు (లేక కాల్పనిక హదీసులు) ఆసాంతం ప్రామాణిక హదీసులచే పరిత్యజించడానికి ఆధారభూతం కాజాలవు. మరి చేయవలసిందేమి టంటే ప్రాపంచిక విషయాలలో మాదిరిగా ధార్మిక విషయాలలో పరిశీలనలు జరపాలి. పరిశోధన కొనసాగించాలి. ప్రామాణిక హదీసులని నిర్ధారితమైన వాటిని నిండు మనసుతో, సంకల్ప శుద్ధితో స్వీకరించి పాటించాలి. బలహీనం లేక నిరాధారం అని తేలిన వాటిని నిస్సంకోచంగా విడనాడాలి.

## హదీసుల ఎంపికకు ప్రమాణం

హదీసు పుస్తకాల సంకలనానికి సంబంధించినంత వరకు ఆరంభంలోనే మేము ఒక విషయాన్ని స్పష్టపరిచాము – అదేమంటే; హదీసుల ఎంపిక అనేది ఏదేని ఒక మస్లక్ (ఫికహీ వర్గం) లేదా తెగకు అనుకూలంగానో, ప్రతికూలంగానో గాకుండా హదీసు ప్రామాణికత ఆధారంగా–అంటే నిజమైన, నిఖార్సయిన హదీసులుగా తేలిన వాటిని మాత్రమే ప్రాచుర్యం లోనికి తీసుకురావాలి. ఈ ఎంపిక విధానం వల్ల క్రోఢీకరణ అయిన ఫికహ్ గ్రంథాలలో– బలహీనమైన హదీసుల ఆధారంగా పొందుపరచబడిన కొన్ని అంశాలు ప్రచురితం కాలేవు. ఏదేని ఒక మస్లక్ (పంథా)తో గల ప్రత్యేక అనుబంధం మూలంగా బహుశా ఫలానా

ఫలానా హదీసులను వీళ్లు ప్రచురణకై తీసుకొన లేదేమో! నని కొంత మంది మీమాంసలో పడేందుకు ఆస్కారముంది. వాస్తవానికి ఇలా జరగలేదు. మాకు ఏదేని 'ఒక మస్లక్' పట్ల ప్రత్యేక శ్రద్ధ లాంటిదేమీ లేదనీ, మాకున్న శ్రద్ధాసక్తులు కేవలం 'సున్నతె సహీహ్' తో మాత్రమేనని లోగడ కూడా వివరించి ఉన్నాము. ఈ కారణంగానే సహీహ్ హదీసును పుస్తకంలో చేర్చి, బలహీనమైన (జయీఫ్) హదీసును పుస్తకం నుండి వేరు పరిచే విషయంలో మేము ఎన్నడూ జంకలేదు. ఒత్తిళ్ళకులోను కాలేదు.

వాస్తవానికి మన హయాంలో అత్యంత శోచనీయమైన, విషాదకరమైన విషయం ఏమిటంటే మనం అసూయాద్వేషాల మధ్య ఊపిరి పీలుస్తున్నాము. దురభిమానాల వాతావరణంలో దక్కాముక్కాలు తింటున్నాము. కొన్ని చోట్ల భాషా దురభిమానముంటే మరికొన్ని చోట్ల ఆచార సంప్రదాయాల దురభిమానం ఉంది. కొన్నిచోట్ల వర్గ తెగల దురభిమానం ఉంటే ఇంకొన్ని చోట్ల పార్టీల, సంఘాల దురభిమానం ఉంది. కొన్ని చోట్ల వ్యక్తుల గురించిన వీరాభిమానం ఉంటే ఇంకొన్ని చోట్ల జాతి, రంగు యొక్క వివక్ష ఉంది. ప్రాంతీయ దురభిమానాలు కూడా పరాకాష్ఠకు చేరాయి. సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను పరికించేటప్పుడు కూడా తరతమ భేదాలు వస్తున్నాయి. తమకు నచ్చిన వ్యక్తి తరపున, తాము ఇష్టపడే జమాఅత్ తరపున ఏదైనా ప్రతిపాదన వస్తే అది మనస్ఫూర్తిగా స్వాగతించబడుతుంది. అదే ప్రతిపాదన అవతలి వ్యక్తి నుంచి వస్తే లేక వేరే జమాఅత్ తరపున వస్తే, వేరే మస్లక్ తరపున వస్తే అది విమర్శకు లోనవుతుంది, ఖండించబడుతుంది! ఈ దురభిమానం ఎంత తీవ్రస్థాయికి చేరిందంటే, ఆఖరికి దైవాదేశాలు, దైవప్రవక్త (స) ప్రవచనాలు కూడా వాళ్ళ చేత పోతపోయబడుతున్నాయి. ఈ సందర్భంగా పాఠకులకు మేము చేసుకునే విన్నపం ఒక్కటే – వారు హదీసు గ్రంథాలను అధ్యయనం చేస్తున్నప్పుడు ఇలాంటి సంకుచిత స్వభావాలకు అతీతంగా, దురభిమానాలకు దూరంగా ఉండి మరీ అధ్యయనం చేయాలి. ఎక్కడయినా ఏదైనా తప్పు దొర్లిందని అనిపిస్తే దాన్ని గుర్తించి ప్రవీణుల దృష్టికి తీసుకురావాలి. ఒకవేళ సహీహ్ హదీసును స్వీకరించటంలో ఏ మస్లక్ అయినా, ఏ జమాఅత్ అయినా ఏ వ్యక్తి అభిమానమైనా అడ్డంకిగా నిలిస్తే అల్లాహ్ దర్బారులో మిమ్మల్ని మీరు విముక్తుల్ని చేసుకునే సమాధానాన్ని అన్వేషించుకోండి !

## ఒక అపోహ, దాని తొలగింపు

తన అంతిమ హజ్ యాత్ర సందర్భంగా మహనీయ ముహమ్మద్ (సఅసం) అరఫాత్ మైదానంలో సహచరులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ " నేను మీ మధ్య ఒక వస్తువును వదలి వెళుతున్నాను. దీన్ని గనక మీరు గట్టిగా పట్టుకుని ఉన్నంత కాలం మార్గ భ్రష్టులు కాజాలరు. అదే దైవగ్రంథం " అని చెప్పారు. (అల్-బానీ గారి చేత విరచితమైన 'హజ్జతున్నబీ' సౌజన్యంతో) వేరొగ సందర్భంలో ప్రవక్త (సఅసం) వారు ఇదేమాట చెబుతూ, దైవగ్రంథంతో పాటు దైవప్రవక్త (సఅసం) సున్నత్‌ను కూడా ప్రస్తావించారు. ('ముస్తద్రక్ హాకిమ్' సౌజన్యంతో) కాగా; ప్రజలలో ఒక అపోహ చోటు చేసుకుంది. మార్గభ్రష్టత నుండి సురక్షితంగా ఉండటానికి ఒక్క ఖుర్‌ఆన్‌ను అనుసరిస్తే చాలని దైవప్రవక్త (సఅసం) వారు

teluguislam.net


సెలవిచ్చి ఉండగా, మరొక వస్తువును (అనగా సున్నతె రసూల్‌ను) ధర్మంలో అంతర్లీనం చేయాల్సిన అవసరం ఏముంది? అని వారంటారు.

యదార్థమేమిటంటే ప్రవక్త (సఅసం) వారి సదరు రెండు ప్రవచనాలలో అణువంత వ్యత్యాసంగానీ, వైరుద్ధం గానీ లేదు. ఫలితం రిత్యా రెండు ప్రవచనాలునూ ఒకే భావంతో కూడుకున్నవి. ఆయన (స) అంతిమ హజ్ సందర్భంగా; కేవలం దివ్యఖుర్‌ఆన్‌నే మార్గభ్రష్టత నుండి కాపాడే గ్రంథంగా వక్కాణించిన సంగతి ముమ్మాటికి నిజమే. అయితే దాంతో పాటు స్వయంగా ఖురానే సున్నతె రసూల్ (లేదా అహాదీసే రసూల్ -సఅసం) ను ముస్లింల కోసం అనివార్యంగా ఖరారు చేసింది. వీటిని పరిత్యజించటం స్పష్టమైన మార్గవిహీనత అని అవగతం చేసింది. వీటి వివరాలకై మీముందున్న ఈ పుస్తకంలోని "దివ్యఖుర్‌ఆన్ వెలుగులో సున్నత్ అనే అధ్యాయాన్ని చూడండి. మహాప్రవక్త (స) వారు ఒక సందర్భంలో- క్లుప్తంగా-కేవలం ఖుర్‌ఆన్‌నే ప్రస్తావించి, మరో సందర్భంలో వివరంగా- ఖుర్‌ఆన్‌తో పాటు సున్నత్‌ను కూడా మార్గభ్రష్టత నుండి కాపాడే వస్తువులుగా పేర్కొంటే ఇందులో వైపరీత్యంగానీ, వైరుధ్యం గానీ ఏముందనీ? ఖుర్‌ఆన్ ప్రబోధనల పట్ల అవగాహన లేని వ్యక్తి లేదా ఉద్దేశపూర్వకంగా ముస్లింలను పెడత్రోవ పట్టించటమే తన అసలు పనిగా ఎంచుకున్న వ్యక్తి మాత్రమే మహాప్రవక్త (సఅసం) గారి ఈ పలుకులకు విపరీతార్థాలు తీస్తాడు.

## ఒక మనవి

చివర్లో మేము – ఖుర్‌ఆన్ హదీసుల సందేశాన్ని పరిచయము చేసే వారికి చేసుకునే విన్నపం ఏమిటంటే, వారు " సున్నత్ అనుసరణ (ఇత్తెబాయె సున్నత్)" అనే సందేశాన్ని కొన్ని ఆరాధనలు, ఉపాసనలకే పరిమితం చేయకుండా జీవితంలోని అన్ని కోణాలకు, అన్ని విభాగాలకూ, అన్వయింపచేయాలి. నమాజు చేసే విషయంలో సున్నత్ అనుసరణ ఎంత అవసరమో, నీతి నడవడికల విషయంలో కూడా అంతే అవసరం కావాలి. ఉపాసకుల పాటింపుకై, హజ్ యాత్రకై ప్రవక్త ఆదర్శాలు ఎంతగా అవసరమవుతాయో వ్యాపార వ్యవహారాలలో, లావాదేవీలలో కూడా అంతే అవసరం కాగలగాలి.

ఈ సాలె సవాబ్, సమాధుల సందర్శన సందర్భంగా ప్రవక్తగారి ఆదర్శం ఎంతగా అవసరమవుతుందో చెడులకు వ్యతిరేకంగా ఉద్యమించడంలో కూడా ప్రవక్తగారు నెలకొల్పిన విధానాలు మనకు అంతే ఆదర్శప్రాయం కావాలి. దేవుని హక్కులను నెరవేర్చే సమయంలో ఏ విధంగా ఇత్తెబాయె సున్నత్ అవసరమవుతుందో అదే విధంగా దాసుల (సాటి మానవుల) హక్కులను నెరవేర్చే సమయంలో కూడా ఇత్తెబాయె సున్నత్ అవసరం అవ్వాలి. ఒక్క మాటలో చెప్పాలంటే యావత్తు జీవితంలో అది వ్యక్తిగతమైనా, సామూహికమైనదైనా, మస్జిద్ లోపల ఉన్నా, మస్జిద్ వెలుపల ఉన్నా, ఆలుబిడ్డలతో కలసి ఉన్నా, బంధుమిత్రులతో కలసి ఉన్నా – అన్ని చోట్లా, అన్ని సమయాలలో దైవప్రవక్త (సఅసం) విధానాన్ని అనుసరించటం అవసరం, అనివార్యం కూడా. నామకా కొన్ని ఆరాధనల వరకు మాత్రం ఇత్తెబాయె సున్నత్‌ను పరిమితం చేసి, జీవితపు మిగిలిన వ్యవహారాలన్నిట్లో దానిని ఉపేక్షించటం, నిర్లక్ష్యం చేయటం

ఏ విధంగానూ వాంఛనీయం కాదు. దైవగ్రంథం, దైవప్రవక్త (స) సంప్రదాయం ఆధారంగా సత్యధర్మ ప్రచారానికి ఉపక్రమించిన సోదరులకు మరో అభ్యర్థన ఏమంటే, స్వచ్ఛమైన దైవగ్రంథం మరియు దైవప్రవక్త ప్రవచనాల సందేశం ప్రామాణికమైనదీ, శాస్త్రీయమైనదై ఉంటుంది. దురభిమానాలకు, సంకుచిత తత్వాలకు దూరంగా ఉండే ప్రతి మనిషీ ఈ సందేశానికి తొందరగా ప్రభావితుడు అవుతాడు. కనుక ప్రజల స్వభావాలను, శక్తియుక్తులను, స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని మరీ మసలు కోవాలి. ఈ సందర్భంగా (దివ్యఖుర్ఆన్‌లో పేర్కొనబడిన) ఓర్పు, నేర్పు, సమయోచిత సంభాషణ, మృదుత్వం వంటి అంశాలను మరువరాదు. విపరీత వైఖరి ఎప్పటికైనా విపరీతార్థాలకే దారి తీస్తుంది. మంకుతనానికి పోతే మంకుతనమే ఎదురవుతుంది. సత్యధర్మ పరిచయ కార్యక్రమంలో మృదుత్వం, మృదుభాషణ, ఉదారవైఖరి వల్ల ఒనగూడె సత్ఫలితాలు కరకుతనం, కరకు మాటలు, సంకుచిత స్వభావం వల్ల ఒనగూడవు.

"ఇత్తెబాయె సున్నత్' లాంటి సున్నితమైన, అతిముఖ్యమైన అంశాన్ని రచనకై ఎంచుకున్న నేను నా పరిమిత జ్ఞానం గురించి మథన పడ్డాను. అందుకేనేమో వీలయినంత వరకు ఉలమాల (పండితుల) ద్వారా, వారి పరిశోధనల ద్వారా ప్రయోజనం పొందే ప్రయత్నం చేశాను. మీ ముందున్న ఈ పుస్తకాన్ని పరిశీలించి, మెరుగులు దిద్దిన పండితుల కృషిని అల్లాహ్ సమ్మతించి ఆమోదించుగాక! వారితో పాటు వారి తల్లిదండ్రులకు, వారి గురువులకు కూడా దీని పుణ్యఫలాన్ని ప్రసాదించుగాక! – ఆమీన్.

'ఇత్తెబాయె సున్నత్' ను గురించి చర్చించేటప్పుడు విస్మరించరాని రెండు ముఖ్యాంశాలు "బిద్అత్" మరియు "ఫిత్నయె ఇన్‌కారె హదీస్" – కూడా పీఠికలో చేర్చబడ్డాయి. అయితే పీఠిక మరీ సుదీర్ఘంగా తయారవటం మూలంగా ఆ రెండు అంశాలను వేరు పరచి – అనుబంధంగా – రెండు వేర్వేరు అధ్యాయాలుగా రూపొందించటం జరిగింది.

ఇంత ముఖ్యమైన అంశంపై రచనకు ఉపక్రమించే అవకాశం కలగటం దేవుని మహదానుగ్రహంగా భావిస్తాను. ఇందుకుగాను అల్లాహ్ దర్బారులో సాష్టాంగ పడుతున్నాను. ఈ చిరు కృషిలో జరిగిన తప్పులను, ఇందలి లోపాలను మన్నించ వలసిందిగా అత్యంత దీనంగా సర్వోన్నత ప్రభువును వేడుకుంటున్నాను.

గౌరవనీయులగు మా నాన్న హాఫిజ్ ముహమ్మద్ ఇద్రీస్ కీలానీగారు, గౌరవనీయులు హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్‌గారు ఈ పుస్తకాన్ని పునఃపరిశీలించారు. అల్లాహు తాలా వీరిరువురి కృషిని స్వీకరించి, పరలోకంలో వారికి ఉత్తమ ప్రతిఫలం ప్రసాదించుగాక! (అమీన్)

చివరగా – ఈ పుస్తకం ప్రచురణ రూపం దార్చడానికి అన్ని విధాలా తోడ్పడిన శ్రేయోభిలాషులకు, దాతలకు కృతజ్ఞతలు తెలుపుకోవటం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. కారుణ్య ప్రభువు వారి ఈ తోడ్పాటును స్వీకరించి, ఇహపరాలలో వారిపై అపారమైన అనుగ్రహాలను కురిపించాలని ప్రార్థిస్తున్నాను. **رَبَّنَا تَقَبَّلْ مِنَّا إِنَّكَ أَنْتَ السَّمِيعُ الْعَلِيمُ**

**– ముహమ్మద్ ఇఖ్బాల్ కైలానీ**

కింగ్ సవూద్ యూనివర్సిటీ, రియాద్, కె.ఎస్.ఎ.

teluguislam.net



## అనుబంధం

# بدعات
# బిద్అత్ (కొత్తపోకడలు)

## 'బిద్అత్' - నిర్వచనం

షరీయత్ పరంగా ఎలాంటి ఆధారంగానీ, నిదర్శనం గానీ లేకుండానే పుణ్యార్జన ఉద్దేశ్యంతోనో లేక సత్కార్యం అనే తలంపుతోనో చేసే ప్రతిపనీ బిద్అత్ అనిపించుకుంటుంది. అంటే అటువంటి పనిని మహాప్రవక్త ముహమ్మద్(స) గారు చేసి ఉండటం గానీ, ఆ మేరకు ఆదేశించి ఉండటం గానీ, అనుమతించి ఉండటం గానీ జరగని ఆచరణ అన్నమాట! ఇలాంటి ఆచరణ దైవ సన్నిధిలో ధూత్కరించబడుతుంది (ఆమోద యోగ్యం కాజాలదు). (బుఖారీ, ముస్లిం ఆధారంగా)

ఇస్లాం ధర్మానికి అన్నిటికన్నా అధికంగా నష్టం వాటిల్లజేసేవి ఈ కొంగ్రొత్త చేష్టలే (బిద్ అతులే). ఈ పనులు పుణ్యార్జన ఉద్దేశ్యంతో జరుగుతుండటం మూలంగా వాటిని చేసేవారు వాటిని విడనాడటాన్ని ఊహించనయినా లేరు. కాగా; ఇతరత్రా పాపకార్యాల విషయంలో, కనీసం అవి పాపాలు అన్న ధ్యాస అన్నా ఉంటుంది. అందుచేత పాపం చేసేవాడు ఏదో ఒకనాడు పాపభీతితో దారిలోకి వస్తాడన్న ఆశ ఉంటుంది. పశ్చాత్తాప భావంతో కుమిలిపోతాడనీ, క్షమాభిక్షకై వేడుకుంటాడని ఆశించవచ్చు. కాని బిద్అత్ అలా కాదు. అందుకే హజ్రత్ సుఫియాన్ సౌరీ (రహ్మలై) ఇలా అంటున్నారు: "షైతాన్‌కు పాపకార్యాల కన్నా బిద్అతులు ఎంతో ప్రీతికరమైనవి."

షరీయత్ దృష్టిలో రెండు పాపాలను విడనాడనంత వరకూ మనిషి సత్కార్యాలు స్వీకార యోగ్యం కావటం గానీ, అతని పశ్చాత్తాపం స్వీకృతి పొందడం గానీ జరగదు. వాటిలో మొదటిది: షిర్క్ (1). రెండవది: బిద్అత్. షిర్కుకు సంబంధించి మహనీయ ముహమ్మద్ (స) వారు ఇలా ప్రబోధించారు: 'అల్లాహ్‌కు–దాసునికీ మధ్య తెరపడకుండా ఉన్నంత వరకూ అల్లాహ్ తన దాసుని పాపాలను మన్నిస్తూ ఉంటాడు." ఇది విన్న ప్రియ సహచరులు (ర.అ), 'ఓ దైవ ప్రవక్తా! ఈ తెర ఏది?' అని ప్రశ్నించగా " మనిషి షిర్క్‌కు పాల్పడుతున్న స్థితిలో మరణించటం" అని ప్రవక్త (స) బదులిచ్చారు. (ముస్నద్ అహ్మద్)

బిద్అత్ గురించి ఆయన (సఅసం) చెబుతూ, "బిద్అత్‌ను పరిత్యజించేవరకూ, దానికి పాల్పడే వ్యక్తి పశ్చాత్తాపాన్ని అల్లాహ్ ఆమోదించడు" (తబ్రానీ) అని అన్నారు. కనుక బిద్అతీ

---

*1) షిర్క్‌కు సంబంధించిన వివరాల కోసం మా సంస్థ వారు ప్రచురించిన 'ఏకదైవారాధన' అనే పుస్తకం చదవండి.*

యొక్క ఉపమానం: పగలంతా కష్టపడి, చెమటోడ్చి కూడా అలసట తప్ప మరే ఫలితాన్నీ, వేతనాన్నీ పొందలేని శ్రామికుని వంటిది.

ప్రళయ దినాన దైవప్రవక్త (సఅసం) వారు కౌసర్ సరస్సు వద్ద తన అనుచరవర్గానికి నీరు తాపిస్తుండగా కొంతమంది అక్కడికి వస్తారు. వారిని చూచి ప్రవక్త (స) గారు తన వారని భావిస్తారు. అయితే, వీళ్ళు మీ వారు కారనీ, మీ తదనంతరం ధర్మంలో కొత్త పుంతలు తొక్కిన వారనీ దైవదూతలు స్పష్టం చేస్తారు. అప్పుడు దైవప్రవక్త (సఅసం) ఇలా అంటారు : **سُحْقًا سُحْقًا لِمَنْ غَيَّرَ بَعْدِي (متفق عليه)**

"నా తదనంతరం ధర్మాన్ని మార్చి వేసిన వారు నా నుండి దూరమై పోండి". కనుక దైవప్రవక్త (సఅసం) గారి సున్నత్ కు అనుగుణంగా లేని ఆరాధనలు ఉపాసనలు మార్గభ్రష్టత తప్ప మరేమి కావు. ప్రవక్త గారి విధానానికి అనుగుణంగా లేని ధ్యానం నిరుపయోగమైనది. దైవప్రవక్తగారి పద్ధతికి విరుద్ధంగా ఉన్న దానధర్మాలు నిష్ఫలమైనవి. ప్రవక్తగారి ఆదేశాలతో సమన్వయం చెందని అభ్యాసం, కఠోర పరిశ్రమ పనికిమాలినది. పైగా అది నరకాగ్నిని రాజేసే ఇంధనం గా మారుతుంది.

**عَامِلَةٌ نَاصِبَةٌ تَصْلَىٰ نَارًا حَامِيَةً (سورة الغاشيه:3,4)**

అంటే: ప్రళయదినాన కొంతమంది కఠోర పరిశ్రమ చేసి అలసిపోయి ఉంటారు. అయితే వాళ్ళు మండే అగ్నికి ఆహుతి చేయబడతారు. (అల్ఘాషియ సూరా-3,4 ఆధారంగా)

# బిద్ అతుల వ్యాప్తికి ప్రధాన కారణాలు

## 1. బిద్ అతుల విభజన :

మన సమాజంలో ఓ పెద్ద వర్గం యొక్క విశ్వాసాలు, అచరణలు చాలా బలహీనంగా ఉన్నాయి కాల్పనికమైన ఆచారాలపై నిలబడి ఉన్నాయి. అందుకే వారు తమ ఈ కాల్పనిక ఆచరణలకు ధర్మంలో ప్రామాణికతను సమకూర్చడం కోసం బిద్ అత్‌ను రెండుగా విభజించి ఒక దానిని అపసవ్యమైన బద్అత్‌గా, మరొక దానిని సవ్యమైన బిద్అత్‌గా అభివర్ణిస్తుంటారు. దైవగ్రంథం,దివ్యప్రవచనాల అవగాహనలేని సామాన్య ప్రజానీకాన్ని తప్పు దారి పట్టిస్తూ అపసవ్యమైన బిద్ ఆత్ నిజంగానే పాపకార్యమని అయితే సవ్యమైన బిద్అత్ పుణ్యార్జన కోసం చేయబడుతుందని వక్కాణిస్తుంటారు. యథార్థానికి మహాప్రవక్త (సఅసం) గారు " కుల్లు బిద్అతిన్ జలాల" అంటూ బిద్అతులన్నింటినీ మార్గవిహీనతగా, మార్గభ్రష్టతగా ఖరారు చేశారు. (సహీహ్ ముస్లిం).

కాస్త ఆలోచించండి - మగ్రిబ్ నమాజులో ఎవరయినా రెండు రకాతుల సున్నత్ నమాజ్ బదులు మూడు రకాతులు చేస్తే అది స్వీకారయోగ్యమవుతుందా? అది సవ్యమైన బిద్అత్ అవుతుందా? ధర్మంలో ఇలాంటి మార్పులను భరించగలమా?

teluguislam.net



అసలు విషయం ఏమిటంటే సవ్యమైన బిద్అత్ అనే దొడ్డిదోవ ఇస్లాం ధర్మంలో ఎన్నో బిద్అతులను ప్రవేశపెట్టి పరివ్యాప్తి చేయడంలో ప్రధాన భూమికను నిర్వర్తించింది. అనేక సాంప్రదాయక (మస్నూన్) ఆరాధనల స్థానంలో సాంప్రదాయేతర పోకడలు, కాల్పనిక ఆరాధనలు వచ్చి చేరి ధర్మం యొక్క అసలు రూపాన్నే మార్చివేసి, సరికొత్త ధార్మిక కట్టడాన్ని నిలబెట్టే ప్రయత్నం జరిగింది. పీరీ, మురీదీల పేర సరికొత్త పరిభాష ఉనికిలోకి తీసుకు రాబడింది – విలాయత్, ఖిలాఫత్, తరీఖత్, సులూక్, బైత్, నిస్బత్, ఇజాజత్, తవజ్జె, ఇనాయత్, ఫైజ్, కరమ్, జలాల్, ఆస్తాన, దర్గాహ్, ఖాన్ఖాహ్ వంటి పారిభాషిక పదాలు ప్రవేశపెట్టబడ్డాయి. మురాఖబ, ముజాహిద, రియాజత్, చిల్లాకషీ, కష్ఫుల్, ఖుబూర్, చిరాగా, సబూచ, చుమక్, చఢావే, కుండే, ఝుండే, సమా, రఖ్స్, హాల్, పజద్, కైఫియత్ లాంటి హైందవ సమాజం తరహా పూజా పునస్కారాలు ఆవిష్కరించబడ్డాయి. సమాధుల వద్ద సజ్జాదా నషీన్, గద్దీనషీన్, మఖ్దూమ్, జారూబ్కష్, దర్వేష్ మరియు ముజావర్ లాంటి వారు ఈ కాల్పనిక వ్యవస్థకు సంరక్షకులుగా ధ్వజవాహకులుగా చెలామణీ అవుతున్నారు. ఫాతిహా షరీఫ్, ఖుల్ షరీఫ్, దస్వాషరీఫ్, చాలీస్వా షరీఫ్, గ్యారవీషరీఫ్, నియాజ్ షరీఫ్, ఉరుస్ షరీఫ్, మీలాద్ షరీఫ్, ఖుర్ఆన్ ఖానీ, జిక్రె మల్ఫూజాత్, కరామాత్ వంటి స్వీయకల్పనా స్మరణలకు, సరికొత్త పోకడలకు “ఆరాధనల” స్థాయిని కల్పించి దివ్యఖుర్ఆన్ పారాయణం, నమాజ్, రోజా, హజ్, జకాత్, తస్బీహ్, తహ్లీల్, జిక్రెఇలాహీ లాంటి అసలు ధ్యానానికి, ఆరాధనకు దాదాపు స్వస్తి చెప్పటం జరుగుతోంది. ఒక వేళ ఈ ఆరాధనలు మిగిలి ఉన్నా బిద్అత్ వంటి చేష్టల ద్వారా వాటి నిజస్వరూపాన్ని మార్చివేసే యత్నాలు జరుగుతున్నాయి. ఉదాహరణకు:– ఇబాదత్లో ఒక విభాగమైన ‘జిక్ర్'నే తీసుకోండి. అందులో ఎన్నెన్ని నవీన పోకడలు చోటు చేసుకున్నాయో, ఎన్ని కాల్పనిక విషయాలు జొప్పించబడ్డాయో కాస్త ఆలోచించండి!

ఫర్జ్ నమాజుల తరువాత బిగ్గరగా – సామూహికంగా – ధ్యానం (జిక్ర్) చేయటం, ప్రత్యేకమయిన రీతిలో గుమిగూడి హెచ్చు స్వరంతో ఆలాపాన చేయటం, ధ్యాన సమయంలో అల్లాహు తాలా శుభ నామాలలో హెచ్చుతగ్గులు చేయటం, లక్షన్నర సార్లు అయతె కరీమా స్మరణ నిమిత్తం సమావేశాలు జరపటం, ముహర్రమ్ నెల మొదటి రాత్రిని జిక్ర్ కొరకు ప్రత్యేకించటం, సఫర్ నెలను దరిద్రమైనదిగా భావించి మొదటి బుధవారం నాడు మగ్రిబ్ – ఇషా వేళల మధ్య స్మరణా సదస్సులు ఏర్పాటు చేయటం రజబ్ నెల 27వ రాత్రిని ‘మేరాజ్ రాత్రి' అంటూ ప్రత్యేకంగా జాగరణ చేసి ధ్యానించటం షాబాన్ నెల 15న ప్రత్యేకంగా ధార్మిక సమావేశాలు జరిపించటం, సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మాలై) నామస్మరణకై ప్రత్యేక రీతిలో గుమిగూడటం, సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ (రహ్మాలై) గారి కోసం ఓ సప్తాహాన్ని ప్రత్యేకించి ఆ సందర్భంగా ప్రత్యేక ధ్యాన మండలాలు ఏర్పాటు చేయటం, దుఆయె,

గంజుల్అర్ష్, దుఆయె జమీలా, దుఆయె అకాష, దుఆయె హిజ్బుల్ బహర్, దుఆయె అమన్, దుఆయె హబీబ్, అహద్ నామ, దరూదె తాజ్, దరూదె మాహీ, దరూదె తంజీనా, దరూదె అక్బర్, హైకల్ షరీఫ్ సప్తాహం, చహలె కాఫ్ - ఇత్యాది వేడుకోళ్ళ ఏర్పాటు - ఇవన్నీ ఫుట్పాత్లపైనా, చెట్ల క్రింద, దర్గాల వద్ద, రైల్వే ప్లాట్ఫారాలపైన అత్యంత చౌకగా అమ్మబడే పుస్తకాలలో లిఖించబడి ఉంటాయి. ఆ రాతలకు ఎలాంటి ఆధారాలు గానీ, రెఫరెన్సులు గానీ ఉండవు. మిడిమిడి జ్ఞానం కల అమాయక ముస్లింలు ఆ పుస్తకాలను కొని శ్రద్ధతో వాటిని చదువుతుంటారు. భక్తిశ్రద్ధలతో వాటిని భద్రపరుస్తూ ఉంటారు. ఆపద సమయాలలో ఆ పుస్తకాలను ఆశ్రయిస్తూ ఉంటారు.

ఇక నమాజ్, రోజా, జకాత్, హజ్, ఉమ్రా, ఖుర్బానీ వంటి ఆరాధనలలో జొరబడిన బిద్అతులు మరింత తీవ్రంగా ఉన్నాయి. ఇంకా ఇతరత్రా వ్యవహారాలలో ఉదాహరణకు: పుట్టినరోజు, వివాహాది శుభకార్యాలు, రోగం, మరణం, అంత్యక్రియలు, సమాధుల సందర్శన, ఈసాలె సవాబ్ మొదలగు విషయాలలో సృష్టించబడిన కొత్త పోకడలను గురించి వ్రాయాలంటే ఇక్కడ వీలుపడదు. దాని కోసం మరో పుస్తకం వ్రాయాల్సి వుంటుంది. ఈ విధంగా 'బిద్అతె హసన' పేరుతో కల్పించ బడిన అపమార్గం, అజ్ఞాన అపాయం ఇస్లాంను ఓ సరికొత్త రూపంలో, పరిసరాలలో ఉన్న ఇతర ధర్మాల రూపంలో నిలబెడుతున్నది. ఈ విధంగా ఈ 'బిద్అతె హసన' అనుదినం ముస్లిం సమాజంలో నవీన పోకడల్ని పెంచుతూ ఇస్లాం రూపురేఖలను మార్చివేసే స్థాయికి చేరుకుంటోంది. (తస్మాత్ జాగ్రత్త!).

## 2. అంధానుసరణ

నిరక్షరాస్యులైన ముస్లింలలో చాలామంది తమ పూర్వీకుల అనుసరణలో, సున్నత్తో ఎలాంటి సంబంధంలేని దురాచారాల కోరల్లో దారుణంగా చిక్కుకుని ఉన్నారు. తాము చేసే ఈ ఆచారాలకు ఇస్లాంతో గల సంబంధం ఏమిటి? అని ఆలోచించడానికి వారు సిద్ధం కారు. ఇలాంటి వారు అన్ని కాలాల్లోనూ చెప్పేదొకటే.

بَلْ وَجَدْنَا آبَاءَنَا كَذَٰلِكَ يَفْعَلُونَ (سورة الشعراء:26-74)

అంటే, " మేము మా పూర్వీకులను ఇలా చేస్తుండగా చూశాము. కనుక మేమూ ఇలాగే చేస్తున్నాము." (26-74)

మరికొంతమంది దైవభీతిలేని దుష్ట పండితుల మాటలు విని ఈ ఆచార దురాచారాల శృంఖలాలలో బంధితులయ్యారు. ఇంకా కొంతమంది తమ పరిపాలకుల (వీరిలో చాలా మంది ధార్మిక విశ్వాసాలకు దూరంగా ఉంటారు) పాద చిహ్నాలలో నడుచు కుంటూ సమాధుల వద్ద గడపటం, ఖుర్ఆన్ ఖానీ, ఫాతిహా ఖానీ వంటి సదనాలు ఏర్పాటు చేయటం, మీలాద్ సమావేశాలు నిర్వహించటం వంటి కార్యక్రమాలలో కాలక్షేపం చేస్తూ

teluguislam.net



ఉంటారు. మరికొంత మంది ఆచార సంప్రదాయాల అనుసరణలో ఈ బిద్అతులను అవలంబిస్తుంటారు - అన్ని పరిస్థితులలోనూ ఈ అపమార్గానికి కారణం ఒక్కటే - అదే అంధానుసరణ! (అది పూర్వీకుల పేరుతో జరిగినా, దుష్ట పండితులు చెప్పిన దాని ప్రకారం జరిగినా ఏలినవారి 'పుణ్యమా' అని జరిగినా, ఆచార సంప్రదాయాల వెల్లువలో జరిగినా మొత్తం మీద ఇది ముమ్మాటికీ అంధానుసరణే.

## 3. మహనీయుల మర్యాదలో మితిమీరటం

మహనీయుల, పుణ్యపురుషుల పట్ల మితిమీరిన మర్యాద కూడా ఇస్లాం ధర్మానికి నష్టం చేకూర్చింది. దైవభీతి పరాయణులైన సజ్జనదాసుల సహ చర్యం, వారిపట్ల ప్రేమాభిమానం ధర్మసమ్మతం మాత్రమే కాదు, ధార్మిక దృష్టికోణంతో అది అవసరం కూడా. అయితే ఈ ప్రేమాదరణ అంధానుసరణగా మారినప్పుడే సమస్యలు వచ్చిపడతాయి. ఒక్కోసారి ఆ సజ్జనుల స్వంత అభిప్రాయాలు, సున్నత్‌తో సంబంధంలేని వారి పలుకులు కూడా వారి శిష్యగణానికి ఫక్తు ధార్మిక విషయాలుగానే అనిపిస్తాయి. పుణ్యార్జన సంకల్పంతో వాళ్లు వాటిని ఆచరణలో పెడతారు. ఆఖరికి ఆ సజ్జనుల స్వప్నాలు, వారి వ్యక్తిగత అనుభవాలు, వాళ్ల వృత్తాంతాలు - అన్నీ శిష్యకోటి దృష్టిలో ధార్మిక విధులుగా పరిణమిస్తాయి. ఫలితంగా సామాన్య ప్రజానీకం ముందు అదంతా ధర్మంలో అంతర్భాగంగా పరిచయం చెయ్యబడుతుంది. యదార్థానికి ఇదంతా అతిశయిల్లిన ప్రేమ మూలంగా సంభవించింది. ఈ విధంగా ప్రవక్త (స) విధానంతో ఏ మాత్రం సంబంధంలేని పోకడలు ప్రజా బాహుళ్యంలో స్థానం సంపాదించి, వ్యవస్థీకృతం అయిపోయినాయి. అభిజ్ఞ వర్గాల ప్రకారం; భారత ఉపఖండంలో సూఫీలు ఇస్లాం ధర్మ పరిచయానికి పూనుకున్నప్పుడు ఇక్కడి ప్రజలు (ముస్లిమేతరులు) సంగీతం, గానం పట్ల ఎక్కువ మక్కువ గల వారన్న సంగతిని గమనించారు. అందుకే ఆ మహనీయులు ఇస్లాం ధర్మ పరిచయ కార్యక్రమంలో 'సమా', ఖవ్వాలీ వంటి అంశాలను కూడా ఆవిష్కరించారు. మహనీయుల ఈ పని అప్పటికీ ధర్మ సమ్మతంగా ఉంది; ఇప్పటికీ అది ధర్మసమ్మతమే.

మా దృష్టిలో ఇలాంటి వృత్తాంతాలు కాల్పనికం, సూఫీ మహనీయులపై నింద తప్ప మరేమీకాదు. ఒక వేళ ఇటువంటి సంఘటన ఒకటీ అరా ఎక్కడయినా, ఎప్పుడయినా జరిగినా అది మనకు ప్రామాణికం కాకూడదు. ఎంత గొప్ప సజ్జనులైనా సరే వాడు చేసిన ఏదైనా పని దైవం మరియు దైవప్రవక్త ఆదేశాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు అది మనకు ప్రమాణం కాజాలదు. ఆదర్శం అసలే కాజాలదు - పైకి అది ఎంత యుక్తితో పరమార్థంతో కూడుకున్న విషయంగా కనిపించినా సరే!

## 4. భిన్నాభిప్రాయాలని చెప్పి దాటవేయటం భావ్యమా ?

కొంత మంది ధర్మ ప్రచారకులు బిద్అతులను భిన్నాభిప్రాయంతో కూడిన అంశాలని చెప్పి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సమాజంలో బిద్అతులను (క్రొత్త పోకడలను) వ్యాప్తి చేయటంలో దోహదపడుతున్నారు. ఏదేని విషయంలో ఇరువైపులా బలమైన హదీసులు లేక బలమైన ఆధారాలు ఉన్నప్పుడే భిన్నాభిప్రాయాలు ఏర్పడుతాయి. ఉదాహరణకు నమాజ్‌లో రఫెయదైన్ చేయటం (రెండు చేతులెత్తటం), ఆమీన్ బిగ్గరగా పలకటం వంటి అంశాలున్నాయి. వాటి గురించి ఇరువైపులా ఆధారాలుండటం వల్ల ద్వంద్వాభిప్రాయాలకు ఆస్కారముందని అనవచ్చు. కాని సహీహ్‌హదీసు కాదు కదా, కనీసం బలహీనమైన హదీసు కూడా లేని అంశాలను, ఏ ఒక్క ఆధారం కూడా లేని అంశాలను గురించి, అవి భిన్నాభిప్రాయంతో కూడిన అంశాలని తాపీగా చెప్పి విషయాన్ని దాటవేయటం ఎంత వరకు సమంజసం? రస్మెఫాతిహ, రస్మెఖుల, దస్‌వా, చాలీస్వా, గ్యారవీ, ఖుర్‌ఆన్ ఖానీ, మీలాద్, బర్సీ, ఖవ్వాలీ, సందల్‌మాలీ, చిరాగా, కుండే, ఝుండే మొదలగు విషయాలు ఈ మధ్య పొడసూపిన నవీన పోకడలే. వాస్తవానికి ఒక శతాబ్దికి పూర్వం ఊహామాత్రంగా నైనా ఇలాంటివి ఉన్నట్టు కనిపించవు. కాబట్టి ఇలాంటి కొత్త చేష్టలను "అభిప్రాయ భేదంతో కూడిన అంశాలు" అని చెప్పి చేతులు దులుపుకోవటమంటే పరోక్షంగా అవి పరిఢవిల్లడానికి సహకరించడమే నన్నమాట!

## 5. సున్నతె సహీహ్ (ప్రామాణికమైన విధానం) పట్ల అవగాహనా లోపం

అంతిమ దైవప్రవక్త (సఅసం) వారి ఆదేశాలను శిరసావహించి పాటించటం ప్రతి ముస్లిం విద్యుక్త ధర్మం కావటం వల్ల చాలా మంది ముస్లింలు దైవప్రవక్త (స) వైపుకు మరలించిన ప్రతి విషయాన్నీ సున్నత్‌గా తలపోసి తదనుగుణంగా ఆచరించటం మొదలెడతారు. అది నిజంగా సున్నతేనా? లేక అది దైవప్రవక్త (స) వైపుకు ఉత్తుత్తిగానే మరలింపజేయబడినదా? అనే విషయమై తరచి చూచేవారు కొద్దిమంది మాత్రమే ఉంటారు. ప్రజాసామాన్యం యొక్క ఈ బలహీనత లేక అవగాహనా లోపంవల్ల నిరాధారమైన ఎన్నో విషయాలు జొప్పించబడ్డాయి. వాటిని అనేకమంది ధర్మాచారాలని భావించి, పుణ్యార్జన ఉద్దేశ్యంతో చేసుకుంటూ వస్తున్నారు. మాకు తెలిసినంతవరకు ఎంతోమంది నిజానిజాలు, ప్రామాణిక హదీసులు – బలహీనమైన హదీసుల గురించి స్పష్టంగా తెలిసిన మీదట బలహీనమైన వాటిని వదలి ప్రామాణికమైన వాటిని స్వీకరించటంలో క్షణం సేపు కూడా తాత్సారం చేయలేదు. నిజానిజాలను, ఆధార నిరాధారాలను గురించి క్షుణ్ణంగా తెలిసిన వారు ముందుకు వచ్చి ఈ 'విచక్షణ'ను గురించి జన సామాన్యానికి విడమరచి చెప్పాలి. బిద్అతుల ఊబిలో నుండి ప్రజలను బయటికి తీయాలి. ఇది జ్ఞాన సంపన్నుల బాధ్యత. సత్య ధర్మ ప్రచారం కొరకు నడుం బిగించి

రేయింబవళ్లు చిత్తశుద్ధితో శ్రమిస్తున్న సోదరులకు మేము దీని గురించి అత్యంత వినయంగా మనవి చేసుకుంటున్నాము. అనేక మంది వక్తలు తమ ప్రసంగాలలో, చర్చలలో పరిశోధన చేయకుండానే "హదీసులో చెప్పబడినట్లుగా.." లేక " మహాప్రవక్త (సఅసం) వారు ప్రవచించినట్లుగా..." లాంటి పదాలను విరివిగా – స్థూల దృష్టితో– ఉపయోగిస్తూ ఉంటారు. గుర్తుంచుకోండి – మహనీయ మహమ్మద్ (సఅసం) గారి వైపుకు ఏదేని మాటను మరలించటం అన్నది ఎంతో బాధ్యతతో, బరువుతో కూడుకున్నది. ఈ విషయమై ప్రవక్త (సఅసం) వారు ఏమన్నారో తెలుసా?! "ఎవరయితే ఉద్దేశ్యపూర్వకంగా అసత్య విషయాన్ని నా వైపుకు మరలించాడో అతడు నరకంలో తన స్థానాన్ని నిర్మించుకున్నాడు" అని ఆయన (స) హెచ్చరించారు (సహీహ్ ముస్లిం ఆధారంగా). కాబట్టి ప్రజలకు సన్మార్గం చూపడానికి ఉద్యమించిన వారు అసలు విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకున్న మీదటే, సత్యమని నిరూపితమైన దానిని ప్రజలకు చెప్పాలి. ఇక ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మహాప్రవక్త (స) ప్రవచించారని తెలియజేయబడిన విషయమై విచారించి నిజంగానే ప్రవక్త (స) అలా చెప్పారని నిర్ధారణ అయిన మీదటే దానిని ఆచరణలో పెట్టాలి.

## హదీసు నిరాకరణ ఉపద్రవం

హదీసుల నిరాకరణకు సంబంధించినంత వరకు ఒక విషయం దృష్టిలో ఉంచుకోవాలి. అదేమంటే ముస్లింలలో హదీసులను షరీయత్ పరంగా తిరస్కరించిన వారి సంఖ్య చాలా తక్కువ. అయితే అలాంటి వారిలో కూడా చాలామంది హదీసు లేక సున్నత్ తప్పనిసరి అన్న విషయాన్నయితే అంగీకరిస్తారుగానీ వాటి నుండి పలాయనం చిత్తగించడానికి రకరకాల వంకలు పెట్టి అపారమయిన హదీసు నిధిని సందేహాస్పదంగా నిలబెట్టే ఏహ్యామైన ప్రయత్నాలలో అహోరాత్రులు మునిగి ఉన్నారు. హదీసును నిరాకరించే ప్రబుద్ధుల ఆక్షేపణల్ని అధ్యయనం చేస్తే ముందుకు వచ్చే విషయాలు కడు ఆసక్తికరంగా ఉన్నాయి. వారు వాదించే దాని ప్రకారం, షరీయత్ ఆదేశాల బజారు ఉంది. అందులో కొనుగోల్లుకై వెళ్లిన వారికి అన్ని వస్తువులను పరికించి చూచే స్వేచ్ఛ ఉంది. వారు తమకు నచ్చిన దానిని గ్రహిస్తారు. తమ స్వభావానికి అను గుణంగా ఉన్న వస్తువును కొంటారు. తమకు నచ్చని దానిని అక్కడే పెట్టేస్తారు. హదీసును నిరాకరించే వారి దగ్గర ఉన్న క్రియాత్మక ధోరణి ఇదే. వారిలో కొందరు మహిమల్ని నిరాకరించే వారైతే, మరికొందరు రోజూ ఐదు పూటల నమాజు బదులు రెండు పూటల నమాజు చాలని అంటారు. ఇంకొందరు మూడు నమాజులకు ఒకటి లేదా రెండు పూటల నమాజు సరిపోతుందని అంటారు. వేరొక వ్యక్తి హజ్ మరియు ఖుర్బానీ వంటి క్రియలకు బదులు ఆ పైకాన్ని సంక్షేమ కార్యక్రమాలకై వెచ్చిస్తే మంచిదని సలహా ఇస్తాడు. మరొక వ్యక్తి జకాత్ గురించి వ్యాఖ్యానిస్తూ, స్థితిమంతుడైన వ్యక్తి నుండి

ఎంత సొమ్ము వసూలు చేయాలన్న విషయాన్ని ప్రభుత్వానికే వదలి వేయాలని అంటాడు. దైవప్రవక్త (స)కు విధేయత చూపటం అన్నది ఆయన (స) జీవిత కాలం వరకే పరిమితమనీ, ఇప్పుడు అవసరం లేదని వేరొకడు వ్యాఖ్యానిస్తాడు. ఖుర్ఆన్ ఆదేశాలకు తాత్పర్యం చెప్పేందుకు ఆధునిక యుగంలోని ముఫ్తీలను నియమించాలని ఒకాయన సూచించగా ఈ బాధ్యతను ప్రభుత్వానికి అప్పజెప్పాలని మరొకాయన ఉచిత సలహా ఇస్తాడు. హదీసు నిరాకరణ ఉపద్రవానికి ప్రభావితమైన, పాశ్చాత్య ఆలోచనా సరళికి దాసోహమన్న ప్రగతిశీలక మేధావులు కూడా హదీసులను అనుమానాస్పదంగా చేయడానికి తమ శక్తియుక్తులను ధారబోశారు. నేడు పాశ్చాత్య సమాజాలకు లభించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలే ప్రాచ్య సమాజానికి కూడా ప్రాప్తమవ్వాలన్నది వారి ఏకైక లక్ష్యం. స్త్రీల విశృంఖల వాతావరణం, హక్కులు, గానా బజానా, ఇంకా ఇతరత్రా నీతి బాహ్యతను, అశ్లీలాన్ని వ్యాపింపజేసే పనులు, లంచగొండితనం, వడ్డీ, జూదం, మద్యపానం, వ్యభిచారం వంటి హరామ్ (అధర్మ) పనులకు కూడా ఏదో ఒక రీతిలో, ఏదో ఒక స్థాయిలో షరీయత్ పరంగా పర్మిట్ లభించాలన్నది వారి కోరిక.

## హదీసు వేత్తల సేవలు – ఒక్క చూపులో !

హదీసు తిరస్కారుల ఆక్షేపణలను పరిశీలించడానికి ముందు మనం హదీసుల సంరక్షణ కోసం ఉలమాలు, హదీసువేత్తలు సలిపిన అవిరళ కృషి, వారి అసాధారణ త్యాగాలపై ఓసారి దృష్టిని సారించటం అవసరం. జ్ఞాన జగతిలో 'హదీసుల సంరక్షణ అన్నది ఎంత బ్రహ్మాండమైన కార్యమంటే, దాని గొప్పతనానికి అన్యులు సయితం జోహార్లు అర్పిస్తారు. ప్రఖ్యాత విమర్శకుడు ప్రొఫెసర్ మార్గరెట్ దీని గురించి వ్యాఖ్యానిస్తూ "హదీసు విద్యపై ముస్లింలు గర్వపడటం సమంజసమే" అన్నాడు. మరో విమర్శకుడు గోల్డ్ జీహర్ హదీసు పండితుల సేవల్ని కొనియాడుతూ ఇలా అన్నాడు. " హదీసువేత్తలు ఇస్లాం జగత్తులో ఒక మూల నుంచి ఇంకో మూల వరకు, స్పెయిన్ నుంచి మధ్యాసియా వరకు గాలించారు. ఒక్కో పట్టణం, ఒక్కో పల్లె, ఒక్కో వాడ కాలినడకన తిరిగి హదీసులను సేకరించారు. వాటిని తమ శిష్యగణంలో వ్యాపింపజేశారు. బహుదూరపు బాటసారులు యాత్రీకులు అనే బిరుదులకు ఎవరయినా అర్హులంటే నిస్సందేహంగా వీరే!"

హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి (రజి) కేవలం ఒక్క హదీసును గురించి శోధించడానికి మదీనా నుండి ఈజిప్టుకు ప్రయాణం కట్టారు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (రజి) ఒక్క హదీసును వినడానికి నిరంతరం నెల రోజుల పాటు ప్రయాణం చేశారు. హజ్రత్ మక్హూల్(రహ్మ.లై) హదీసు విద్యను ఆర్జించే నిమిత్తం ఈజిప్టు, సిరియా, హిజాజ్, ఇరాక్ దేశాలను సందర్శించారు. "హదీసు పరిజ్ఞానంకోసం తొలిసారి ఇంటి నుండి బయలు దేరితే ఏడేళ్ళ దాకా ప్రయాణం కొనసాగించాల్సి వచ్చింది" అని ఇమామ్ రాజీ (రహ్మ.లై)

teluguislam.net

చెప్పారు. ఇమామ్ జహబీ (రహ్మ.లై) గారు ఇమామ్ బుఖారీ (రహ్మ.లై) గురించి చెబుతూ, ఆయన బుఖారా పట్టణంలోని పండితుల నుండి హదీసు విద్యను నేర్చుకున్న పిదప బల్ఖ్, బగ్దాద్, మక్కా బస్రా, కూఫా, సిరియా, అస్కిలాన్, హరుస్, మరియు డెమాస్కస్ ఉలమాల నుండి హదీసు జ్ఞానం ఆర్జించారు. యహ్యా బిన్ సయీద్ ఇల్ఖితాన్ (రహ్మ.లై) హదీసు విద్య కోసం తన గురువుగారైన షేబా (రహ్మ.లై) దగ్గర పదేండ్లు గడిపారు. నాఫె బిన్ అబ్దుల్లాహ్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు. "నేను ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) గారి దగ్గర నలభై యేళ్ళో, ముప్ఫయి యేళ్ళో ఉన్నాను. ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో ఆయన సమక్షంలో హాజరయ్యేవాణ్ణి". తాను సయీద్ బిన్ ముసయ్యిబ్ (రహ్మ.లై) శిష్యరికంలో ఇరవై సంవత్సరాలు ఇట్టే గడిపేశాను అని ఇమామ్ జహ్రీ (రహ్మ.లై) చెప్పారు. అబ్దుల్లా బిన్ ముబారక్ (రహ్మ.లై) గారైతే పదకొండు వందల మంది హదీసువేత్తల ద్వారా హదీసు విద్య నేర్చుకున్నారు. ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) తొమ్మిది వందలమంది గురువుల వద్ద హదీసు జ్ఞానమార్జించారు. హెష్షామ్ బిన్ అబ్దుల్లాహ్ 1700 మంది హదీసువేత్తల ద్వారా హదీసు సంపదను పొందారు. అబూ నయీమ్ ఇస్బిహానీ (రహ్మ.లై) 800 మంది హదీసు పండితుల దగ్గర పాఠాలను నేర్చుకున్నారు.

హదీసు పండితులు హదీసు జ్ఞానార్జన కోసం యావజ్జీవితాన్ని దృఢ విశ్వాసంతో అంకితం చేయటమే కాదు, తమ వద్దనున్న మూలధనాన్ని సయితం ఈ బృహత్తర కార్యం కోసం అర్పించారు. ఆ తరువాత తమపై వచ్చి పడిన కఠినాతి కఠినమైన పరీక్షల్ని ఎదుర్కొన్నారు. అయినా ఎన్నడూ ఈ కార్యదీక్షలో వారి అడుగులు తడబడలేదు. ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) తమ గురువర్యులైన రబీ (రహ్మ.లై) గురించి ఇలా వ్రాశారు. "హదీసు విద్యాన్వేషణలో ఆయన ఎంతగా లీనమై పోయారంటే ఈ లక్ష్యసాధన కోసం ఇంటిపై కప్పుపై ఉన్న పెంకుల్ని సయితం అమ్మివేశారు. పేదరిక స్థితి ఎలా ఉండేదంటే చెత్తా చెదారంలో పడి వున్న ఖర్జూరపు ముక్కల్ని ఏరుకుని తినవలసి వచ్చింది." యహ్యాబిన్ మోయీన్ (రహ్మ.లై) గురించి ఖతీబ్ (రహ్మ.లై) పొందుపరచిన ఉల్లేఖనం ఇలా ఉంది. ఆయన హదీసు విద్యను ఆర్జించడానికి పదిన్నర లక్షల దిర్హమ్‌లు ఖర్చుపెట్టారు. ఆఖరికి పరిస్థితి ఎంత వరకు వచ్చిందంటే తొడగటానికి పాదరక్షలు కూడా లేకుండా పోయాయి. అలీబిన్‌ఆసిమ్ వాస్తీ (రహ్మ.లై) హదీసు జ్ఞానం కోసం ఒక లక్ష దిర్హములు ఇమామ్ జహ్మీ (రహ్మ.లై) లక్షన్నర, ఇబ్నెరుస్తుం (రహ్మ.లై) మూడు లక్షలు, హెషామ్ బిన్ అబ్దుల్లాహ్ (రహ్మ.లై) ఏడు లక్షల దిర్హములు ఖర్చుపెట్టారు. ఇమామ్ బుఖారీ (రహ్మ.లై) వంటి స్థితిమంతులు, గారాబంగా పెరిగిన వ్యక్తి హదీసు విద్యకోసం పేదరిక ప్రదేశంలో ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నారో, ఎన్ని పస్తులున్నారో తెలుసుకోవాలంటే ఆయన సహవాసి, సహ విద్యార్థి అయిన అమ్ర్ బిన్‌హఫ్స్ (రహ్మ.లై) వివరించిన ఈ సంఘటనను చదవాలి.

అయన ఇలా వ్రాశారు. "బస్రాలో మేము ముహమ్మద్ బిన్ ఇస్మాయీల్ (బుఖారీ) తో కలసి హదీసు వ్రాసేవారము. కొన్నాళ్ల తరువాత బుఖారీగారు దర్స్ (పాఠం) కొరకు రావటం లేదన్న సంగతి అరాతీయబడింది. వెతుక్కుంటూ మేము అయన ఇంటికి వెళ్ళాము. అయన ఇంట్లో ఓ చీకటి గదిలో ఉన్నారు. విద్యాపీఠానికి రావటానికి అవసరమైన కనీస దుస్తులు కూడా లేని కారణంగా అయన ఇంట్లోనే ఉండి పోవాల్సి వచ్చింది. విచారించగా, ప్రయాణ సామాగ్రి అంతా అయిపోయిందనీ ఆఖరికి దుస్తుల్ని కుట్టించుకోవడానికి కూడా పైసలు లేవని తెలిసింది. విద్యార్థులు తలాకొంత పైకం వేసుకుని బుఖారీ (రహ్మ.లై) కోసం దుస్తులు ఏర్పాటు చేయగా, ఆనాటి నుంచి తిరిగి అయన తరగతులకు రాసాగారు. ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై)హదీసు విద్య కోసం యమన్ వచ్చినపుడు లుంగీలు నేతపని చేసి వాటిని అమ్మేవారు. వాటి అమ్మకం ద్వారా తన జీవనావసరాలు తీర్చుకునేవారు. విద్యార్జన తరువాత యమన్ దేశం నుండి తిరిగి వెళ్ళే సమయానికి రుణ గ్రస్తులైపోయారు. తన పాదరక్షలను సయితం రుణం క్రింద ఇచ్చేసి చెప్పుల్లేకుండానే ప్రయాణం కట్టారు. మార్గమధ్యంలో ఆకలిబాధ తీర్చుకోవడానికిగాను ఒంటెలపై సామాను పెట్టే, సామాను దించే కూలీ పని కూడా చేశారు. వచ్చిన కూలి డబ్బుతో జరుగుబాటు అయ్యేది.

హదీసు విద్యార్జన కోసం, హదీసు పరివ్యాప్తి కోసం పండితులు, హదీసువేత్తలు చేసిన త్యాగాలు వారి ఆకలిదప్పులకు, కఠోరపరిశ్రమకు మాత్రమే పరిమితం కావు–అనేక మంది హదీసువేత్తలు సమకాలీన అధికారమదాంధులైన పరిపాలకుల ఆగ్రహావేశాలకు గురి కావలసి వచ్చింది. బనూఉమయ్యా పరిపాలనాకాలంలో ముహమ్మద్ బిన్ సిరీన్, హసన్ బసరీ, అబ్దుల్లాహ్ బిన్ అబీరాఫె, యహ్యా బిన్ ఉబైద్, ఇబ్నెఅబీ కసీర్ (రహ్మ.లై) లాంటి, ఎన్నదగ్గ హదీసువేత్తలు రాజ్యాధికారుల దురాగతాలకు, వేధింపులకు లోను కావలసి వచ్చింది. బనూ అబ్బాస్ పరిపాలనా కాలంలో ఇమామ్ దారుల్ హజరతుల్ మాలిక్ బిన్ అనస్ (రహ్మ.లై) గారి నగ్నవీపుపై కొరడా ఝుళిపించబడింది. హజ్రత్ సుఫియాన్ సౌరీ వంటి అగ్రశ్రేణి హదీసువేత్తను తుదముట్టించమని ఆదేశమయ్యింది. ఇమామ్ షాఫయి (రహ్మ.లై) గారిని నిర్బంధించి దారుల్ ఖిలాఫాకు కాలినడకన పంపటం జరిగింది. ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై) గారు దైవగ్రంథం, దైవప్రవక్త (స) సున్నత్‌ల కోసం అనుభవించిన అసాధారణమైన జులుం చరిత్రలో ఓ విషాదకరమైన, అధ్యాయంగా మిగిలి పోతుంది. ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) గారి భౌతిక కాయం కారాగారంలోని అత్యంత ఇరుకైన స్థలం నుండి లేపబడింది. ఈ త్యాగధనులపై అల్లాహ్ కోటానుకోట్ల అనుగ్రహాలను కురిపించుగాక! వారు పరిస్థితుల ప్రాబల్యానికి ఎదురీది ఎన్ని ఇక్కట్లు ఎదురయినాసరే అంతిమ దైవప్రవక్త (సఅసం) గారి జ్ఞానజ్యోతిని పెనుగాలుల నుండి సురక్షితంగా ఉంచే తమ వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తించారు.

ధన ప్రాణ త్యాగాలతో పాటు ఆ హదీసువేత్తల పరిశోధనా కృషి కూడా ఎల్లప్పుడూ మన దృష్టిపథంలో ఉండాలి. దైవప్రవక్త (సఅసం) గారి హదీసులను ఎవరి ద్వారానయినా విన్నప్పుడు వాటిని స్వీకరించటంలో వారు ఎంతో జాగ్రత్త వహించేవారు. ఎవరయినా సాక్ష్యం ఇవ్వనంత వరకూ హజ్రత్ అబూబకర్ (ర.అ) హజ్రత్ ఉమర్‌ఫారుఖ్ (ర.అ) లు హదీసును స్వీకరించేవారు కాదు. హజ్రత్ అలీ (ర.అ) గారైతే ఉల్లేఖకుని చేత ప్రమాణం చేయించిన మీదటే అది సత్యమని ధృవీకరించేవారు. హజ్రత్ ఉస్మాన్ (ర.అ) గారు జాగ్రత్తపడే ఉద్దేశ్యంతో వీలయినంత తక్కువగా హదీసులను ఉదాహరించేవారు. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌వూద్ (ర.అ) గారు హదీసును వివరించినపుడు బాధ్యతా భావంతో ఆయన ముఖకవళికలు మారిపోయేవి. హజ్రత్ అనస్ (ర.అ) గారు హదీసును వినిపించినపుడు, తన మాటల్లో ఎక్కడ హెచ్చుతగ్గులు జరిగాయోనన్న భయం చేత, "అవ్‌కమా ఖాల్" (లేదా దైవప్రవక్త - సఅసం- వారు ప్రవచించినట్లుగా) అని అనేవారు. వృద్ధాప్యం కారణంగా తమలో జ్ఞాపకశక్తి సన్నగిల్లిందన్న అనుమానం ఆ ప్రియసహచరుల (రజి అల్లాహు అన్‌హుం) కు ఏమాత్రం కలిగినా వారు హదీసులను వివరించటం మానేసేవారు. హదీసులు వినిపించండని ప్రజలు హజ్రత్ అర్‌ఖమ్ (ర.అ) గారిని ఒకసారి కోరగా, "మేము ముసలివాళ్ళమై పోయాము. జ్ఞాపకశక్తి క్షీణించింది. దైవప్రవక్త (సఅసం) గారి హదీసులను వినిపించమనేది చాలా సున్నితమైన, క్లిష్టతరమైన విషయం" అని సమధానమిచ్చారు. ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (రహ్మా.లై) ఇలా అన్నారు. మేము మదీనావాసులైన ఎంతోమంది హదీసు వేత్తలను ఎరుగుదుము. వారు ఎంతో విశ్వసనీయులైన దైవభీతి పరాయణుల, బైతుల్‌మాల్ (కోశము)నకు అధికారిగా నియమిస్తే ఒక్కపైసా కూడా కాజేయజాలని సద్వర్తనులు చెప్పిన హదీసులను కూడా ఒక్కోసారి స్వీకరించేవారు కారు.

ప్రఖ్యాత హదీసువేత్త యహ్‌యీ బిన్ సయీద్ (రహ్మా.లై) ఇలా చెప్పారు. "మేము ఎంతో మందికి లక్షలాది దిర్హములు సయితం ఇవ్వడానికి జంకేవారం కాము. కాని వారు ఉల్లేఖించిన హదీసులు మాత్రం మాకు స్వీకారయోగ్యం కాలేక పోయేవి. మొయిన్ బిన్ ఈసా (రహ్మా.లై) అనే హదీసు వేత్త చెప్పిన మాటలిలా ఉన్నాయి. " నేను ఇమామ్ మాలిక్ (రహ్మా.లై) గారి ఆధారంగా నుడివిన హదీసులు ఒక్కోటి ముప్ఫయిసార్లు చొప్పున విన్నాను." ముహద్దిస్ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లాహ్ అల్ హర్దీ(రహ్మా.లై) ఇలా పలికారు. "నేను నా గురువుగారైన హషీమ్-రహ్మా.లై -ద్వారా ఉటంకించే హదీసుల్లో ఒక్కో దానిని ఇంచుమించు ముప్ఫయిసార్లయినా విని ఉంటాను." ప్రఖ్యాత హదీసువేత్త ఇబ్రాహీం బిన్ సయీదుల్ జవహరీ (రహ్మా.లై) పలుకులను గమనించండి. "ఒక్కో హదీసు నూరు వర్గాల నుంచి నాకు అందనంతవరకూ ఆ హదీసు విషయంలో నన్ను నేను అనాధగానే భావిస్తాను".

హదీసుల పరిశీలన మరియు పరిశోధన విషయంలో హదీసువేత్తలు నిర్వర్తించిన అమోఘమయిన పాత్రను చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంటుంది. ఈ జాగ్రత్త మరియు

శ్రద్ధాసక్తుల విషయంలో ఆధునిక యుగపు మేధావులు, ప్రగతిశీలక వ్యక్తులు గతించిన ఆ మహనీయుల దరిదాపులకు కూడా చేరలేరు. ప్రముఖ జర్మన్ విమర్శకుడు డా.స్ప్రింగ్ "ఇసాబ ఫీ అహ్వాలుస్సహాబ" ఆంగ్ల పీఠికలో ఇలా వ్రాశాడు.

"ముస్లింల మాదిరిగా 'హదీసు ఉల్లేఖకుల చరిత్ర' (అస్మాఉర్రిజాల్) వంటి బ్రహ్మాండమైన విద్యను ఆవిష్కరించిన జాతి ఏదీ గతించనూ లేదు. వర్తమానంలోనూ అలాంటి జాతిలేదు. ఆ కృషి ఫలితంగా నేడు ఐదు లక్షల మంది ప్రముఖుల స్థితిగతులు తెలుస్తాయి."

హదీసువేత్తలు "అస్మాఉర్రిజాల్" లో ఒక్కో ఉల్లేఖకుని విశ్వాసం, విధానం, నైతికత, దైవభక్తి పరాయణత, నిజాయితీ తత్పరత, విశ్వసనీయత, సదాచారం, జ్ఞాపకశక్తి, విషయావగాహనలను తమపరిశోధనా గీటురాయిపై పరికించారు. ఎవరి భయప్రలోభాలకూ తలొగ్గకుండా, ఎవరి ప్రశంసలనూ ఆశించకుండా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. హదీసులను వక్రీకరించే, హదీసులలో అసత్యాన్ని రంగరించేవారి పేర్లను వేరుపరచారు. ఏదేని హదీసులో ఉల్లేఖకుడు తన తరపున ఏదైనా పదాన్ని పెంచినట్టు కనిపిస్తే దానిని గుర్తుపెట్టారు. ఎక్కడైనా దాని ప్రామాణికతలో తేడా కనబడితే దానిని బహిర్గతం చేయటమే గాకుండా అటువంటి హదీసులను వర్గీకరించారు. ధర్మంలో కొత్తపుంతలు తొక్కి విశ్వాస పరంగా పెడత్రోవపట్టిన వారి హదీసులకు ఒక స్థాయిని జ్ఞాపకశక్తి సన్నగిల్లిన వారి హదీసులకు వేరొక స్థాయిని కల్పించారు. ఉల్లేఖకుల పేర్లు, వంశం పేరు, తాతముత్తాతల పేర్లు, గురువుల పేర్లు ఒకలాగే ఉండి అయోమయం నెలకొనే ప్రమాదం ఉందన్న సందర్భంలో అలాంటి వాటి కోసం వేరుగా కొన్ని నియమాలను నిర్ధారించారు. అలాగే సహీహ్ హదీసుల విషయంలో కూడా వర్గీకరణ పద్ధతిని పాటించారు. ఉల్లేఖకుల సంఖ్యను బట్టి హదీసులకు వేర్వేరు పేర్లు పెట్టబడ్డాయి. సహీహ్ అయినప్పటికీ బాహ్యంలో ఆక్షేపణీయంగా అగుపించిన హదీసుల కోసం వేరుగా నిబంధనావళి తయారు చేయబడింది. హదీసులను ఉల్లేఖించే సమయంలో ఒకే భావార్థాన్ని ఇచ్చే పదాలు వేర్వేరు సందర్భాల కోసం ప్రత్యేకించబడ్డాయి. హదీసు రక్షణ కోసం హదీసు పండితులు నూరుకు పైగా విద్యల (విధానాల)కు పునాది వేశారంటే, వాటి ఆధారంగా వేలాది పుస్తకాలు రచించబడ్డా యంటే వారి విద్యావిషయక సేవలు ఎంత గొప్పవో ఊహించవచ్చు.

## హదీసుపై ఆక్షేపణలు

హదీసుల రక్షణకై హదీసువేత్తలు చేసిన అపారమైన ధనప్రాణ త్యాగాలను, నిరంతర శ్రమను పరిశీలించిన మీదట ఇప్పుడు మనం అసలు విషయం వైపుకు–అంటే, "హదీసు నిరాకరణ" వైపుకు వద్దాం. హదీసును నిరాకరించేవారి అభ్యంతరాలలో కొన్ని ముఖ్యమైన వాటిని ఇక్కడ పొందుపరచటం జరిగింది.

1. బుద్ధికందని హదీసులు నమ్మశక్యం కానివి.
2. ఖుర్‌ఆన్‌కు వ్యతిరేకంగా ఉన్న హదీసులు నమ్మశక్యం కానివి.
3. చారిత్రక సత్యాలకు విరుద్ధంగా ఉన్న హదీసులు విశ్వసనీయం కావు.
4. శాస్త్రీయ అనుభవాలకు, ప్రయోగాలకు విరుద్ధంగా ఉన్న హదీసులు విశ్వాసార్హం కావు.
5. హదీసు ఉల్లేఖకులు మానవమాత్రులే కావటం చేత వారి ఉల్లేఖనాలలో దోషానికి ఆస్కార ముంటుంది. కాబట్టి హదీసువేత్తల పరిశోధనలు పూర్తిగా ఆధారపడదగినవి కావు.
6. సహీహ్ హదీసులతో పాటు బలహీనమైన హదీసులు, కాల్పనిక హదీసులుకూడా కలగలసినపుడు హదీసువేత్తలు తమ మనోనేత్రాన్ని, మేధస్సును ఉపయోగించి వాటి ప్రకారం హదీసులను స్వీకరించారుకదా! అటువంటప్పుడు వారి కృషిలో కూడా పొరపాట్లు జరిగి ఉండవన్న గ్యారంటీ ఏముంది?
7. ఏ హదీసులలోనయితే అశ్లీల ప్రస్తావన ఉందో అవి నమ్మశక్యం కానివి.
8. హదీసు ఇమాములలో అనేకులు పారసీకులు, వారు ఇరానీ ప్రభుత్వంతో కుమ్మక్కయి ఇస్లాం విచ్ఛిన్నం కొరకు కుట్ర పన్ని అసంఖ్యాకమయిన హదీసులను సృష్టించారు.
9. హదీసుల క్రోడీకరణాకార్యం మహాప్రవక్త (సఅసం) పరమపదించిన రెండువందల సంవత్సరాల తరువాత జరిగింది. కనుక దీనిని విశ్వసించటం సాధ్యం కాదు. హదీసుల విషయంలో వీరి ఆక్షేపణలన్నింటికీ వివరంగా సమాధానమివ్వటానికి ఇక్కడ వీలుపడదు. అందుచేత హదీసుల క్రోడీకరణకు సంబంధించి వారు చేసిన చివరి ఆక్షేపణ (9వది)కు కూలంకషంగా సమాధానం ఇవ్వడంతోనే సరిపుచ్చదలిచాము.

## హదీసుల క్రోడీకరణ

హదీసుల క్రోడీకరణా ప్రక్రియ మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) పరమపదించిన రెండువందల లేక రెండువందల యాభై సంవత్సరాల తరువాత ఇమామ్ బుఖారీ, ఇమామ్ ముస్లిం, ఇమామ్ అబూదావూద్, ఇమామ్ నసాయి, ఇమామ్ ఇబ్నెమాజ (రహ్మ.లై)ల కాలంలో మొదలయింది. అందుచేత ఈ హదీసుల సేకరణ ఏ విధంగానూ విశ్వసనీయం కాదు అన్నది వారి ఆక్షేపణ.

ఈ సందర్భంగా అన్నింటికన్నా ముందు ఒక అపోహను దూరం చేయదలిచాము. అదేమంటే, దైవప్రవక్త (సఅసం)గారి కాలంలో వ్రాత లేక పుస్తక ప్రచురణల రివాజు సర్వసామాన్యం కాలేదు. ప్రజలు జ్ఞాపకశక్తిపైనే ఆధారపడేవారు. అదీగాక, దైవప్రవక్త (సఅసం) గారి వద్ద శాశ్వతంగా లేఖకులుగా పనిచేసిన ప్రియసహచరుల(ర.అ) పేర్లను కూడా దిగువనిస్తున్నాము. అవసరం ఏర్పడినప్పుడల్లా దైవప్రవక్త(స) ఆ లేఖకుల చేత వివిధ తెగలతో

చేసుకున్న ఒడంబడికలను గురించి వ్రాయించేవారు. ఉత్తరాలు, లెక్కలు, ప్రభుత్వాదేశాలు, ధార్మిక అంశాలు మొదలైన వివరాలను కూడా వ్రాతపూర్వకంగా రికార్డు చేయించేవారు. ఒక్కో సహాబీ (సహచరుడు) ఒక్కో విధిని ప్రత్యేకంగా నిర్వహించేవారు చరిత్ర గ్రంథాలలో ఈ విషయం పొందుపరచబడి ఉంది. వారి పేర్లు ఇవి.

1. హజ్రత్ ఖాలిద్ బిద్ సయీద్ బిన్ అస్ (ర.అ) 2. హజ్రత్ ముగైర బిన్ షేబ (ర.అ). 3. హజ్రత్ హుసైన్ బిన్ సమీర్ (ర.అ) 4. హజ్రత్ జహీమ్ బిన్ సలత్ (ర.అ) 5. హజ్రత్ హుజైఫ బిన్ యమాన్ (ర.అ) 6. హజ్రత్ మాఖీబ్ బిన్ అబీ ఫాతిమా (ర.అ) 7. హజ్రత్ అబ్దుల్లా బిన్ అర్ఖమ్ (ర.అ) 8. హజ్రత్ అలా బిన్ ఉఖబ (ర.అ) 9. హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ (ర.అ) 10. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫాన్ (ర.అ) 11. హజ్రత్ ముఆవియ బిన్ అబీ సుఫ్యాన్ (ర.అ) 12. హజ్రత్ అలీ బిన్ అబీ తాలిబ్ (ర.అ) 13. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ అన్సారీ (ర.అ) 14. హజ్రత్ హాన్జల బిన్ రబీ (ర.అ) 15. హజ్రత్ అలా బిన్ హజ్రమీ (ర.అ) 16. హజ్రత్ అబాన్ బిన్ సయీద్ (ర.అ) 17. హజ్రత్ ఉబై మిన్ కాబ్ (ర.అ).

దైవప్రవక్త (సఅసం) కాలంలోని మరికొందరు ప్రియసహచరుల పేర్లు దిగువనివ్వబడుతున్నాయి. వారు దైవప్రవక్త (సఅసం) సన్నిధిలో సేవకులుగానయితే ఉండలేదు గాని చదవడం, వ్రాయటం వారికి వచ్చు. వారి పేర్లు ఇవి:

1. హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ (ర.అ) 2. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అ) 3.హజ్రత్ ఫాతిమా బిన్తె ఖత్తాబ్ (ర.అన్హా) 4. హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) 5.హజ్రత్ ఖబ్బాబ్ బిన్ అరత్ (ర.అ) 6. హజ్రత్ సయీద్ బిన్ జైద్ (ర.అ) 7. హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) 8. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) 9. హజ్రత్ అబ్దుల్లా బిన్ అబీ ఔఫా (ర.అ) 10. హజ్రత్ సాద్ బిన్ ఉబాద (ర.అ) 11. హజ్రత్ సముర బిన్ జన్దుబ్ (ర.అ) 12. హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ అస్ (ర.అ) 13. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (ర.అ) 14. హజ్రత్ హాజిబ్ బిన్ అబీ బల్తఅ (ర.అ) 15. హజ్రత్ అబూహురైర (ర.అ) 16. హజ్రత్ రాఫె బిన్ ఖదీజ్ (ర.అ) 17. హజ్రత్ అబూరాఫె మిస్రీ (ర.అ).

దైవప్రవక్త (సఅసం) సమక్షంలో వివిధ సేవలిందించడంతో పాటు సహాబాక్రామ్ (ర.అ) , తమ తమ అభిరుచికి, కోర్కెకనుగుణంగా దైవప్రవక్త (సఅసం) గారి పలుకులనూ ఆచరణలను నోట్ చేసుకునే వారు. కొంత మంది ప్రియసహచరులకైతే ప్రవక్త (సఅసం తన హదీసులను వ్రాసుకునేందుకు అనుమతి ఇచ్చారు. హజ్రత్ రాఫె బిన్ ఖదీజ్ (ర.అ ఇలా అంటున్నారు– " మేము దైవప్రవక్త (సఅసం) సన్నిధికి వెళ్ళి, ' ఓ దైవప్రవక్తా మేము మీ నోట ఎన్నో విషయాలను వింటున్నాము. వాటిని లిఖిత పూర్వకంగా

భద్రపరుస్తున్నాము. ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటీ?' అని ప్రశ్నించగా, "వ్రాసుకోండి. ఇందులో ఎలాంటి ఆక్షేపణీయం లేదు" అని బదులిచ్చారు. హజ్రత్ అబూరాఫె మిస్రీ(ర.అ) మహాప్రవక్త (సఅసం) నుండి హదీసులను వ్రాసుకునే అనుమతి కోరగా ఆయన (స) అందుకు అనుమ తించారు. హజ్రత్ అనస్ (ర.అ) కథనం ప్రకారం ఒక వ్యక్తి వచ్చి, తనకు హదీసులు జ్ఞాపకముండటం లేదని విన్నవించుకోగా, "నీచేతి సహాయం పొందు" (అంటే - వ్రాసుకో) అని దైవప్రవక్త (సఅసం) వారు ఉపదేశించారు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ అమ్ర్ బిన్ అస్ (ర.అ) ఇలా తెలియజేశారు. దైవప్రవక్త (సఅసం) గారి పవిత్రనోట ఏది విన్నా నేను దానిని వ్రాసుకునేవాణ్ణి. దాన్ని బాగా కంఠస్థం చేసుకోవాలన్నది నా ఉద్దేశ్యం. అయితే ఇలా చేయడాన్ని గమనించిన ఖురైషులు నన్ను వారించారు. ముహమ్మద్ (సఅసం) గారు కూడా మానవమాత్రులే కదా, ఆయన ఎప్పుడైనా కోపంలో ఏదైనా అనేసే అవకాశం ఉంది కదా! అని వాళ్లు నాకు నచ్చచెప్పారు. అందువల్ల నేను వ్రాసుకోవటం మానేశాను. సందర్భవశాత్తు ఈ సంగతిని దైవప్రవక్త (సఅసం) గారి సమక్షంలో ప్రస్తావించగా, "నా ద్వారా ఏది విన్నా తప్పకుండా వ్రాసుకోండి. ఎవరి ఆధీనంలో నా ప్రాణముందో ఆయన సాక్షిగా (చెబుతున్నాను)! నా నోట సత్యం తప్ప మరో మాట వెలువడదు" అని మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు చెప్పారు. హజ్రత్ జైద్ బిన్ సాబిత్ (ర.అ) గారినైతే మహాప్రవక్త (సఅసం) విదేశీ భాషను చదవటం, వ్రాయటం నేర్చుకోమని ప్రత్యేకంగా ఆదేశించారు. "ఖుర్ఆన్ తప్ప నా నుండి మరో విషయాన్ని లిఖించండి" అని ఉన్న హదీసును గురించి కూడా ఇక్కడ వివరించడం అవసరం. ఖుర్ఆన్ అవతరణ సమయంలో దైవప్రవక్త (స) ఖుర్ఆన్ వచనాలతో పాటు వాటికి వ్యాఖ్యానంగా, తాత్పర్యంగా పలికినదంతా సహచరులు (ర.అ) ఒకే చోట వ్రాసుకునేవారు. అది గమనించిన దైవప్రవక్త (సఅసం) "మీరు వ్రాసేదేమిటి?" అని అడిగారు. "తమరు ఏదైతే సెలవిస్తున్నారో అదంతా లిఖిస్తున్నాము" అని ప్రియసహచరులు (ర.అ) బదులిచ్చారు. అది విని "ఏమిటి? దైవగ్రంథంతో పాటు మరో గ్రంథం కూడా లిఖించబడుతున్నదా? దైవగ్రంథాన్ని వేరుగా, స్వచ్ఛంగా ఉంచండి" అని ఉపదేశించారు. దైవప్రవక్త (సఅసం) గారి ఈ పలుకుల వల్ల స్పష్టంగా అర్థమయ్యేదేమిటంటే, ప్రవక్త సహచరులు ఖుర్ఆన్ వాక్యాలతో పాటు వాటి భావాన్ని (హదీసులను) కూడా ఒకే చోట గ్రంథస్థం చేస్తుండగా వాటిని వేర్వేరుగా ఉంచమని మాత్రం ప్రవక్త (సఅసం) ఆదేశించారు. అంతేగాని హదీసులను లిఖించరాదన్నది. దాని ఉద్దేశ్యం ఎంతమాత్రం కాదు ఈ వివరాల తరువాత దైవప్రవక్త (సఅసం) (హిజ్రీ 11 వరకు) కాలంలో రూపొందిన లేఖనాలు, హదీసు క్రోడీకరణల దృష్టాంతానికి వద్దాం. దైవప్రవక్త (సఅసం) గారి పలుకులు, ఆచరణలతో పాటు, ఆయన (స) వ్రాయించిన లేఖలు, చేసుకున్న ఒడంబడికలు, ప్రభుత్వ

అధికారులకు జారీ చేసిన ఆజ్ఞలు, సూచనలు అన్నీ హదీసులుగా వ్యవహరించబడతాయన్న సంగతిని ఇక్కడ మనం గుర్తుంచుకోవాలి.

## దైవప్రవక్త (స), దైవప్రవక్త ప్రియసహచరుల (ర.అన్హుం) కాలాల్లో (హిజ్రీ.శ.110 వరకు) హదీసుల గ్రంథస్థం మరియు క్రోడీకరణ

**1. కితాబుస్సదఖ:** హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) కథనం ప్రకారం దైవప్రవ (సఅసం) తన జీవితంలోని చివరి రోజుల్లో ప్రభుత్వ అధికారులకు పంపే ఉద్దేశ్యంతో "కితాబుస్సదఖ" వ్రాయించారు. అందులో పశువుల జకాత్ గురించిన అంశాలున్నాయి.
(తిర్మిజీ)

**2. సహీఫ అమ్ర్ బిన్ హజమ్:** దైవప్రవక్త (సఅసం) యమన్ గవర్నర్ హజ్రత్ అమ్ర్ బిన్ హజమ్ (ర.అ) ఒక సూచనా పత్రం వ్రాయించి పంపారు. అందులో తిలావతె ఖుర్ఆన్ నమాజ్, జకాత్, తలాఖ్, ఇత్ఖ్ (బానిసకు స్వేచ్ఛ నొసగటం), ఖిసాస్ (హతునికి ర పరిహారం), దియత్ (రక్త శుల్కం), ఇంకా విద్యుక్త ధర్మాలు సంప్రదాయాలు, ఘోర అపరాధాల ఇత్యాది విషయాలను గురించి వివరంగా పొందుపరిచారు.
(అహ్మద్, అబూదావూద్, నసాయి, దారెఖుత్నీ, హాకిమ్)

**3. సహీఫ అలీ:** దైవప్రవక్త (సఅసం) గారు హజ్రత్ అలీ (ర.అ) పేర ఒక సూచనాపత్ర వ్రాయించి ఇచ్చారు. దాని గురించి హజ్రత్ అలీ (ర.అ) ఇలా అంటున్నారు. దైవసాక్షి! వ వద్ద దైవగ్రంథం మరియు సహీఫా తప్ప మరో పుస్తకం చదవటానికి ఉండేది కాదు. సహీఫాను దైవప్రవక్త (సఅసం) ప్రసాదించారు. అందులో జకాత్ అంశాలు పొందు పరచబ ఉన్నాయి.
(అహ్మద్)

**4. సహీఫ వాయల్ బిన్ హజ్ర్:** హజ్రత్ వాయల్ బిన్ హజ్ర్ (ర.అ) తన ప్రాంతమైన హజర్మోత్‌కు ప్రయాణం కట్టినపుడు మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఆయన కొర నమాజ్, రోజా, జకాత్, నికాహ్, వడ్డీ, మద్యపానం తదితర అంశాలకు సంబంధించి సహీఫా నొకదాన్ని తయారు చేయించి ఇచ్చారు.
(తిర్మి

**5. సహీఫ సాద్ బిన్ ఉబాదా (ర.అ):** హజ్రత్ సాద్ బిన్ ఉబాద (ర.అ) స్వయం దైవప్రవక్త (సఅసం) నుండి హదీసులు విని ఈ సహీఫాను సంకలనం చేశారు (తిర్మి

**6. సహీఫ సమురా బిన్ జున్దుబ్ :** హజ్రత్ సమురా బిన్ జున్దుబ్ (ర.అ) ఈ సహీఫాను దైవప్రవక్త (సఅసం) గారి పవిత్ర జీవిత కాలంలోనే తయారు చేశారు. తరువాత అది ఆయన పుత్రుడు హజ్రత్ సల్మాన్ (రహ్మ.లై) భాగంలోకి వచ్చింది. (హిఫాజతె హదీస్)

**7. సహీఫ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ :** హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ (ర.అ)గారు సంకలనం చేసిన ఈ సహీఫ హజ్ నియమ నిబంధనలకు సంబంధించిన హదీసులతో కూడుకున్నది. (ముస్లిమ్)

**8. సహీఫ అనస్ బిన్ మాలిక్ :** దైవప్రవక్త (సఅసం) ప్రత్యేక సేవకులుగా ఉన్న హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) ప్రవక్తగారి హదీసులను విని స్వయంగా లిఖించారు. తరువాత వాటిని దైవప్రవక్త (సఅసం) కు వినిపించి సత్యమని ధృవీకరించుకున్నారు. (హాకిమ్)

**9. సహీఫ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ :** హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (ర.అ) దగ్గర హదీసులతో కూడిన పుస్తకాలు అనేకం ఉండేవి (తిర్మిజీ). ఆయన (ర.అ) మరణించే నాటికి ఆ పుస్తకాలు ఒక ఒంటె మోయగలిగినన్ని ఉండేవి. (ఇబ్నెసాద్)

**10. సహీఫ సాదిఖ :** హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ అస్ (ర.అ) దగ్గర హదీసుల ఓ పెద్ద నిధి ఉండేది. వాటి గురించి ఆయన స్వయంగా ఇలా చెప్పేవారు. "ఇది సాదిఖ (సత్యవంతమైనది). దీనిని నేను స్వయంగా దైవప్రవక్త (సఅసం) నోట విని లిఖించాను." (దారిమీ)[1]

**11. సహీఫ ఉమర్ బిన్ ఖత్తాబ్ :** ఈ సహీఫాలో దానధర్మాలు మరియు జకాత్ గురించిన ఆదేశాలు ఉండేవి. దీని గురించి ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) ఇలా అన్నారు. 'నేను హజ్రత్ ఉమర్ (ర.అ) గారి పుస్తకాన్ని స్వయంగా చదివాను. (ముఅత్తా ఇమామ్ మాలిక్)

**12. సహీఫ ఉస్మాన్ :** ఈ సహీఫాలో జకాత్‌కు సంబంధించిన ఆదేశాలన్నీ పొందు పరచబడ్డాయి. (బుఖారీ)

**13. సహీఫా అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్:** హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్వూద్ (ర.అ) గారి పుత్రులు హజ్రత్ అబ్దుర్రహ్మాన్, ఈ సహీఫాను తన తండ్రిగారు స్వహస్తాలతో వ్రాసారని పట్టేసి మరీ చెబుతుండేవారు.

---

1. సయ్యద్ అబూబకర్ గజ్నవీ (రహ్మ.లై) పరిశోధన ప్రకారం "సహీఫయె సాధిఖ" లో 5,374కి పై చిలుకు హదీసులు ఉండేవి. బుఖారీ, ముస్లింలలో పునరాగమనం కాని హదీసులు 4 వేలకు మించలేదన్న సంగతి ఇక్కడ గమనార్హం. (కితాబె హదీస్ అహదె నబవీ).

**14.ముస్నద్ అబూహురైర:** దీని ప్రతులు సహాబా కాలంలోనే వ్రాయబడ్డాయి. దీని నకలు ఒకటి హజ్రత్ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ (రహ్మా.లై) తండ్రియగు అబ్దుల్ అజీజ్ మర్వాన్ (రహ్మా.లై) - ఈజిప్టు గవర్నర్ (మరణం-86) వద్ద ఉండేది. (బుఖారీ)

**15.ఖుత్బా ఫతె మక్కా :** ఒక యమన్ వాసి అయిన అబూషాహ్ అభ్యర్థనపై దైవప్రవక్త (సఅసం) తన సవివరమైన ప్రసంగాన్ని వ్రాసేందుకు ఆదేశించారు. (బుఖారీ)

**16.రివాయాత్ హజ్రత్ ఆయిషా సిద్ధీఖా (ర.అన్హా):** హజ్రత్ ఆయిషా సిద్దీఖా (ర.అ) గారి ఉల్లేఖనాలను ఆమె శిష్యుడు ఉర్వ బిన్ జుబైర్ (ర.అ) వ్రాతపూర్వకంగా భద్రపరిచారు.

**17.సహీఫ సహీహ:** ఈ సహీఫాను హజ్రత్ అబూహురైర (ర.అ) సంకలనం చేసి తన శిష్యుడైన హిమామ్ బిన్ ముంబ (రహ్మా.లై)కు డిక్టేట్ చేశారు. ఇందులో 138 హదీసులు ఉన్నాయి. వాటిలో చాలా వరకు గుణగణాలతో ముడిపడిన హదీసులే. ఈ సహీఫా భారత్, పాక్‌లలోనూ ప్రచురితమయ్యింది. హజ్రత్ అబూహురైర (ర.జి) గారి మరణం హిజ్రీ శకం. 59వ ఏట సంభవించింది. దీన్ని బట్టి అత్యంత విలువైన ఈ చారిత్రక రచన సహాబా కాలం నాటి విశిష్టమైన జ్ఞాపికగా నిలిచిపోతుంది. ఈ సహీఫా యొక్క ఒక ప్రతి 6వ శతాబ్ధిలో లిఖించబడింది. ప్రముఖ పరిశోధకుడు డా.హమీదుల్లాహ్ (భారతదేశంలో జన్మించిన ఈ మేధావి ప్రస్తుతం పారిస్‌లో ఉన్నారు) డెమాస్కస్‌కు చెందిన జాహిరియ లైబ్రరీలో దీన్ని కనుగొన్నారు. కాగా ఈ సహీఫా యొక్క మరో ప్రతి 12వ శతాబ్దిలో లిఖించబడింది. దానిని బెర్లిన్ లైబ్రరీ నుండి వెలికి తీసిన ఘనత కూడా డా.హమీదుల్లాహ్ గారికే దక్కింది. ఈ రెండు ప్రతుల్లోని అన్ని హదీసులు ఒకే విధంగా ఉన్నాయి. వాటిలో ఒక్క అక్షరం కూడా తేడా లేదు. సహీఫా హిమామ్ బిన్ ముంబగా కూడా వ్యవహరించబడే ఈ సహీఫా సహీహ్‌లోని హదీసులన్నీ యథాతథంగా ముస్నద్ అహ్మద్‌లో లభించటమే గాకుండా సిహాసిత్తాగా పేరుమోసిన గ్రంథాలన్నింటిలోనూ అవి హజ్రత్ అబూహురైర (ర.అ) రెఫరెన్సు ద్వారా లభిస్తాయి. దీన్ని బట్టి తెలిసేదేమిటంటే హదీసులు దైవప్రవక్త (సఅసం) మరియు ప్రియ సహచరుల (ర.అన్హు) కాలంలోనే గ్రంథస్థం కాసాగాయి. అదీ గాక సహీఫాలలో ఉన్న హదీసులన్నీ ముస్నద్ అహ్మద్ మరియు సిహాసిత్తా (షడ్నిజాలు)కు చెందిన గ్రంథాలలో హెచ్చుతగ్గులు లేకుండా లభిస్తాయి. హదీసుల ప్రామాణికతకు ఇంతకన్నా రుజువు ఇంకేం కావాలి?

**18.సహీఫ బషీర్ బిన్ నహీక్ :** హజ్రత్ అబూహురైర (ర.అ) గారి వద్ద శిష్యరికం చేసిన మరో శిష్యుడు బషీర్ బిన్ నహీక్ (రహ్మా.లై) దీనిని సంకలనం చేశారు. దీనిని హజ్రత్ అబూహురైరకు వినిపించి మరీ ధృవీకరణ చేసుకున్నారు.(జామె బయానుల్ ఇల్మ్)

teluguislam.net



**19. ముక్తూబాతె హజ్రత్ నాఫె :** ఈ మక్తూబాత్‌లను హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) గారు డిక్టేట్ చేయగా, హజ్రత్ నాఫె(ర.అ) లిఖించారు. (దారిమి)

**20. ఖుతూత్ వ వసాయిఖ్ :** హదీసు పుస్తకాలతో పాటు ఆయన (సఅసం) వ్రాయించిన ఉత్తరాల, ఒడంబడికల సంఖ్య వందల్లో ఉంది. వాటిలో కొన్ని ఇవి:

అ) సంవిధాన ఒడంబడిక: హిజ్రత్ తరువాత మదీనాపురములో ఇస్లామీయ రాజ్యానికి పునాది వేయగానే ఆయన (స) ముస్లిములు - ముస్లిమేతరుల హక్కులు- బాధ్యతలకు సంబంధించిన 53 ప్రకరణల సంవిధానిక ఒడంబడిక నొకదాన్ని నిర్ధారించారు. అది అప్పటికప్పుడు వ్రాతపూర్వకంగా భద్రపరచబడింది. (ఇబ్నెహిషామ్)

ఆ) హుదైబియా ఒప్పందం తరువాత దైవప్రవక్త (సఅసం) రోము, గ్రీకు చక్రవర్తులకు, మఖూఖస్ మరియు నజాషీ చక్రవర్తులకు, బహ్రైయిన్, అమ్మాన్, డెమాస్కస్, యమామ, నజద్, దూతుల్ జందల్ మరియు హుమైర్ తెగ సర్దారులకు సందేశప్రధానమైన ఉత్తరాలు పంపించారు. (దైవప్రవక్త(స) రాజకీయ జీవితం)

ఇ) ఒక సైనికబృందాన్ని యుద్ధానికి పంపిస్తూ దైవప్రవక్త (స) సేనాధిపతికి ఒకలేఖ వ్రాయించి ఇచ్చారు. ఫలానా చోటికి వెళ్ళే దాకా ఈ లేఖను తెరచి చదవరాదని కూడా ఆదేశించారు. ఆ స్థలానికి చేరిన తరువాతనే సేనాధిపతి ఉత్తరం తెరచి దైవప్రవక్త (సఅసం) సూచనలను ప్రజలకు వినిపించారు. (బుఖారి)

ఈ) హిజ్రత్ చేస్తున్నప్పుడు సురాఖా బిన్ మాలిక్‌కు “ పర్వానా అమన్” ను వ్రాయించి ఇచ్చారు (ఇబ్నెహిషామ్)

ఉ) తన బానిస హజ్రత్ రాఫె(ర.అ) మరియు హజ్రత్ అలాయి (ర.అ) లకు స్వేచ్ఛ నొసంగేటప్పుడు వ్రాతపూర్వకంగా స్వాతంత్ర్య హామీని ఇచ్చారు. (ముకద్దమా సహీఫయె హమ్మామ్, ముస్నద్ అహ్మద్)

ఊ) హి.శ.2వ ఏట బనీ జమ్రాతెగతో, 5వ ఏట ఫరాజ్ మరియు బనీ గిత్ఫాన్‌తో, 6వ ఏటమక్కా కురైషులతో, 9వ ఏట అకీదర్ బిన్ అబ్దుల్ మాలిక్‌తో వ్రాత పూర్తకమైన ఒప్పందాలు జరిగాయి. (తబ్రానీ, ఇబ్నెసాద్, ఇబ్నెహిషామ్, అల్ వసాయిఖ్)

క) ఖైబర్‌కు చెందిన ఒక యూదుడు ఒక సహాబీని హత్యచేసినందుకు ‘దియత్’ చెల్లించవలసిందిగా వ్రాతపూర్వకమైన ఆదేశం జారీ చేయబడింది. (బుఖారీ, ముస్లిం)

చ) యమన్ గవర్నర్ అయిన హజ్రత్ ముఆజ్ (ర.అ) గారి అబ్బాయి చనిపోయి నప్పుడు వ్రాతపూర్వకంగా సంతాప సందేశం పంపించారు. (ముస్తద్రక్ హాకీమ్)

ట) మక్కా వాసులకు ఆహార పదార్థాలను సరఫరా చేయటం అపరాధమని హజ్రత్

సుమామ(ర.అ)కు లిఖిత పూర్వకంగా సూచనలు జారీ చేశారు. (ఫత్‌హుల్ బారీ)

త) హ్రజత్ బిలాల్ బిన్ హారిస్ ముజ్‌ని (ర.అ)కి ఖుదస్ పర్వతం వద్ద స్థలం ఇవ్వమని లిఖితపూర్వకమైన ఆజ్ఞాపత్రం జారీ చేశారు. (అబూదావూద్)

ప) వివిధ తెగల పేర 'దియత్' (రక్తశుల్కం) కు సంబంధించిన వివరాలను వ్రాయించి పంపించారు. (ముస్లిం)

## తాబయీన్‌ల కాలంలో (హి.శ.181 వరకు) హదీసు క్రోడీకరణ:

తాబయిన్‌ల (ప్రవక్త ప్రియసహచరుల తరువాతి తరం) కాలంలో హదీసు సంరక్షకుల ఓ సమూహం తయారై అది, దైవప్రవక్త (స) కాలంలోనూ, సహాబా కాలంలోనూ లిఖించబడిన, సేకరించబడిన హదీసులతో పాటు ఇంకా ఇతర హదీసులను కూడా చేర్చి హదీసుల ఓ భారీ నిధిని తయారు చేశారు. ఈ కాలంలోని కొన్ని రచనలు ఇవి:

1. హ్రజత్ ఉర్వ (ర.అ) గారు యుద్ధాలకు సంబంధించిన హదీసులను సంకలనం చేశారు. (తహ్‌జీ బుత్తహ్‌జీబ్: సం-7)
2. హ్రజత్ తావుస్ (రహ్మ.లై) గారు "దియత్" గురించిన హదీసులను సేకరించారు. (బైహఖీ)
3. హ్రజత్ ఖాలిద్ బిన్ మాదాన్ అల్ కలాయి (రహ్మ.లై) వివిధ హదీసులను సేకరించారు. (తజ్‌కి రతుల్ హుఫ్ఫాజ్: సం-1)
4. హ్రజత్ వహాబ్ బిన్ ముంబ (రహ్మ.లై) గారు హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (ర.అ) గారి ఉల్లేఖనాల సంకలనాన్ని రూపొందించారు. (తహ్‌జీ బుత్తహ్‌జీబ్)
5. హ్రజత్ సల్మాన్ (రహ్మ.లై) లష్కరీ కూడా హ్రజత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (ర.అ) గారి ఉల్లేఖనాల సంకలనాన్ని రూపొందించారు. (తహ్‌జీ బుత్తహ్‌జీబ్)
6. హ్రజత్ అబూ జినాద్ (రహ్మ.లై) తన గురువుగారి నుండి ధర్మాధర్మాలకు (హలాల్-హరాంలకు) సంబంధించిన హదీసులన్నింటినీ లిఖించారు. (జామె బయానుల్ ఇల్మ్: సం-1)
7. ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) హదీసులకు సంబంధించిన ప్రామాణికమైన సంకలనాన్ని "ముఅత్తా ఇమామ్ మాలిక్" పేరుతో తయారు చేశారు. హదీసు గ్రంథాలలో దీనికున్న విశిష్ఠ స్థానం జగద్విదితమే.
8. ముహమ్మద్ బిన్ ముస్లిం బిన్ షిహాబ్ జహ్రీ (రహ్మ.లై) గారు తన విద్యాభ్యాస కాలంలో సునన్ మరియు ఆసారె సహాబా గురించి రచన చేశారు. (జామె బయానుల్ ఇల్మ్: సం1)
9. హ్రజత్ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ (రహ్మ.లై) తన ఖిలాఫత్ కాలంలో (హిజ్రీ 99వ సంవత్సరం సఫర్ మాసంలోనూ, హిజ్రీ 101 వ సంవత్సరం రజబ్ నెలలోనూ)

teluguislam.net



హదీసుల క్రోడీకరణ కోసం ప్రభుత్వ స్థాయిలో ఏర్పాట్లు చేయించారు. ఈ ఆశయం కోసం ఆయన ఇస్లామీయ రాజ్యంలోని హదీసు విద్యాకోవిధులందరికీ హదీసులను సేకరించవలసిందిగా ఫర్మానా జారీ చేశారు. తత్ఫలితంగా ఎన్నో హదీసు సంకలనాలు రాజధాని డెమాస్కస్‌కు చేరుకున్నాయి. ఈ హదీసు సంకలనాలను పరిశీలించి, వాటిని క్రమబద్ధీకరించే బాధ్యత ప్రఖ్యాత తాబయి, హదీసు విద్వాంసులు అయిన ముహమ్మద్ బిన్ ముస్లిం బిన్ షిహాబ్ జుహ్రీ (మరణం హిజ్రీ124)కి అప్పగించబడింది. ఆయన చేసిన నకళ్లు ఇస్లామీయ రాజ్యంలోని మారు మూలలకు సయితం పంపబడ్డాయి.

ఈ కాలంలోనే హదీసు క్రోడీకరణలో పాలుపంచుకున్న ఇతర హదీసువేత్తల పేర్లు దిగువనిస్తున్నాము.

1. అబ్దుల్ అజీజ్ బిన్ జరీహ్ అల్ బసరీ (రహ్మ.లై) మక్కా ముకర్రమాలో నివసించేవారు. ఈయన హిజ్రీ. 150 లో కన్నుమూశారు.
2. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ (రహ్మ.లై) మదీనా మునవ్వరాలో ఉండేవారు. ఈయన హి.శ. 151లో తనువు చాలించారు.
3. సయీద్ బిన్ రాషిద్ (రహ్మ.లై) యమన్‌లో ఉండేవారు. ఈయన హి.శ. 153 లో పరమపదించారు.
4. సయీద్ బిన్ ఉరూబ (రహ్మ.లై) బస్రాలో నివసించేవారు. ఈయన హి.శ. 156 లో మరణించారు.
5. అబ్దుర్రహ్మాన్ బిన్ అమ్ర్ అవ్‌జాయి (రహ్మ.లై) సిరియాలో నివసించేవారు. హి.శ. 157 లో తనువు చాలించారు.
6. ముహమ్మద్ బిన్ అబ్దుర్రహ్మాన్ (రహ్మ.లై) మదీనా మునవ్వరాలో నివసించేవారు. ఈయన హి.శ. 158 లో కన్నుమూశారు.
7. రబీ బిన్ సబీహ్ (రహ్మ.లై) బస్రాలో ఉండేవారు. హి.శ. 160 లో మరణించారు.
8. సుఫియాన్ సౌరీ(రహ్మ.లై)కూఫాలో నివసించేవారు. హి.శ. 161లో మరణించారు.
9. హమ్మాద్ బిన్ అబీ సలమా(రహ్మ.లై) బస్రాలో నివసించే వారు. హిజ్రీ 167లో అక్కడే తనువు చాలించారు.
10. మాలిక్ బిన్ అనస్ (రహ్మ.లై) మదీనా మునవ్వరాలో నివసించేవారు. హి.శ. 179లో మరణించారు.
11. ఇమామ్ షయీ, ఇమామ్ జుహ్రీ, ఇమామ్ మక్‌హూల్, ఖాజీ అబూబకర్ హజమీ (రహ్మ.లై) ల అమూల్యమైన రచనలు వాస్తవానికి తాబయీన్ల కాలానికి స్మృతి చిహ్నాలుగా నిలిచిపోతాయి. (హిఫాజతె హదీస్)
12. జామె సుఫియాన్ సౌరీ, జామె ఇబ్నుల్ ముబారక్, జామె ఇమామ్ అవ్‌జాయి,

జామె ఇబ్నె జరీజ్, ముస్నదె అబూహనీఫా, కితాబుల్ ఖిరాజ్ ఖాజీ అబూ యూసుఫ్, కితాబుల్ ఆసార్ ఇమామ్ ముహమ్మద్ వంటి అత్యుత్తమ శ్రేణి పుస్తకాలు ఈ కాలంలోనే లిఖించబడ్డాయి.(ఆయిన-ఎ-పర్వేజియత్, నాల్గవ భాగం)

## తాబయీన్ల కాలం తరువాత.........

తాబయీన్ల కాలం (హి.శ.181 వరకు) లో హదీసుల క్రోడీకరణ యొక్క విప్లవాత్మకమైన కృషి ఫలితంగా దీని ప్రాచుర్యం ఎంత శీఘ్రగతిన సాగిందంటే హి.శ. 3వ శతాబ్దిలో ఒక్క "ముస్నద్" తరహా సంకలనాల సంఖ్యే వందకు పైగా ఉంది. ఈ కాలంలోనే హదీసుకు సంబంధించిన సుప్రసిద్ధ గ్రంథాలు – సుననె దారిమి, సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిం, సునన్ అబూదావూద్, జామె తిర్మిజీ, సునన్ ఇబ్నెమాజ, సునన్ నసాయి సంకలనం అయ్యాయన్నది గమనార్హం.

పైన పేర్కొన బడిన యదార్థాల దృష్ట్యా మనం దృఢవిశ్వాసంతో చెప్పగలిగేదేమిటంటే

**ఒకటి:–** సహీహ్ హదీసుల ఓ పెద్ద భాగం దైవప్రవక్త (సఅసం) వారి జీవిత కాలంలోనే వ్రాయబడింది.

**రెండవది:–** దైవప్రవక్త (సఅసం) కాలం మరియు ప్రవక్త ప్రియ సహచరుల వ్రాత పూర్వక సంపద అంతా తాబయీన్లు సంకలనం చేసిన గ్రంథాలలో పొందు పరచ బడటం వల్ల హదీసుల క్రోడీకరణా కార్యంలో దైవప్రవక్త (సఅసం) కాలం నుండి నేటి వరకూ ఎప్పుడూ ఎక్కడా, ఎలాంటి స్తబ్ధత గానీ, అవరోధం గానీ ఏర్పడలేదు.

**మూడవది:–** సహీహ్ హదీసుల రూపంలో నేడు మనవద్దనున్న సంపద సురక్షిత మైనది, స్వచ్ఛమైనది. దైవప్రవక్త (సఅసం) పరమపదించిన తరువాత ఆ నిధి మనకు బలమయిన, విశ్వసనీయమైన పరంపర ద్వారా అందింది.

పాఠకులారా! దైవప్రవక్త (సఅసం)పరమ పదించిన రెండు వందల లేక రెండు వందల యాభైఏండ్ల తరువాత హదీసులను క్రోడీకరించే పని మొదలైందని చెప్పేవారి మాటలు ఎంత బూటకమైనవో, కాల్పనికమైనవో మీరే ఊహించండి. వాస్తవానికి హదీసులకు వ్యతిరేకంగా వారు లేవనెత్తుతున్న అభ్యంతరాల వెనుక ఉన్న ఉద్దేశ్యం ఒక్కటే ఈ ఆక్షేపణల ముసుగులో ముస్లిం సమాజాన్ని దైవగ్రంథం మరియు దైవప్రవక్త (సఅసం) సంప్రదాయమనే నియమబద్ధ జీవితం నుండి తప్పించి పాశ్చాత్య తరహా సంస్కృతిని ముస్లింలపై రుద్దటం! దైవ చిత్తమయితే ఈ ఎత్తుగడల్లో హదీసు తిరస్కారులు ఎన్నడూ సఫలీకృతులు కాలేరు.

teluguislam.net



# హదీసు వివరాల సంక్షిప్త బోధన

హదీస్ : ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి పలుకు లేదా ఆయన ఎదుట ఆయన అనుమతి పొందిన పలుకు లేదా కార్యం.

హదీసు ఐదు రకాలు:

**1. మర్ఫూ 2. ముతవాతిర్ 3. మౌఖూఫ్ 4. మఖ్తూ 5. అహద్.**

1. మర్ఫూ: ఏదైనా హదీసును ప్రవక్తగారి సహాబీ (సహచరుడు) ప్రవక్త గారి పేరుతో సహా తెలిపితే అది మర్ఫూ అవుతుంది.

2. ముతవాతిర్: ఒక హదీస్ యొక్క ఉల్లేఖకుల సంఖ్య ప్రతికాలంలోను అత్యధికంగా ఉండి వారు అసత్యం పలుకలేనంత అధిక్యతలో ఉంటే ఆ హదీస్ ముతవాతిర్ అవుతుంది.

3. మౌఖూఫ్: ఎవరైనా సహాబీ ప్రవక్తగారి ప్రస్తావన లేకుండానే ఏదైన హదీసు తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపరిచినా అది మౌఖూఫ్ అవుతుంది.

4. మఖ్తూ : ఎవరైనా తాబీ ఈ (ప్రవక్తగారి సహచరుని శిష్యుడు) ప్రవక్త మరియు సహాబీని ప్రస్తావించకుండా ఏదైనా హదీస్ తెలిపినా లేదా తన అభిప్రాయం వ్యక్తపర్చినా అది "మఖ్తూ" అవుతుంది.

5. ఆహాద్: ఒక హదీసును పేర్కొనే వారి సంఖ్య ముతవాతిర్‌ను పేర్కొనే వారి సంఖ్యకంటే తక్కువగా ఉంటే అటువంటి హదీసులు ఆహాద్ అనబడతాయి.

## ఆహాద్ ఆరు రకాలు:

**1. మష్హూర్, 2. అజీజ్, 3. గరీబ్, 4. మఖ్బూల్, 5. గైర్ మఖ్బూల్, 6. జయీఫ్.**

1. మష్హూర్: ఒక హదీసును పేర్కొనేవారు ప్రతి కాలంలోను ఇద్దరికంటే ఎక్కువగా ఉంటే అది మష్హూర్ అవుతుంది.

2. అజీజ్: ఒక హదీస్‌ను పేర్కొనేవారు ఏ కాలంలోనైనా కనీసం ఇద్దరుంటే అది అజీజ్ అవుతుంది.

3. గరీబ్: ఒక హదీస్‌ను పేర్కొనే వారు ఏ కాలంలోనైనా ఒక్కరే ఉంటే అది గరీబ్ అనబడుతుంది.

4. మఖ్బూల్: ఒక హదీస్‌ను పేర్కొనేవారి సత్యసంధత ఆమోదితమై ఉంటే ఆ హదీస్ మఖ్బూల్ అనబడుతుంది.

5. గైర్ మఖ్బూల్: ఒక హదీసును పేర్కొనేవారి సత్యసంధత అనుమానాస్పదంగా ఉంటే ఆ హదీస్ గైర్ మఖ్బూల్ అనబడుతుంది.

6. జయీఫ్ : ఏదైనా హదీస్ సహీహ్ మరియు హసన్ హదీసుల నియమాలకు తగనిదై ఉన్నా, హదీస్ పేర్కొనేవారి వరుస నుండి ఏ ఒక్కరైనా

లోపించినా లేదా హదీస్ పేర్కొనేవారిలో ఎవరైనా నిందితుడు ఉన్నా అటువంటి హదీస్ జయీఫ్(బలహీనమైనది) అనబడుతుంది.

## హదీస్ మఖ్బూల్ రెండు రకాలు: 1. స్వహీహ్, 2. హసన్.

**1. స్వహీహ్:** ఒక హదీస్‌ను పేర్కొనే వారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించ దగినవారు, మంచి జ్ఞాపకశక్తి గలవారై ఉంటే ఆ హదీస్‌ను పేర్కొనే విధానం పరంపరగా ఉంటే ఆ హదీస్ స్వహీహ్ అనబడుతుంది.

**2. హసన్:** ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారు నమ్మదగినవారు, దైవభక్తి గలవారు, విశ్వసించన వారై ఉండి, వారు జ్ఞాపకశక్తి గలవారై ఉండి జ్ఞాపకశక్తి అంత బాగా లేకపోతే ఆ హదీస్ హసన్ అనబడుతుంది.

## స్వహీహ్ ఏడు రకాలు:

1. హదీస్ గ్రంధకర్తలైన బుఖారీ మరియు ముస్లిం ఇద్దరు పేర్కొన్న హదీస్. దీన్ని ముత్తఫఖున్ అలైహ్ అంటారు. ఇది సర్వసత్య ఉత్తమ హదీస్ అవుతుంది.
2. ఒక్క బుఖారీ మాత్రమే పేర్కొన్న హదీస్.
3. ఒక ముస్లిం (హదీస్ గ్రంధకర్త ముస్లింగారు) మాత్రమే పేర్కొన్న హదీసు.
4. ఒక హదీసు బుఖారీ మరియు ముస్లిం ఇద్దరి నిబంధనల ప్రకారం దాన్ని వారిద్దరు తప్ప ఇతరులు పేర్కొంటే దాని స్థానం నాల్గవది.
5. ఇక హదీస్ బుఖారీ నిబంధనల ప్రకారం ఉండి, బుఖారీ కాక వేరే ముహద్దిస్(హదీసు వేత్త) ఎవరైనా పేర్కొంటే అది ఐదవ స్థానానికి చెందినదవుతుంది.
6. ఒక హదీస్ ముస్లిం నిబంధనల ప్రకారం ఉండి, దాన్ని ముస్లిం గాక వేరే హదీసువేత్త ఎవరైనా పేర్కొంటే అది ఆరవ స్థానానికి చెందినదవుతుంది.
7. బుఖారీ మరియు ముస్లిం తప్ప ఇతర హదీసు వేత్తలు బలపర్చి పేర్కొన్న హదీసు గైర్ మఖ్బూల్ మరియు జయీఫ్ ఒకే రకంలో పేర్కొనబడతాయి. అది ఏడు రకాలు.

**1. ముఅల్లఖ్:** ఒక హదీసును పేర్కొనే వారి కాల పరంపరలో ప్రారంభదశలోని వారు లుప్తం చేయబడితే అది ముఅల్లఖ్ అనబడుతుంది.

**2. మున్ఖతఅ:** ఏదైనా ఒక హదీసును పేర్కొనేవారి కాలపరంపరలో ఒకరు లేదా ఒకని కంటే ఎక్కువ మంది వివిధ దశల నుండి లుప్తం చేయబడితే ఆ హదీస్ మున్ఖతఅ అనబడుతుంది.

**3. ముర్సల్ :** ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారి కాలపరంపరలో చివరి వారిని లుప్తం చేస్తే అనగా సహాబా గారి ప్రస్తావన లేకుండానే హదీస్ పేర్కొంటే అది ముర్సల్ అవుతుంది.

4. ముఅజల్ : ఏదైనా హదీస్‌ను పేర్కొనే వారి కాలపరంపరలో మధ్య నుండి కనీసం ఇద్దరు లేదా ఎక్కువమంది గుప్తం చేయబడితే అది ముఅజల్ అవుతుంది.
5. మౌజూఅ : ఏదైనా హదీసును పేర్కొనేవాడు హదీసుల విషయంలో అసత్యం పలుకు వాడని చూపించబడితే అతను పేర్కొనే వచనం హదీసె మౌజూఅ అనబడుతుంది.
6. మత్రూక్ : ఎవరైనా హదీసులను పేర్కొనేవాడు అసత్యం పలుకువాడని తెలుసుగాని హదీసుల విషయంలో అతను అసత్యం పలకటం నిరూపణ కాకపోతే అతను పేర్కొనే హదీస్ మత్రూక్ అవుతుంది.
7. ముస్కర్ : ఎవరైనా హదీస్‌ను పేర్కొనేవాడు వెఱ్ఱిగలవాడు లేదా దురాచారి లేదా హదీసులను కల్పించి పలికేవాడైతే అతను పేర్కొనే హదీస్ ముస్కర్ అవుతుంది.

# పారిభాషిక పదాలు

1. సిహీహ్ : స్వచ్ఛ సత్య హదీసులు గల గ్రంధం. ఉదా: ఖుర్‌ఆన్ షరీఫ్ తర్వాత స్థానం స్వచ్ఛ సత్య ప్రవచనాల్లో బుఖారీకే దక్కుతుంది. తర్వాత ముస్లిం పేరు వస్తుంది. కాబట్టి స్వహీహైన్ అంటే స్వచ్ఛసత్య అధారపూరిత హదీసులు గల రెండు గ్రంధాలు బుఖారీ మరియు ముస్లిం.
2. సిహాహె సిత్తా: సత్య హదీసులు గల ఆరు గ్రంధాలు: బుఖారీ, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయి, ఇబ్నెమాజా. వాటిలో అధిక హదీసులు సత్యస్వచ్ఛ మైనవి. కాబట్టి మొదటి రెంటితో పాటు చివరి నాలుగు కూడా స్వహీహ్ అనబడతాయి.
3. జామిఅ : ఇస్లాం యొక్క సర్వాంశాలు (విశ్వాస విషయాలు, ఆదేశాలు, తఫ్సీర్, స్వర్గం, నరకం) సమకూర్చబడిన గ్రంథం జామియా అనబడుతుంది. ఉదా: జామిఏ తిర్మిజీ.
4. సునన్ : ఇస్లాం యొక్క ఆదేశాచారాలు మాత్రమే పేర్కొనబడిన గ్రంథం సునన్ అనబడుతుంది. ఉదా: సునన్ -ఏ- అబీదావూద్.
5. ముస్నద్ : సహాబీలు పేర్కొన్న హదీసులు వారి పేర్ల వరుసక్రమంగా పేర్కొనబడిన గ్రంధం ముస్నద్ అనబడుతుంది. ఉదా: ముస్నద్ అహ్మద్.
6. ముస్తఖ్రజ్: ఒక గ్రంధంలో పేర్కొనబడిన హదీసులను వేరే ఆధారాలతో పేర్కొంటే ఆ వేరే ఆధారాలు గల హదీసుల గ్రంధాన్ని ముస్తఖ్రజ్ అంటారు. ఉదా: ముస్తఖ్రజ్ లిల్ ఇస్మాయిల్ అలల్ బుఖారీ.
7. ముస్తద్రక్ : ఒక హదీసు గ్రంధకర్త తాను నియమించిన నిబంధనల ప్రకారం ఉన్న కొన్ని హదీసులను తన గ్రంధంలో పేర్కొనక పోయినా వేరే గ్రంధకర్త వాటిని పేర్కొంటే అతని గ్రంథం ముస్తద్రక్ అనబడుతుంది. ఉదా: ముస్తద్రక్ హాకిమ్.

దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం)
ప్రవచించారు:

قال رسول الله صلى الله عليه وسلم

# مَنْ أَطَاعَنِي دَخَلَ الْجَنَّةَ

(رواه البخاري)

❁❁❁

## “నాకు విధేయత చూపినవాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు”.

(దీనిని బుఖారీ ఉల్లేఖించారు)

teluguislam.net


# النية

# సంకల్పం

## 1వ అంశం: కర్మల ఫలితమంతా సంకల్పంపై ఆధారపడి ఉంది.

**عن عمر بن الخطاب رضي الله عنه على المنبر قال سمعت رسول الله صلى الله عليه وسلم يقول إنما الأعمال بالنيات وإنما لكل امرئ ما نوى فمن كانت هجرته إلى دنيا يصيبها أو إلى امرأة ينكحها فهجرته إلى ما هاجر إليه**(رواه البخاري)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధిస్తూ ఉండగా తాను విన్నానని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అన్హు) చెప్పారు. "ఆచరణలు సంకల్పంపై ఆధారపడి ఉన్నాయి." ప్రతి వ్యక్తికీ అతడు సంకల్పించుకున్నదే ప్రాప్తమవుతుంది. కనుక ఏ వ్యక్తి ఐహిక ప్రాప్తికై హిజ్రత్ చేస్తాడో (వేరొక చోటికి వలసపోతాడో) అతనికి ఇహమే ప్రాప్తిస్తుంది. మరెవరయినా ఒక మహిళను వివాహమాడేందుకు వలసపోతే అతడికి ఆ మహిళే దక్కుతుంది. ఈ విధంగా హిజ్రత్ చేసేవాడు దేని గురించి సంకల్పం చేసుకుంటాడో దాని ఫలమే అతనికి లభిస్తుంది.[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ أبي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ اللهَ لَا يَنْظُرُ إِلَى صُوَرِكُمْ وَأَمْوَالِكُمْ وَلَكِنْ يَنْظُرُ إِلَى قُلُوبِكُمْ وَأَعْمَالِكُمْ**(رواه مسلم كتاب البر)

హజ్రత్ అబూహురైరా (ర.అన్హు) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు. అల్లాహ్ మీ రూపు రేఖలను, మీ ధనాన్ని (దాని పరిమాణాన్ని) చూడడు, పైగా ఆయన మీ మనసులను, ఆచరణలను (అందలి చిత్తశుద్ధిని) చూస్తాడు.[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు

1. సహీహ్ బుఖారీ
2. సహీహ్ ముస్లిం– కితాబుల్ బిర్రీ వస్సీలతు

# تعريف السنة

# సున్నత్ నిర్వచనం

## 2వ అంశం: నిఘంటువు ప్రకారం సున్నత్ అర్థం, విధానం లేక మార్గం (అది మంచిదైనా సరే చెడ్డదైనా సరే)

**عَنْ أبِي جُحَيْفَةَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ سَنَّ سُنَّةً حَسَنَةً فَعُمِلَ بِهَا بَعْدَهُ كَانَ لَهُ أجْرُهُ وَمِثْلُ أُجُورِهِمْ مِنْ غَيْرِ أَنْ يَنْقُصَ مِنْ أُجُورِهِمْ شَيْئًا وَمَنْ سَنَّ سُنَّةً سَيِّئَةً فَعُمِلَ بِهَا بَعْدَهُ كَانَ عَلَيْهِ وِزْرُهُ وَمِثْلُ أوْزَارِهِمْ مِنْ غَيْرِ أنْ يَنْقُصَ مِنْ أوْزَارِهِمْ شَيْئًا(رواه ابن ماجة صحيح سنن ابن ماجة للألباني:182)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహుజైఫా (ర.అ) వివరించారు. “ఎవరయినా ఒక మంచి విధానాన్ని ప్రవేశపెట్టగా, తరువాత దాని ప్రకారం ఆచరణ మొదలవగా, ఆ విధానాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తికి అతని ఆచరణకు గాను పుణ్యం లభిస్తుంది. ఆ మంచి విధానాన్ని కొనసాగించే ఇతరుల పుణ్యఫలం కూడా మూల పురుషునికి ప్రాప్తిస్తుంది. కాగా: ఈ విధానాన్ని అవలంభించే వారి పుణ్యఫలంలో ఎలాంటి కోతా విధించబడదు. మరెవరయినా ఒక చెడు ప్రక్రియకు పునాది వేయగా అతని తదనంతరం కూడా అది అమలులో ఉంటే ఆ వ్యక్తికి అతని దుష్కర్మకు గాను దుష్ఫలితం లభిస్తూ ఉంటుంది. అంతేకాదు, ఆ చెడు ప్రక్రియను అవలంబించిన వారి దుష్ఫలితం కూడా దాని మూలపురుషుని నెత్తిన వేయబడుతుంది. మరయితే ఆ చెడు విధానాన్ని అనుసరించేవారి దుష్ఫలితంలో ఎలాంటి తగ్గింపు కూడా జరగదు.”[1] దీనిని ఇబ్నె మాజ ఉల్లేఖించారు.

## 3వ అంశం: షరీయత్ పరిభాషలో ‘సున్నత్’ అంటే భావం దైవప్రవక్త (సఅసం) విధానం.

**عن أنس بْنَ مَالِكٍ رَضِيَ اللَّهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي(رواه البخاري كتاب النكاح باب الترغيب في النكاح)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అనస్ (ర.అ) చెప్పారు. “ నా విధానాన్ని అనుసరించటం పట్ల విముఖత చూపినవాడు నా వాడు కాదు.”[2] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

---

1. సునసె ఇబ్నెమాజ-లిల్ అల్ బానీ (మొదటి భాగం. హ.నెం.172)
2. కితాబున్ని-బాబుత్తర్‌ఘీబి ఫిన్నికాహ్.

teluguislam.net


**عَنْ طَلْحَةَ بْنِ عَبْدِ اللهِ بْنِ عَوْفٍ قَالَ صَلَّيْتُ خَلْفَ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا عَلَى جَنَازَةٍ فَقَرَأَ بِفَاتِحَةِ الْكِتَابِ قَالَ لِيَعْلَمُوا أَنَّهَا سُنَّةٌ**(رواه البخاري كتاب الجنائز)

హజ్రత్ తల్హా బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఔఫ్ (ర.అ) ఇలా అంటున్నారు. నేను హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) వెనుక నమాజె జనాజా (అంత్యక్రియల నమాజ్) చేశాను. ఆ సందర్భంగా ఆయన (నమాజులో) ఫాతిహా సూరా పఠించారు. పైగా ఆయన ఇలా పలికారు- " ఇది దైవప్రవక్త (సఅసం) గారి విధానం అని ప్రజలు తెలుసుకోవడానికే (నేనిలా పఠించాను.)[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 4వ అంశం: సున్నత్‌లో మూడు రకాలున్నాయి.

1) సున్నతె ఖౌలి (దైవప్రవక్త - స - పలుకు).

2) సున్నతె ఫేలీ (దైవప్రవక్త - స - ఆచరణ).

3) సున్నతె తఖ్‌రీరి (దైవప్రవక్త - స - ధృవీకరణ).

## 5వ అంశం: దైవప్రవక్త (సఅసం) నోట వెలువడిన విషయం 'సున్నతె ఖౌలీ' అవుతుంది. ఉదాహరణకు:

**عَنْ حُذَيْفَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: إِنَّ الشَّيْطَانَ يَسْتَحِلُّ الطَّعَامَ أَنْ لَا يُذْكَرَ اسْمُ اللهِ عَلَيْهِ**(رواه مسلم كتاب الأطعمة

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ హుజైఫా (ర.అ) చెప్పారు. "భోజనం చేసే ముందు 'బిస్మిల్లాహ్' గనక పలకకపోతే షైతాన్ ఆ భోజనాన్ని తన కొరకు హలాల్ (సమ్మతం) చేసేసుకుంటాడు"[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 6వ అంశం : దైవప్రవక్త (సఅసం) ఆచరించిన దానిని 'సున్నతె ఫేలీ' అంటారు. దీని ఉదాహరణ ఇది

**عَنِ النُّعْمَانِ بْنِ بَشِيرٍ قَالَ كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُسَوِّي صُفُوفَنَا إِذَا قُمْنَا لِلصَّلَاةِ فَإِذَا اسْتَوَيْنَا كَبَّرَ**(رواه أبوداود صحيح سنن ابي داود للألباني رقم الحديث619)

హజ్రత్ నూమాన్ బిన్ బషీర్ (ర.అ) ఇలా వివరించారు. " మేము (సామూహిక) నమాజ్‌కై నిలబడినపుడు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మా పంక్తులను

---

1. కితాబుల్ జనాయజ్
2. కితాబుల్ అత్‌యిమ

సరిచేసేవారు. మేము సరిగ్గా నిలబడిన తరువాత 'అల్లాహు అక్బర్' అంటూ నమాజ్‌ను మొదలెట్టేవారు"[1] (అబూదావూద్-665, సహీహ్)

**7వ అంశం: దైవప్రవక్త (స) సమక్షంలో చేయబడిన ఏదైనా పనిని చూచి ఆయన(స) మౌనం వహించినా, ఇష్టాన్ని వ్యక్తపరచినా అది 'సున్నతె తఖ్‌రీరీ' గా పరిగణించబడుతుంది. దీని దృష్టాంతం ఇది:**

**عَنْ قَيْسِ بْنِ عَمْرٍو قَالَ رَأَى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ رَجُلًا يُصَلِّي بَعْدَ صَلَاةِ الصُّبْحِ رَكْعَتَيْنِ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ صَلَاةُ الصُّبْحِ رَكْعَتَانِ فَقَالَ الرَّجُلُ إِنِّي لَمْ أَكُنْ صَلَّيْتُ الرَّكْعَتَيْنِ اللَّتَيْنِ قَبْلَهُمَا فَصَلَّيْتُهُمَا الْآنَ فَسَكَتَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ (رواه أبوداؤد صحيح سنن ابي داؤد للألباني رقم الحديث 1128)**

హజ్రత్ ఖైస్ బిన్ అమ్ర్ (ర.అ) ఇలా వివరించారు: ఫజ్ర్ నమాజ్ అనంతరం ఒక వ్యక్తి రెండు రకాతుల నమాజ్ చేయటం చూచి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) "ఫజ్ర్ నమాజ్‌లోని రకాతులు రెండే కదా!" అన్నారు. దీనికా వ్యక్తి సమాధానమిస్తూ, 'నేను ఫజ్ర్ నమాజ్‌కు ముందు చేయవలసిన రెండు రకాతుల (సున్నత్) నమాజు చేయలేదు. కాబట్టి ఇప్పుడు నెరవేర్చాను' అని అన్నాడు. ఈ సమాధానం విని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) నిశబ్దంగా ఉండిపోయారు.[2] (అంటే ఈ మేరకు అనుమతి ఇచ్చారు).

(అబూదావూద్, 1268 సహీహ్)

(గమనిక: సున్నత్‌లోని మూడు రకాలు కూడా ఒకే స్థాయికి చెందినవి. షరీయత్‌లో ఇవి మూడు కూడా ప్రమాణబద్ధమైనవి).

---

1. సహీహ్ సుననె అబూదావూద్ – లిల్ అల్ – బానీ (మొదటి భాగం-612)
2. సహీహ్ సుననె అబూదావూద్ – లిల్ అల్ – బానీ (మొదటి భాగం-1128)

teluguislam.net



# السنة في ضوء القرآن

# సున్నత్ - ఖుర్ఆన్ వెలుగులో

## 8వ అంశం:ధర్మం విషయంలో దైవప్రవక్త(సఅసం)ఆజ్ఞను శిరసా వహించటం విధి.

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَوَلَّوْا عَنْهُ وَأَنْتُمْ تَسْمَعُونَ**(20:8)

" ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్ మరియు ప్రవక్తకు విధేయత చూపండి. ఆజ్ఞ విన్న తరువాత దాని నుండి మరలకండి". (అన్.ఫాల్-20)

**وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَأَطِيعُوا الرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ**(56:24)

"నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి, దైవప్రవక్తకు విధేయులై ఉండండి. అప్పుడు మీరు కరుణింపబడతారని ఆశించవచ్చు." (అన్.నూర్-56)

**مَنْ يُطِعِ الرَّسُولَ فَقَدْ أَطَاعَ اللَّهَ وَمَنْ تَوَلَّى فَمَا أَرْسَلْنَاكَ عَلَيْهِمْ حَفِيظًا** (80:4)

" ప్రవక్తకు విధేయత చూపినవాడు వాస్తవానికి అల్లాహ్‌కు విధేయత చూపినట్లే. కాని ఎవడయితే విముఖుడయ్యాడో అటువంటి వారిపై మేము నిన్ను కావలివానిగా చేసి పంపలేదు." (అన్ నిసా - 80)

**وَمَا أَرْسَلْنَا مِنْ رَسُولٍ إِلَّا لِيُطَاعَ بِإِذْنِ اللَّهِ**(64:4)

" మేము ఏ ప్రవక్తను పంపినా అల్లాహ్ అనుజ్ఞ ప్రకారం అతనికి విధేయత చూపాలనే పంపాము." (అన్ నిసా - 64)

**وَأَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ**(132:3)

" అల్లాహ్‌కు విధేయత చూపండి. మరియు అల్లాహ్ యొక్క ప్రవక్తకు విధేయత చూపండి. తద్వారా మీరు కరుణకు నోచుకోవచ్చు". (ఆలి ఇమ్రాన్ - 132)

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَأُولِي الْأَمْرِ مِنْكُمْ فَإِنْ تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ إِلَى اللَّهِ وَالرَّسُولِ إِنْ كُنْتُمْ تُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ ذَلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا** (59:4)

" విశ్వసించిన ప్రజలారా! విధేయత చూపండి అల్లాహ్‌కు, విధేయత చూపండి ప్రవక్తకు, మీలో అధికారం అప్పగించబడిన పెద్దలకు. మీ మధ్య ఏ విషయంలో నయినా వివాదం తల ఎత్తితే దాన్ని అల్లాహ్‌కు, ప్రవక్తకు నివేదించండి. మీరు నిజంగానే అల్లాహ్ మీద, అంతిమ దినం మీదా విశ్వాసం కలవారే అయితే. ఇదే సరియైన పద్ధతి. ఫలితాన్ని బట్టి కూడా ఇదే ఉత్తమమైనది". (అన్ నిసా - 59)

**వివరణ:** విషయాన్ని అల్లాహ్‌కు నివేదించడమంటే దివ్యఖుర్‌ఆన్‌ను ఆశ్రయించాలనీ, ప్రవక్తకు నివేదించడమంటే దైవ ప్రవక్త(సఅసం)గారి సున్నత్‌ను ఆశ్రయించడమనీ భావం. దైవ ప్రవక్త(సఅసం) జీవించి ఉన్నంత కాలం అనుచరులు నేరుగా ఆయన్ని (స) సంప్రదించి సమస్యను పరిష్కరించుకునేవారు. ఆయన పరమపదించిన తరువాత ఆయన (స) గారి విధానాన్ని, హదీసులను ఆశ్రయించి తదనుగుణంగా సమస్యల్ని పరిష్కరించు కోవాలన్నమాట!

**فَلَا وَرَبِّكَ لَا يُؤْمِنُونَ حَتَّىٰ يُحَكِّمُوكَ فِيمَا شَجَرَ بَيْنَهُمْ ثُمَّ لَا يَجِدُوا فِي أَنفُسِهِمْ حَرَجًا مِّمَّا قَضَيْتَ وَيُسَلِّمُوا تَسْلِيمًا(65:4)**

" కాదు, ఓ ముహమ్మద్ (సఅసం) ! నీ ప్రభువు సాక్షిగా వారు తమ పరస్పర విభేదాల విషయంలో నిన్ను న్యాయనిర్ణేతగా స్వీకరించనంత వరకు, ఇంకా నీవు ఏ నిర్ణయం చేసినా దానిని గురించి వారి మనస్సులలో కూడా ఏ మాత్రం సంకోచం లేకుండా దానిని యథాతథంగా శిరసావహించనంతవరకు వారు నిజమైన విశ్వాసులు కాలేరు." (అన్ నిసా - 65)

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَلَا تُبْطِلُوا أَعْمَالَكُمْ(33:47)**

" ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్‌కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై మసలుకోండి (విధేయత విషయంలో విముఖత చూపి) మీ ఆచరణలను వృధా చేసుకోకండి." (ముహమ్మద్ -33)

**وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانتَهُوا وَاتَّقُوا اللَّهَ إِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ(7:59)**

" ప్రవక్త (సఅసం) మీకు ఏది ఇచ్చినా (సంతోషంతో) పుచ్చుకోండి. మరి దేని నుండి ఆయన మిమ్మల్ని వారించినా దానికి దూరంగా ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. ఆయన శిక్షించటంలో చాలా కఠినుడు సుమా!" (అల్ హష్ర్ - 7)

## 9వ అంశం: దైవప్రవక్త (సఅసం) విధేయతే సాఫల్యానికి సోపానం

**وَمَن يُطِعِ اللَّهَ وَرَسُولَهُ وَيَخْشَ اللَّهَ وَيَتَّقْهِ فَأُولَٰئِكَ هُمُ الْفَائِزُونَ(52:24)**

"అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయత చూపేవారు, అల్లాహ్‌కు భయపడేవారు, ఆయన పట్ల అవిధేయతకు దూరంగా ఉండేవారు మాత్రమే విజయం పొందుతారు." (అన్ నూర్-52)

**إِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِينَ إِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ أَن يَقُولُوا سَمِعْنَا وَأَطَعْنَا وَأُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ(51:24)**

"విశ్వసించే వారి పని ఏమిటంటే, తమ వ్యాజ్యాన్ని దైవప్రవక్త పరిష్కరించే విషయంలో వారు అల్లాహ్ వైపునకూ, ప్రవక్త వైపునకూ పిలువబడితే 'మేము విన్నాము, విధేయత చూపాము' అని అనాలి. అటువంటి వారే సాఫల్యం పొందుతారు." (అన్ నూర్ -51)

teluguislam.net


**وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا(71:33)**

" ఎవడయితే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తకు విధేయత చూపాడో అతడే గొప్ప సాఫల్యాన్ని పొందాడు". (అహ్జాబ్ - 71)

**وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا وَذَلِكَ الْفَوْزُ الْعَظِيمُ(13:4)**

" అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపేవాణ్ణి అల్లాహ్, క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలలో ప్రవేశింపజేస్తాడు. ఆ వనాలలో అతడు కలకాలం ఉంటాడు. అసలు ఇదే గొప్ప సాఫల్యం".(అన్ నిసా-13)

**10వ అంశం : దైవం మరియు దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞల కనుగుణంగా చేసే ఆచరణలకు పూర్తి పుణ్యఫలం లభిస్తుంది.**

**وَإِنْ تُطِيعُوا اللَّهَ وَرَسُولَهُ لَا يَلِتْكُمْ مِنْ أَعْمَالِكُمْ شَيْئًا إِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ(14:49)**

" మీరు గనక అల్లాహ్ పట్ల విధేయతనూ, ఆయన ప్రవక్త పట్ల విధేయతనూ పాటిస్తే ఆయన మీ కర్మల ప్రతిఫలాన్ని ఏ మాత్రం తగ్గించడు. నిశ్చయంగా అల్లాహ్ అత్యధికంగా మన్నించేవాడూ మరియు కరుణించేవాడూను".

(అల్‌హుజ్రాత్-14)

**11వ అంశం: దైవప్రవక్త (సఅసం)కు విధేయత చూపే షరతుపైనే పాపాల మన్నింపు జరుగుతుంది.**

**قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللَّهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللَّهُ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ(31:3)**

" ఓ ప్రవక్తా ! నీవు ప్రజలకు ఇలా చెప్పు: మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి. అప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపలను మన్నిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అనన్యంగా కరుణించేవాడూను". (ఆలి ఇమ్రాన్ -31)

**12వ అంశం : అల్లాహ్ మరియు ప్రవక్త (స)కు విధేయత చూపేవారు ప్రళయదినాన మహనీయుల వెంట ఉంటారు.**

**وَمَنْ يُطِعِ اللَّهَ وَالرَّسُولَ فَأُولَئِكَ مَعَ الَّذِينَ أَنْعَمَ اللَّهُ عَلَيْهِمْ مِنَ النَّبِيِّينَ وَالصِّدِّيقِينَ وَالشُّهَدَاءِ وَالصَّالِحِينَ وَحَسُنَ أُولَئِكَ رَفِيقًا (69:4)**

"అల్లాహ్‌కు, ప్రవక్తకు విధేయత చూపేవారు (ప్రళయదినాన) అల్లాహ్ అనుగ్రహానికి పాత్రులైన వారితో ఉంటారు. అంటే ప్రవక్తలు, సత్యసంధులు, షహీదులు, సజ్జనులూను. ఎవరికి దొరికినా ఈ స్నేహితులు ఎంత మంచి వారు!" (అన్ నిసా - 69)

**13వ అంశం : దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించినప్పటికీ కొంతమంది క్రియాత్మకంగా ఆజ్ఞల్ని శిరసావహించారు. అటువంటి వారు విశ్వాసులు.**

**وَيَقُولُونَ آمَنَّا بِاللَّهِ وَبِالرَّسُولِ وَأَطَعْنَا ثُمَّ يَتَوَلَّى فَرِيقٌ مِنْهُمْ مِنْ بَعْدِ ذَلِكَ وَمَا أُولَئِكَ بِالْمُؤْمِنِينَ وَإِذَا دُعُوا إِلَى اللَّهِ وَرَسُولِهِ لِيَحْكُمَ بَيْنَهُمْ إِذَا فَرِيقٌ مِنْهُمْ مُعْرِضُونَ (48,47**

"మేము అల్లాహ్‌ను, అల్లాహ్ యొక్క ప్రవక్తను విశ్వసించాము, విధేయతను అంగీకరించాము అని వారంటారు. కాని దాని తరువాత వారిలోని ఒక వర్గం (విధేయత పట్ల) విముఖతను చూపించి, అటువంటివారు ఎంతమాత్రం విశ్వాసులు కారు. దైవప్రవక్త (స) వారి మధ్య ఉన్న వ్యాజ్యం విషయంలో తీర్పు చెప్పటానికి వారిని అల్లాహ్ వైపునకూ, ప్రవక్త వైపునకూ, రమ్మని పిలిచినప్పుడు, వారిలోని ఒక ప్రత్యర్థి వర్గం విముఖత చూపుతుంది". (అన్ నూర్ -47, 48)

**وَإِذَا قِيلَ لَهُمْ تَعَالَوْا إِلَى مَا أَنْزَلَ اللَّهُ وَإِلَى الرَّسُولِ رَأَيْتَ الْمُنَافِقِينَ يَصُدُّونَ عَنْكَ صُدُودًا(4:61)**

" అల్లాహ్ అవతరింపజేసిన దాని వైపునకు రండి, ప్రవక్త వైపునకు రండి" అని వారితో అన్నప్పుడు, ఆ కపటులు నీ వైపునకు రాకుండా తప్పించుకోవడాన్ని నీవు చూస్తావు. (అన్ నిసా - 61)

**قُلْ أَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ فَإِنْ تَوَلَّوْا فَإِنَّ اللَّهَ لَا يُحِبُّ الْكَافِرِينَ(3:32)**

" ( ఓ ప్రవక్తా!) అల్లాహ్‌కూ, ప్రవక్తకూ విధేయత చూపండి అని వారితో అను. ఒక వేళ వారు ఈ సందేశాన్ని స్వీకరించకపోతే, అల్లాహ్ తనకూ, తన ప్రవక్తకూ విధేయత చూపడానికి నిరాకరించిన వారిని ప్రేమించటం అనేది నిశ్చయంగా జరగదు". (అలి ఇమ్రాన్ -32)

**14వ అంశం : దైవానికి, దైవప్రవక్త (సఅసం)కు విధేయత చూపకపోతే మిగిలేది పరాభవమే.**

**وَأَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَنَازَعُوا فَتَفْشَلُوا وَتَذْهَبَ رِيحُكُمْ وَاصْبِرُوا إِنَّ اللَّهَ مَعَ الصَّابِرِينَ**

" (విశ్వాసులారా!) అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి. పరస్పరం కలహించుకోకండి. అలా జరిగితే మీలో బలహీనత ప్రవేశిస్తుంది. మీ శక్తి సన్నగిల్లిపోతుంది. సహనంతో మెలగండి. నిశ్చయంగా అల్లాహ్ సహనం చూపే వారితో ఉంటాడు". (అన్ ఫాల్ - 46)

**15వ అంశం : దైవప్రవక్త (సఅసం)ఆజ్ఞ ఉండగా మరొకరి ఆజ్ఞాను సారం నడిచే ఆస్కారం ఇస్లాం ధర్మంలో లేదు.**

**16వ అంశం : దైవాన్ని, దైవప్రవక్త (స)మాటను కాదనటం స్పష్టమైన మార్గ విహీనతకు తార్కాణం.**

teluguislam.net



وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى اللَّهُ وَرَسُولُهُ أَمْرًا أَنْ يَكُونَ لَهُمُ الْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ وَمَنْ يَعْصِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ ضَلَّ ضَلَالًا مُبِينًا(36:33)

"అల్లాహ్, ఆయన ప్రవక్త, ఏ విషయంలోనయినా ఒక తీర్పు చేసినపుడు విశ్వాసి అయిన ఏ పురుషునికైనా, విశ్వాసురాలైన ఏ స్త్రీ కైనా, తరువాత తమ యొక్క ఆ విషయంలో స్వయంగా మళ్లీ ఒక నిర్ణయం తీసుకునే హక్కులేదు. ఇంకా ఎవడయినా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపితే, అతను స్పష్టంగా మార్గ భ్రష్టతకు గురి అయినట్లే". (అల్ అహ్ జాబ్-36)

**17వ అంశం: దైవానికి, దైవప్రవక్త (స)కు అవిధేయత చూపేవారు, తమ పర్యవసానానికి తామే బాధ్యులు.**

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا فَإِنْ تَوَلَّيْتُمْ فَاعْلَمُوا أَنَّمَا عَلَى رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ(92:5)

" (విశ్వాసులారా!) అల్లాహ్ మాటను, ఆయన ప్రవక్త మాటను వినండి. ఆజ్ఞోల్లంఘనను మానుకోండి. మీరు గనక ఆజ్ఞలను పాలించకపోతే బాగా తెలుసుకోండి. మా ప్రవక్తపై ఉన్న బాధ్యత కేవలం ఆజ్ఞలను స్పష్టంగా అందజేయటమే". (అల్ మాయిద - 92)

وَأَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ فَإِنْ تَوَلَّيْتُمْ فَإِنَّمَا عَلَى رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ(12:64)

" అల్లాహ్‌కు విధేయత చూపండి, ప్రవక్తకు విధేయత చూపండి. కాని ఒక వేళ మీరు విధేయతకు విముఖులైతే, మా ప్రవక్త సత్యాన్ని స్పష్టంగా అందజేసే బాధ్యత తప్ప మరొకటి ఏదీ లేదు (అని తెలుసుకోండి)". (అత్ తగాబున్ - 12)

قُلْ أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ فَإِنْ تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُمْ مَا حُمِّلْتُمْ وَإِنْ تُطِيعُوهُ تَهْتَدُوا وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ الْمُبِينُ(54:24)

( ఓ ముహమ్మద్!) వారితో చెప్పేయి: " అల్లాహ్‌కు విధేయులు కండి. దైవప్రవక్త (స) ఆదేశాలను పాటించండి. కాని ఒక వేళ మీరు విముఖులైతే బాగా తెలుసుకోండి. దైవప్రవక్తపై పెట్టబడిన కర్తవ్యభారం వరకే అతను బాధ్యుడు. మీపై మోపబడిన కర్తవ్య భారానికి మీరు బాధ్యులు. దైవప్రవక్తకు విధేయులయితే మీరే మార్గదర్శకత్వం పొందుతారు. లేకపోతే స్పష్టంగా ఆజ్ఞను అందజేయటాన్ని మించి ఎక్కువ బాధ్యత దైవప్రవక్తపై లేదు". (అన్ నూర్ - 54)

**18వ అంశం: దైవం, దైవప్రవక్త (సఅసం)మాటను కాదన్న వారికి నరకమే గతి.**

وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ يُدْخِلْهُ جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ وَمَنْ يَتَوَلَّ يُعَذِّبْهُ عَذَابًا أَلِيمًا

"అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపే వానిని అల్లాహ్ క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. విముఖుడయ్యేవానికి ఆయన వ్యధా భరితమైన శిక్ష విధిస్తాడు." (అల్ ఫతహ్-17)

## 19వ అంశం: వంకలు పెట్టి దైవం మరియు దైవప్రవక్త (సఅసం)ఆజ్ఞల పట్ల వెన్ను జూపటం శిక్షార్హం.

**لا تَجْعَلُوا دُعَاءَ الرَّسُولِ بَيْنَكُمْ كَدُعَاءِ بَعْضِكُمْ بَعْضًا قَدْ يَعْلَمُ اللهُ الَّذِينَ يَتَسَلَّلُونَ مِنْكُمْ لِوَاذًا فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَنْ تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ(63:24)**

" ముస్లిములారా! దైవప్రవక్త పిలుపును మీలో ఒకరి నొకరు పిలుచుకునే పిలుపుగా భావించకండి. మీలో ఒకరిచాటున ఒకరు దాక్కుంటూ మెల్లగా జారిపోయే వారిని అల్లాహ్ బాగా ఎరుగును. దైవప్రవక్త ఆజ్ఞలను ఉల్లంఘించే వారు, తాము ఏదయినా ఉపద్రవంలో చిక్కుకు పోతామేమోననీ, తమపై బాధా కరమైన శిక్ష ఏదయినా అవతరిస్తుందేమోననీ భయపడాలి". (అన్ నూర్ - 63)

teluguislam.net


# فضل السنة

# సున్నత్ మహత్తు

## 20వ అంశం : సున్నత్‌ను అనుసరించే వారికి దైవప్రవక్త (సఅసం) స్వర్గ శుభవార్త ఇచ్చాడు.

**عَنْ أبي هُرَيْرَة أنَّ رَسُولَ اللّٰهِ صلى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ كُلُّ أُمَّتِي يَدْخُلُونَ الْجَنَّةَ إلا مَنْ أبَى قَالُوا يَا رَسُولَ اللّٰهِ وَمَنْ يَأبَى قَالَ مَنْ أطَاعَنِي دَخَلَ الْجَنَّةَ وَمَنْ عَصَانِي فَقَدْ أبَى** (بخاري)

హజ్రత్ అబూహురైర (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ఇలా ప్రబోధించారు. " నా అనుచర సమాజంలో నిరాకరించిన వారు తప్ప మిగిలిన వారంతా స్వర్గంలో ప్రవేశిస్తారు", "ఓ దైవప్రవక్తా (సఅసం)! నిరాకరించిన వారంటే ఎవరు?" అని ప్రియ సహచరులు ప్రశ్నించగా, "నాకు విధేయత చూపిన వాడు స్వర్గంలో ఉంటారు. నా మాటను విననివాడు నిరాకరించినవాడు" అని ఆయన (సఅసం) వివరించాడు.[1]

దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 21వ అంశం : దైవప్రవక్త (సఅసం) కు విధేయత చూపితే, దైవానికి విధేయత చూపినట్లే.

**عَنْ أبي هُرَيْرَة عَنِ النَّبِيِّ صلى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَنْ أطَاعَنِي فَقَدْ أطَاعَ اللّٰهَ وَمَنْ يَعْصِنِي فَقَدْ عَصَى اللّٰهَ وَمَنْ يُطِعِ الْأمِيرَ فَقَدْ أطَاعَنِي وَمَنْ يَعْصِ الْأمِيرَ فَقَدْ عَصَانِي** (مسلم)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు: " ఎవరయితే నాకు విధేయత చూపాడో అతడు అల్లాహ్‌కు విధేయత చూపాడు. ఎవరయితే నా ఆజ్ఞను దిక్కరించాడో అతడు అల్లాహ్ ఆజ్ఞను దిక్కరించాడు. ఎవరయితే తమ అమీర్ (నాయకుని)కి విధేయుడై ఉన్నాడో అతడు నాకు విధేయుడై ఉన్నాడు. ఎవరయితే అమీర్ మాట వినలేదో అతడు నా మాట వినలేదు."[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

వివరణ: నాయకునికి విధేయత చూపటం అన్నది ఏ విషయమయినా దైవగ్రంథం మరియు దైవప్రవక్త (స) సంప్రదాయానికి అనుగుణంగా ఉన్నప్పుడు మాత్రమే అన్నది గమనార్హం.

---

1. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి: బాబుల్ ఇఖ్తెదాయి బిసునని రసూలిల్లాహి
2. ముఖ్తసర్ సహీహ్ ముస్లిం - లిల్ అల్‌బానీ-హ.నం.1223.

## 22వ అంశం : ఖురాన్ మరియు సున్నత్‌లను పకడ్బందీగా పాటించేవారు అపమార్గాల నుండి సురక్షితంగా ఉంటారు.

**عن ابن عباس أن رسول الله صلى الله عليه وسلم خطب الناس في حجة الوداع فقال إن الشيطان قد يئس أن يعبد بأرضكم ولكن رضي أن يطاع فيما سوى ذلك مما تحاقرون من أعمالكم فاحذروا إني قد تركت فيكم ما إن اعتصمتم به فلن تضلوا أبدا كتاب الله وسنة نبيه(رواه الحاكم 36 حسن)**

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) అంతిమ హజ్ యాత్ర సందర్భంగా ఉపన్యాసమిస్తూ ఇలా ప్రబోధించారు. " ఈ భూభాగంపై ఎప్పటికయినా తన పూజ జరుగగలదన్న విషయమై షైతాన్ నిరాశకు లోనయిపోయాడు. అయితే వాడు, మీరు స్వల్పమైనవిగా భావించే కర్మల (షిర్క్ మినహా) విషయంలో కనీసం తన వెనుక నడుస్తారని సంతృప్తి చెందుతున్నాడు. కనుక (స్వర్గావస్థల్లో షైతాన్ పట్ల) అప్రమత్తులై ఉండండి. (వినండి) నేను మీ మధ్య రెండు వస్తువులను వదలి వెళుతున్నాను. వాటిని గట్టిగా పట్టుకొని ఉన్నంత కాలం మీరు మార్గభ్రష్టులు కాలేరు. అదే దైవగ్రంథం, మరియు ఆయన ప్రవక్త (సఅసం) సున్నత్" (హాకీమ్, హసన్[1]).

**عن أبي هريرة رضي الله عنه ، قال : قال رسول الله صلى الله عليه وسلم إني قد تركت فيكم شيئين لن تضلوابعدهما كتاب الله وسنتي (رواه الحاكم صحيح 2934)**

"దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు. " నేను మీ మధ్య రెండు వస్తువులను వదలి వెళుతున్నాను. వాటి ప్రకారం అమలు చేస్తే మీరు ఎన్నటికీ పెడత్రోవ పట్టరు. (వాటిలో) ఒకటి: దైవగ్రంథం, రెండవది: నా విధానం (సున్నత్)" [2] – దీనిని హాకిమ్,సహీహ్ ఉల్లేఖించారు.

## 23వ అంశం : ఉమ్మత్‌లో విభేదాలు పొడచూపినపుడు దైవప్రవక్త (సఅసం) సంప్రదాయంపై నిలబడటం సాఫల్యానికి ప్రతీక.

**عَنِ الْعِرْبَاضِ بْنَ سَارِيَةَ قَالَ صَلَّى بِنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ ذَاتَ يَوْمٍ ثُمَّ أَقْبَلَ عَلَيْنَا فَوَعَظَنَا مَوْعِظَةً بَلِيغَةً ذَرَفَتْ مِنْهَا الْعُيُونُ وَوَجِلَتْ مِنْهَا الْقُلُوبُ فَقَالَ قَائِلٌ يَا رَسُولَ اللَّهِ كَأَنَّ هَذِهِ مَوْعِظَةُ مُوَدِّعٍ فَمَاذَا تَعْهَدُ إِلَيْنَا فَقَالَ أُوصِيكُمْ بِتَقْوَى اللَّهِ وَالسَّمْعِ وَالطَّاعَةِ وَإِنْ عَبْدًا حَبَشِيًّا فَإِنَّهُ مَنْ يَعِشْ مِنْكُمْ بَعْدِي فَسَيَرَى اخْتِلَافًا كَثِيرًا فَعَلَيْكُمْ بِسُنَّتِي وَسُنَّةِ الْخُلَفَاءِ الْمَهْدِيِّينَ الرَّاشِدِينَ تَمَسَّكُوا بِهَا وَعَضُّوا عَلَيْهَا بِالنَّوَاجِذِ وَإِيَّاكُمْ وَمُحْدَثَاتِ الْأُمُورِ فَإِنَّ كُلَّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ(رواه أبوداود صحيح للالباني رقم الحديث3851)**

హజ్రత్ ఇర్‌బాజ్ బిన్ సారియ (ర.అ) ఇలా చెప్పారు. "ఒకరోజు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) మాకు నమాజ్ చేయించారు. నమాజ్ తరువాత మా వైపుకు

1. సహీహుత్తర్ ఘీబి వత్తర్ హీబ్–లిల్ అల్ బానీ (మొదటి భాగం–హ.నెం.36)
2. సహీహ్ జామిఉస్సఘీర్–లిల్ అల్‌బానీ (మూడవ భాగం–హ.నెం. 2934)

teluguislam.net



తిరిగారు. మమ్మల్ని ఉద్దేశించి ఎంతో ప్రభావపూరితమైన ఉపన్యాసమిచ్చారు. అది విని ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. హృదయాలు వణకసాగాయి. 'ఓ దైవప్రవక్తా !(సల్లల్లాహు అలైహి సల్లం) ఈ రోజు తమరు ప్రసంగించిన దానిని బట్టి ఇది మీ చివరి ప్రసంగమేమో అనిపిస్తోంది. ఇలాంటి సందర్భంలో మీరు మమ్మల్ని దేని గురించి తాకీదు చేయదలిచారు? మాకేదైనా వసీయతు కూడా చెయ్యండి' అని ఒక వ్యక్తి విన్నవించుకున్నాడు. దీనికి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) " నేను మిమ్మల్ని దైవానికి భయపడటం గురించి, అమీర్ (నాయకుని) మాట వినడం గురించి అతనికి విధేయత చూపటం గురించి వసీయతు చేస్తున్నాను. ఒకవేళ అతడు (అమీర్) నీగ్రో బానిస అయినా సరే! (ఇంకా గుర్తుంచుకోండి) నా తదనంతరం జీవించి ఉండేవాడు ఉమ్మత్ (నా అనుచర సమాజం)లో ఎన్నో విభేదాలను చవిచూస్తారు. అలాంటి పరిస్థితుల్లో నా విధానంపై అమలు చేయడాన్ని అనివార్యం చేసుకోవాలి. ఇంకా, సన్మార్గగాములైన ఖలీఫాల పద్ధతిని పట్టుకోండి, దానిపై స్థిరంగా ఉండండి. ఇంకా, ధర్మంలో సృష్టించబడిన క్రొంగ్రొత్త విషయాలకు (బిద్అత్‌లకు) దూరంగా ఉండండి. ఎందుకంటే, ధర్మంలో కల్పించబడిన ప్రతి కొత్త విషయం బిద్అత్ అవుతుంది. బిద్అత్ మార్గభ్రష్టతకు ఆనవాలు."[1] దీనిని అబూదావూద్, సహీహ్ ఉల్లేఖించారు.

## 24వ అంశం : దైవప్రవక్త (సఅసం) సున్నత్‌ను పునరుద్ధరించిన వానికి లభించే పుణ్యఫలం అనంతం.

عن كثير بْنُ عَبْدِ اللَّهِ بْن عَمْرو بْن عوف الْمُزَنِيِّ حَدَّثَنِي ابي عَنْ جَدِّي انّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ مَنْ أحْيَا سُنَّةً مِنْ سُنَّتِي فَعَمِلَ بِهَا النَّاسُ كَانَ لَهُ مِثْلُ أجْرِ مَنْ عَمِلَ بِهَا لَا يَنْقُصُ مِنْ أجُورِهِمْ شَيْئًا وَمَنْ ابْتَدَعَ بِدْعَةً فَعُمِلَ بِهَا كَانَ عَلَيْهِ أوْزَارُ مَنْ عَمِلَ بِهَا لَا يَنْقُصُ مِنْ أوْزَار مَنْ عَمِلَ بِهَا شَيْئًا(رواه ابن ماجة صحيح للالباني رقم الحديث173)

హజ్రత్ కసీర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఔఫ్ ముజనీ (ర.అన్హుమా) గారు ఇలా అంటున్నారు. తన తండ్రి తనకు చెప్పిన దాని ప్రకారం, తన తండ్రికి తన తాతగారు చెప్పి ఉన్న దాని ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ఇలా ప్రవచించారు. "ఎవరైనా నా సున్నతులలో ఏదైనా ఒక సున్నత్‌ను పునరుద్ధరిస్తే, ప్రజలు దానిని అవలంబిస్తే సున్నత్‌ను పునరుద్ధరించిన వ్యక్తికి, ఆ సున్నత్‌ను అవలంబించిన వారందరికీ లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. కాగా; దానిని అవలంబించిన ప్రజల ప్రతిఫలంలో ఎలాంటి కోత విధించబడదు. మరెవరయినా ఏదైనా బిద్అత్‌ను ప్రవేశపెడితే, మరి ప్రజలు కూడా దానిని అనుసరించసాగితే బిద్అత్‌ను ప్రవేశపెట్టిన వ్యక్తిపై, దానిని అనుసరించిన వారందరి పాపఫలం వేయబడుతుంది.

---

1. సుననె అబూదావూద్ – లిల్ అల్ బానీ (మూడవ భాగం-3851)

మరయితే ఆ పోకడను అనుసరించిన వారి దుష్ఫలితంలో కూడా ఎలాంటి తగ్గింపు జరగదు. (అంటే వారు కూడా పూర్తి శిక్షను చవిచూస్తారు)"(ఇబ్నెమాజ,సహీహ్) [1]

## 25వ అంశం: సున్నతె రసూల్ (స)ను ఇతరుల వరకు చేరవేసే వారికై దైవప్రవక్త (సఅసం) దీవెనలు.

**عَنْ عَبْدِ الرَّحْمَنِ بْنِ عَبْدِ اللّٰهِ عَنْ أبيهِ عَنْ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ نَضَّرَ اللّٰهُ امْرَأً سَمِعَ مِنَّا حَدِيثًا فَبَلَّغَهُ فَرُبَّ مُبَلَّغٍ أحْفَظ مِنْ سَامِعٍ(رواه ابن ماجة صحيح رقم الحديث189)**

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ అబ్దుల్లాహ్ (ర.అన్హుమా) గారు తన తండ్రి తనకు చెప్పారని, తన తండ్రి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ద్వారా విన్నారని వివరించారు. (దీని ప్రకారం) దైవప్రవక్త (సఅసం) ఇలా ఉపదేశించారు. "మా ద్వారా హదీసు విని దానిని (యధాతథంగా) సర్వవ్యాప్తం చేసిన మనిషిని అల్లాహ్ హాయిగా ప్రపుల్లంగా ఉంచుగాక! సాధారణంగా హదీసును ప్రత్యక్షంగా విన్నవారికంటె, పరోక్షంగా (అంటే ఒకరి ద్వారా) విన్నవారు మరింత బాగా జ్ఞాపకముంచుకుంటారు"[2] (ఇబ్నెమాజ-232 సహీహ్)

**عَنِ ابْنِ مَسْعُودٍ قَالَ سَمِعْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ نَضَّرَ اللّٰهُ امْرَأً سَمِعَ مِنَّا شَيْئًا فَبَلَّغَهُ كَمَا سَمِعَ فَرُبَّ مُبَلِّغٍ أَوْعَى مِنْ سَامِعٍ(رواه الترمذي صحيح للالباني رقم الحديث2140)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి సల్లం) ప్రవచించగా తాను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ (ర.అ) చెప్పారు: "ఎవరయితే మా ద్వారా ఏదైనా మాట విని దానిని విన్నది విన్నట్లుగా ఇతరులకు అందజేశాడో ఆ వ్యక్తిని అల్లాహ్ హాయిగా, ప్రపుల్లంగా ఉంచుగాక! (ఎందుకంటే) సాధారణంగా విన్నవారికన్నా అందజేయబడిన వారు ఎక్కువ శ్రద్ధతో జ్ఞాపకముంచుకుంటారు"[3] (తిర్మిజీ 2657సహీహ్)

---

1. సుననె ఇబ్నె మాజ -లిల్ అల్‌బానీ (మొదటి భాగం-173)
2. సుననె ఇబ్నె మాజ -లిల్ అల్‌బానీ (మొదటి భాగం-189)
3. సుననె తిర్మిజీ -లిల్ అల్‌బానీ (రెండవ భాగం-2140)

teluguislam.net


# اهمية السنة

# సున్నత్ ప్రాముఖ్యం

**26**వ అంశం : ఎక్కువ పుణ్యం ఆర్జించే ఉద్దేశ్యంతో దైవప్రవక్త (సఅసం) విధానం సరిపోదని భావించి ఇతరత్రా పద్ధతులను అనుసరించటం, అభ్యాసం చేయటం ఆయన (సఅసం) ఆగ్రహాన్ని కొని తెచ్చుకోవటమే.

**27**వ అంశం : దైవప్రవక్త (సఅసం) విధానానికి అనుగుణంగా ఉన్న ఆచరణే పుణ్యార్హం.

عَنْ أَنَسِ بْنَ مَالِكٍ رَضِيَ اللَّهُ عَنْهُ يَقُولُ جَاءَ ثَلَاثَةُ رَهْطٍ إِلَى بُيُوتِ أَزْوَاجِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَسْأَلُونَ عَنْ عِبَادَةِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمَّا أُخْبِرُوا كَأَنَّهُمْ تَقَالُّوهَا فَقَالُوا وَأَيْنَ نَحْنُ مِنَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَدْ غُفِرَ لَهُ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِهِ وَمَا تَأَخَّرَ قَالَ أَحَدُهُمْ أَمَّا أَنَا فَإِنِّي أُصَلِّي اللَّيْلَ أَبَدًا وَقَالَ آخَرُ أَنَا أَصُومُ الدَّهْرَ وَلَا أُفْطِرُ وَقَالَ آخَرُ أَنَا أَعْتَزِلُ النِّسَاءَ فَلَا أَتَزَوَّجُ أَبَدًا فَجَاءَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِلَيْهِمْ فَقَالَ أَنْتُمْ الَّذِينَ قُلْتُمْ كَذَا وَكَذَا أَمَا وَاللَّهِ إِنِّي لَأَخْشَاكُمْ لِلَّهِ وَأَتْقَاكُمْ لَهُ لَكِنِّي أَصُومُ وَأُفْطِرُ وَأُصَلِّي وَأَرْقُدُ وَأَتَزَوَّجُ النِّسَاءَ فَمَنْ رَغِبَ عَنْ سُنَّتِي فَلَيْسَ مِنِّي (رواه البخاري كتاب النكاح)

హజ్రత్ అనస్ (ర.అ) ఇలా తెలియజేశారు. ముగ్గురు సహచరులు దైవప్రవక్త సతీమణుల (రజిఅల్లాహు అలైహిమ్ అజ్మయీన్) ఇళ్లకు వచ్చి దైవప్రవక్త (సఅసం) గారి ఆరాధనలను గురించి ప్రశ్నలు వేశారు. వారికి బదులు ఇవ్వబడింది. అయితే వాళ్లు, దైవప్రవక్త (సఅసం)గారి ఆరాధనలను స్వల్పమని తలపోశారు. 'దైవప్రవక్త (సఅసం)ఎక్కడా! మేమెక్కడా! ఆయన (స) గారి గతంలోని తప్పులు, జరగబోయే తప్పులు కూడా మన్నించ బడ్డాయి. కనుక మనం ఆయన (సఅసం) గారి కన్నా ఎక్కువగా ఆరాధనలు చేయవలసి ఉంది' అని పరస్పరం చెప్పుకున్నారు. కడకు వారిలో ఒకతను, తాను ఎల్లకాలం రాత్రిపూట జాగరణ చేసి నమాజ్ చేస్తానని అంటే, తాను నిరాటంకంగా (నఫిల్) ఉపవాసాలు పాటిస్తాననీ ఉపవాసాలు ఎన్నటికీ మాననని రెండో వ్యక్తి అన్నాడు. తాను స్త్రీలకు దూరంగా ఉంటాననీ, అసలు వివాహమే చేసుకోననీ మూడో అతను నిర్ధారించుకున్నాడు. దైవప్రవక్త (సఅసం) వచ్చిన తరువాత, "మీరీ విధంగా అన్నమాట నిజమేనా?" అని అడిగారు. (అవును అని వాళ్లు అంగీకరించిన తరువాత) ఆయన (సఅసం) ఇలా హెచ్చరించారు: "జాగ్రత్త ! అల్లాహ్ సాక్షి!! నేను మీ అందరికన్నా అధికంగా అల్లాహ్‌కు భయపడేవాణ్ణి. మీ అందరికన్నా ఎక్కువ భక్తిపారాయణుడ్ని. అయితే నేను ఉపవాసం ఉండటంతో పాటు ఉపవాస విరమణ కూడా

చేస్తాను. రాత్రి జాగరణ చేయడంతో పాటు విశ్రాంతి కూడా తీసుకుంటాను. స్త్రీలను నికాహ్ కూడా చేసుకున్నాను. (గుర్తుంచుకోండి) ఎవరయితే నా విధానం పట్ల వైముఖ్య ధోరణి చూపాడో అతడితో నాకు సంబంధం లేదు"[1] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ عَائِشَةَ قَالَتْ كَانَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَمَرَهُمْ أَمَرَهُمْ مِنَ الْأَعْمَالِ بِمَا يُطِيقُونَ قَالُوا إِنَّا لَسْنَا كَهَيْئَتِكَ يَا رَسُولَ اللَّهِ إِنَّ اللَّهَ قَدْ غَفَرَ لَكَ مَا تَقَدَّمَ مِنْ ذَنْبِكَ وَمَا تَأَخَّرَ فَيَغْضَبُ حَتَّى يُعْرَفَ الْغَضَبُ فِي وَجْهِهِ ثُمَّ يَقُولُ إِنَّ أَتْقَاكُمْ وَأَعْلَمَكُمْ بِاللَّهِ أَنَا (رواه البخاري كتاب الإيمان, باب قول النبي انا أعلمكم بالله)**

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) ఇలా వివరించారు. దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) తన సహచరులకు (ర.అ) ఏదేని విషయంలో ఆజ్ఞ ఇవ్వదలచినప్పుడు వారు ఆచరించగలిగిన దానిని గురించే ఆజ్ఞాపించేవారు. '(దైవప్రవక్తా!) మేము మీలాగా (దేవుని ప్రియతములము) కాదుకదా! మీకు సంబంధించిన గతంలోని పొరపాట్లు భవిష్యత్తులోని పొరపాట్లు కూడా మన్నించబడ్డాయి. (కాబట్టి మేము మరింత కఠోరంగా అభ్యాసం చేసేందుకు అనుమతించండి) అని ప్రియసహచరులు విన్నవించుకున్నారు. ఇది వినగానే ఆయన (స) ఆగ్రహోదగ్రులయ్యారు. దాని సూచనలు ఆయన (స) ముఖారవిందంపై కూడా ప్రస్ఫుట మయ్యాయి. తరువాత ఆయన (సఅసం) ఇలా ఉపదేశించారు: "నిస్సందేహంగా నేను మీ అందరికన్నా ఎక్కువ దైవభక్తి పరాయణుడ్ని దైవాదేశాల విషయంలో అందరికన్నా ఎక్కువగా తెలిసిన వాణ్ణి"[2] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ عَائِشَةَ قَالَتْ:صَنَعَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ شَيْئًا فَرَخَّصَ فِيهِ فَتَنَزَّهَ عَنْهُ قَوْمٌ فَبَلَغَ ذَلِكَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَخَطَبَ فَحَمِدَ اللَّهَ ثُمَّ قَالَ مَا بَالُ أَقْوَامٍ يَتَنَزَّهُونَ عَنِ الشَّيْءِ أَصْنَعُهُ فَوَاللَّهِ إِنِّي لَأَعْلَمُهُمْ بِاللَّهِ وَأَشَدُّهُمْ لَهُ خَشْيَةً(متفق عليه رقم الحديث 1518)**

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) ఇలా అంటున్నారు: దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ఏదో పని చేసి, ప్రజలకు దాని గురించి సెలవు ఇచ్చారు. అయితే కొంతమంది ఆ ఆచరణను గ్రహించడానికి ఊగిసలాట కనబరచారు. ఈ సంగతి దైవప్రవక్త (సఅసం)కు తెలిసింది. ఆయన (స) ఉపన్యాసమిచ్చారు. దైవస్తోత్రానంతరం ఇలా ఉపదేశించారు. "నేను ఏదైనా పనిచేయగా జనులు దానికి దూరంగా మసలుకోవడానికి కారణమేమిటి? దైవసాక్షి! నేను ప్రజల కన్నా ఎక్కువగా దైవాభిమతాన్ని, దైవేచ్ఛను గురించి తెలిసినవాణ్ణి. ప్రజల కన్నా ఎక్కువగా అల్లాహ్‌కు భయపడేవాణ్ణి. (అంటే మీకు నాకన్నా ఎక్కువగా దైవాదేశాల గురించి తెలీదు. నా కన్నా ఎక్కువగా మీరు దైవానికి భయపడేవారూ కాదు)"[3] – దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

1. కితాబున్నికాహ్, బాబుత్తర్ ఘీబి ఫిన్నికాహి
2. కితాబుల్ ఈమాన్ – బాబు ఖౌలిన్నబియ్యి అన అలముకుం బిల్లాహి –
3. అల్లూలూ వల్ మరజాన్ (రెండవ భాగం–హ.నం.1518)

teluguislam.net

## 28వ అంశం : దైవప్రవక్త (సఅసం)ఆజ్ఞను శిరసావహించని వారికి ఆయన విధించిన శిక్ష.

**عَنْ أبِي هُرَيْرَةَ قَالَ قَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ لَا تُوَاصِلُوا قَالُوا إِنَّكَ تُوَاصِلُ قَالَ إِنِّي لَسْتُ مِثْلَكُمْ إِنِّي أَبِيتُ يُطْعِمُنِي رَبِّي وَيَسْقِينِي فَلَمْ يَنْتَهُوا عَنْ الْوِصَالِ قَالَ فَوَاصَلَ بِهِمْ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَيْنِ أَوْ لَيْلَتَيْنِ ثُمَّ رَأَوْا الْهِلَالَ فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ لَوْ تَأَخَّرَ الْهِلَالُ لَزِدْتُكُمْ كَالْمُنَكِّلِ لَهُمْ(رواه البخاري كتاب الاعتصام )**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ఉపదేశించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు: "(నాగా లేకుండా) నిరంతరం (నఫిల్) ఉపవాసం ఉండకండి", 'ఓ దైవప్రవక్తా (సఅసం) ! మరి మీరు ఉంటున్నారు కదా!' అని ప్రియసహచరులు (ర.అన్హుం) సందేహ పడగా ఆయన (సఅసం) ఇలా అన్నారు: "నా సంగతి వేరు. నాకు నా ప్రభువు రాత్రిపూట తినిపిస్తాడు, త్రాపుతాడు కూడా". అయినప్పటికీ సహచరులు పట్టు విడవలేదు. హజ్రత్ అబూహురైర (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) నిరంతరం రెండు పగళ్లు లేక రెండు రాత్రులు ఉపవాసం పాటించారు. (కాకతాళీయంగా) నెలవంక కానవచ్చింది. అప్పుడు ఆయన (సఅసం) ఇలా ప్రవచించారు: "నెలవంకే గనక కానరాకుండా ఉంటే నేను ఇంకా మరిన్ని ఉపవాసాలు నిరంతరాయంగా పాటించేవాణ్ణి" అంటే వాళ్లని శిక్షించే ఉద్ధేశ్యంతో ఆయన (సఅసం) ఈ మాట అన్నారు. (అంటే నా ఆజ్ఞను శిరసావహించని వారు కూడా నాతో పాటు ఉపవాసం ఉండేవారు. వారి తిక్క కుదిరేది అని భావం)[1]

– దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 29వ అంశం : సున్నత్ గురించి తెలిసిన మీదట కూడా దానిని ఆచరించని వారిని ఆయన (సఅసం) 'అవిధేయుడు' అన్నారు.

**عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللَّهِ رَضِيَ اللَّهُ عَنْهُمَاأَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ خَرَجَ عَامَ الْفَتْحِ إِلَى مَكَّةَ فِي رَمَضَانَ فَصَامَ حَتَّى بَلَغَ كُرَاعَ الْغَمِيمِ فَصَامَ النَّاسُ ثُمَّ دَعَا بِقَدَحٍ مِنْ مَاءٍ فَرَفَعَهُ حَتَّى نَظَرَ النَّاسُ إِلَيْهِ ثُمَّ شَرِبَ فَقِيلَ لَهُ بَعْدَ ذَلِكَ إِنَّ بَعْضَ النَّاسِ قَدْ صَامَ فَقَالَ أُولَئِكَ الْعُصَاةُ أُولَئِكَ الْعُصَاةُ(رواه مسلم كتاب الصيام باب الصوم والفطر في سفر)**

హజ్రత్ జాబిర్ (ర.అ) కథనం ప్రకారం, దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) రమజాన్ మాసంలో – మక్కా విజయం వరించిన సంవత్సరం (మదీనాపురం నుండి) మక్కాకు బయలు దేరారు. ఆ సమయంలో అందరూ 'రోజా' పాటిస్తున్నారు. కురాగమీమ్ (స్థలంపేరు) కు చేరుకోగానే (ప్రయాణావస్థలో) దైవప్రవక్త (సఅసం) మంచినీటి పాత్ర తెప్పించి

1. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి, బాబు మాయుక్రహు మినత్త అమ్ముఖీ వత్తనాజుయి ఫిల్ ఇల్మి

పైకి ఎత్తారు. ఆ పాత్రను అందరూ చూచిన తరువాత ఆయన (సఅసం) నీరు త్రాగారు. మరి కొంతమంది అప్పటికీ 'రోజా' ను పాటిస్తూనే ఉన్నారని తరువాత ఆయన (సఅసం) కు తెలుపబడగా, (కోపంతో) ఆయన (స) ఇలా అన్నారు: "వీళ్ళు అవిధేయులు. వీళ్ళు అవిధేయులు"[1] - దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 30వ అంశం : దైవప్రవక్త (సఅసం)విధానానికి అనుగుణంగా లేని ఆచరణ దైవసన్నిధిలో స్వీకార యోగ్యం కాదు.

**عَنْ عَائِشَةَ رَضِيَ اللَّهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ أَحْدَثَ فِي أَمْرِنَا هَذَا مَا لَيْسَ فِيهِ فَهُوَ رَدٌّ(متفق عليه اللؤلؤ والمرجان الجزء الثاني رقم الحديث1120)**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అయిషా (ర.అన్హా) తెలిపారు. ఎవరయినా ధర్మంలో షరీయత్ పరంగా ఏ ఆధారమూ లేని పని చేస్తే అది ధూత్కరించబడుతుంది"[2] - దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

## 31వ అంశం: దైవ గ్రంథం మరియు దైవప్రవక్త (సఅసం)విధానాన్ని విడనాడిన దానికి పర్యవసానం అపమార్గమే.

వివరణ: 22 వ అంశం క్రింద పొందుపరచబడిన హదీసును గమనించండి.

## 32వ అంశం: దైవప్రవక్త (సఅసం)కు అవిధేయత చూపితే దైవానికి అవిధేయుడైనట్లే.

వివరణ: 21వ అంశం క్రింద పేర్కొనబడిన హదీసును చూడండి.

## 33వ అంశం : దైవప్రవక్త (సఅసం)మాట వినకపోవటం వినాశానికి హేతువు.

**عَنْ أَبِي مُوسَى عَنْ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ إِنَّ مَثَلِي وَمَثَلَ مَا بَعَثَنِي اللَّهُ بِهِ كَمَثَلِ رَجُلٍ أَتَى قَوْمَهُ فَقَالَ يَا قَوْمِ إِنِّي رَأَيْتُ الْجَيْشَ بِعَيْنَيَّ وَإِنِّي أَنَا النَّذِيرُ الْعُرْيَانُ فَالنَّجَاءَ فَأَطَاعَهُ طَائِفَةٌ مِنْ قَوْمِهِ فَأَدْلَجُوا فَانْطَلَقُوا عَلَى مُهْلَتِهِمْ وَكَذَّبَتْ طَائِفَةٌ مِنْهُمْ فَأَصْبَحُوا مَكَانَهُمْ فَصَبَّحَهُمْ الْجَيْشُ فَأَهْلَكَهُمْ وَاجْتَاحَهُمْ فَذَلِكَ مَثَلُ مَنْ أَطَاعَنِي وَاتَّبَعَ مَا جِئْتُ بِهِ وَمَثَلُ مَنْ عَصَانِي وَكَذَّبَ مَا جِئْتُ بِهِ مِنْ الْحَقِّ(متفق عليه,كتاب الرقاق )**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూమూసా అష్అరీ(ర.అ) తెలిపారు. నా ఉపమానం మరియు నాకు ఇచ్చి పంపబడిన సన్మార్గం యొక్క ఉపమానం ఇది- ఒక మనిషి తన జాతి వద్దకు వచ్చి, 'ప్రజలారా! నేను నా కళ్లారా ఒక

1. సహీహ్ ముస్లిం-కితాబుస్సియామ్ -బాబుస్సౌమి వల్ ఫిత్రి ఫీ సఫరిన్
2. అల్లూలు వల్ మర్జాన్ : (రెండవ భాగం-హా.నెం. 1120)

teluguislam.net



సేనావాహినిని చూశాను. దాని గురించి మీకు స్పష్టంగా అప్రమత్తం చేస్తున్నాను. కాబట్టి మీరు దాని బారి నుండి కాపాడుకునే ఉపాయం ఆలోచించండి' అని అంటాడు. జాతివారిలో కొంతమంది అతని మాట విన్నారు. వారు రాత్రికిరాత్రే చడీ చప్పుడు కాకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. కాగా; మిగిలిన వారు (అతని మాటను) త్రోసిపుచ్చారు. వారు తమ ఇళ్ళలోనే (నిర్లక్ష్యంతో) పడి ఉన్నారు. తెలతెలవారుతుండగా సైన్యం వారిని ముట్టడించింది. వారిని హతమార్చి వారి వంశానికి చరమగీతం పాడింది. నన్ను మరియు నాపై అవతరింప జేయబడిన సత్యాన్ని అవలంబించేవారి, అవలంబించక పోయేవారి ఉపమానమిది"[1]

– దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

**عن العرباض بن سارية رَضِيَ اللّهُ عَنْه أنه سمع رَسُولَ اللّهِ صَلى اللّهُ عَليْهِ وَسَلمَ لقدْ تَرَكْتُكُمْ عَلى مِثْلِ الْبَيْضَاءِ ليْلُهَا وَنَهَارُهَا لا يَزِيغُ عنها إلا هالك(رواه ابن أبي عاصم في ( كتاب السنة صحيح للالباني الجزء الاول رقم الحديث 49) ( صَحِيح)**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధిస్తూ ఉండగా తాను విన్నానని హజ్రత్ ఇర్‌బాజ్ (ర.అ) తెలిపారు. "ప్రజలారా! నేను మిమ్మల్ని ఎటువంటి ఉజ్వలమైన ధర్మంపై వదలి వెళుతున్నానంటే, దీని రేయి కూడా పగలు వలే ఉజ్వలంగా ఉంటుంది. వినాశాన్ని చవిచూచేవాడే దీన్ని విడనాడతాడు– (ఇబ్నె ఆసిమ్ 'కితాబుస్సున్న', సహీహ్)[2]

## 34వ అంశం : దైవప్రవక్త (సఅసం)కు బదులుగా మరొకర్ని అనుసరించటం అపమార్గానికి ఆనవాలు.

**عن جابر رَضِيَ اللّهُ عَنْه عن النبي صلى الله عليه وسلم حين أتاه عمر فقال إنا نسمع أحاديث من اليهود تعجبنا أفترى أن نكتب بعضها ؟ فقال: أمتهوكون أنتم كما تهوكت اليهود و النصارى ؟ لقد جئتكم بها بيضاء نقية ، ولو كان موسى حيا ما وسعه إلا اتباعي (رواه أحمد والبيهقي حسن)**

హజ్రత్ జాబిర్ (ర.అ) కథనం ప్రకారం హజ్రత్ ఉమర్ (ర.అ) దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చి ఇలా విన్నవించుకున్నారు: "మేము యూదుల ద్వారా కొన్ని విషయాలు వింటున్నాము. అవి మాకు మంచివిగా తోస్తున్నాయి. (మంచిగా అనిపించే ) కొన్ని విషయాలను వ్రాసుకోవచ్చునా?" దీనికి దైవప్రవక్త (సఅసం), " ఏమిటీ? యూదులు, క్రైస్తవులు (తమ తమ ధర్మాల విషయంలో) సంశయంలో పడిపోయినట్లుగా మీరు కూడా (మీ ధర్మం విషయంలో) సంశయానికి లోనవుతున్నారా? నిజానికి నేడు ఒక స్పష్టమైన, వెలుగుతోకూడిన షరీయత్‌ను తీసుకువచ్చాను. ఈ రోజు మూసా (అలైహిస్సలాం) గారు జీవించి ఉన్నా నన్ను అనుసరించటం తప్ప ఆయనకు మార్గాంతరం లేకపోయేది"[3] దీనిని అహ్మద్ మరియు బైహఖీలు, (హసన్) ఉల్లేఖించారు.

---

1. అల్లూలూ వల్ మరజాన్ (రెండవ భాగం)
2. సహీహ్ కితాబుస్సున్న – లిల్ అల్‌బానీ (మొదటి భాగం–హ.నెం. 49)
3. మిష్కాతుల్ మసాబీహ్: కితాబుల్ ఈమాన్, బాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి

عَنْ جابرٍ أنَّ عُمَرَ بْنَ الْخَطَّابِ أتَى رَسُولَ اللّٰهِ صلى الله عليه وسلم بِنُسْخَةٍ مِنَ التَّوْرَاةِ فقالَ : يا رَسُولَ اللّٰهِ هٰذِهِ نُسْخَةٌ مِنَ التَّوْرَاةِ. فَسَكَتَ فَجَعَلَ يَقْرَأُ وَوَجْهُ رَسُولِ اللّٰهِ صلى الله عليه وسلم يَتَغَيَّرُ ، فقالَ أبُو بَكْرٍ : ثَكِلَتْكَ الثَّوَاكِلُ ، أمَا تَرَى مَا بِوَجْهِ رَسُولِ اللّٰهِ صلى الله عليه وسلم؟ فَنَظَرَ عُمَرُ إلَى وَجْهِ رَسُولِ اللّٰهِ صلى الله عليه وسلم فقالَ أعُوذُ بِاللّٰهِ مِنْ غَضَبِ اللّٰهِ وَمِنْ غَضَبِ رَسُولِهِ ، رَضِينَا بِاللّٰهِ رَبًّا وَبِالإِسْلامِ دِيناً وَبِمُحَمَّدٍ نَبِيًّا. فقالَ رَسُولُ اللّٰهِ صلى الله عليه وسلم وَالَّذِي نَفْسُ مُحَمَّدٍ بِيَدِهِ لَوْ بَدَا لَكُمْ مُوسَى فَاتَّبَعْتُمُوهُ وَتَرَكْتُمُونِي لَضَلَلْتُمْ عَنْ سَوَاءِ السَّبِيلِ ، وَلَوْ كَانَ حَيًّا وَأدْرَكَ نُبُوَّتِي لَاتَّبَعَنِي رواه الدارمي 39 (رقم الحديث 435) ,مقدمة الدارمي (حسن)

హ(జత్ జాబిర్ (ర.అ) కథనం ప్రకారం హ(జత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అ) తౌరాత్ గ్రంథం తీసుకుని దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చారు. ఆయన ఇలా విన్నవించుకున్నారు: " ఓ దైవప్రవక్తా (సఅసం) ! ఇది తౌరాత్." దైవప్రవక్త (సఅసం) మౌనం వహించారు. హ(జత్ ఉమర్ (ర.అ) తౌరాత్ చదవసాగారు. దైవప్రవక్త (స) గారి ముఖారవిందం (కోపంతో) కందిపోయింది. (ఈ పరిస్థితిని గమనించిన) హ(జత్ అబూబకర్ (ర.అ) 'ఓ ఉమర్! మాయం చేయువారు నీవు మాయమైనట్లుగా అనుభూతి చెందుగాక! దైవప్రవక్త (సఅసం) గారి ముఖారవిందం వైపు నీవు చూడవా?' అని అన్నారు. హ(జత్ ఉమర్ (ర.అ) దైవప్రవక్త (సఅసం) ముఖారవిందంపై దృష్టిని సారించారు. (ఆయనకు విషయం అర్థమయింది). ' నేను దైవం మరియు దైవప్రవక్త (సఅసం) ఆగ్రహం నుండి దేవుని శరణు వేడుతున్నాను. అల్లాహ్ ప్రభువు కావటంపై, ఇస్లాం ద్రైవ) ధర్మం కావటంపై, ముహమ్మద్ (స) దేవుని ప్రవక్త కావటంపై మేము సంతృప్తులమై ఉన్నాము' అని అన్నారు. ఆ తరువాత దైవప్రవక్త (సఅసం) ఈ విధంగా ఉపదేశించారు. "ఎవరి ఆధీనంలో ముహమ్మద్ (సఅసం) ప్రాణముందో ఆ శక్తిమంతుని సాక్షి! ఒకవేళ ఈనాడు మూసా (అలైహిస్సలాం) ఏతెంచి మీరు నా బదులు ఆయనగారి విధానాన్ని అనుసరించినా మీరు సన్మార్గం నుండి తప్పిపోతారు. ఒకవేళ మూసా(అలైహిస్సలాం) జీవించి ఉంటే, నా దైవదౌత్య కాలాన్ని ఆయన పొందిఉంటే, ఆయన కూడా నన్నే అనుసరించే వారు".[1] -దీనిని దారిమి(హసన్) ఉల్లేఖించారు.

## 35వ అంశం : దైవప్రవక్త (సఅసం)కు విధేయత చూపటంలో కనబరచిన అశ్రద్ధ ఉహుద్ విజయాన్ని అపజయంగా మార్చివేసింది.

عَنْ الْبَرَاءِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ لَقِينَا الْمُشْرِكِينَ يَوْمَئِذٍ وَأَجْلَسَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ جَيْشًا مِنْ الرُّمَاةِ وَأَمَّرَ عَلَيْهِمْ عَبْدَ اللّٰهِ وَقَالَ لَا تَبْرَحُوا إِنْ رَأَيْتُمُونَا ظَهَرْنَا عَلَيْهِمْ فَلَا تَبْرَحُوا وَإِنْ رَأَيْتُمُوهُمْ ظَهَرُوا عَلَيْنَا فَلَا تُعِينُونَا فَلَمَّا لَقِينَا هَرَبُوا حَتَّى رَأَيْتُ النِّسَاءَ يَشْتَدِدْنَ فِي الْجَبَلِ رَفَعْنَ عَنْ سُوقِهِنَّ قَدْ بَدَتْ خَلَاخِلُهُنَّ فَأَخَذُوا يَقُولُونَ الْغَنِيمَةَ الْغَنِيمَةَ فَقَالَ عَبْدُ اللّٰهِ عَهِدَ إِلَيَّ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ لَا تَبْرَحُوا فَأَبَوْا فَلَمَّا أَبَوْا صُرِفَ وُجُوهُهُمْ فَأُصِيبَ سَبْعُونَ قَتِيلًا (البخاري)

1. ముఖద్దమతుద్దారిమి హ.నం. 435

teluguislam.net



హజ్రత్ బరా (ర.అ) ఇలా తెలిపారు: ఉహుద్ పోరాటం జరిగిననాడు బహుదైవోపాసకులకు - మాకు ముఖాముఖి జరిగింది. దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) విలువిద్యలో ప్రవేశమున్న బృందాన్ని (పర్వత శిఖరంపై) కూర్చోబెట్టి అబుద్దల్లాహ్ బిన్ జుబైర్‌ని వారికి సారథిగా నియమిస్తూ ఇలా ఉపదేశించారు.

"(యుద్ధరంగంలో) మీరు మమ్మల్ని విజేతలుగా చూసినా, పరాజితులుగా చూసినా మీరు మాత్రం ఉన్నచోటి నుండి కదలకూడదు. మా సహాయార్థం మీరు రావలసిన అవసరం కూడా లేదు." ఈ నేపథ్యంలో అవిశ్వాసులతో యుద్ధం మొదలయింది. అవిశ్వాసులు (బెంబేలెత్తి) పారిపోసాగారు. అవిశ్వాసుల స్త్రీలు తమ బట్టలను పిక్కల పైదాకా ఎత్తి పర్వతం పైకి పారిపోవటం నేను గమనించాను. వారి పట్టీలు సయితం కనిపించసాగాయి. తాము మాటేసిన చోటినుండి కదలకూడదని దైవప్రవక్త (స) చేసిన తాకీదును గుర్తుచేస్తూ హజ్రత్ అబ్దుల్లా బిన్ జుబైర్ (ర.అ) వారికి (బాణవిద్యలో ఆరితేరిన వారికి) ఎంతగానో నముదాయించారు. కాని వాళ్లు సుతరామూ అంగీకరించలేదు. (తమ ఇష్టానుసారం ఆ స్థలాన్ని వదిలారు. ఫలితంగా) ముస్లింలు పరాజయాన్ని చవిచూశారు. 70 మంది సహాబా కూడా అమరగతులయ్యారు.[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 36వ అంశం : సున్నతె రసూల్ (స) ను పరిత్యజించటం మార్గభ్రష్టత అని ప్రవక్త సహచరులు (ర.అ) భావించేవారు.

عن عُرْوَةَ بْنِ الزُّبَيْرِ قَالَ أَبُو بَكْرٍ لَسْتُ تَارِكًا شَيْئًا كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَعْمَلُ بِهِ إِلَّا عَمِلْتُ بِهِ فَإِنِّي أَخْشَى إِنْ تَرَكْتُ شَيْئًا مِنْ أَمْرِهِ أَنْ أَزِيغَ (متفق عليه اللؤلؤ والمرجان كتاب الجهاد 1150)

హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (ర.అ) చెప్పారని హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ (ర.అ) తెలిపారు: "దైవప్రవక్త (సఅసం) ఆచరిస్తూ ఉండిన ఏ ఒక్క విషయాన్నీ నేను పరిత్యజించలేను. దైవప్రవక్త (సఅసం) గారి పలుకుల్లోగానీ, ఆచరణల్లోగానీ ఏ ఒక్కదానిని పరిత్యజించినా మార్గభ్రష్టుణ్ణి అయిపోతానేమోనన్న భయం నాకుంది"[2] -దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

## 37వ అంశం : దైవప్రవక్త (సఅసం) ద్వారా నిరూపితం కాని విషయాన్ని హదీసు లేక సున్నత్ అని ప్రజలకు చెప్పినందుకు శిక్ష నరకమే.

عَنْ أَبِي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ كَذَبَ عَلَيَّ مُتَعَمِّدًا فَلْيَتَبَوَّأْ مَقْعَدَهُ مِنَ النَّارِ (متفق عليه

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహురైర

1. ముత్తఫఖున్ అలైహ్, కితాబుల్ మగాజీ: బాబు ఘజ్వతి ఉహుద్
2. అల్లూలూ వల్ మరజాన్ : కితాబుల్ జిహాద్-హ.నెం. 1150)

(ర.అ) చెప్పారు. " ఎవరయితే ఉద్దేశ్యపూర్వకంగా నాకు అబద్ధాన్ని ఆపాదించాడో అతడు తన నివాసాన్ని నరకంలో నిర్మించుకున్నాడు"[1] - దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

**عن علي رَضِيَ اللّهُ عَنْهُ قَالَ قَالَ النّبيّ صَلّى اللّهُ عَلَيْهِ وَسَلّمَ لَا تَكْذِبُوا عَلَيّ فَإِنّهُ مَنْ كَذَبَ عَلَيّ فَلْيَلِجْ النّارَ(متفق عليه اللؤلؤ والمرجان رقم الحديث 1)**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అలీ (ర.అ) తెలిపారు: "నాకు అబద్ధాన్ని ఆపాదించకండి. ఎవరయితే నాకు అబద్ధాన్ని ఆపాదిస్తాడో అతడు అగ్నిలో ప్రవేశిస్తాడు".[2] - దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

**عَنْ سَلَمَةَ قَالَ سَمِعْتُ النّبِيّ صَلّى اللّهُ عَلَيْهِ وَسَلّمَ يَقُولُ مَنْ يَقُلْ عَلَيّ مَا لَمْ أَقُلْ فَلْيَتَبَوّأْ مَقْعَدَهُ مِنَ النّارِ(رواه البخاري كتاب العلم,باب اثم من كذب على النبي)**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ సలమా (ర.అ) వివరించారు: "ఏ వ్యక్తయితే నేను చెప్పని మాటను, నా వైపునకు ఆపాదించాడో అతను తన స్థలాన్ని నరకంలో నిర్మించుకోవలసి ఉంటుంది."[3] -దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ أَبِــي هُرَيْرَةَ قَالَ قَالَ رَسُولُ اللّهِ صَلّى اللّهُ عَلَيْهِ وَسَلّمَ يَكُونُ فِي آخِرِ الزّمَانِ دَجّالُونَ كَذّابُونَ يَأْتُونَكُمْ مِنْ الْأَحَادِيــثِ بِمَا لَمْ تَسْمَعُوا أَنْتُمْ وَلَا آبَاؤُكُمْ فَإِيّاكُمْ وَإِيّاهُمْ لَا يُضِلّونَكُمْ وَلَا يَفْتِنُونَكُمْ(رواه مسلم مقدمة المسلم,باب النهي عن الرواية عن الضعفاء)**

దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూహురైరా (ర.అ) చెప్పారు. "చిరకాలంలో దజ్జాల్ మరియు కజ్జాబ్ జనులు - మీరుగానీ, మీ పూర్వీకులు గానీ ఎన్నడూ వినని హదీసులను మీవద్దకు తీసుకువస్తారు. వారు మిమ్మల్ని అపమార్గం పట్టిస్తారేమో లేక ఉపద్రవానికి లోను చేస్తారేమో! వారి యెడల జాగ్రత్తగా మసలుకోండి."[4] - దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 38వ అంశం : దైవప్రవక్త (స) విధానాన్ని వదలి కొత్త పద్ధతిని వెతికిన వ్యక్తి దైవసమక్షంలో అందరికన్నా ఎక్కువ కోపానికి గురవుతాడు.

**عَنْ ابْنِ عَبّاسٍ أَنّ النّبِيّ صَلّى اللّهُ عَلَيْهِ وَسَلّمَ قَالَ أَبْغَضُ النّاسِ إِلَى اللّهِ ثَلَاثَةٌ مُلْحِدٌ فِي الْحَرَمِ وَمُبْتَغٍ فِي الْإِسْلَامِ سُنّةَ الْجَاهِلِيّةِ وَمُطّلِبُ دَمِ امْرِئٍ بِغَيْرِ حَقّ لِيُهَرِيقَ دَمَهُ(رواه البخاري)**

---

1. అల్లూలూవల్ మరజాన్ (మొదటి భాగం-30)
2. అల్లూలూవల్ మరజాన్ (మొదటి భాగం-హ.నెం. 1)
3. కితాబుల్ ఇల్మ్: బాబు ఇస్మిమన్ కజబ అలన్నబీ
4. ముఖద్దమతుల్ ముస్లిం : బాబున్నహీ అనిర్రివాయతి అనిజ్జు అఫాయి

teluguislam.net



హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అన్హుమా) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారు. " ముగ్గురు వ్యక్తులు దైవ సమక్షంలో అందరికన్నా అధికంగా ఆగ్రహానికి గురవుతారు- 1. కాబా గృహ పవిత్రతను మంటకలిపేవాడు,2. ఇస్లాంలో దైవప్రవక్త (సఅసం) పద్ధతిని కాదని అజ్ఞాన పంథాను అన్వేషించేవాడు. 3. అన్యాయంగా ఒక ముస్లిం రక్తం చిందించగోరినవాడు"[1] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

## 39వ అంశం : దైవప్రవక్త (స) ఆదేశాన్ని శిరసావహించని పరిణామం....

سَلَمَةَ بْنِ الْاَكْوَعِ اَنَّ اَبَاهُ حَدَّثَهُ اَنَّ رَجُلًا اَكَلَ عِنْدَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ بِشِمَالِهِ فَقَالَ كُلْ بِيَمِيْنِكَ قَالَ لَا اَسْتَطِيعُ قَالَ لَا اسْتَطَعْتَ مَا مَنَعَهُ إِلَّا الْكِبْرُ قَالَ فَمَا رَفَعَهَا إِلَى فِيهِ(رواه مسلم)

హజ్రత్ సలమా బిన్ అక్వాయి (ర.అ) కథనం ప్రకారం, ఈయన తండ్రిగారు ఈయనకు ఒక వ్యక్తిని చూపించారు. అతను దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) సముక్షంలో ఎడమచేత్తో అన్నం తిన్నాడు. "నీ కుడిచేత్తో తిను" అని ఆయన (సఅసం) ఆ వ్యక్తికి సూచించారు. 'నేనిలా చేయలేను' అని ఆ వ్యక్తి బదులిచ్చాడు. "(సరే దైవ చిత్తంతో) నీ వల్ల ఎప్పటికీ అలా కాకుండా ఉండుగాక!" అని ఆయన (సఅసం) అన్నారు. ఆ వ్యక్తి అహంకారంతో అలా బదులిచ్చాడు. (వాస్తవానికి ఏ లోపం అతనిలో లేదు) ఆ వ్యక్తి (జీవితాంతం) కుడిచేతిని నోటి దాకా ఎత్తలేక పోయాడని ఉల్లేఖకుడు చెప్పారు".[2] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

---

1. సహీహ్ బుఖారి–కితాబుద్దియాత్: బాబు మన్ తలబ దమిమ్ రయిమ్.
2. సహీహ్ ముస్లిం–కితాబుల్ అష్రిబః: బాబు ఆదాబిత్తామి వష్షరాబి.

# تعظيم السنة

# సున్నత్ యెడల భక్తి ప్రపత్తులు

## 40వ అంశం : సున్నతె రసూల్ (స)కి వ్యతిరేకంగా చిన్న విషయాన్ని కూడా ప్రియ సహచరులు (ర.అ) సహించేవారు కారు.

**عَنْ عُمَارَةَ بْنِ رُوَيْبَةَ قَالَ رَأَى بِشْرَ بْنَ مَرْوَانَ عَلَى الْمِنْبَرِ رَافِعًا يَدَيْهِ فَقَالَ قَبَّحَ اللَّهُ هَاتَيْنِ الْيَدَيْنِ لَقَدْ رَأَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ مَا يَزِيدُ عَلَى أَنْ يَقُولَ بِيَدِهِ هَكَذَا وَأَشَارَ بِإِصْبَعِهِ الْمُسَبِّحَةِ(رواه مسلم,كتاب الجمعة,باب تخفيف الصلاة والخطبة)**

హ్జ్రత్ అమ్మార బిన్ రువైబ(ర.అ) తన కాలపు పరిపాలకుడైన మర్వాన్ పుత్రుడు బషీర్‌ను (జుమా ప్రసంగం సందర్భంగా) వేదికపై రెండు చేతులూ ఎత్తడం చూచి, "అల్లాహ్ ఈ రెండు చేతులను పాడు చేయుగాక! దైవప్రవక్త (సఅసం) ఇలా (ఇతనిలాగా) అతిశయించడాన్ని నేను చూడలేదే!" అని అన్నారు. ఇంకా ఆయన తన చూపుడు వ్రేలుతో సైగచేశారు.[1] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

**عَنْ كَعْبِ بْنِ عُجْرَةَ قَالَ دَخَلَ الْمَسْجِدَ وَعَبْدُ الرَّحْمَنِ ابْنُ أُمِّ الْحَكَمِ يَخْطُبُ قَاعِدًا فَقَالَ انْظُرُوا إِلَى هَذَا الْخَبِيثِ يَخْطُبُ قَاعِدًا وَقَالَ اللَّهُ تَعَالَى{وَإِذَا رَأَوْا تِجَارَةً أَوْ لَهْوًا انْفَضُّوا إِلَيْهَا وَتَرَكُوكَ قَائِمًا }(رواه ملسم )**

హజ్రత్ కాబ్ బిన్ ఉజ్ర (ర.అ) మస్జిద్ లో ప్రవేశించారు. ఆ సమయంలో ఉమ్ముల్ హకమ్ కుమారుడు అబ్దుర్రహ్మాన్ కూర్చుని (జుమా) ప్రసంగం చేస్తున్నాడు. దానికి హజ్రత్ కాబ్ (ర.అ) ఇలా అన్నారు: "ఈ పైశాచికుణ్ణి చూడండి (సున్నత్‌కు విరుద్ధంగా) వీడు కూర్చొని ప్రసంగిస్తున్నాడు–కాగా, అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఈ విధంగా సెలవిచ్చాడు: (ఓ ముహమ్మద్ –సఅసం!) వారు వ్యాపారం, వినోద క్రీడలు జరుగుతుండగా చూచి అటువైపు పరుగెత్తారు; నిన్ను నిలబడి ఉన్న స్థితిలో వదలి వెళ్ళారు"[2]– దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 41వ అంశం : ప్రవక్త సహచరులు (ర.అ) ప్రవక్త (సఅసం) ప్రవచనానికి విరుద్ధంగా పల్లెత్తు మాటను కూడా వినదలచేవారు కారు.

**عَنْ ابْنِ عُمَرَ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ لَا تَمْنَعُوا إِمَاءَ اللَّهِ أَنْ**

---

1. సహీహ్ ముస్లిం–కితాబుల్ జుముఅ: బాబు తఖ్ ఫీ ఫిస్సలాతి వల్ ఖుత్బతి
2. సహీహ్ ముస్లిం–కితాబుల్ జముఅ: బాబు ఫీ ఖౌలిహీ త అలా "వ ఇజా రఅన్ తిజారతన్ అవ్ లహ్వనిన్ ఫజ్జూ ఇలైహా వతరకూక ఖాయిమ."

teluguislam.net


يُصَلِّينَ فِي الْمَسْجِدِ فَقَالَ ابْنٌ لَهُ إِنَّا لَنَمْنَعُهُنَّ فَغَضِبَ غَضَبًا شَدِيدًا وَقَالَ أُحَدِّثُكَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ تَقُولُ إِنَّا لَنَمْنَعُهُنَّ(رواه ابن ماجة صحيح )

"దేవుని దాసీలను (మహిళలను) మస్జిద్‌లోనికి రాకుండా ఎవరూ ఆపకండి" అని దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) తెలిపారు. దీనికి హజ్రత్ అబ్దుల్లా (ర.అ) కుమారుడు, "మేము ఆపుతాము" అని అన్నాడు. హజ్రత్ అబ్దుల్లా (ర.అ) కు పట్టరాని కోపం వచ్చింది. "నేను నీ ముందర దైవప్రవక్త (సఅసం) వారి హదీసు వినిపిస్తుంటే, నువ్వేమో, 'తప్పకుండా ఆపుతాము' అని అంటావా?" అని హెచ్చు స్వరంతో మందలించారు.[1] (ఇబ్నెమాజ 16 సహీహ్)

عَنْ عَبْدِ اللَّهِ بْنِ مُغَفَّلٍ أَنَّهُ كَانَ جَالِسًا إِلَى جَنْبِهِ ابْنُ أَخٍ لَهُ فَخَذَفَ فَنَهَاهُ وَقَالَ إِنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ نَهَى عَنْهَا فَقَالَ إِنَّهَا لَا تَصِيدُ صَيْدًا وَلَا تَنْكِي عَدُوًّا وَإِنَّهَا تَكْسِرُ السِّنَّ وَتَفْقَأُ الْعَيْنَ قَالَ فَعَادَ ابْنُ أَخِيهِ فَخَذَفَ فَقَالَ أُحَدِّثُكَ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ نَهَى عَنْهَا ثُمَّ عُدْتَ تَخْذِفُ لَا أُكَلِّمُكَ أَبَدًا(رواه ابن ماجة صحيح للألباني الجزء الاول رقم الحديث 17)

హజ్రత్ అబ్దుల్లా బిన్ ముగప్ఫల్ (ర.అ) కథనం ప్రకారం ఆయన సోదర కుమారుడు తన ప్రక్కన కూర్చుని కంకరరాళ్ళు విసిరికొట్ట సాగాడు. హజ్రత్ అబ్దుల్లా అతన్ని వారించారు. దైవప్రవక్త (సఅసం) ఇలాంటి పనిని వారించారని, ఈ విధంగా కంకరరాళ్ళు రువ్వటం వల్ల వేట లక్ష్యం నెరవేరటంగానీ, శత్రువుకు నష్టం చేకూర్చటం గానీ జరగదని, కాకపోతే దీనివల్ల (ఒకరి) పల్లు రాలటమో, కన్ను పగలడమో సంభవిస్తుందని దైవప్రవక్త (సఅసం) చెప్పిన సంగతిని కూడా ఆయన గుర్తు చేశారు. అయినా సోదర కుమారుడు మళ్లీ కంకరరాళ్లు రువ్వసాగగా హజ్రత్ అబ్దుల్లాహ్ (ర.అ) ఇలా మండిపడ్డారు. "దైవప్రవక్త (సఅసం) దీనిని వారించారని నేనింతకు ముందే నీకు చెప్పాను. అయినా మళ్లీ నువ్వు అదే పని చేస్తావా? సరే అయితే ఇక నీతో నేనెన్నడూ మాట్లాడను".[2]- (ఇబ్నెమాజ 17 సహీహ్)

عن عِمْرَان بـــن حصين قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ الْحَيَاءُ خَيْرٌ كُلُّهُ قَالَ أَوْ قَالَ الْحَيَاءُ كُلُّهُ خَيْرٌ فَقَالَ بُشَيْرُ بْنُ كَعْبٍ إِنَّا لَنَجِدُ فِي بَعْضِ الْكُتُبِ أَوْ الْحِكْمَةِ أَنَّ مِنْهُ سَكِينَةً وَوَقَارًا لِلَّهِ وَمِنْهُ ضَعْفٌ قَالَ فَغَضِبَ عِمْرَانُ حَتَّى احْمَرَّتَا عَيْنَاهُ وَقَالَ أَلَا أَرَانِي أُحَدِّثُكَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَتُعَارِضُ فِيهِ قَالَ فَأَعَادَ عِمْرَانُ الْحَدِيثَ قَالَ فَأَعَادَ بُشَيْرٌ فَغَضِبَ عِمْرَانُ قَالَ فَمَا زِلْنَا نَقُولُ فِيهِ إِنَّهُ مِنَّا يَا أَبَا نُجَيْدٍ إِنَّهُ لَا بَأْسَ بِهِ(رواه مسلم كتاب الإيمان)

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లెల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు. "వ్రీడ (లజ్జ) ఆసాంతం మేలుతో కూడుకున్నది" లేక ఆయన (సఅసం) ఇలా ప్రవచించారు.' "వ్రీడ పరిపూర్ణమైన మేలు ". (అయితే ) బషీర్ బిన్

---

1. సహీహ్ సుననె ఇబ్నెమాజ – లిల్ అల్‌బానీ – రెండవభాగం –16, బుఖారి 865
2. సహీహ్ సుననె ఇబ్నెమాజ–లిల్ అల్‌బానీ (మొదటి భాగం–హ.నెం. 17,ముస్లిం 1954)

కాబ్ (ర.అ) గారు, తాము పుస్తకాల్లో చదివిన దాని ప్రకారం లేదా నీతి పలుకులలో చదివిన దానిని ప్రకారం వ్రీడలో ఒక రకం – దైవసమక్షంలో ఠీవి, ప్రతిష్ఠతో కూడుకున్నదని మరోరకం– దొల్లతనం మరియు బలహీనతతో కూడుకున్నదని చెప్పగా అది విని ప్రవక్త సహచరులైన హజ్రత్ ఇమ్రాన్ (ర.అ)కి పట్టరాని కోపం వచ్చింది. కళ్ళు ఎర్రబడ్డాయి. "నేను నీ ముందర దైవప్రవక్త (సఅసం) గారి హదీసు చదివి వినిపిస్తుంటే నీవు దీనికి విరుద్ధంగా మాట్లాడతావా?" అని అన్నారు. ఉల్లేఖకుని ప్రకారం హజ్రత్ ఇమ్రాన్ (ర.అ) మరోసారి హదీసు విన్పించారు. మరోవైపు బషీర్ బిన్ కాబ్ (ర.అ) కూడా అదే మాటను పునరుద్ఘాటించారు. అప్పుడు హజ్రత్ ఇమ్రాన్ (ర.అ) ఆగ్రహోదగ్రులయ్యారు. (బషీర్ బిన్ కాబ్‌ను శిక్షించదలిచారు) అప్పుడు మేమందరం, "ఓ అబా నుజైద్! (ఇది ఇమ్రాన్ గారి మారు పేరు) బషీర్ మన సోదరుడే కదా! (ఇతన్ని క్షమించండి) ఇతనిలో ఎలాంటి (కాపట్యం లేక తిరస్కార) విషయం లేదు" అని అన్నాము.[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 42వ అంశం : దైవప్రవక్త (సఅసం) సంప్రదాయం తెలిసిన మీదట కూడా దానిని గురించి పదే పదే అడిగి నిర్ధారించుకోవటం మంచిది కాదు.

عَبْدِ اللّٰهِ بْنِ اَوْسٍ قَالَ اَتَيْتُ عُمَرَ بْنَ الْخَطَّابِ فَسَأَلْتُهُ عَنْ الْمَرْاَةِ تَطُوفُ بِالْبَيْتِ يَوْمَ النَّحْرِ ثُمَّ تَحِيضُ قَالَ لِيَكُنْ اٰخِرُ عَهْدِهَا بِالْبَيْتِ قَالَ فَقَالَ الْحَارِثُ كَذٰلِكَ أَفْتَانِي رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ فَقَالَ عُمَرُ أَرِبْتَ عَنْ يَدَيْكَ سَأَلْتَنِي عَنْ شَيْءٍ سَأَلْتَ عَنْهُ رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لِكَيْ مَااُخَالِفَ(رواه أبوداؤد للألباني الجزء الاول رقم الحديث 1765)

"హజ్రత్ హారిస్ బిన్ అబ్దుల్లా బిన్ ఔస్(ర.అ) ఇలా అంటున్నారు: " నేను ఉమర్ బిన్ ఖత్తాబ్(ర.అ) దగ్గరకు వెళ్ళి, 'ఖుర్బానీ రోజున తవాఫె జియారత్ చేసిన తరువాత గనక స్త్రీ బహిష్టు అయినట్లయితే ఏం ఏయాలి? అని ప్రశ్నించాను. దీనికి హజ్రత్ ఉమర్ (ర.అ), "పరిశుద్ధత పొందిన తరువాత, చివరి క్రియగా బైతుల్లాహ్ ప్రదక్షిణ చేయటమే" అని బదులిచ్చారు. "దైవప్రవక్త (సఅసం) గారు కూడా నాకు ఇదే తీర్పు ఇచ్చారు" అని హారిస్ (ర.అ) సాక్షమివ్వగా, "నీ చేతులు విరిగిపోను! దైవప్రవక్త (సఅసం) ను అడిగిన విషయమే, మళ్లీ నాకు అడిగి నా చేత దైవప్రవక్త (స) కు భిన్నమైన తీర్పు చెప్పించదలిచావా?" అని మండి పడ్డారు. హజ్రత్ ఉమర్ (ర.అ) [2](అబూదావూద్ 2004 సహీహ్)

---

1. సహీహ్ ముస్లిం-కితాబుల్ ఈమాన్: బాబు బయానీ అదది షోబిల్ ఈమాని వ ఫజీలతిల్ హయాయి.

2. సహీహ్ సుననె అబూదావూద్-లిల్ అల్‌బానీ (మొదటి భాగం-హ.నెం. 1765))

teluguislam.net



# مكانة الراي لدى السنة

# సున్నత్ ఉండగా సొంత అభిప్రాయమా?

**43**వ అంశం : దైవప్రవక్త (సఅసం) సంప్రదాయానుసారం ఆచరించే బదులు తన ఇష్టంతో మరింత ఎక్కువగా ఆచరించి ఎక్కువ పుణ్యం సంపాదించ దలచడంపై ఆయన (సఅసం) అయిష్టాన్ని వ్యక్తం చేశారు.

వివరణ:– 26వ అంశం క్రింద ఇవ్వబడిన హదీసును చూడండి.

**44**వ అంశం : దైవప్రవక్త (సఅసం) సంప్రదాయం ప్రకారం ఆచరించే బదులు తన సొంత అభిప్రాయం ప్రకారం ఆచరించేవారిని దైవప్రవక్త (స) "అవిధేయులు" అన్నారు.

వివరణ:– 29వ అంశం క్రింద ఇవ్వబడిన హదీసును గమనించండి.

**45**వ అంశం : ప్రవక్త సహచరులు (ర.అ) నిర్ణయం గైకొనే సమయంలో తమ సొంత అభిప్రాయాలను పాటించే బదులు నిత్యం దైవప్రవక్త (సఅసం) వారి సున్నత్ వైపుకే మరలేవారు.

**46**వ అంశం : సున్నతె రసూల్ (సఅసం) గురించి తెలుసుకొన్న వెంటనే ప్రవక్త ప్రియ సహచరులు(ర.అ) తమ సొంత అభిప్రాయాలను ఉపసంహ రించుకునేవారు.

**47**వ అంశం : ముస్లింల మధ్యగల పరస్పర భేదాభిప్రాయాలను రూపుమాపే ఏకైక మార్గం సున్నత్ అనుసరణే.

**عَنْ قَبِيصَةَ بْنِ ذُؤَيْبٍ أَنَّهُ قَالَ جَاءَتِ الْجَدَّةُ إِلَى أَبِي بَكْرٍ الصِّدِّيقِ تَسْأَلُهُ مِيرَاثَهَا فَقَالَ مَا لَكِ فِي كِتَابِ اللَّهِ تَعَالَى شَيْءٌ وَمَا عَلِمْتُ لَكِ فِي سُنَّةِ نَبِيِّ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ شَيْئًا فَارْجِعِي حَتَّى أَسْأَلَ النَّاسَ فَسَأَلَ النَّاسَ فَقَالَ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ حَضَرْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَعْطَاهَا السُّدُسَ فَقَالَ أَبُو بَكْرٍ هَلْ مَعَكَ غَيْرُكَ فَقَامَ مُحَمَّدُ بْنُ مَسْلَمَةَ فَقَالَ مِثْلَ مَا قَالَ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ فَأَنْفَذَهُ لَهَا أَبُو بَكْرٍالصديق (رواه أبو داؤد صحيح للألباني رقم الحديث 2888) (حَسَنٌ)**

1) హజ్రత్ ఖుబైస బిన్ జువైబ్ (ర.అ) ఇలా తెలియజేశారు. ఒక మృతుని అమ్మమ్మ హజ్రత్ అబూబకర్ (ర.అ) దగ్గరకు వారసత్వం హక్కు అడగడానికి వచ్చింది. "ఖురాన్ ఆదేశాల

ప్రకారం నీకు వారసత్వంగా ఏమీ లభించదు కదమ్మా! ఈ విషయంలో దైవప్రవక్త (సఅసం) గారి ద్వారా హదీసు కూడా నేను వినలేదు. కాబట్టి ప్రస్తుతానికి నీవు వెళ్ళిపో నేను ఈ విషయమై ప్రజల్ని దర్యాప్తు చేస్తాను" అని అన్నారు. అన్నట్లుగానే హజ్రత్ అబూబకర్ (ర.అ) ప్రజలను ఈ విషయమై సంప్రదించారు. "నా ఎదుటే దైవప్రవక్త (సఅసం) అమ్మమ్మకు 6వ వంతు భాగం ఇప్పించార"ని హజ్రత్ ముగైర బిన్ షూబ (ర.అ) చెప్పగా, " ఈవిషయానికి ఇంకెవరయినా సాక్షిగా ఉన్నారా?" అని హజ్రత్ అబూబకర్ (ర.అ) ప్రశ్నించారు. అప్పుడు ముహమ్మద్ బిన్ మస్లమ (ర.అ) కూడా ఈ హదీసును సమర్థించారు. ఫలితంగా అప్పుడు[1]

(అబూదావూద్ 2894, ఇబ్నుల్ జారూద్ ప్రకారం ఈ హదీసు ప్రామాణికమైనది 909)

**عَنْ سَعِيدٍ قَالَ كَانَ عُمَرُ بْنُ الْخَطَّابِ يَقُولُ الدِّيَةُ لِلْعَاقِلَةِ وَلَا تَرِثُ الْمَرْأَةُ مِنْ دِيَةِ زَوْجِهَا شَيْئًا حَتَّى قَالَ لَهُ الضَّحَّاكُ بْنُ سُفْيَانَ كَتَبَ إِلَيَّ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ أُوَرِّثَ امْرَأَةَ أَشْيَمَ الضِّبَابِيِّ مِنْ دِيَةِ زَوْجِهَا فَرَجَعَ عُمَرُ (رواه أبو داود صحيح للألباني رقم الحديث2927) ( صحيح)**

హజ్రత్ సయీద్ (ర.అ) కథనం ప్రకారం హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అ) ఇలా అనేవారు. 'దియత్' అనేది కేవలం తండ్రి తరపు బంధువులకే ప్రత్యేకం. కాబట్టి భార్యకు తన భర్త 'దియత్' నుండి ఎలాంటి భాగం లభించదు? దీనిపై – "అషీమ్ జబాబీ భార్యకు ఆమె భర్త 'దియత్'లో నుండి భాగం ఇవ్వవలసిందిగా దైవప్రవక్త (సఅసం) నాకు సందేశం వ్రాయించి మరీ పంపారు" అని జహ్హాక్ బిన్ సుఫ్యాన్ (హజ్రత్ ఉమర్ (ర.అ) కు స్పష్టం చేయగా హజ్రత్ ఉమర్ (ర.అ) తన అభిప్రాయాన్ని మార్చుకున్నారు.[2] (అబూదావూద్ 2927సహీహ్)

**عَنْ الْمِسْوَرِ بْنِ مَخْرَمَةَ قَالَ اسْتَشَارَ عُمَرُ بْنُ الْخَطَّابِ النَّاسَ فِي إِمْلَاصِ الْمَرْأَةِ الْمُغِيرَةُ بْنُ شُعْبَةَ فَقَالَ شَهِدْتُ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَضَى فِيهِ بِغُرَّةٍ عَبْدٍ أَوْ أَمَةٍ قَالَ فَقَالَ عُمَرُ ائْتِنِي بِمَنْ يَشْهَدُ مَعَكَ قَالَ فَشَهِدَ مُحَمَّدُ بْنُ مَسْلَمَةَ(رواه مسلم,كتاب القسامة,باب دية الجنين)**

హజ్రత్ ముసవ్విర్ బిన్ మఖ్రమ (ర.అ) కథనం – గర్భస్థ శిశువును హతమార్చి నందుకుగాను ఇవ్వవలసిన 'దియత్' (పరిహారం) గురించి హజ్రత్ ఉమర్ (ర.అ) ప్రజల సలహా అడిగారు. అప్పుడు హజ్రత్ ముగైర బిన్ షూబ (ర.అ) "దైవప్రవక్త (సఅసం) గారు దీనికి గాను ఒక బానిసకు గానీ, లేక ఒక బానిసరాలికి గానీ స్వేచ్ఛ నొసగవలసిందిగా ఆదేశించారని చెప్పారు. " మీ మాటకు సాక్ష్యం తీసుకురండి" అని హజ్రత్ ఉమర్ (ర.అ) కోరగా, హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లమ (ర.అ)ఈ సంగతిని ధృవీకరించారు. (ఆ తరువాత హజ్రత్ ఉమర్ – రజిఅన్– దైవప్రవక్త – సఅసం– విధానానికి అనుగుణంగా తీర్పు ఇచ్చారు)[3] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

---

1. సహీహ్ సుననె అబూదావూద్–లిల్ అల్‌బానీ (మొదటి భాగం–హ.నెం.2888)
2. సహీహ్ సుననె అబూదావూద్–లిల్ అల్‌బానీ (మొదటి భాగం–హ.నెం.2927)
3. సహీహ్ ముస్లిం–కితాబుల్ ఖసామ: బాబు దియతిల్ జనీని

teluguislam.net


عن بَجَالَة قَالَ كُنْتُ كَاتِبًا لِجَزْءِ بْنِ مُعَاوِيَةَ عَمِّ الْأَحْنَفِ فَأَتَانَا كِتَابُ عُمَرَ بْنِ الْخَطَّابِ قَبْلَ مَوْتِهِ بِسَنَةٍ فَرِّقُوا بَيْنَ كُلِّ ذِي مَحْرَمٍ مِنَ الْمَجُوسِ وَلَمْ يَكُنْ عُمَرُ أَخَذَ الْجِزْيَةَ مِنَ الْمَجُوسِ حَتَّى شَهِدَ عَبْدُ الرَّحْمَنِ بْنُ عَوْفٍ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَخَذَهَا مِنْ مَجُوسٍ (رواه البخاري )

హజ్రత్ బజాలా (రహ్మ.లై) ఇలా తెలియజేశారు. 'నేను అహ్‌నఫ్ బాబాయిగారైన జజ్ బిన్ ముఆవియ దగ్గర గుమాస్తాగా ఉన్నాను. హజ్రత్ ఉమర్ (ర.అ) గారు మరణానికి ఒక సంవత్సరం క్రితం వ్రాసిన ఉత్తరం ఒకటి మాకు చేరింది. అందులో ఆయన (ర.అ) ఇలా వ్రాశారు: "ఏ మజూసీ అయినా తనకు నిషిద్ధం (హరామ్) అయిన మహిళను వివాహమాడి ఉంటే వారిని వేర్పరచండి". హజ్రత్ ఉమర్ (ర.అ) మజూసీల నుండి 'జిజ్‌యా' వసూలు చేసేవారు కారు. దైవప్రవక్త (సఅసం) మజూసీల నుండి 'జిజ్‌యా' తీసుకునేవారని హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (ర.అ) సాక్ష్యమిచ్చిన పిదప హజ్రత్ ఉమర్ (ర.అ) కూడా జిజ్‌యా తీసుకోసాగారు.[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عَنْ عَمَّتِهِ زَيْنَبَ بِنْتِ كَعْبِ بْنِ عُجْرَةَ أَنَّ الْفُرَيْعَةَ بِنْتَ مَالِكِ بْنِ سِنَانٍ وَهِيَ أُخْتُ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ أَخْبَرَتْهَا أَنَّهَا جَاءَتْ إِلَى رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ تَسْأَلُهُ أَنْ تَرْجِعَ إِلَى أَهْلِهَا فِي بَنِي خُدْرَةَ فَإِنَّ زَوْجَهَا خَرَجَ فِي طَلَبِ أَعْبُدٍ لَهُ أَبَقُوا حَتَّى إِذَا كَانُوا بِطَرَفِ الْقَدُومِ لَحِقَهُمْ فَقَتَلُوهُ فَسَأَلَتْ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنْ أَرْجِعَ إِلَى أَهْلِي فَإِنِّي لَمْ يَتْرُكْنِي فِي مَسْكَنٍ يَمْلِكُهُ وَلَا نَفَقَةٍ قَالَتْ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ نَعَمْ قَالَتْ فَخَرَجْتُ حَتَّى إِذَا كُنْتُ فِي الْحُجْرَةِ أَوْ فِي الْمَسْجِدِ دَعَانِي أَوْ أَمَرَ بِي فَدُعِيتُ لَهُ فَقَالَ كَيْفَ قُلْتِ فَرَدَدْتُ عَلَيْهِ الْقِصَّةَ الَّتِي ذَكَرْتُ مِنْ شَأْنِ زَوْجِي قَالَتْ فَقَالَ امْكُثِي فِي بَيْتِكِ حَتَّى يَبْلُغَ الْكِتَابُ أَجَلَهُ قَالَتْ فَاعْتَدَدْتُ فِيهِ أَرْبَعَةَ أَشْهُرٍ وَعَشْرًا قَالَتْ فَلَمَّا كَانَ عُثْمَانُ بْنُ عَفَّانَ أَرْسَلَ إِلَيَّ فَسَأَلَنِي عَنْ ذَلِكَ فَأَخْبَرْتُهُ فَاتَّبَعَهُ وَقَضَى بِهِ (رواه أبو داود للألباني2016)

హజ్రత్ జైనబ్ బిన్తె కాబ్ బిన్ అజ్రా (ర.అన్హా) ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అబూసయీద్ ఖుదరీ (ర.అ) సోదరి అగు ఫరీయ బిన్తె మాలిక్ బిన్ సినాన్ (ర.అ) ఆమెకు (జైనబ్‌కు) తెలిపిన దానిని బట్టి ఆమె (ఫరీయ) దైవప్రవక్త (సఅసం) సన్నిధికి వెళ్ళి, నేను బనీఖుద్రలో నా ఇంటికి వెళ్ళగలనా? ఎందుకంటే నా భర్త గారికి చెందిన కొంతమంది బానిసలు పారిపోయారు. ఆయన వాళ్ళను వెతకడానికి బయలు దేరారు. 'తర్ఫెఖదూమ్' (ఇదొక స్థలం పేరు. ఇది మదీనా నగరానికి ఏడు మైళ్ళ దూరంలో ఉంది) వద్దకు చేరుకున్నాక బానిసలు కనిపించారు. అయితే బానిసలు నా భర్తను హతమార్చారు. అందువల్ల నేను దైవప్రవక్త (సఅసం) కు విషయం వివరించి, నేను నా ఇంటికి (పుట్టింటికి) వెళ్ళిపోవచ్చా? ఎందుకంటే నా భర్త నా కోసం ఏదైనా ఇల్లును గానీ, ఖర్చుల నిమిత్తం ఏదైనా సొమ్ముగానీ

1. సహీహ్ బుఖారీ–కితాబుల్ జిజ్‌యా

వదలి వెళ్లలేదు. అని విన్నవించుకున్నది. "సరే వెళ్లిపో" అని దైవప్రవక్త (సఅసం) తనకు చెప్పారని హజ్రత్ ఫరీయ (ర.అ) తెలిపారు. నేనక్కడి నుండి బయలు దేరాను.... ఇంకా మస్జిద్ లేక కుటీరంలో ఉండగానే ఆయన ప్రశ్నించారు. నా భర్త గురించి నేనింతకు ముందు చెప్పినదంతా ఏకరువు పెట్టాను. అప్పుడు దైవప్రవక్త (సఅసం) "నీ ఇంట్లోనే 'ఇద్దత్' (గడువు) పూర్తయ్యేదాకా ఆగి ఉండు" అని ఆదేశించారని హజ్రత్ ఫరీయ (ర.అ) తెలిపారు. కాబట్టి తాను ఆ ఇంట్లో నాలుగు నెలల పదిరోజుల దాకా ఉన్నాననీ, హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫాన్ (ర.అ) ఈ విషయమై సందేహనివృత్తి కొరకు తన వద్దకు సందేశం పంపగా, తన విషయంలో జరిగినదంతా క్షుణ్ణంగా వివరించాననీ, దాని ప్రకారమే ఆయన (ర.అ) తీర్పు ఇచ్చారని హజ్రత్ ఫరీయ (ర.అ) చెప్పారు.[2] (అబూదావూద్ 2300 సహీహ్)

1. సహీహ్ సుననె అబూదావూద్-లిల్ అల్‌బానీ (రెండవ భాగం-హ.నెం.2300)

teluguislam.net



# إحتياج السنة لفهم القرآن

# ఖుర్ఆన్ అవగాహనకై సున్నత్ ఆవశ్యకత

## 48వ అంశం : సున్నత్ (హదీసు) లేకుండా కేవలం ఖుర్ఆన్ ద్వారా షరీయతు అంశాలన్నింటినీ తెలుసుకోవటం సాధ్యం కాదు.

## 49వ అంశం : సున్నత్‌లో తెలియపరచబడిన ఆదేశాలు ఖుర్ఆన్ ఆదేశాల వలెనే తప్పని సరిగా అనుసరించదగినవి.

عَنْ الْمِقْدَامِ بْنِ مَعْدِي كَرِبَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ أَلَا إِنِّي أُوتِيتُ الْكِتَابَ وَمِثْلَهُ مَعَهُ أَلَا يُوشِكُ رَجُلٌ شَبْعَانُ عَلَى أَرِيكَتِهِ يَقُولُ عَلَيْكُمْ بِهَذَا الْقُرْآنِ فَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَلَالٍ فَأَحِلُّوهُ وَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَرَامٍ فَحَرِّمُوهُ أَلَا لَا يَحِلُّ لَكُمْ لَحْمُ الْحِمَارِ الْأَهْلِيِّ وَلَا كُلُّ ذِي نَابٍ مِنْ السَّبُعِ وَلَا لُقَطَةُ مُعَاهِدٍ إِلَّا أَنْ يَسْتَغْنِيَ عَنْهَا صَاحِبُهَا وَمَنْ نَزَلَ بِقَوْمٍ فَعَلَيْهِمْ أَنْ يَقْرُوهُ فَإِنْ لَمْ يَقْرُوهُ فَلَهُ أَنْ يُعْقِبَهُمْ بِمِثْلِ قِرَاهُ (رواه أبو داود صحيح للألباني رقم الحديث ٣٨٤٨)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ మిఖ్‌దామ్ బిన్ మాదీ కరిబ్ (ర.అ) చెప్పారు. "ప్రజలారా! గుర్తుంచుకోండి. ఖుర్ఆన్ మాదిరిగానే మరో వస్తువు (అంటే హదీసు) నాకు అల్లాహ్ తరఫున వొసగబడింది. జాగ్రత్త! ఒక సమయం వస్తుంది. అప్పుడు కడుపు నిండినవాడు (అహంకారి) తన పరుపుపై దిండుకు ఆనుకుని కూర్చుని ఉంటాడు. వాడు తాపీగా 'ప్రజలారా! మీకోసం ఈ ఖుర్ఆన్ సరిపోతుంది. ఇందులో హలాల్ (ధర్మసమ్మతం)గా పేర్కొనబడినదే హలాల్. ఇందులో హరామ్ (నిషిద్ధం) గా పేర్కొనబడినదే హరామ్' అని అంటాడు. యదార్థానికి దైవప్రవక్త (సఅసం) నిషేధించినది కూడా దేవుడు నిషేధించిన నిషిద్ధ వస్తువులాంటిదే. వినండి! పెంపుడు గాడిద కూడా మీ కోసం ధర్మసమ్మతం కాదు. (వాస్తవానికి ఖుర్ఆన్‌లో దీని నిషిద్ధం గురించిన ప్రస్తావన లేదు) క్రూర జంతువులు కూడా ధర్మసమ్మతం కావు. ఎవరయినా 'జిమ్మీ'కి చెందిన వస్తువు ఎక్కడయినా పడివుంటే అది కూడా హలాల్ కాదు. ఒకవేళ అలాంటి వస్తువు అవసరం దాని యజమానికి లేని పక్షంలో అది మీ కోసం సమ్మతమే.[1] (అబూదావూద్ 4604 సహీహ్)

1. సహీహ్ సుననె అబూదావూద్ –లిల్ అల్‌బానీ (మూడవ భాగం 3848)

عن أبي رافع عن النبي صلى الله عليه وسلم قال لا ألفين أحدكم متكئا على أريكته يأتيه الأمر من أمري مما أمرت به أو نهيت عنه فيقول لا ندري ما وجدنا في كتاب الله اتبعناه
رواه أبو داود صحيح للألباني رقم الحديث( 3849)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూరాఫె (ర.అ) ఉల్లేఖించారు: "(ప్రజలారా!) నేను మీలో ఎవరినీ ఈ (దు)స్థితిలో చూసే పరిస్థితి రాకూడదు సుమా! (ఎలాంటి దుస్థితి అంటే) అతడు తన పరుపుపై దిండుకు ఆనుకుని కూర్చుని ఉంటాడు. అతని వద్ద నేను చేయమని చెప్పిన ఆదేశాలు, చేయరాదని చెప్పిన ఆదేశాలు కూడా ఉంటాయి. అట్టి పరిస్థితిలో అతని వద్దకు ఏదైనా ఆదేశం వస్తుంది అప్పుడతడు '(ఆయన –సఅసం– గారి ఆదేశమేమిటో) నాకైతే తెలీదు. దైవగ్రంథంలో ఏదయితే ఉందో దాన్నే నేను అమలు పరుస్తాను' అని అంటాడు. (అలాంటి నికృష్ట స్థితికి లోనయి ఉండగా మీరు దృష్టిలో పడకూడదు సుమా![1] (అబూదావూద్ 4605 సహీహ్)

## 50వ అంశం : ఖుర్‌ఆన్ అవగాహన సున్నత్ ద్వారానే సాధ్యం.

عن حذيفة يقول حدثنا رسول الله صلى الله عليه وسلم أن الأمانة نزلت من السماء في جذر قلوب الرجال ونزل القرآن فقرءوا القرآن وعلموا من السنة(رواه البخاري
كتاب الإعتصام بالكتاب والسنة باب الإقتداء بسنن رسول الله)

1. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ హుజైఫా (ర.అ) చెప్పారు: " నిజాయితీ తత్పరత అనేది నింగి నుండి ప్రజల హృదయాలపై అవతరించింది. (అంటే మానవ నైజంలో అది అంతర్లీనమై ఉంది). మరి ఖురాన్ కూడా (నింగినుండే) అవతరించింది. దాన్ని ప్రజలు చదివారు. సున్నత్ ద్వారా (మహాప్రవక్త–సఅసం– గారి ఆచరణ ద్వారా) అర్థం చేసుకున్నారు".[2] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عن يعلى بن أمية قال قلت لعمر بن الخطاب ليس عليكم جناح أن تقصروا من الصلاة إن خفتم أن يفتنكم الذين كفروا } فقد أمن الناس فقال عجبت مما عجبت منه فسألت رسول الله صلى الله عليه وسلم عن ذلك فقال صدقة تصدق الله بها عليكم فاقبلوا صدقته(رواه مسلم صحيح للألباني رقم الحديث ٤٣٢)

2. హజ్రత్ యాల బిన్ ఉమయ్య (ర.అ) తెలిపారు. నేను హజ్రత్ ఉమర్ (ర.అ) గారితో, " ఒకవేళ మీకు అవిశ్వాసుల బెడద ఉంటే నమాజ్ ఖసర్ చేసుకోండి (తగ్గించుకోండి). ఇందులో ఎలాంటి ఆక్షేపణా లేదు" అని అల్లాహ్ సెలవిచ్చాడు కదా! మరి ఇప్పుడు శాంతియుత పరిస్థితులు నెలకొన్నాయి. (అయినప్పటికీ ఖసర్ చేయటం అవసరమా?) అని నేను అడిగాను. దానికి హజ్రత్ ఉమర్ (ర.అ) ఇచ్చిన సమాధానం ఇది: " మీలాగే నేను కూడా ఇలాగే

---

1. సహీహ్ సుననె అబూదావూద్–లిల్ అల్‌బానీ(మూడవ భాగం 3849, తిర్మిజి–2663 సహీహ్)
2. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి; బాబుల్ ఇఖ్తెదాయి బి సునని రసూలిల్లాహి.

teluguislam.net


సందిగ్ధానికి లోనయ్యాను. ఈ విషయమై దైవప్రవక్త(స)ను సంప్రదించాను, దానికాయన (సఅసం) ఏమన్నారంటే; (ప్రయాణావస్థలో భయం ఉన్నా లేకున్నా) అల్లాహ్ మీకు (ఖసర్ నమాజ్‌ను) సదఖాగా ఇచ్చాడు. కనుక ఆయన సదఖాను మీరు స్వీకరించండి."[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

**عَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ قَالَ سَأَلْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ الصَّوْمِ فَقَالَ{حَتَّى يَتَبَيَّنَ لَكُمْ الْخَيْطُ الْأَبْيَضُ مِنْ الْخَيْطِ الْأَسْوَدِ }قَالَ فَأَخَذْتُ عِقَالَيْنِ أَحَدُهُمَا أَبْيَضُ وَالْآخَرُ أَسْوَدُ فَجَعَلْتُ أَنْظُرُ إِلَيْهِمَا فَقَالَ لِي رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ شَيْئًا لَمْ يَحْفَظْهُ سُفْيَانُ قَالَ إِنَّمَا هُوَ اللَّيْلُ وَالنَّهَارُ(رواه الترمذي صحيح للألباني,رقم الحديث2372)**

హజ్రత్ అదీ బిన్ హాతిమ్ (ర.అ) తెలియజేశారు; " నేను ఉపవాసాల గురించి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను ప్రశ్నించగా, 'ధవళరేఖ నలుపు రేఖ నుండి స్పష్టంగా వేర్పడేదాకా (సహ్‌రీ భుజించవచ్చు)' అని ఆయన (సఅసం) బదులిచ్చారు. అందుచేత నేను రెండు దారాలు సమకూర్చుకున్నాను. వాటిలో ఒకటి తెల్లనిది, రెండవది నల్లనిది. (రాత్రంతా) రెండు దారాలవైపు చూస్తూ గడిపాను. (తెల్లవారాక ఈ పరిస్థితి గురించి దైవప్రవక్త (సఅసం) కు వివరిస్తే ఆయన (సఅసం) నాకేదో మాటన్నారు- అది సుఫ్యాన్‌కు గుర్తులేదు. తరువాత ఆయన (సఅసం) ఇలా అన్నారు. 'దీని భావం (దారాలు కాదు) రాత్రి మరియు పగలు"[2]- (తిర్మిజీ 2371 సహీహ్).

**عَنْ عَبْدِ اللَّهِ قَالَ لَمَّا نَزَلَتْ{الَّذِينَ آمَنُوا وَلَمْ يَلْبِسُوا إِيمَانَهُمْ بِظُلْمٍ }شَقَّ ذَلِكَ عَلَى الْمُسْلِمِينَ فَقَالُوا يَا رَسُولَ اللَّهِ وَأَيُّنَا لَا يَظْلِمُ نَفْسَهُ قَالَ لَيْسَ ذَلِكَ إِنَّمَا هُوَ الشِّرْكُ أَلَمْ تَسْمَعُوا مَا قَالَ لُقْمَانُ لِابْنِهِ{يَا بُنَيَّ لَا تُشْرِكْ بِاللَّهِ إِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيمٌ }(رواه الترمذي صحيح للألباني رقم الحديث 2452)**

హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌వూద్ (ర.అ) ఇలా అంటున్నారు-" ఎవరయితే తమ విశ్వాసం (ఈమాన్)లో జులుంను మిళితం చేయలేదో..." (సూరె లుక్మాన్ -82) అనే ఆయతు అవతరించినపుడు ముస్లిములంతా ఆందోళనకు లోనయ్యారు. " ఓ దైవప్రవక్తా! మాలో 'జులుం' చేయనివాడు ఎవడో చెప్పండి?" అని వీరు విన్నవించుకున్నారు. అప్పుడు ఈ ఆయతులో 'జులుం' అంటే భావం పాపం కాదని, దీని భావం 'షిర్క్' అని దైవప్రవక్త (సఅసం) విశదీకరించారు. ఏమిటి? మీరు హజ్రత్ లుక్మాన్ తన కుమారునికి చేసిన హితోపదేశం వినలేదా? " ఓ నా కుమారా! అల్లాహ్‌కు భాగస్వామ్యం కల్పించకు (షిర్క్‌కు పాల్పడకు). ఎందుకంటే షిర్క్ (దైవానికి భాగస్వామ్యం కల్పించటం) చాలా పెద్ద జులుం (అని లుక్మాన్ చెప్పి ఉన్నారు)[3] (తిర్మిజీ 3067 సహీహ్)

---

1. ముఖ్తసర్ సహీహ్ ముస్లిం : లిల్ అల్ - బానీ 433

2-3. సహీహ్ సుననె తిర్మిజీ: లిల్ -అల్ - బానీ (మూడవ భాగం 2372,2453)

**51వ అంశం :దైవప్రవక్త (స) విధానాన్ని ఉపేక్షిస్తే కొన్ని షరీయత్ ఆదేశాలు అసంపూర్ణంగా అస్పష్టంగా ఉండిపోతాయి. దైవధర్మాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి ఆచరించడానికి దివ్యఖురాన్‌తో పాటు దైవప్రవక్త (స) సంప్రదాయాన్ని అనుసరించటం చాలా అవసరం. ఉదాహరణకు-**

1. దివ్యఖురాన్ ప్రయాణీకునికి, వ్యాధిగ్రస్తునికి మాత్రమే రమజాన్ నెల ఉపవాసాలు వదలి తరువాత 'ఖాజా' చేసుకోవచ్చని తెలిపింది. కాగా; దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రయాణీకుడు, రోగగ్రస్తునితో పాటు బహిష్టు అయిన స్త్రీలు, గర్భవతులు, చంటిపిల్లలకు పాలిచ్చే మహిళలు కూడా ఉపవాసాలను మానేసి తరువాత 'ఖాజా' చేసుకోవచ్చని విడమరచి చెప్పారు.

**దివ్యఖురాన్ ఆదేశం:**

**فَمَنْ كَانَ مِنْكُمْ مَرِيضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِنْ اَيَّامٍ اُخَرَ (2: 184)**

" మీలో ఎవరయితే వ్యాధిగ్రస్తులో లేక బాటసారులో వారు (రోజా ఉండలేని పక్షంలో) వేరే దినాలలో లెక్క పూర్తి చేసుకోవాలి." (అల్ బఖర-184)

**దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞ :**

**عَنْ اَنَسٍ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اِنَّ اللّٰهَ وَضَعَ عَنِ الْمُسَافِرِ نِصْفَ الصَّلَاةِ وَالصَّوْمَ وَعَنِ الْحُبْلٰى وَالْمُرْضِعِ (رواه النسائي, حسن, رقم الحديث 2145)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అనస్ (ర.అ) చెప్పారు; అల్లాహ్ ప్రయాణీకునికి ఉపవాసాన్ని వాయిదా వేసుకునేందుకు, నమాజ్‌ను సగం చేసుకునేందుకు అనుమతించాడు. కాగా; గర్భవతికి, పాలిచ్చే స్త్రీకి కేవలం ఉపవాసాన్ని వాయిదా వేసుకునే అనుమతి మాత్రమే ఇచ్చాడు". [1] (నసాయి 2145, హసన్)

**قَالَ اَبُو الزِّنَادِ اِنَّ السُّنَنَ وَوُجُوهَ الْحَقِّ لَتَاْتِي كَثِيرًا عَلٰى خِلَافِ الرَّاْيِ فَمَا يَجِدُ الْمُسْلِمُونَ بُدًّا مِنْ اتِّبَاعِهَا مِنْ ذٰلِكَ اَنَّ الْحَائِضَ تَقْضِي الصِّيَامَ وَلَا تَقْضِي الصَّلَاةَ (رواه البخاري, كتاب الصوم, باب الحائض تترك الصوم والصلاة)**

హజ్రత్ అబుజ్జినాద్ (రహ్మ.లై) ఇలా అన్నారు. "మస్నూన్ మరియు షరీయత్ ఆదేశాలు కొన్ని సందర్భాలలో అభిప్రాయాలకు భిన్నంగా ఉండవచ్చుగాక! అయినప్పటికీ ముస్లిములు ఈ ఆదేశాలను విధిగా అనుసరించవలసి ఉంటుంది. ఈ ఆదేశాలలోనే ఒకటి ఇది - బహిష్టు స్త్రీ ఉపవాసాలను ఖజా చేయవలసి ఉంటుంది. నమాజ్‌ను ఖజాగా పాటించకూడదు". [2] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

---

1. సహీహ్ సుననున్నసాయి: లిల్ అల్ - బానీ (రెండవ భాగం 2145)
2. కితాబుస్సౌమ్ బాబుల్ హాయిజ్ తత్రుకుస్సౌము వస్సలాత్

teluguislam.net


2. వ్యభిచారం చేసిన పురుషునికి, వ్యభిచారానికి పాల్పడిన స్త్రీకి ఇద్దరికీ వందేసి కొరడా దెబ్బలు కొట్టాలని దివ్యఖురాన్ ఆదేశించింది. కాగా; దైవప్రవక్త (సఅసం) అవివాహితులైన స్త్రీ పురుషులకు (వ్యభిచార శిక్షగా) వందేసి కొరడా దెబ్బలు కొట్టాలనీ, వివాహితులైన స్త్రీ పురుషులు ఈ చేష్టకు పాల్పడితే రాళ్లు రువ్వే శిక్ష విధించాలని నిర్ణయించారు.

**దివ్యఖురాన్ ఆదేశం :**

الزَّانِيَةُ وَالزَّانِي فَاجْلِدُوا كُلَّ وَاحِدٍ مِنْهُمَا مِئَةَ جَلْدَةٍ وَلَا تَأْخُذْكُمْ بِهِمَا رَأْفَةٌ فِي دِينِ اللَّهِ إِنْ كُنْتُمْ تُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ(سورة النور:٢)

" వ్యభిచారిణి, వ్యభిచారి - ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికీ నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి. మీరు అల్లాహ్‌పై, అంతిమ దినంపై విశ్వాసం ఉన్నవారే అయితే, వారిమీద కనికరం చూపే తలంపు అల్లాహ్ ప్రసాదించిన ధర్మం (నిర్వహణ) విషయంలో మిమ్మల్ని అడ్డుకోరాదు". (నూర్ - 2)

**దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞ :**

عَنْ ابْنِ عَبَّاسٍ قَالَ جَاءَ مَاعِزُ بْنُ مَالِكٍ إِلَى النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَاعْتَرَفَ بِالزِّنَا مَرَّتَيْنِ فَطَرَدَهُ ثُمَّ جَاءَ فَاعْتَرَفَ بِالزِّنَا مَرَّتَيْنِ فَقَالَ شَهِدْتَ عَلَى نَفْسِكَ أَرْبَعَ مَرَّاتٍ اذْهَبُوا بِهِ فَارْجُمُوهُ (رواه أبوداؤد,صحيح للألباني رقم الحديث ٣٧٢٣)

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అన్హుమా) కథనం ప్రకారం మాయిజ్ బిన్ మాలిక్ (ర.అ) దైవప్రవక్త (సఅసం) సన్నిధికి వచ్చి, రెండుసార్లు తాను వ్యభిచారానికి పాల్పడినట్లు అంగీకరించారు. ఆయన (సఅసం) ఆ సహచరుణ్ణి తిప్పి పంపేశాడు. హజ్రత్ మాయిజ్ (ర.అ) మళ్లీ హాజరై, వ్యభిచారం చేసినట్లు మరో రెండుసార్లు అంగీకరించారు. దానికి ఆయన (సఅసం), " నీవు నాలుగుసార్లు నీకు వ్యతిరేకంగా సాక్ష్యంఇచ్చావు. వెళ్ళి ఇతనికి శిలాశిక్ష విధించండి (అని జనులను ఆజ్ఞాపించారు)"[1](అబూదావూద్ 4426, సహీహ్)

3. ప్రాణం విడిచిన వాటి మాంసాహారాన్ని దివ్యఖురాన్ హరామ్ (నిషిద్ధం)గా ఖరారు చేసింది. అయితే దైవప్రవక్త (సఅసం) ప్రాణం విడిచిన చేపను హలాల్ (ధర్మసమ్మతం)గా ఖరారు చేశారు.

1. సహీహ్ సుననె అబూదావూద్ : లిల్ అల్ - బానీ (మూడవ భాగం 3723)

**దివ్యఖురాన్ ఆదేశం :**

**حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ لِغَيْرِ اللَّهِ بِهِ(سورة المائدة:3)**

"మీకు మృత పశువు, రక్తము, పంది మాంసము, అల్లాహ్ పేరుతో కాక మరెవరి పేరుతో నయినా 'జిబహ్' చేయబడిన పశువు నిషేధించబడ్డాయి". (అల్ మాయిద – 3)

**దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞ :**

**عن جابر،أن النبي صلى الله عليه وسلم سُئِلَ عَنِ البَحرِ قال:« هُوَ الطهُورُ مَاؤُهُ ، والحِلُ مَيتَتهُ (رواه ابن خزيمة رقم الحديث ١١٢)**

హజ్రత్ జాబిర్ (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) ను సముద్రం గురించి ప్రశ్నించగా, సముద్రపు నీరు పరిశుద్ధమైనదనీ, అందలి నిర్జీవం (అంటే చేప) హలాల్ అనీ ఆయన (సఅసం) బదులిచ్చారు.[1] – (ఇబ్నె ఖుజైమ 112, సహీహ్)

దివ్యఖురాన్ స్త్రీ పురుషులిరువురి కోసం అన్ని రకాల అలంకరణలను ధర్మ సమ్మతంగా పేర్కొంది. అయితే మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు పురుషుల కోసం బంగారాన్ని, పట్టు వస్త్రాలను హరామ్ (నిషిద్ధం)గా ఖరారు చేశారు.

**దివ్య ఖురాన్ ఆజ్ఞ :**

**قُلْ مَنْ حَرَّمَ زِينَةَ اللَّهِ الَّتِي أَخْرَجَ لِعِبَادِهِ وَالطَّيِّبَاتِ مِنَ الرِّزْقِ(سورة الأعراف 32)**

ఓ ప్రవక్తా ! వారితో ఇలా అను : " అల్లాహ్ తన దాసుల కొరకు ఉద్భవింపజేసిన మంచి వస్త్రాలను ఎవరు నిషేధించారు? ఇంకా అల్లాహ్ ప్రసాదించిన పరిశుద్ధ వస్తువులను నిషేధించింది ఎవరు?" (అల్ ఆరాఫ్ :-32)

**దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞ :**

**عَنْ أَبِي مُوسَى أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ أُحِلَّ الذَّهَبُ وَالْحَرِيرُ لِإِنَاثِ أُمَّتِي وَحُرِّمَ عَلَى ذُكُورِهَا(رواه النسائي صحيح للألباني رقم الحديث ٤٧٥٤)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ అబూ మూసా (ర.అ) చెప్పారు: "నా అనుచర సమాజం (ఉమ్మత్) యొక్క స్త్రీలకు బంగారం, పట్టు వస్త్రాలు ధర్మసమ్మతం గావించబడ్డాయి. పురుషుల కోసం అవి నిషేధించబడ్డాయి.[2] – (నసాయి 5148, సహీహ్)

---

1. సహీహ్ ఇబ్నె ఖుజైమ 112
2. సహీహ్ సుననె నసాయి- లిల్అల్బానీ (మూడవ భాగం 4754)

teluguislam.net



5. 'వుజు' ఆదేశాలను జారీ చేస్తూ దివ్య ఖురాన్ ముఖం కడగాలనీ, రెండు చేతులూ మోచేతుల సహితంగా కడగాలనీ, తలను తడిచేతులతో రుద్దుకోవాలనీ, రెండు కాళ్ళను చీలమండల సమేతంగా కడగాలనీ తెలియజేసింది. అయితే మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు వుజా విషయంలో మరిన్ని అంశాలను ప్రవేశపెట్టారు. తొలుత రెండు చేతుల్ని మణికట్టు వరకూ మూడుసార్లు కడుక్కోవాలనీ, మూడు సార్లు పుక్కిలించాలనీ, మూడు సార్లు ముక్కును శుభ్రపరచాలనీ, అ తరువాత ముఖం కడగాలనీ, ఆ పిదప రెండు చేతుల్నీ మోచేతుల సమేతంగా కడగాలనీ, అనంతరం తల మరియు చెవుల మసహ్ చేయాలనీ, ఆఖరిలో రెండు కాళ్లూ చీలమండల సమేతంగా కడగాలనీ దైవప్రవక్త (సఅసం) విడమరచి చెప్పారు.

**يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا قُمْتُمْ إِلَى الصَّلَاةِ فَاغْسِلُوا وُجُوهَكُمْ وَأَيْدِيَكُمْ إِلَى الْمَرَافِقِ وَامْسَحُوا بِرُءُوسِكُمْ وَأَرْجُلَكُمْ إِلَى الْكَعْبَيْنِ(سورة المائدة:٦)**

" విశ్వసించిన ప్రజలారా ! మీరు నమాజ్ కొరకు లేచినప్పుడు మీ ముఖాలను, చేతులను మోచేతుల వరకు కడుక్కోండి. తలపై చేతులతో తుడుచుకోండి, కాళ్ళను చీలమండల వరకు కడుక్కోండి" (అల్ మాయిద-6)

## దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞ :

**عَنْ حُمْرَانَ أَنَّ عثمان دَعَا بِوَضُوءٍ فَأَفْرَغَ عَلَى يَدَيْهِ مِنْ إِنَائِهِ فَغَسَلَهُمَا ثَلَاثَ مَرَّاتٍ ثُمَّ أَدْخَلَ يَمِينَهُ فِي الْوَضُوءِ ثُمَّ تَمَضْمَضَ وَاسْتَنْشَقَ وَاسْتَنْثَرَ ثُمَّ غَسَلَ وَجْهَهُ ثَلَاثًا وَيَدَيْهِ إِلَى الْمِرْفَقَيْنِ ثَلَاثًا ثُمَّ مَسَحَ بِرَأْسِهِ ثُمَّ غَسَلَ كُلَّ رِجْلٍ ثَلَاثًا ثُمَّ قَالَ رَأَيْتُ النَّبِيَّ صلى الله عَلَيْهِ وَسَلَّمَ يَتَوَضَّأُ نَحْوَ وُضُوئِي هَذَا** (متفق عليه,كتاب الوضوء,باب المضمضة في الوضوء)

హజ్రత్ హుమ్రాన్ (ర.అ) కథనం ప్రకారం హజ్రత్ ఉస్మాన్ (ర.అ) వుజు కొరకు నీరు తెప్పించారు. పాత్రతో రెండు చేతులపై నీళ్ళు వేసి మూడు సార్లు రెండు చేతుల్ని కడుక్కున్నారు. ఆ తరువాత పాత్రలో చేయివేసి పుక్కిలించారు; ముక్కులోకి నీరు పోనిచ్చి ముక్కు శుభ్రం చేశారు. ఆ పైన ముఖం కడుక్కున్నారు. మోచేతుల సమేతంగా మూడుసార్లు తన రెండు చేతుల్నీ కడిగారు. అనంతరం తల భాగాన్ని 'మసహ్' చేశారు. ఆ తరువాత రెండు కాళ్లూ మూడుసార్లు కడుక్కున్నారు. తరువాత ఆయన ఇలా అన్నారు: "నేను దైవప్రవక్త (సఅసం)ను ఈ విధంగానే వుజూ చేయడం చూశాను".[1] – దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

1. కితాబుల్ వుజు : బాబుల్ మజ్‌మజతి ఫిల్ వుజూయి.

قَالَ رَسُولُ اللّٰهِ ﷺ

# اَلَا إِنِّي أُوتِيتُ الْكِتٰبَ وَمِثْلَهُ مَعَهُ

(رَوَاهُ أَبُو دَاوُدَ)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారు (ముస్లింలారా!) వినండి! నేను ఖురాన్‌ను ఇచ్చి వెళుతున్నాను. దాంతోపాటు అదే స్థాయికి చెందిన మరో వస్తువు (అంటే హదీసు)ను కూడా ఇచ్చి వెళుతున్నాను.

(దీనిని అబూదావూద్ ఉల్లేఖించారు)

teluguislam.net



## وجوب العمل بالسنة

# సున్నత్‌ను పాటించటం అవశ్యం

## 52వ అంశం: దైవాదేశాల మాదిరిగానే దైవప్రవక్త(స) ఆదేశాలు కూడా తప్పనిసరిగా అనుసరణీయం.

**عَنْ أبي هُرَيْرَةَ قَالَ خَطَبَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ أَيُّهَا النَّاسُ قَدْ فَرَضَ اللَّهُ عَلَيْكُمُ الحَجَّ فَحُجُّوا فَقَالَ رَجُلٌ أَكُلَّ عَامٍ يَا رَسُولَ اللَّهِ فَسَكَتَ حَتَّى قَالَهَا ثَلَاثًا فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ لَوْ قُلْتُ نَعَمْ لَوَجَبَتْ وَلَمَا اسْتَطَعْتُمْ ثُمَّ قَالَ ذَرُونِي مَا تَرَكْتُكُمْ فَإِنَّمَا هَلَكَ مَنْ كَانَ قَبْلَكُمْ بِكَثْرَةِ سُؤَالِهِمْ وَاخْتِلَافِهِمْ عَلَى أَنْبِيَائِهِمْ فَإِذَا أَمَرْتُكُمْ بِشَيْءٍ فَأْتُوا مِنْهُ مَا اسْتَطَعْتُمْ وَإِذَا نَهَيْتُكُمْ عَنْ شَيْءٍ فَدَعُوهُ** (رواه مسلم، كتاب الحج، باب فرض الحج مرة في العمر)

1. హజ్రత్ అబూహురైరా (ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఉపన్యసిస్తూ "అల్లాహ్ మీపై హజ్‌ను విధి గావించాడు. కనుక హజ్ చేయండి" అని చెప్పారు. అప్పుడు ఒక వ్యక్తి లేచి 'ఓ దైవప్రవక్తా (సఅసం)! ఏటేటా హజ్ చేస్తూ ఉండాలా?' అని సందేహపడ్డాడు. దైవప్రవక్త (సఅసం) నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఆ వ్యక్తి మూడుసార్లు అదే ప్రశ్న వేశాడు. అప్పుడు ఆయన (సఅసం) ఈ విధంగా బదులిచ్చాడు. "ఒకవేళ నేను 'అవును' అని అంటే ప్రతి సంవత్సరం దానిని నిర్వర్తించటం మీకు అనివార్యం అయిపోతుంది. మరి మీరు దానికి కట్టుబడి ఉండటం అసంభవం. కాబట్టి నేను మీకు ఎంత వరకు చెబుతానో అంతటితోనే సరిపుచ్చండి. మీ పూర్వీకులు కూడా తమ ప్రవక్తలకు అనవసరమైన ప్రశ్నలు వేసి, అడుగడుగునా విభేదించి వినాశాన్ని కొనితెచ్చుకున్నారు. నేను మీకు ఏదేని విషయంలో ఆదేశమిస్తే (తరచి తరచి ప్రశ్నించే బదులు) మీ స్థోమతకు తగ్గట్టుగా దాన్ని ఆచరించండి. మరి దేనిని చేయవద్దని అంటానో దానిని విడనాడండి"[1] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

**عَنْ أبي سَعِيدِ بْنِ الْمُعَلَّى قَالَ كُنْتُ أُصَلِّي فِي الْمَسْجِدِ فَدَعَانِي رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمْ أُجِبْهُ فَقُلْتُ يَا رَسُولَ اللَّهِ إِنِّي كُنْتُ أُصَلِّي فَقَالَ أَلَمْ يَقُلِ اللَّهُ ﴿اسْتَجِيبُوا لِلَّهِ وَلِلرَّسُولِ إِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيكُمْ﴾** (رواه البخاري كتاب التفسير، باب ماجاء في فاتحة الكتاب)

2. హజ్రత్ అబూసయీద్ ముఅల్ల (ర.అ) ఇలా తెలిపారు. నేను మస్జిద్‌లో నమాజ్ చేస్తుండగా దైవప్రవక్త (సల్లల్లాహు వ సల్లం) నన్ను పిలిచారు. నేను జవాబు ఇవ్వలేదు. (నమాజు పూర్తయిన) తరువాత నేను ఆయన (సఅసం) సన్నిధికి వెళ్ళి, ' ఓ దైవప్రవక్తా!

---
1. సహీహ్ ముస్లిం– కితాబుల్ హజ్ – బాబు ఫర్జిల్ హజ్జి మర్రతన్ ఫిల్ ఉమరి

నేను నమాజ్‌లో ఉన్నాను. ( ఈ కారణంగానే మీ పిలుపుకు స్పందించలేక పోయాను)' అని విన్నవించుకున్నాను. దానికాయన (సఅసం) ఇలా అన్నారు. "ఏమిటి? ప్రజలారా! దైవం మరియు దైవప్రవక్త మీకు పిలుపు ఇచ్చినప్పుడు అతని ఆదేశాన్ని శిరసావహించండి అని (దివ్య ఖురాన్‌లో) దేవుడు ఆదేశించలేదా?" [1] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عَنْ عَبْدِ اللَّهِ قَالَ لَعَنَ اللَّهُ الْوَاشِمَاتِ وَالْمُسْتَوْشِمَاتِ وَالنَّامِصَاتِ وَالْمُتَنَمِّصَاتِ وَالْمُتَفَلِّجَاتِ لِلْحُسْنِ الْمُغَيِّرَاتِ خَلْقَ اللَّهِ قَالَ فَبَلَغَ ذَلِكَ امْرَأَةً مِنْ بَنِي أَسَدٍ يُقَالُ لَهَا أُمُّ يَعْقُوبَ وَكَانَتْ تَقْرَأُ الْقُرْآنَ فَأَتَتْهُ فَقَالَتْ مَا حَدِيثٌ بَلَغَنِي عَنْكَ أَنَّكَ لَعَنْتَ الْوَاشِمَاتِ وَالْمُسْتَوْشِمَاتِ وَالْمُتَنَمِّصَاتِ وَالْمُتَفَلِّجَاتِ لِلْحُسْنِ الْمُغَيِّرَاتِ خَلْقَ اللَّهِ فَقَالَ عَبْدُ اللَّهِ وَمَا لِي لَا أَلْعَنُ مَنْ لَعَنَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ فِي كِتَابِ اللَّهِ فَقَالَتْ الْمَرْأَةُ لَقَدْ قَرَأْتُ مَا بَيْنَ لَوْحَيْ الْمُصْحَفِ فَمَا وَجَدْتُهُ فَقَالَ لَئِنْ كُنْتِ قَرَأْتِيهِ لَقَدْ وَجَدْتِيهِ قَالَ اللَّهُ عَزَّ وَجَلَّ { وَمَا آتَاكُمُ الرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَاكُمْ عَنْهُ فَانْتَهُوا } فَقَالَتْ الْمَرْأَةُ فَإِنِّي أَرَى شَيْئًا مِنْ هَذَا عَلَى امْرَأَتِكَ الْآنَ قَالَ اذْهَبِي فَانْظُرِي قَالَ فَدَخَلَتْ عَلَى امْرَأَةِ عَبْدِ اللَّهِ فَلَمْ تَرَ شَيْئًا فَجَاءَتْ إِلَيْهِ فَقَالَتْ مَا رَأَيْتُ شَيْئًا فَقَالَ أَمَا لَوْ كَانَ ذَلِكَ لَمْ نُجَامِعْهَا (متفق عليه, اللؤلؤ والمرجان, رقم الحديث ١٣٧٧)

3. హ॥జ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌వూద్ (ర.అ) "శరీరంపై చెరగని ముద్రలు (పచ్చబొట్లు) వేసేవారినీ, వేయించేవారినీ, ముఖంపైని వెంట్రుకలను తీసే వారినీ, తీయించేవారినీ, అందం కోసం దంతాలకు ట్రీట్‌మెంట్ ఇచ్చి వాటి మధ్య ఖాళీ ఉండేలా చేసేవారినీ, అల్లాహ్ చేసిన రూపకల్పనను మార్చే వారినీ అల్లాహ్ ధూత్కరించాడు " అని చెప్పారు. బనీ అసద్ తెగకు చెందిన ఉమ్మె యాఖూబ్ అనే మహిళ ఈ మాట విన్నది. ఆమె ఖురాన్ పారాయణం చేస్తూ ఉండేది. ఆమె హ॥జ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌వూద్ (ర.అ) దగ్గరకు వచ్చి, "శరీరంపై ముద్రలు వేసేవారినీ, వేయించేవారినీ, ముఖంపైని వెంట్రుకలను తొలగించేవారినీ, తొలగింప చేసేవారినీ, దంతాల మధ్య ఖాళీ ఏర్పడేలా చేసేవారినీ, దేవుని రూపకల్పనను మార్చే వారినీ నీవు ధూత్కరించావట! నిజమేనా?" అని నిలదీసింది. దీనికి హ॥జ్రత్ అబ్దుల్లాహ్ (ర.అ), "దైవప్రవక్త (సఅసం) ధూత్కరించగా దీనిపై నేను ధూత్కరించటంలో వింతేముందీ? ఈ సంగతి దైవగ్రంథంలో ఉన్నదే కదా!" అని బదులిచ్చారు. "నేను నా వద్ద రెండు పలకల మధ్య (సురక్షితంగా) ఉన్న ఖురాన్ అంతటినీ చదివేశాను. కాని అందులో ఎక్కడా ఈ ప్రస్తావన లేదు" అని ఆమె చెప్పింది. "నువ్వు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధగా, ఆలోచనా దృక్పథంతో చదివి ఉంటే ఈ విషయం నీకు లభించి ఉండేది." అల్లాహ్ ఏమని ఆదేశిస్తున్నాడంటే; 'ప్రవక్త మీకు దేని గురించి ఆదేశిస్తున్నాడో దానిని పాటించండి. మరి దేనిని చేయవద్దన్నాడో దానికి దూరంగా ఉండండి" అని హ॥జ్రత్ అబ్దుల్లా (ర.అ) ఆమెను సముదాయించారు.

---

1. సహీహ్ బుఖారి –కితాబుత్తఫ్సీర్ : బాబు మాజాఅ ఫీ ఫాతిహతిల్ కితాబి

teluguislam.net



"మరి ఈ విషయాల్లో కొన్ని మీ సతీమణిలో కూడా ఉన్నాయి కదా"! అని ఆ మహిళ ప్రశ్నించగా, " వెళ్ళి చూడు" అని ఆయన (ర.అ) అన్నారు. ఆ మహిళ ఆయనింటికి వెళ్ళి చూసుకుంది. ఆమె ఆరోపించినదేదీ ఆమెలో కానరాకపోవటంతో ఆమె తిరిగి వచ్చింది. "మీ సతీమణిలో అలాంటి విషయమేదీ నాకు కనబడలేదు" అని ధృవీకరించింది. దీనికి హ్రజత్ అబ్దుల్లా (ర.అ) ప్రతిస్పందిస్తూ, "ఒక వేళ ఆమె అలాంటిదేదైనా చేష్టకు పాల్పడి ఉంటే నేను ఎన్నటికీ ఆమెతో సమాగమం చేసే వాణ్ణి కాను" అని అన్నారు.[1] – దీనిని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

## 53వ అంశం : దైవప్రవక్త(స) విధేయతే దేవుని విధేయత. దైవప్రవక్త(స) అవిధేయత, దేవుని అవిధేయత కనుక ఇరువురి విధేయతా ఒకే స్థాయిలో అవశ్యం.

**جَابرَ بْنَ عَبْدِ اللَّهِ يَقُولُ جَاءَتْ مَلَائِكَةٌ إِلَى النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَهُوَ نَائِمٌ فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا إِنَّ لِصَاحِبِكُمْ هَذَا مَثَلًا فَاضْرِبُوا لَهُ مَثَلًا فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا مَثَلُهُ كَمَثَلِ رَجُلٍ بَنَى دَارًا وَجَعَلَ فِيهَا مَأْدُبَةً وَبَعَثَ دَاعِيًا فَمَنْ أَجَابَ الدَّاعِيَ دَخَلَ الدَّارَ وَأَكَلَ مِنَ الْمَأْدُبَةِ وَمَنْ لَمْ يُجِبْ الدَّاعِيَ لَمْ يَدْخُلْ الدَّارَ وَلَمْ يَأْكُلْ مِنَ الْمَأْدُبَةِ فَقَالُوا أَوِّلُوهَا لَهُ يَفْقَهْهَا فَقَالَ بَعْضُهُمْ إِنَّهُ نَائِمٌ وَقَالَ بَعْضُهُمْ إِنَّ الْعَيْنَ نَائِمَةٌ وَالْقَلْبَ يَقْظَانُ فَقَالُوا فَالدَّارُ الْجَنَّةُ وَالدَّاعِي مُحَمَّدٌ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَمَنْ أَطَاعَ مُحَمَّدًا صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَدْ أَطَاعَ اللَّهَ وَمَنْ عَصَى مُحَمَّدًا صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَدْ عَصَى اللَّهَ وَمُحَمَّدٌ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَرْقٌ بَيْنَ النَّاسِ** (رواه البخاري, كتاب الإعتصام بالكتاب والسنة)

హ్రజత్ జాబిర్ (ర.అ) కథనం:– దైవదూతల సమూహం ఒకటి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చింది. ఆ సమయంలో ఆయన (సఅసం) నిదురిస్తున్నారు. "దైవప్రవక్త (స) గురించి ఒక ఉపమానం ఉంది కదా! దాన్ని కాస్త వివరించండి" అని దైవదూతలు పరస్పరం చెప్పుకున్నారు. "ఆయన (స) నిద్రపోతున్నారు కదా ! (అంటే ఆయన సమక్షంలో ఉపమానమిచ్చి ప్రయోజనమేమిటీ?)" అని కొంతమంది దైవదూతలు సందేహపడ్డారు. "ఆయన (స) కళ్లు నిదురిస్తున్నాయి. కాని మనసు మాత్రం మేల్కొనే ఉంది" అని మరికొంతమంది దూతలు అన్నారు. అప్పుడు కొంతమంది దైవదూతలు ఇలా వివరించారు:– "ఆయన (స) ఉపమానం ఇల్లు నిర్మించిన మనిషి వంటిది. నిర్మాణం జరిగాక

1. అల్లులూ వల్ మరజాన్ : (రెండవ భాగం 1377)

అతను పంట చేశాడు. ప్రజలను విందుకు ఆహ్వానించడానికి ఒక మనిషిని పంపాడు. పిలుపు ఇచ్చిన వాని మాటను విన్నవారు ఆ గృహంలో ప్రవేశించారు. విందు ఆరగించారు. పిలుపును లక్ష్యపెట్టనివారు గృహంలో ప్రవేశించలేక పోయారు, విందుకు నోచుకోలేక పోయారు". " ఈ ఉపమానం ఈయనకు బాగా అర్థమయ్యేలా కాస్త విడమరచి చెప్పండి" అని వారిలో కొంతమంది దూతలు చెప్పగా, ఇంకా కొందరు దూతలు; " ఈయనైతే నిద్రలో ఉన్నారు కదా!" అని అన్నారు. "ఈయన కళ్లు నిద్రలో ఉన్నాయేమోగాని మనసు మాత్రం మేల్కొనే ఉంది" అని ఇంకొంతమంది దూతలు స్పష్టం చేశారు. అప్పుడు దైవదూతలు ఆ ఉపమానంలోని మర్మాన్ని వివరిస్తూ ఇలా అన్నారు: " ఇల్లు అంటే అర్థం స్వర్గం (దీనిని అల్లాహ్ నిర్మించాడు). ప్రజలను ఆహ్వానించేవారు ముహమ్మద్ (సఅసం) ! కనుక ఎవరు ముహమ్మద్ (సఅసం) మాటను విన్నారో వారు అల్లాహ్ మాట విన్నారు– మరెవరు ముహమ్మద్ (సఅసం) మాట వినేందుకు నిరాకరించారో వారు అల్లాహ్ మాటను త్రోసిపుచ్చారు. కాగా; ముహమ్మద్ (సఅసం) ప్రజలను (ఎవరు విధేయులో – మరెవరు అవిధేయులో) పరికించేవారు.[1] దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عَنْ الْمِقْدَامِ بْنِ مَعْدِي كَرِبَ عَنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَنَّهُ قَالَ أَلَا إِنِّي أُوتِيتُ الْكِتَابَ وَمِثْلَهُ مَعَهُ أَلَا يُوشِكُ رَجُلٌ شَبْعَانُ عَلَى أَرِيكَتِهِ يَقُولُ عَلَيْكُمْ بِهَذَا الْقُرْآنِ فَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَلَالٍ فَأَحِلُّوهُ وَمَا وَجَدْتُمْ فِيهِ مِنْ حَرَامٍ فَحَرِّمُوهُ أَلَا لَا يَحِلُّ لَكُمْ لَحْمُ الْحِمَارِ الْأَهْلِيِّ وَلَا كُلُّ ذِي نَابٍ مِنْ السَّبُعِ وَلَا لُقَطَةُ مُعَاهِدٍ إِلَّا أَنْ يَسْتَغْنِيَ عَنْهَا صَاحِبُهَا وَمَنْ نَزَلَ بِقَوْمٍ فَعَلَيْهِمْ أَنْ يَقْرُوهُ فَإِنْ لَمْ يَقْرُوهُ فَلَهُ أَنْ يُعْقِبَهُمْ بِمِثْلِ قِرَاهُ (رواه أبوداود, صحيح للألباني رقم الحديث ٣٨٤٨)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ మిఖ్దామ్ బిన్ మాదీ కరిబ్ (ర.అ) తెలిపారు: " ప్రజలారా! గుర్తుంచుకోండి!! ఖురాన్ మాదిరిగానే మరో వస్తువు (అంటే సున్నత్) నాకు అల్లాహ్ తరఫున వొసగబడింది. జాగ్రత్త! ఒక కాలం రానున్నది. అప్పుడు ఒక కడుపు నిండినవాడు (అంటే, గర్విష్ఠి ) తన పరుపుపై దిండుకు అనుకుని కూర్చుని ఉంటాడు. అతడు ప్రజల్ని ఉద్దేశ్యించి,, 'ప్రజలారా! మీకు ఖురాన్ చాలు. అందులో హలాల్‌గా పేర్కొనబడినదే హలల్. హరామ్‌గా పేర్కొనబడినదే హరామ్.' వాస్తవానికి దైవప్రవక్త (స) దేన్నయితే హరామ్‌గా ఖరారు చేశారో అది దేవుడు హరామ్ గావించిన దానివలెనే హరామ్‌గా భావించబడుతుంది. వినండి! పెంపుడు గాడిద కూడా మీ కొరకు హలాల్

1. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి: బాబుల్ ఇఖ్తెదాయి బి సునని రసూలిల్లాహి.

teluguislam.net

కాదు. వేటాడే క్రూర జంతువులు కూడా ధర్మసమ్మతం కాదు, దారిలో పడివున్న ఎవరయినా జిమ్మీకి చెందిన వస్తువు కూడా మీకై సమ్మతం కాదు. ఒకవేళ ఆ వస్తువు దాని యజమానికి అక్కరలేని పక్షంలో మాత్రం అది మీకు ధర్మసమ్మతం అవుతుంది"[1] దీనిని అబూదావూద్ 4604 ఉల్లేఖించారు.[1] వివరణ: ఇంకొక హదీసును 21 వ అంశం క్రింద చూడండి.

## 54వ అంశం : షరీయత్‌లో దైవాదేశాలు, దైవప్రవక్త(స) ఆదేశాలు ఒకే స్థాయికి చెందినవిగా పరిగణించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ وَزَيْدِ بْنِ خَالِدٍ الْجُهَنِيِّ أَنَّهُمَا قَالَا إِنَّ رَجُلًا مِنَ الْأَعْرَابِ أَتَى رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ
عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ يَا رَسُولَ اللَّهِ أَنْشُدُكَ اللَّهَ إِلَّا قَضَيْتَ لِي بِكِتَابِ اللَّهِ فَقَالَ الْخَصْمُ الْآخَرُ وَهُوَ
أَفْقَهُ مِنْهُ نَعَمْ فَاقْضِ بَيْنَنَا بِكِتَابِ اللَّهِ وَائْذَنْ لِي فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قُلْ قَالَ
إِنَّ ابْنِي كَانَ عَسِيفًا عَلَى هَذَا فَزَنَى بِامْرَأَتِهِ وَإِنِّي أُخْبِرْتُ أَنَّ عَلَى ابْنِي الرَّجْمَ فَافْتَدَيْتُ مِنْهُ بِمِائَةِ
شَاةٍ وَوَلِيدَةٍ فَسَأَلْتُ أَهْلَ الْعِلْمِ فَأَخْبَرُونِي أَنَّمَا عَلَى ابْنِي جَلْدُ مِائَةٍ وَتَغْرِيبُ عَامٍ وَأَنَّ عَلَى امْرَأَةِ
هَذَا الرَّجْمَ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَأَقْضِيَنَّ بَيْنَكُمَا بِكِتَابِ اللَّهِ
الْوَلِيدَةُ وَالْغَنَمُ رَدٌّ وَعَلَى ابْنِكَ جَلْدُ مِائَةٍ وَتَغْرِيبُ عَامٍ وَاغْدُ يَا أُنَيْسُ إِلَى امْرَأَةِ هَذَا فَإِنِ اعْتَرَفَتْ
فَارْجُمْهَا قَالَ فَغَدَا عَلَيْهَا فَاعْتَرَفَتْ فَأَمَرَ بِهَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَرُجِمَتْ

(متفق عليه, اللؤلؤ والمرجان, رقم الحديث ١١٠٣)

హజ్రత్ అబూహురైరా మరియు హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహనీ (ర.అ) లు ఇలా వివరించారు. ఒక పల్లెటూరి వ్యక్తి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చి, 'ఓ దైవప్రవక్తా (స)! నేను మిమ్మల్ని అల్లాహ్ తోడుగా ప్రాధేయపడుతున్నాను. నా వివాదానికి దైవగ్రంథం ప్రకారం తీర్పు చెప్పండి' అని అన్నాడు. ఆ వివాదానికి సంబంధించిన ప్రతిద్వంది కాస్త ఎక్కువ వివేచనగలవాడు. అతనిలా అన్నాడు: 'అవును, ఓ దైవప్రవక్తా! మా మధ్య దైవగ్రంథం ప్రకారం తీర్పు ఇవ్వండి. అయితే నాకు విషయం విన్నవించుకునే అనుమతి ఇవ్వండి'. "సరే, చెప్పు" అని దైవప్రవక్త (స) అనుమతించారు. అతనిలా విన్నవించుకున్నాడు: 'నా కుమారుడు ఇతని ఇంట్లో పాలేరుగా పనిచేసేవాడు. వాడు ఇతని భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. నీ కొడుక్కి రాళ్లు రువ్వే శిక్ష విధించవలసి ఉంటుంది అని జనులు నాతో అన్నారు. నేను ఆ శిక్షకు బదులు (పరిహారం)గా నూరు మేకలను ఇచ్చాను. ఒక బానిసరాలిని కూడా ఇచ్చాను. ఆ తరువాత నేను పండితులను సంప్రతించగా " నీకుమారునికి నూరు కొరడాదెబ్బలు కొట్టడంతో పాటు, ఏడాది కాలం పాటు నగరం నుంచి పంపించేయాలి. అటు అక్రమ సంబంధం పెట్టుకున్న

1. సహీహ్ సుననె అబూదావూద్: లిల్ అల్ – బానీ (మూడవ భాగం 3848)

స్త్రీకి రాళ్లు రువ్వే శిక్ష విధించాలి" అని వారు అభిప్రాయపడ్డారు'. (ఇదంతా విన్న తరువాత) దైవప్రవక్త (స) తీర్పు వినిపించారు:

"ఎవరి అధీనంలో నా ప్రాణముందో ఆ శక్తిమంతుని సాక్షి! నేను మీ మధ్య దైవగ్రంథం ప్రకారమే తీర్పు ఇస్తాను." ఆ వ్యక్తిని ఉద్దేశ్యించి, "నీ మేకలను, బానిసరాలిని వాపసు తీసుకో, నీ కుమారునికై నూరు కొరడా దెబ్బలు నగర బహిష్కార శిక్ష నిర్ధారితమై ఉన్నాయి" అన్నారు. తరువాత తన సహచరుల్లోని అనీస్ (రజి) ను ఆదేశిస్తూ "నీవు రేపు వెళ్ళి ఆ స్త్రీని విచారించు. ఆమె గనుక ఈ అక్రమ సంబంధం నిజమని ఒప్పుకుంటే రాళ్ళు రువ్వాలి" అని చెప్పారు. హజ్రత్ అనీస్ (ర.అ) మరునాడు అక్కడికి వెళ్లారు. ఆ స్త్రీ తన నేరాన్ని ఒప్పుకుంది. అప్పుడు దైవప్రవక్త (సఅసం) ఆదేశాను సారం ఆమెపై శిలా శిక్ష అమలు పరచబడింది.[1] – దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

## 55వ అంశం : మార్గ భ్రష్టత నుండి సురక్షితంగా ఉండటానికి దైవగ్రంథంతో పాటు దైవప్రవక్త (స) విధానాన్ని కూడా అనుసరించమని ఆజ్ఞాపించబడింది.

వివరణ: 22 వ అంశం క్రింద ఇవ్వబడిన హదీసును గమనించగలరు.

## 56వ అంశం : దైవప్రవక్త (స) విధానానికి అనుగుణంగా లేని ఆచరణ దైవ సన్నిధిలో స్వీకారయోగ్యం కాదు.

వివరణ: 30 వ అంశం క్రింద పేర్కొనబడిన హదీసును చూడండి.

## 57వ అంశం : ధార్మిక వ్యవహారాలలో మహాప్రవక్త(సఅసం) ద్వారా మార్గ దర్శకత్వం వహించబడే ప్రతి అంశం దైవాదేశం అయి ఉంటుంది. దైవాజ్ఞ లను పాటించినట్లే వీటిని పాటించటం తప్పనిసరి. కొన్ని ఉదాహరణలను పరిశీలించండి-

عن جَابرَ بْنَ عَبْدِ اللَّهِ يَقُولُ مَرِضْتُ فَجَاءَنِي رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَعُودُنِي وَأَبُو بَكْر وَهُمَا مَاشِيَان فَأَتَانِي وَقَدْ أُغْمِيَ عَلَيَّ فَتَوَضَّأَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ ثُمَّ صَبَّ وَضُوءَهُ عَلَيَّ فَأَفَقْتُ فَقُلْتُ يَا رَسُولَ اللَّهِ وَرُبَّمَا قَالَ سُفْيَانُ فَقُلْتُ أَيْ رَسُولَ اللَّهِ كَيْفَ أَقْضِي فِي مَالِي كَيْفَ أَصْنَعُ فِي مَالِي قَالَ فَمَا أَجَابَنِي بِشَيْءٍ حَتَّى نَزَلَتْ آيَةُ الْمِيرَاثِ(رواه البخاري,كتاب الإعتصام بالكتاب السنة,باب ماكان النبي يسأل ممالم ينزل عليه)

1. అల్లూలు వల్ మర్జాన్ (రెండవభాగం 1103)

teluguislam.net



1. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లా (ర.అ) తెలియజేశారు: 'నేను జబ్బు పడ్డాను' నన్ను పరామర్శించడానికి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మరియు హజ్రత్ అబూబకర్ (ర.అ) వచ్చారు. నేను స్పృహలో లేను. ఆయన (సఅసం) వుజూ చేసి వుజూకై వాడిన నీళ్లను నాపై చిలకరించారు. దాంతో నాకు స్పృహ వచ్చింది. నేనిలా విన్నవించుకున్నాను- ఓ దైవప్రవక్తా (స)! నేను నా ఆస్తిని ఏం చేయాలన్న విషయమై హజ్రత్ సుఫ్యాన్ (ర.అ) మిమ్మల్ని అడిగి ఉన్నారు. తరువాత హజ్రత్ సుఫ్యాన్ (ర.అ) ఇలా తెలియజేశారు. "వారసత్వానికి సంబంధించిన ఆయత్ అవతరించే దాకా మీరు ఎలాంటి సమాధానం ఇవ్వలేదట".[1]- దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عَنْ سَهْلِ بْنِ سَعْدٍ اَنَّ رَجُلًا اَتَى رَسُولَ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ يَا رَسُولَ اللّٰهِ اَرَاَيْتَ رَجُلًا رَاَى مَعَ امْرَاَتِهِ رَجُلًا أَيَقْتُلُهُ فَتَقْتُلُونَهُ أَمْ كَيْفَ يَفْعَلُ فَأَنْزَلَ اللّٰهُ فِيهِمَا مَا ذُكِرَ فِي الْقُرْآنِ مِنَ التَّلَاعُنِ فَقَالَ لَهُ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَدْ قُضِيَ فِيكَ وَفِي امْرَأَتِكَ قَالَ فَتَلَاعَنَا وَأَنَا شَاهِدٌ عِنْدَ رَسُولِ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَفَارَقَهَا فَكَانَتْ سُنَّةً اَنْ يُفَرَّقَ بَيْنَ الْمُتَلَاعِنَيْنِ(رواه البخاري كتاب التفسير,تفسير سورة نور)**

2. హజ్రత్ సహ్లా బిన్ సాద్ (ర.అ) కథనం ప్రకారం ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చి, ఓ దైవప్రవక్తా (స)! ఎవరయినా తన భార్యను పరాయి మొగాడితో ఉండగా చూస్తే ఏం చేయాలి? అతన్ని గనక హతమారిస్తే పరిహారం (ఖిసాస్) గా మీరతన్ని హతమార్చమంటారు. ఇలాంటి స్థితిలో ఏం చేయమంటారు?' అని ప్రశ్నించాడు. (ఆయన – సఅసం – ఏ విధమైన సమాధానం ఇవ్వలేదు. కడకు) అల్లాహ్ వారిద్దరి గురించి దివ్యఖురాన్‌లో 'లియాన్' ఆజ్ఞను అవతరింపజేశాడు. అప్పుడు దైవప్రవక్త (సఅసం) ఆ వ్యక్తినుద్దేశించి, "నీకు – నీ భార్యకు సంబంధించిన తీర్పు జరిగింది" అని పలికారు. పర్యవసానంగ వారిద్దరూ 'లియాన్' చేశారు. (ఈ హదీసును వివరించినవారు ఇలా అంటున్నారు) ఆ సమయంలో నేను కూడా దైవప్రవక్త (సఅసం) సమక్షంలోనే ఉన్నాను. ఆనాటి నుంచీ ఈ సంప్రదాయం అమలులో ఉంది. దీని ప్రకారం 'లియాన్' చేసిన ఆలు మగలను విడదీయటం జరుగుతోంది".[2] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

---

1. బాబుల్ ఏతిసామి బిల్ కితాబి వసున్నతి: బాబు మా కానన్నబియ్యు యుస్ అలు మిమ్మీలమ్ యున్‌జల్ అలైహి
2. కితాబుత్తఫ్సీర్: తఫ్సీరు సూరయె నూర్: మాబున్ వల్ ఖామిసత అన్న లానతల్లాహి అలైహి.

عَنْ عَبْدِ اللّٰهِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ بَيْنَا أَنَا مَعَ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فِي حَرْثٍ وَهُوَ مُتَّكِئٌ عَلَى عَسِيبٍ إِذْ مَرَّ الْيَهُودُ فَقَالَ بَعْضُهُمْ لِبَعْضٍ سَلُوهُ عَنِ الرُّوحِ فَقَالَ مَا رَابَكُمْ إِلَيْهِ وَقَالَ بَعْضُهُمْ لَا يَسْتَقْبِلُكُمْ بِشَيْءٍ تَكْرَهُونَهُ فَقَالُوا سَلُوهُ فَسَأَلُوهُ عَنِ الرُّوحِ فَأَمْسَكَ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَمْ يَرُدَّ عَلَيْهِمْ شَيْئًا فَعَلِمْتُ أَنَّهُ يُوحَى إِلَيْهِ فَقُمْتُ مَقَامِي فَلَمَّا نَزَلَ الْوَحْيُ قَالَ{وَيَسْأَلُونَكَ عَنِ الرُّوحِ قُلِ الرُّوحُ مِنْ أَمْرِ رَبِّي وَمَا أُوتِيتُمْ مِنَ الْعِلْمِ إِلَّا قَلِيلًا }(رواه البخاري, كتاب التفسير,تفسير سورة بني إسرائيل)

3. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్వూద్ (ర.అ) తెలిపారు: ఒకసారి నేను దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వెంట ఒక తోటలో ఉన్నాను. ఆయన (సఅసం) ఖర్జూర మండకు ఆనుకుని ఉన్నారు. అంతలో కొంతమంది యూదులు అటుగా వస్తూ పరస్పరం ఇలా చెప్పుకుంటున్నారు- ' ఈయనగారిని (అంటే, ముహమ్మద్ -సఅసం- ని) ఆత్మ గురించి అడగండి' అని కొందరంటే, 'ముహమ్మద్ (సఅసం) (ప్రవక్త కానేకారన్న) విషయంలో మిమ్మల్ని సందిగ్ధానికి లోను చేసినదేది?' అని ఒకతను అడిగాడు. 'మీకు సహించరాని విధంగా ముహమ్మద్ జవాబు ఇస్తాడేమో!' అని ఇంకొందరు అభిప్రాయ పడ్డారు. ఈ తర్జన భర్జన తరువాత ఎట్టకేలకు వారు ఒక నిర్ణయానికి వచ్చారు- 'సరే వెళ్ళి ప్రశ్నిద్దాం' అని. "ఆత్మ అంటే అసలేమిటి?' అని వారు ఆయన్ని (సఅసం) ప్రశ్నించారు. మహాప్రవక్త (సఅసం) వాళ్లకు జవాబివ్వకుండా మౌనం వహించారు. ఆయనపై వహీ అవతరణ పూర్తయ్యాక ఆయన (సఅసం) ఈ ఆయత్ పఠించారు. **యస్ అలూనక అనిర్రూహ్ఖులిర్రూహు మిన్ అమ్రి రబ్బీ వమా ఊతీతుమ్ మినల్ ఇల్మి ఇల్లా ఖలీలా:** (అనువాదం: ఓ ముహమ్మద్ (సఅసం)! వీళ్లు నిన్ను ఆత్మను గురించి ప్రశ్నిస్తున్నారు. "ఈఆత్మ నా ప్రభువు ఆజ్ఞానుసారం వస్తుంది. కాని మీకు ప్రసాదించబడిన జ్ఞానం బహు స్వల్పమైనది"అని వారితో చెప్పు.[1] (బనీ ఇస్రాయీల్-85)-దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**58వ అంశం : దివ్యఖురాన్ మాత్రమే గాక ధర్మం గురించి ఇంకా ఇతర ఆదేశాలను కూడా అల్లాహ్ తన ప్రవక్త (స)కు తెలియజేశాడు. ఖురాన్ ఆదేశాలను విశ్వసించి, ఆచరించటం ఎంత అవసరమో వాటిని విశ్వసించి ఆచరించటం కూడా అంతే అవసరం. ఉదాహరణకు**

عَنْ أَنَسٍ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ إِنَّ اللّٰهَ وَضَعَ عَنِ الْمُسَافِرِ نِصْفَ الصَّلَاةِ وَالصَّوْمَ وَعَنِ الْحُبْلَى وَالْمُرْضِعِ (رواه النسائي,حسن 2274)

---

1.కితాబుత్తఫ్సీర్: తఫ్సీరు సూరయె బనీ ఇస్రాయీల్-బాబున్ వ యస్ అలూనక అనిర్రూహు.

teluguislam.net



1. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) తెలిపారు: " అల్లాహ్ ప్రయాణీకునికి నమాజ్‌ను సగానికి కుదించమనీ, ఉపవాసాన్ని వాయిదా వేసుకోమనీ సెలవిచ్చాడు. కాగా; గర్భవతి మరియు పాలిచ్చే స్త్రీ (కేవలం) ఉపవాసాన్ని మాత్రమే వాయిదా వేయాలని సెలవిచ్చాడు"[1]

(నసాయి 2274 హసన్)

(వివరణ: దివ్యఖురాన్‌లో అల్లాహ్ కేవలం ప్రయాణీకుని గురించి, వ్యాధిగ్రస్తుని గురించి మాత్రమే ప్రస్తావించాడు. అయితే దైవప్రవక్త (సఅసం) గర్భవతికి, పాలిచ్చే స్త్రీకి ఇవ్వబడిన ఆదేశాన్ని కూడా వివరించి దీనిని అల్లాహ్ వైపునకే మరల్చారు).

**عَنْ أَبِي سَعِيدٍجَاءَتْ امْرَأَةٌ إِلَى رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَتْ يَا رَسُولَ اللَّهِ ذَهَبَ الرِّجَالُ بِحَدِيثِكَ فَاجْعَلْ لَنَا مِنْ نَفْسِكَ يَوْمًا نَأْتِيكَ فِيهِ تُعَلِّمُنَا مِمَّا عَلَّمَكَ اللَّهُ فَقَالَ اجْتَمِعْنَ فِي يَوْمِ كَذَا وَكَذَا فِي مَكَانِ كَذَا وَكَذَا فَاجْتَمَعْنَ فَأَتَاهُنَّ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَعَلَّمَهُنَّ مِمَّا عَلَّمَهُ اللَّهُ ثُمَّ قَالَ مَا مِنْكُنَّ امْرَأَةٌ تُقَدِّمُ بَيْنَ يَدَيْهَا مِنْ وَلَدِهَا ثَلَاثَةً إِلَّا كَانَ لَهَا حِجَابًا مِنْ النَّارِ فَقَالَتْ امْرَأَةٌ مِنْهُنَّ يَا رَسُولَ اللَّهِ أَوْ اثْنَيْنِ قَالَ فَأَعَادَتْهَا مَرَّتَيْنِ ثُمَّ قَالَ وَاثْنَيْنِ وَاثْنَيْنِ وَاثْنَيْنِ (رواه البخاري ,كتاب الإعتصام باكتاب والسنة ,باب تعليم النبي امته من الرجال والنساء)**

2. హజ్రత్ అబూ సయీద్ (ర.అ) కథనం ప్రకారం ఒక స్త్రీ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) సన్నిధికి వచ్చి ఇలా అభ్యర్థించింది. ‘ ఓ దైవప్రవక్తా (సఅసం) ! మీ ప్రబోధనలన్నింటినీ (హదీసులను) పురుషులే తీసేసుకున్నారు. (వారంలో) ఒకసారి మా శిక్షణ కోసం కూడా కొంత సమయం కేటాయించండి. ఆ వేళ మీరు మాకు, దేవుడు మీకు నేర్పిన విషయాలను నేర్పండి’. దీనికి దైవప్రవక్త (సఅసం) “అలాగే. ఫలానా రోజుల్లో ఫలానా చోట్ల మీరు సమావేశమవ్వండి” అని సూచించారు. సూచించినట్లుగానే మహిళలు సమావేశమయ్యారు. దైవప్రవక్త (సఅసం) అక్కడికెళ్ళి అల్లాహ్ తనకు నేర్పిన విషయాలను వారికి నేర్పారు. తరువాత ఆయన (సఅసం) ఇలా ఉపదేశించారు: “మీలో ఏ స్త్రీ అయితే తన ముగ్గురు పిల్లలను ముందుకు పంపిందో (అంటే చనిపోయారో) ఆమెకు – నరకానికి మధ్య ఆ పిల్లలు అడ్డుగా నిలుస్తారు”. “ఒకవేళ ఇద్దరు పిల్లలు మరణించి ఉంటేనో...!?” అని ఒక మహిళ ప్రశ్నించగా “అవును. ఇద్దరయినా సరే” అని దైవప్రవక్త (సఅసం) బదులిచ్చారు[2] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

1. సహీహ్ సుననె నసాయి లిల్ అల్‌బాని 2274

2. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి; బాబున్ తాలీమున్న బియ్యి ఉమ్మతహూ మినర్రిజాలి వన్నిసాయి.

عن أبي هريرة عن النبي صلى الله عليه وسلم يرويه عن ربكم قال لكل عمل كفارة والصوم لي وأنا أجزي به ولخلوف فم الصائم أطيب عند الله من ريح المسك (رواه البخاري, كتاب التوحيد, باب ذكر النبي وروايته عن ربه)

3. హజ్రత్ అబూహురైర (ర.అ) కథనం ప్రకారం అల్లాహ్ సెలవిచ్చాడని మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారు: "(అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు) ప్రతి ఆచరణకు ప్రతిఫలం ఉంది. కాగా; ఉపవాసం నా కొరకే ప్రత్యేకం. దానికి ప్రతిఫలం నేనే ఇస్తాను. ఉపవాసి నోటిలో నుంచి వచ్చే వాసన దైవసన్నిధిలో, ముష్క్ (కస్తూరి) సువాసన కన్నా ఎక్కువ శ్రేష్ఠమైనది".[1] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عن أنس رضي الله عنه عن النبي صلى الله عليه وسلم يرويه عن ربه قال إذا تقرب العبد إلي شبرا تقربت إليه ذراعا وإذا تقرب مني ذراعا تقربت منه باعا وإذا أتاني مشيا أتيته هرولة (رواه البخاري, كتاب التوحيد, باب ذكر النبي وروايته عن ربه)

4. హజ్రత్ అనస్ (ర.అ) ఉల్లేఖించారు: అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడని మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు ప్రవచించారు? " దాసుడు నావైపు ఒక జానెడు దూరం వస్తే నేను అతనివైపు మూరెడు దూరం వస్తాను. దాసుడు నా వైపు మూరెడు దూరం వస్తే నేనతనివైపు రెండు చేతుల బారు దూరం వస్తాను. దాసుడు నా వైపు నడచి వస్తే నేనతనివైపు పరుగుతో వస్తాను"[2] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

عن أبي هريرة قال قال رسول الله صلى الله عليه وسلم قال الله عز وجل الكبرياء ردائي والعظمة إزاري فمن نازعني واحدا منهما قذفته في النار (رواه أبوداود, صحيح 3446)

5. మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు. అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు. "గొప్పతనం నా అచ్ఛాదన. ఘనత్వం నా దుప్పటి. ఎవరయితే ఈ రెండింటిలో ఏ ఒక్కదానినైనా నా నుండి లాక్కున్నాడో అతణ్ణి నేను నకరంలో పడవేస్తాను".[3] (అబూదావూద్ 4090 సహీహ్)

عن أبي هريرة رضي الله عنه أن رسول الله صلى الله عليه وسلم قال قال الله أنفق يا ابن آدم أنفق عليك (متفق عليه, كتاب التفسير, تفسير سورة هود)

6. మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు. "ఓ ఆదం పుత్రుడా! నీవు (నా మార్గంలో ) ఖర్చు పెట్టు. నీపై ఖర్చు పెట్టబడుతుంది."[4] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

---

1–2. సహీహ్ బుఖారి–కితాబుత్తౌహీద్: బాబున్ జిక్రున్నబియ్యి వ రివాయాతుహు అన్ రబ్బిహీ
3. సహీహ్ సుననె అబూదావూద్: లిల్ అల్–బానీ (రెండవ భాగం 3446)
4. సహీహ్ బుఖారీ: కితాబుత్తఫ్సీర్ (సూరె హూద్)

teluguislam.net



# السنة والصحابة

# ప్రవక్త సహచరుల దృష్టిలో 'సున్నత్'

**59వ అంశం :** ప్రవక్త ప్రియ సహచరులు(ర.అ) దైవప్రవక్త(స) గారి మాటలను, చేతలను విన్నది విన్నట్లుగా, యధాతథంగా పాటించేవారు, కొన్ని ఉదాహరణలను చూడండి-

**60వ అంశం:** సున్నత్ అనుసరణకై సున్నత్ పరమార్థం బోధపడటం అవసరం.

**عَنْ أَبِي سَعِيدِ الْخُدْرِيِّ قَالَ بَيْنَمَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يُصَلِّي بِأَصْحَابِهِ إِذْ خَلَعَ نَعْلَيْهِ فَوَضَعَهُمَا عَنْ يَسَارِهِ فَلَمَّا رَأَى ذَلِكَ الْقَوْمُ أَلْقَوْا نِعَالَهُمْ فَلَمَّا قَضَى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ صَلَاتَهُ قَالَ مَا حَمَلَكُمْ عَلَى إِلْقَاءِ نِعَالِكُمْ قَالُوا رَأَيْنَاكَ أَلْقَيْتَ نَعْلَيْكَ فَأَلْقَيْنَا نِعَالَنَا فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ جِبْرِيلَ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ أَتَانِي فَأَخْبَرَنِي أَنَّ فِيهِمَا قَذَرًا أَوْ قَالَ أَذًى وَقَالَ إِذَا جَاءَ أَحَدُكُمْ إِلَى الْمَسْجِدِ فَلْيَنْظُرْ فَإِنْ رَأَى فِي نَعْلَيْهِ قَذَرًا أَوْ أَذًى فَلْيَمْسَحْهُ وَلْيُصَلِّ فِيهِمَا (رواه أبوداود صحيح للألباني رقم الحديث ٦٠٥)**

1. హజ్రత్ అబూసయీద్ ఖుదరీ (ర.అ) తెలిపారు. ఒక సారి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) తన సహచరులకు నమాజ్ చేయిస్తుండగా నమాజ్ మధ్యలోనే ఆయన (సఅసం) తన చెప్పులను విడిచి ఎడమవైపున ఉంచారు. దీనిని గమనించిన ప్రియ సహచరులు (ర.అ) కూడా తమ తమ చెప్పులను విడిచేశారు. నమాజ్ ముగించిన తరువాత దైవప్రవక్త (సఅసం), " మీరు మీ చెప్పులను ఎందుకు విడిచారు?" అని ప్రశ్నించారు, తమరు పాదరక్షలు విడుస్తుండగా గమనించి మేము కూడా తమరిని అనుసరించాము' అని ప్రియసహచరులు (ర.అ) బదులిచ్చారు. దీనికి దైవప్రవక్త (సఅసం) ఇలా అన్నారు: " జిబ్రయీల్ (అలై) వచ్చి, నా పాదరక్షలకు మాలిన్యం అంటుకుని ఉందని తెలిపారు. లేక 'అది బాధాకరమైనది' అని పలికారు (అందుచేత నేను వాటిని విడిచాను)". తరువాత ఆయన (సఅసం) తన సహచరులకు ఉపదేశం చేస్తూ, "నమాజ్ చేయదానికి మస్జిద్‌కు వస్తున్నప్పుడు మీ పాదరక్షలను బాగా చూసుకోండి. వాటికి గనక మలినం ఏదైనా అంటుకున్నట్టు కనిపిస్తే బాగా శుభ్రం చేయండి. తిరిగి వాటిని తొడిగి నమాజ్ చేయండి".[1]

(అబూదావూద్-650 సహీహ్)

---

1. సహీహ్ సుననె అబూదావూద్ : లిల్ అల్ - బానీ (మొదటి భాగం 605)

عَنْ ابْنِ رَافِعٍ قَالَ اسْتَخْلَفَ مَرْوَانُ أَبَا هُرَيْرَةَ عَلَى الْمَدِينَةِ وَخَرَجَ إِلَى مَكَّةَ فَصَلَّى لَنَا أَبُو هُرَيْرَةَ الْجُمُعَةَ فَقَرَأَ بَعْدَ سُورَةِ الْجُمُعَةِ فِي الرَّكْعَةِ الْآخِرَةِ إِذَا جَاءَكَ الْمُنَافِقُونَ قَالَ فَأَدْرَكْتُ أَبَا هُرَيْرَةَ حِينَ انْصَرَفَ فَقُلْتُ لَهُ إِنَّكَ قَرَأْتَ بِسُورَتَيْنِ كَانَ عَلِيُّ بْنُ أَبِي طَالِبٍ يَقْرَأُ بِهِمَا بِالْكُوفَةِ فَقَالَ أَبُو هُرَيْرَةَ إِنِّي سَمِعْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَقْرَأُ بِهِمَا يَوْمَ الْجُمُعَةِ(رواه مسلم ,كتاب الجمعة ,باب مايقرء في صلاة الجمعة)

2. హజ్రత్ అబూరాఫె (ర.అ) తెలిపారు - మర్వాన్ హజ్రత్ అబూహురైర (ర.అ)ను మదీనాకు (తాత్కాలిక) గవర్నర్‌గా నియమించి (తాను ఏదో పనిమీద) మక్కా వెళ్ళిపోయారు. ఈ మధ్యకాలంలోనే హజ్రత్ అబూహురైర (ర.అ) జుమా నమాజ్‌కు సారథ్యం వహించారు. మొదటి రకాతులో ఆయన 'జుమా' సూరాను, రెండవ రకాతులో 'మునాఫిఖూన్' సూరాను పఠించారు. ఈ సంఘటన గురించి తెలిపినవారు ఇలా అంటున్నారు. నమాజ్ ముగిసిన తరువాత నేను హజ్రత్ అబూహురైర (ర.అ) ను కలుసుకుని, హజ్రత్ అలీ-ర.అ.- (తన పరిపాలనా కాలంలో) కూఫాలో నమాజ్‌లో పఠించిన సూరాలనే మీరు పఠించారా?! అని అడిగాను. దానికి హజ్రత్ అబూహురైర (ర.అ) " నేను దైవప్రవక్త (సఅసం) గారిని, ఈ రెండు సూరాలు జుమా నమాజులో పఠించగా విన్నాను (అందుకే నేను కూడా ఇలా పఠించాను)" అని బదులిచ్చారు.[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

عَنْ نَافِعٍ قَالَ سَمِعَ ابْنُ عُمَرَ مِزْمَارًا قَالَ فَوَضَعَ إِصْبَعَيْهِ عَلَى أُذُنَيْهِ وَنَأَى عَنْ الطَّرِيقِ وَقَالَ لِي يَا نَافِعُ هَلْ تَسْمَعُ شَيْئًا قَالَ فَقُلْتُ لَا قَالَ فَرَفَعَ إِصْبَعَيْهِ مِنْ أُذُنَيْهِ وَقَالَ كُنْتُ مَعَ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَسَمِعَ مِثْلَ هَذَا فَصَنَعَ مِثْلَ قَالَ نَافِعٌ:فكنت إذا ذاك صغيرا (رواه أبوداؤد ,صحيح للألباني رقم الحديث ٤١١٦)

3. హజ్రత్ నాఫె (రహ్మ.లై) తెలిపారు- హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) గారు నాదస్వరం విని తన రెండు చేతి వ్రేళ్లను చెవుల్లో పెట్టుకుని తాను నడుస్తున్న దారి చివరి అంచువరకూ వెళ్ళిపోయారు. అక్కడ నన్ను ఉద్దేశించి, "నాఫె! మీకేదైనా వినిపిస్తున్నదా?" అని అడిగారు. "ఏమీ వినబడటం లేదే!" అని నేనన్నాను. అప్పుడాయన (ర.అ) చెవుల్లో నుంచి వ్రేళ్లు తీసి ఇలా పలికారు- " నేను దైవప్రవక్త (సఅసం) వారు నాదస్వరం విని ఇలాగే (నేను చెవుల్లో వ్రేళ్లు పెట్టుకున్నట్లే) చేశారు అప్పట్లో నేను పిన్నవయస్సులో ఉన్నాను"[2]

(అబూదావూద్- 4924 సహీహ్)

---

1. కితాబుల్ జుము అతి: బాబున్ రఫ్వుస్సౌతి బిల్ ఖుతుబతి
2. సహీహ్ సుననె అబూదావూద్ : లిల్ అల్ - బానీ (మూడవ భాగం 4116)

teluguislam.net



عَنْ هِلَالِ بْنِ يَسَافٍ قَالَ كُنَّا مَعَ سَالِمِ بْنِ عُبَيْدٍ فَعَطَسَ رَجُلٌ مِنْ الْقَوْمِ فَقَالَ السَّلَامُ عَلَيْكُمْ فَقَالَ سَالِمٌ وَعَلَيْكَ وَعَلَى أُمِّكَ ثُمَّ قَالَ بَعْدُ لَعَلَّكَ وَجَدْتَ مِمَّا قُلْتُ لَكَ قَالَ لَوَدِدْتُ أَنَّكَ لَمْ تَذْكُرْ أُمِّي بِخَيْرٍ وَلَا بِشَرٍّ قَالَ إِنَّمَا قُلْتُ لَكَ كَمَا قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّا بَيْنَا نَحْنُ عِنْدَ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِذْ عَطَسَ رَجُلٌ مِنْ الْقَوْمِ فَقَالَ السَّلَامُ عَلَيْكُمْ فَقَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ وَعَلَيْكَ وَعَلَى أُمِّكَ ثُمَّ قَالَ إِذَا عَطَسَ أَحَدُكُمْ فَلْيَحْمَدْ اللَّهَ قَالَ فَذَكَرَ بَعْضَ الْمَحَامِدِ وَلْيَقُلْ لَهُ مَنْ عِنْدَهُ يَرْحَمُكَ اللَّهُ وَلْيَرُدَّ يَعْنِي عَلَيْهِمْ يَغْفِرُ اللَّهُ لَنَا وَلَكُمْ (رواه أبوداود, صحيح للألباني رقم الحديث ٤٧٤١)

4. హజ్రత్ హిలాల్ బిన్ యసాఫ్ (ర.అ) ఇలా అంటున్నారు-మేము సాలిమ్ బిన్ ఉబైద్ దగ్గర ఉన్నాము. అంతలో ఒక వ్యక్తి తుమ్మి **'అస్సలాము అలైకుం'** అని అన్నాడు. దీనికి బదులుగా హజ్రత్ సాలిమ్(ర.అ) **'వ అలైక వ అలా ఉమ్మిక'** (అంటే, నీపై మరియు నీ తల్లిపై కూడా శాంతి కురియుగాక!) అని అన్నారు. బహుశా నేనన్నమాటలు నీ మనసు నొప్పించి ఉంటాయేమో! అన్నారాయన. దానికా వ్యక్తి 'మీరు నా తల్లి ప్రస్తావన మంచి రీతిలోగానీ, చెడురీతిలో గానీ తీసుకురాకుండా ఉంటే బావుండేది' అని అన్నాడు. అప్పుడు హజ్రత్ సాలిమ్ ఇలా వివరించారు: 'వినండి, నేను ఈ విధంగా సమాధానం ఎందుకు ఇచ్చానంటే, మేము దైవప్రవక్త (సఅసం) సమక్షంలో ఉండగా, ఒక మనిషి తుమ్మి ఈ విధంగానే **అస్సలాము అలైకుం** అని అన్నాడు. దీనికి బదులుగా దైవప్రవక్త (సఅసం) కూడా ఇదే వాక్యం పలికారు - **"వ అలైక వ అలా ఉమ్మిక"** అని (అందుకే నేను కూడా ఇలా ప్రవర్తించాను). తరువాత దైవప్రవక్త (సఅసం) అతనికి ఉపదేశిస్తూ "నీవు తుమ్మినపుడు **'అల్‌హమ్దులిల్లాహ్'** అని పలుకు" అన్నారు. ఈ మాటతో పాటు మరికొన్ని దైవస్తోత్ర వచనాలు కూడా ఆయన (స) పలికారని ఉల్లేఖకుడు తెలిపారు. అనంతరం ఆయన (సఅసం) ఇంకా ఇలా ఉపదేశించారు. "తుమ్మిన వ్యక్తికి దగ్గర ఉన్నవారు **'యర్ హముకల్లాహ్'** అని అనాలి. మరి దీనికి బదులుగా తుమ్మినవాడు **'యగ్ఫిరల్లాహులనా వలకుమ్'** అని చెప్పాలి" [1]

(అబూదావూద్- 5031 జయీఫుల్ అస్నాద్ ముస్నద్ అహ్మద్ 24354)

**عَنْ نَافِعٍ انَّ رَجُلًا عَطَسَ إِلَى جَنْبِ ابْنِ عُمَرَ فَقَالَ الْحَمْدُ لِلَّهِ وَالسَّلَامُ عَلَى رَسُولِ اللَّهِ قَالَ ابْنُ عُمَرَ وَأَنَا أَقُولُ الْحَمْدُ لِلَّهِ وَالسَّلَامُ عَلَى رَسُولِ اللَّهِ وَلَيْسَ هَكَذَا عَلَّمَنَا رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَّمَنَا انْ نَقُولَ الْحَمْدُ لِلَّهِ عَلَى كُلِّ حَالٍ(رواه الترمذي صحيح 2200)**

5. హజ్రత్ నాఫె (ర.అ) కథనం ప్రకారం; ఒక వ్యక్తి హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) సమక్షంలో తుమ్మి అల్‌హమ్దులిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి అని పలకాడు. దీనికి హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) 'అల్‌హమ్దులిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహ్'

---

1. సుననె అబూదావూద్-లిల్ అల్‌బానీ, హ.నం. 5031.

అని నేను కూడా అనగలను (అంటే నాక్కూడా, దైవప్రవక్త పై సలాం పంపడంలో ఎలాంటి ఆక్షేపణ లేదు). కాని దైవప్రవక్త (సఅసం) గారు మాకు "(తుమ్మిన తరువాత) అల్‌హమ్దు లిల్లాహి అలా కుల్లి హాల్ (ఎట్టి పరిస్థితిలోనూ అల్లాహ్‌కే కృతజ్ఞతలు) అని పలకండి" అని బోధించారు. (కాబట్టి సంప్రదాయ బద్ధమైన పద్ధతినే మనం అవలంబించాలి)[1]

(తిర్మిజీ- 2738 హసన్)

**عن زَيْدُ بْنَ اَسلَمَ عَنْ اَبِيهِ اَنَّ عُمَرَ بْنَ الْخَطَابِ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ لِلرُّكْنِ اَمَا وَاللّٰهِ إِنِّي لَاَعْلَمُ أَنَّكَ حَجَرٌ لَا تَضُرُّ وَلَا تَنْفَعُ وَلَوْلَا أَنِّي رَأَيْتُ النَّبِيَّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اسْتَلَمَكَ مَا اسْتَلَمْتُكَ فَاسْتَلَمَهُ ثُمَّ قَالَ فَمَا لَنَا وَلِلرَّمَلِ إِنَّمَا كُنَّا رَاءَيْنَا بِهِ الْمُشْرِكِينَ وَقَدْ أَهْلَكَهُمُ اللّٰهُ ثُمَّ قَالَ شَيْءٌ صَنَعَهُ النَّبِيُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَلَا نُحِبُّ أَنْ نَتْرُكَهُ**(متفق عليه,اللؤلؤ والمرجان,رقم الحديث799)

6. హజ్రత్ జైద్ బిన్ అస్లం గారు తన తండ్రి ఉటంకించినట్లుగా తెలిపారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (ర.అ) హజ్రె అస్వద్ (కాబా గృహంలోని నల్లరాయి)ని ఉద్దేశ్యించి ఇలా అన్నారు: " నువ్వు ఒక రాయివి మాత్రమే. నీకు లాభంగానీ, నష్టంగానీ చేకూర్చే శక్తి లేదు. నేను గనక దైవప్రవక్త (సఅసం)ను 'ఇస్తెలాం' చేస్తుండగా (హజరె అస్వద్‌ను చేతితో తాకి ముద్దుపెట్టుకోవటం) చూసి ఉండకపోతే నిన్ను ఎన్నటికీ చుంబించే వాణ్ణికాను". తరువాత ఇలా అన్నారు: ఇప్పుడు మనం 'రమల్' చేయవలసి ఉంది. 'రమల్' వాస్తవానికి ముష్రిక్కులకు (అవిశ్వాసులకు) చూపించే ఉద్ధేశ్యంతో చేయబడింది. అల్లాహ్ వారిని ఇక్కడ రూపుమాపాడు. అయినప్పటికిన్నీ రమల్ దైవప్రవక్త (సఅసం) వారి విధానం. ఆ విధానాన్ని విడనాడటం మాకు సుతరామూ ఇష్టం లేదు".[2] దీనిని బుఖారీ, ముస్లిం 799 ఉల్లేఖించారు.

**عَنْ أَبِي أَيُّوبَ الْأَنْصَارِيِّ قَالَ كَانَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أُتِيَ بِطَعَامٍ أَكَلَ مِنْهُ وَبَعَثَ بِفَضْلِهِ إِلَيَّ وَإِنَّهُ بَعَثَ إِلَيَّ يَوْمًا بِفَضْلَةٍ لَمْ يَأْكُلْ مِنْهَا لِأَنَّ فِيهَا ثُومًا فَسَأَلْتُهُ أَحَرَامٌ هُوَ قَالَ لَا وَلَكِنِّي أَكْرَهُهُ مِنْ أَجْلِ رِيحِهِ قَالَ فَإِنِّي أَكْرَهُ مَا كَرِهْتَ**(رواه مسلم,كتاب الأشربة,باب اباحة اكل الثوم)

7. హజ్రత్ అబూ అయూబ్ అన్సారీ (ర.అ) తెలిపారు. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్దకు భోజనం పంపిస్తే ఆయన (సఅసం) భుజించిన తరువాత నా దగ్గరకు పంపించేవారు. ఒక రోజు ఆయన (సఅసం) తినకుండానే పాత్రను యధాతథంగా తిప్పి పంపారు. ఎందుకంటే అందులో వెల్లుల్లి ఉంది. " వెల్లుల్లి హరామ్ గావించబడిందా?" అని నేను అడిగాడను "లేదు. అయితే దాని వాసన నాకు పడదు" అని ఆయన (సఅసం) స్పష్టం చేశారు. దానికి అబూ అయూబ్(రఅ) "మీరు ఇష్టపడని వస్తువును నేనూ ఇష్టపడను." అని అన్నారు[3] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

1. సహీహ్ సుననెత్తిర్మిజీ: లిల్ –అల్ – బానీ (రెండవ భాగం 2200)
2. అల్లూలు వల్ మర్జాన్ (మొదటిభాగం 799)
3. సహీహ్ ముస్లిం- కితాబుల్ అష్రిబ: బాబు ఇబాహతి అక్లిస్సూమి

teluguislam.net



**عَنْ ابْنِ عُمَرَ عَنْ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ بُنِيَ الْإِسْلَامُ عَلَى خَمْسَةٍ عَلَى أَنْ يُوَحَّدَ اللَّهُ وَإِقَامِ الصَّلَاةِ وَإِيتَاءِ الزَّكَاةِ وَصِيَامِ رَمَضَانَ وَالْحَجِّ فَقَالَ رَجُلٌ الْحَجُّ وَصِيَامُ رَمَضَانَ قَالَ لَا صِيَامُ رَمَضَانَ وَالْحَجُّ هَكَذَا سَمِعْتُهُ مِنْ رَسُولِ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ (رواه مسلم,كتاب الإيمان,باب بيان اركان الإسلام)**

8. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించాలని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర.అ) చెప్పారు: " ఇస్లాం ఐదు అంశాలపై ఆధారపడి ఉంది- దేవుని ఏకత్వం, నమాజ్ స్థాపన, జకాత్ చెల్లింపు, రమజాన్ ఉపవాసాలుండటం, హజ్ విధిని నెరవేర్చటం". ఈ హదీసును గురించి విన్న ఒక వ్యక్తి "హజ్ మరియు రమజాన్ ఉపవాసాలా?" అని రెట్టించాడు. "(కాదు) రమజాన్ ఉపవాసాలు మరియు హజ్, నేను దైవప్రవక్త (సఅసం) నోట ఈ క్రమంలోనే హదీసు విన్నాను" అని హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) సరిదిద్దారు.[1] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

**عن زيد ابن أسلم رأيت عمر يصلي محلولة أزارة فسألته عن ذلك فقال رأيتُ رسُولَ الله صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يفعله (رواه ابن خزيمة,حسن ,صحيح الترغيب و الترهيب للألباني 43)**

9. హజ్రత్ జైద్ బిన్ అస్లం (ర.అ) తెలిపారు. నేను అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) గారిని (చొక్కా) గుండీలు విప్పబడిన స్థితిలో నమాజ్ చేయటం చూచి, " మీరిలా ఎందుకు చేస్తున్నారు?" అని అడిగాను. దానికి అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ)", నేను దైవప్రవక్త (సఅసం)ను ఈ విధంగానే నమాజ్ చేయటం చూశాను.[2] (ఇబ్నె ఖుజైమా-హసన్ 43)

**عَنْ مُجَاهِدٍ قَالَ كُنَّا مَعَ ابْنِ عُمَرَ فِي سَفَرٍ فَمَرَّ بِمَكَانٍ فَحَادَ عَنْهُ فَسُئِلَ لِمَ فَعَلْتَ فَقَالَ رَأَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَعَلَ هَذَا فَفَعَلْتُ (رواه أحمدوالبزار, صحيح الترغيب والترهيب للألبانى 44)**

10. హజ్రత్ ముజాహిద్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు: " మేము ఒకసారి అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) తో కలిసి ప్రయాణం చేస్తున్నాము. ఒక చోటికి చేరగానే అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) దారిలోంచి ప్రక్కకు జరిగారు. 'మీరిలా ప్రవర్తించడానికి కారణమేమిటీ?' అని అడిగితే 'దైవప్రవక్త (సఅసం) ఇలాగే చేయటం నేను కళ్లారా చూశాను. అందువల్ల నేను కూడా ఇక్కడ ఇలాగే చేశాను' అని అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) సమాధానమిచ్చారు. దీనిని అహ్మద్ మరియు బజ్జార్‌లు-44 సహీహ్[3] అని ఉల్లేఖించారు.

**عَنْ أَنَسِ بْنِ سِيرِينَ قَالَ كُنْتُ مَعَ ابْنِ عُمَرَ بِعَرَفَاتٍ فَلَمَّا كَانَ حِينَ رَاحَ رُحْتُ مَعَهُ حَتَّى أَتَى الْإِمَامَ فَصَلَّى مَعَهُ الْأُولَى وَالْعَصْرَ ثُمَّ وَقَفَ مَعَهُ وَأَنَا وَأَصْحَابٌ لِي حَتَّى أَفَاضَ الْإِمَامُ فَأَفَضْنَا مَعَهُ حَتَّى انْتَهَيْنَا إِلَى الْمَضِيقِ دُونَ الْمَأْزِمَيْنِ فَأَنَاخَ وَأَنَخْنَا وَنَحْنُ نَحْسَبُ أَنَّهُ يُرِيدُ أَنْ يُصَلِّيَ فَقَالَ غُلَامُهُ الَّذِي يُمْسِكُ رَاحِلَتَهُ إِنَّهُ لَيْسَ يُرِيدُ الصَّلَاةَ وَلَكِنَّهُ ذَكَرَ أَنَّ النَّبِيَّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ لَمَّا انْتَهَى إِلَى هَذَا الْمَكَانِ قَضَى حَاجَتَهُ فَهُوَ يُحِبُّ أَنْ يَقْضِيَ حَاجَتَهُ** (رواه أحمد, صحيح الترغيب والترهيب للألباني رقم الحديث 46)

---

1. సహీహ్ ముస్లిం-కితాబుల్ ఈమాన్ : బాబు బయాని అర్కానిల్ ఇస్లామీ
2. సహీహ్ రత్తర్ ఘీబ్ వత్తర్ హీబ్: లిల్ అల్ - బానీ (మొదటి భాగం 43)
3. సహీహ్ అత్తర్ ఘీబ్ వత్తర్ హీబ్: లిల్ అల్ - బానీ (మొదటి భాగం 44)

11. హజ్రత్ అనస్ బిన్ సిరీన్ (రహ్మాలై) ఇలా తెలిపారు: "నేను హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) తో కలిసి అరఫాత్‌కు చేరుకున్నాను. ఆయన ఎక్కడికెళ్ళినా నేనూ ఆయన్ని అనుసరించసాగాను. ఆ విధంగా మేమిద్దరం ఇమామ్ దగ్గరకు చేరుకున్నాము. ఆయనతో కలిసి జుహ్ర్ మరియు అస్ర్ నమాజులు (కలిపి) చేశాము. తరువాత అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) అక్కడ విడిది చేశారు. నేనూ, నా సహచరులు కూడా అక్కడే విడిది చేశాము. కడకు ఇమామ్ అక్కడి నుండి (అరఫాత్ మైదానం నుండి) వాపసు అయ్యారు. మేము కూడా వాపసు అయ్యేందుకు బయలు దేరాము. మాజ్‌మీన్ (స్థలం పేరు) కు సమీపంలో నున్న ఇరుకైన ప్రదేశానికి చేరుకోగానే అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) తన వాహనాన్ని కూర్చోబెట్టారు. మేము కూడా మా వాహనాలను కూర్చోబెట్టాము. బహుశా అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) ఇక్కడ నమాజ్ చేస్తారేమో! అని మేము తలపోశాము. కాని ఆయన వాహనంతో పాటు ఉన్న నౌకరు ఇలా వివరించాడు– 'హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) ఇక్కడ నమాజ్ చేయరు. అసలు విషయం ఏమిటంటే, దైవప్రవక్త (సఅసం) ఈ ప్రదేశానికి చేరుకుని కాలకృత్యాలు తీర్చుకున్నారు. అందుచేత హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) కూడా ఇక్కడే ఆగి కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇష్టపడతారు"[1] – దీనిని అహ్మద్ సహీహ్ అని ఉల్లేఖించారు.

عن أنس بْنِ سِيرِينَ قَالَ اسْتَقْبَلْنَا أَنَسَ بْنَ مَالِكٍ حِينَ قَدِمَ مِنْ الشَّأْمِ فَلَقِينَاهُ بِعَيْنِ التَّمْرِ فَرَأَيْتُهُ يُصَلِّي عَلَى حِمَارٍ وَوَجْهُهُ مِنْ ذَا الْجَانِبِ يَعْنِي عَنْ يَسَارِ الْقِبْلَةِ فَقُلْتُ رَأَيْتُكَ تُصَلِّي لِغَيْرِ الْقِبْلَةِ فَقَالَ لَوْلَا أَنِّي رَأَيْتُ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَعَلَهُ لَمْ أَفْعَلْهُ (رواه البخاري, كتاب تقصير الصلاة

12. హజ్రత్ అనస్ బిన్ సిరీన్ (రహ్మా.లై) ఈ విధంగా కూడా తెలిపారు: "హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) సిరియా నుండి ఏతెంచగా మేము ఆయనకు సరిగ్గా 'తమర్' అనే చోట స్వాగతం పలికాము. ఆయన గాడిదపై కూర్చొని నమాజ్ చేస్తుండగా నేను తిలకించాను. ఆ సమయంలో గాడిద 'ఖిబ్లా' వైపుకు కాకుండా ఖిబ్లా కుడివైపుగా తిరిగి ఉంది. 'మీరు ఖిబ్లా వైపుకు అభిముఖులు కాకుండా నమాజ్ ఎందుకు చేశారు?' అని ఆయన్ని అడగనే అడిగాను. 'దైవప్రవక్త' (సఅసం) ఈ విధంగా నమాజ్ చేయటం నేను చూచి ఉండకపోతే ఎప్పుడూ ఇలా నమాజ్ చేసేవాణ్ణి కాను అని ఆయన (ర.అ) చెప్పారు"[2]– దీనిని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

عَنْ ابْنِ عُمَرَ رَضِيَ اللَّهُ عَنْهُمَا قَالَ اتَّخَذَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ خَاتَمًا مِنْ ذَهَبٍ فَاتَّخَذَ النَّاسُ خَوَاتِيمَ مِنْ ذَهَبٍ فَقَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنِّي اتَّخَذْتُ خَاتَمًا مِنْ ذَهَبٍ فَنَبَذَهُ وَقَالَ إِنِّي لَنْ أَلْبَسَهُ أَبَدًا فَنَبَذَ النَّاسُ خَوَاتِيمَهُمْ (رواه البخاري, كتاب الإعتصام )

---

1. సహీహ్ అత్తర్ ఘీబ్ వత్తర్ హీబ్: లిల్ అల్ – బానీ (మొదటి భాగం 46)
2. కితాబు తఖ్సీరిస్సలాతి: బాబున్ సలాతుత్త తవ్వుయి అలల్‌హిమారి

teluguislam.net



13. హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర.అ) తెలిపారు. ఒకసారి మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) బంగారపు ఉంగరం చేయించారు. ఆయన్ని (స) చూచి ప్రియ సహచరులు (ర.అ) కూడా ఉంగరాలు చేయించుకున్నారు. "నేను ఒక బంగారపు ఉంగరం చేయించుకున్నాను (అని మీరు కూడా చేయించుకున్నారా)" అని ఆయన (స) అన్నారు. అంతేకాదు, ఆయన(స) ఉంగరాన్ని తీసిపారేశారు. " ఇక ఎన్నడూ దీన్ని తొడగను" అని ఆయన (స) స్పష్టం చేశారు. (ఆయన్ని -సఅసం- అనుసరిస్తూ) ప్రియ సహచరులు కూడా తమ తమ ఉంగరాలను తీసిపారేశారు.[1] – దీనిని బుఖారీ ఉల్లేఖించారు.

**عن ابن الحنظلية لرجل من أصحاب النبي صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ قَالَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ نِعْمَ الرَّجُلُ خُرَيْمٌ الْأَسَدِيُّ لَوْلَا طُولُ جُمَّتِهِ وَإِسْبَالُ إِزَارِهِ فَبَلَغَ ذَلِكَ خُرَيْمًا فَعَجِلَ فَأَخَذَ شَفْرَةً فَقَطَعَ بِهَا جُمَّتَهُ إِلَى أُذُنَيْهِ وَرَفَعَ إِزَارَهُ إِلَى أَنْصَافِ سَاقَيْهِ(رواه أبوداود,للألباني4461)**

14. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని ప్రియ సహచరులు ఇబ్నె హంజలియ (ర.అ) చెప్పారు: "ఖురైమ్ అసదీ (తల) వెంట్రుకలు గనక పొడవుగానూ, లుంగీ బారుగానూ లేకుండా ఉన్నట్లయితే అతను చాలా మంచివాడే". ప్రవక్త (స) గారి ఈ పలుకులు ఖురైమ్ అసదీ వరకు చేరాయి. ఆయన స్వయంగా కత్తెరతో తన జులఫాలను చెవులవరకూ కత్తరించేశారు. లుంగీని కురచ చేసి పిక్కల దాకా వచ్చేటట్టు జాగ్రత్తపడ్డారు.[2]
(అబూదావూద్ హసన్ 4089 హకీమ్ సహీహ్ అని అన్నారు. 4/183)

**عَنْ عَبْدِ اللَّهِ بْنِ عَبَّاسٍ أَنَّ رَسُولَ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ رَأَى خَاتَمًا مِنْ ذَهَبٍ فِي يَدِ رَجُلٍ فَنَزَعَهُ فَطَرَحَهُ وَقَالَ يَعْمِدُ أَحَدُكُمْ إِلَى جَمْرَةٍ مِنْ نَارٍ فَيَجْعَلُهَا فِي يَدِهِ فَقِيلَ لِلرَّجُلِ بَعْدَ مَا ذَهَبَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ خُذْ خَاتِمَكَ انْتَفِعْ بِهِ قَالَ لَا وَاللَّهِ لَا آخُذُهُ أَبَدًا وَقَدْ طَرَحَهُ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ(رواه مسلم,كتاب اللباس والزينة,باب تحريم خاتم الذهب للرجال)**

15. హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (ర.అ) ఇలా తెలియజేశారు. ఒక వ్యక్తి బంగారపు ఉంగరం తొడిగి ఉండటం దైవప్రవక్త (సఅసం) కంటపడింది. ఆయన (సఅసం) దాన్ని తీసి పారేశారు. ఆ సందర్భంగా ఆయన (స) ఇలా ఉద్బోధించారు: " మీలో ఎవరయినా సరే బంగారపు ఉంగరం తొడిగి మిమ్మల్ని మీరు అగ్నికి ఆహుతి చేసుకోదలుస్తున్నారా?" దైవప్రవక్త (సఅసం) అక్కడి నుండి నిష్క్రమించిన తరువాత, 'ఉంగరం తీసుకో, దానివల్ల వేరే ఏదైనా లాభం కలుగుతుంది కదా (అంటే దానిని నీ ఇల్లాలికి ఇవ్వటమో, చెల్లెలికి ఇవ్వటమో, లేక అమ్మివేయటమో చేయొచ్చుకదా!)' అని ఎవరో అతనికి సలహా ఇవ్వగా; " దైవసాక్షి! దైవప్రవక్త (సఅసం) వారు తీసి పారేసిన ఈ ఉంగరాన్ని ఇక ఎన్నడూ ముట్టుకోను' అని ఆ వ్యక్తి ఖచ్చితంగా చెప్పేవాడు.[3] దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

---

1. కితాబుల్ ఏతెసామి బిల్ కితాబి వస్సున్నతి: బాబుల్ ఇఖ్తెదాయి బి ఆఫ్ అలిన్నబీ
2. సహీహ్ సుననె అబూదావూద్: లిల్ అల్ బానీ (రెండవ భాగం 4461)
3. కితాబుల్లిబాసి వజ్జీనతి: బాబున్ తహ్రీము ఖాత మిజ్జహబి లిర్రిజాలి

**عَنْ جَابِرٍ قَالَ لَمَّا اسْتَوَى رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ الْجُمُعَةِ قَالَ اجْلِسُوا فَسَمِعَ ذَلِكَ ابْنُ مَسْعُودٍ فَجَلَسَ عَلَى بَابِ الْمَسْجِدِ فَرَآهُ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ تَعَالَ يَا عَبْدَ اللَّهِ بْنَ مَسْعُودٍ(رواه أبوداود للألباني رقم الحديث 203)**

16. హజ్రత్ జాబిర్ (ర.అ) తెలిపారు: ఒకసారి దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) శుక్రవారం నాడు ప్రసంగించడానికి వేదికపైకి వచ్చి, "ప్రజలారా! కూర్చోండి" అని అన్నారు. ఈ పలుకులు వినిపించగానే మస్జిద్ లోపలికి వస్తూ తలుపు దగ్గర ఉన్న హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (ర.అ) తలుపు దగ్గరే కూర్చుండి పోయారు. దైవప్రవక్త (సఅసం) ఇది గమనించి, "అబ్దుల్లాహ్! మస్జిద్ లోపలికి వచ్చి కూర్చోండి" అని పలికారు.[1] – దీనిని అబూదావూద్ 1091 సహీహ్ అని ఉల్లేఖించారు.

1.సహీహ్ సుననె అబూదావూద్: లిల్ అల్ బానీ (మొదటి భాగం 203)

teluguislam.net


# السنة والأئمة

# ఇమాముల దృష్టిలో సున్నత్

## 61వ అంశం : దైవప్రవక్త (స) విధానం ఉండగా తమ సొంత అభిప్రాయాలు, తీర్పులను ప్రక్కన పెట్టాలని ఇమాములందరూ నొక్కి వక్కాణించారు.

**سئل عن أبي حنيفة رحمه الله تعالى إذا قلت قولا وكتاب الله يخالفه قال اتركوا بكتاب الله فقيل اذا كان خبر الرسول يخالفه؟ قال اتركوا قولي بخبر رسول الله صلى الله عليه وسلم فقيل إذا كان قول الصحابة يخالفه؟ قال اتركوا بقول الصحابة ذكره في عقد الجيد**

"మీమాట ఏదైనా దివ్యఖురాన్‌కు విరుద్ధంగా ఉంటే ఏం చేయాలి?" అని హజ్రత్ ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) గారిని అడగ్గా, "ఖురాన్‌కు ప్రతిగా నా మాటను విడనాడండి" అని ఆయన బదులిచ్చారు. "ఒకవేళ మీపలుకుల్లో ఏదైనా దైవప్రవక్త (సఅసం) విధానానికి వ్యతిరేకంగా అనిపిస్తే ఏం చేయాలి?" అని ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) గారిని ప్రశ్నిస్తే, "దైవప్రవక్త(స) విధానానికి ప్రతిగా నా పలుకును పరిత్యజించండి" అని ఆయన సమాధానమిచ్చారు. " ఒకవేళ ప్రవక్త సహచరుల(ర.అ) పలుకులకు విరుద్ధంగా మీ పలుకులుంటే అప్పుడేం చేయాలి?" అని తిరిగి ప్రశ్నిస్తే, "ప్రవక్త సహచరుల పలుకులను భిన్నంగా ఉండే నా పలుకులను వదిలేసేయండి" అని ఆయన (రహ్మ.లై) నిర్ద్వంద్వంగా సమాధానం ఇచ్చారు. ఈ పలుకు "అఖ్‌దిల్ జైద్"లో ఉంది.[1]

**قال ملك بن انس رحمه الل إنما انا بشر أخطي واصيب فانظروا في رايي فكل ماوافق الكتاب والسنة فخذواه وكل مالم يوافق فاتركواه ذكره ابن عبدالبر في الجامع(الحديث حجة بنفسه للألباني 79)**

ఇమామ్ మాలిక్ బిన్ అనస్ (రహ్మ.లై) ఇలా అన్నారు. "నిస్సందేహంగా నేను మానవ మాత్రుణ్ణి. నా పలుకు తప్పు కావచ్చు. ఒప్పు కావచ్చు. కాబట్టి దైవగ్రంథానికి, దైవప్రవక్త సంప్రదాయానికి అనుగుణంగా ఉన్న నా పలుకులను మాత్రమే మీరు పాటించండి. వాటికి విరుద్ధంగా ఉన్న నా మాటల్ని వదిలేయండి"[2]-జామె బయానుల్ ఇల్మ్ (పుస్తకం) లో ఇబ్ను అబ్దుల్ బర్ దీనిని ప్రస్తావించారు.

**عن الشافعي رحمه الله انه كان يقول إذا وجدتم في كتابي خلاف سنة رسول الله صلى الله عليه وسلم فقولوا بسنة رسول الله صلى الله عليه و سلم و دعوا ما قلت و في رواية فاتبعوها ولا تلتفتوا إلى قول أحد ذكرد ابن عساكر و النووي و ابن القيم (حقيقة الفقه رقم الصفحة ٧٥)**

---

1. హఖీఖతుల్ ఫిఖ్ (రచన: ముహమ్మద్ జైపూరీ 69)
2. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ: లిల్ అల్బానీ 79

హజ్రత్ ఇమామ్ షాఫయి (రహ్మ.లై) ఇలా వ్యాఖ్యానించారు. నా పుస్తకంలో ఎప్పుడైనా దైవప్రవక్త (సఅసం) విధానానికి విరుద్ధమైన విషయం మీకు కానవస్తే దాన్ని మీరు విడనాడండి. సున్నత్ ప్రకారమే ఆచరించండి- కేవలం దైవప్రవక్త (సఅసం) సంప్రదాయాన్ని మాత్రమే అనుసరించాలనీ, మరో వ్యక్తి మాటలకు ప్రాముఖ్యం ఇవ్వరాదని వేరొక ఉల్లేఖనంలో ఉంది. [1]- ఇబ్నె అసాకిర్, నవవీ మరియు ఇబ్నుల్ ఖయ్యిమ్‌లు దీనిని ప్రస్తావించారు.

**قال الإمام احمد رحمه الله تعالى لا تقلدوني ولاتقلدوا مالكا ولا الشافعي ولا الأوزاعي ولا الثوري و خذ من حيث اخذوا ذكره الفلاني(الحديث حجة بنفسه للألباني رقم الصفحة ٨٠)**

ఇమామ్ అహ్మద్ (రహ్మ.లై) ఇలా అన్నారు. "నన్ను గానీ, ఇమామ్ మాలిక్‌నిగానీ, ఇమామ్ షాఫయీని గానీ, ఇమామ్ అవ్‌జాయినిగానీ, ఇమామ్ సౌరీని గాని అనుసరించకండి. దీనికి బదులు ధర్మాదేశాలను వీళ్ళంతా (ఇమాములంతా) ఎక్కడి నుండి పొందారో మీరు కూడా అక్కడినుండే పొందండి. (అంటే, దైవగ్రంథం మరియు దైవప్రవక్త సున్నత్ నుండి పొందండి)" [2] – ఫలానీగారు (తన గ్రంథమైన హుమమ్ ఉలిల్ అబ్‌సార్' లో) దీనిని ప్రస్తావించారు.

**عن أبي حنيفة رحمه الله تعالى إنه كان يقول إياكم و القول في دين الله تعالى و بالرأى و عليكم باتباع السنة فمن خرج عنها ضل ذكره في الميزان (حقيقة الفقه رقم الصفحة ٧٢)**

ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) ఇలా అన్నారు: " ధర్మం విషయంలో మీ బుద్ధి చూపే మార్గాన్ని అవలంబించటం మానుకోండి. దైవప్రవక్త (సఅసం) విధానాన్ని అవలంబించడాన్ని తప్పనిసరిగా చేసుకోండి. దైవప్రవక్త (సఅసం) విధానం నుండి తప్పినవాడు మార్గభ్రష్టుడైనట్లే" [3] – అల్ మీజాన్‌లో దీని ప్రస్తావన ఉంది.

## 62వ అంశం : ఇమామ్ అబూహనీఫా(రహ్మ.లై) దృష్టిలో హదీసును పాటించటం సన్మార్గం. హదీసుకు విరుద్ధంగా చేయటం అపమార్గం.

**عن أبي حنيفة رحمه الله تعالى إنه كان يقول لم يزل الناس في صلاح مادام فيهم من يطلب الحديث فإذا طلبوا العلم بلا حديث فسدوا ذكره الشعراني في الميزان (حقيقة الفقه رقم الصفحة ٧٠)**

ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) ఇలా అన్నారు. "ప్రజల్లో హదీసు విద్యను ఆర్జించేవారున్నంతకాలం వారు సన్మార్గంపై స్థిరంగా ఉంటారు. హదీసు లేకుండా (ధార్మిక)

---

1. హఖీఖతుల్ ఫిఖ్ (రచన: ముహమ్మద్ యూసుఫ్ జైపూరీ 75)
2. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ : 80 లిల్ అల్ – బానీ
3. హఖీఖతుల్ ఫిఖ్ 72

teluguislam.net


విద్యార్జన జరిగిననాడు ప్రజల్లో చెడు చోటు చేసుకుంటుంది. కల్లోలం రేకెత్తుతుంది"[1] – షేరానీ గారు మీజాన్‌లో దీనిని పొందుపరిచారు.

## 63వ అంశం : దైవప్రవక్త (స) విధానముండగా అభిప్రాయం కోరే వారిని ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) తీవ్రంగా హెచ్చరించారు.

جاء رجل الى مالك رحمه الله تعالى عن مسألة فقال له:قال رسول الله صلى الله عليه وسلم كذا و كذا فقال الرجل:أرأيت؟ قال مالك: فليحذر الذين يخالفون عن أمره أن تصيبهم فتنة أو يصيبهم عذاب أليم(٦٤-٦٣)
رواه في شرح السنة الجزء الأول رقم الصفحة ٢١٦

ఒక వ్యక్తి ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) సన్నిధికి వచ్చి ఏదో విషయం అడిగాడు. ఈ విషయంలో దైవప్రవక్త (సఅసం) ప్రవచనం ఈ విధంగా ఉంది అని ఆయన వివరించారు. మరయితే ఈ విషయంలో మీ అభిప్రాయం ఏమిటీ? అని అడిగాడు ఆ వ్యక్తి. అప్పుడు ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) ఈ ఆయత్ పఠించారు; "ఎవరయితే దైవప్రవక్త (సఅసం) ఆజ్ఞను వ్యతిరేకించారో వారు, తాము ఏదైనా ఉపద్రవానికి లేదా వ్యధా భరితమైన శిక్షకు లోనయ్యే విషయమై భయపడాలి"[2] – ఈ ఉల్లేఖనం "షరహుస్సున్న" లో ఉంది.

## 64వ అంశం: దైవప్రవక్త(స) సంప్రదాయం గురించి ఇమామ్ షాఫయి (రహ్మ.లై) గారి కొన్ని పలుకులు.

أجمع المسلمون على أن من استبان له سنة عن رسول الله صلى الله عليه وسلم لم يحل له ان يدعها لقول أحد.ذكره ابن القيم و الفلاني(الحديث حجة بنفسه للألباني رقم الحديث ٨٠)

"ఏ వ్యక్తికయితే దైవప్రవక్త (సఅసం) సంప్రదాయమేమిటో తెలిసిపోయిందో అతను ఎవరేని అభిప్రాయం కోసం సున్నతె రసూల్‌ని ప్రక్కన పెట్టడం ధర్మసమ్మతం కాదు అనే విషయంలో ముస్లిములందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది".[3] – ఇబ్నెఖయ్యిమ్, ఫలానీలు దీనిని గురించి ప్రస్తావించారు.

اذا رأيتموني اقول قولا وقد صح عن النبي صلى الله عليه وسلم خلافه فاعلموا ان عقلي قد ذهب.ذكره ابن ابي حاتم وابن عساكر(وجوب العمل بسنة رسول الله للشيخ عبد العزيز بن باز رقم الحديث ٢٤)

"మహనీయ ముహమ్మద్(సఅసం) వారి సహీహ్ హదీసుకు విరుద్ధంగా నేనెప్పుడయినా మాట్లాడటం చూస్తే నా బుద్ధి తికమక పడిందని భావించండి"[4] – ఇబ్నె అబీ హాతిమ్ మరియు అసాకిర్ దీనిని ప్రస్తావించారు.

---

1. హఖీఖతుల్ ఫిఖ్ 70 (2) షర్‌హుస్సున్న మొదటి భాగం 216
3. అల్ హదీసు హుజ్జతున్ బినఫ్సిహీ:లిల్ అల్‌బానీ80 (4) వుజూబుల్ అమలి బిస్సున్న ఇబ్నెబాజ్ 24

عن الشافعي رحمه الله تعالى انه كان يقول اذا صح الحديث فهو مذهبي وفي رواية إذا رأيتم كلامي يخالف الحديث فاعلموا بالحديث واضربوا بكلامي الحائط ذكره في عقد الجيد(حقيقه الفقه رقم الحديث ٧٤)

హజ్రత్ ఇమామ్ షాఫయి (రహ్మ.లై) తెలిపారు. "ఎప్పుడయినా సహీహ్ హదీసు నాకు లభిస్తే అదే నా మతమనుకుంటాను". ఇంకా ఇలా అన్నారు. " నా మాట హదీసుకు విరుద్ధమైనదని మీరు గ్రహిస్తే హదీసును అవలంబించండి. నా మాటను గోడకేసి కొట్టండి"[1] – దీని ప్రస్తావన 'అఖ్‌దిల్ జైద్' లో ఉంది.

## 65వ అంశం: ఒకరి అభిప్రాయం కొరకు దైవప్రవక్త(స) విధానాన్ని పరిత్యజించటం వినాశానికి తార్కాణమన్నారు ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై)

قال الإمام احمد رحمه الله تعالى: من رد حديث رسول الله فهو على شفا هلكة.ذكره ابن الجوزي(رقم الصفحة ٢١٦)

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై) ఇలా అన్నారు: "ఎవరయితే దైవప్రవక్త (సఅసం) గారి హదీసును త్రోసిపుచ్చాడో అతడు వినాశపు అంచున నిలబడి ఉన్నాడు". దీనిని ఇబ్నుల్ జవ్‌జీ ప్రస్తావించారు.[2]

وقال: رأي الأوزاعي ورأي مالك ورأي أبي حنيفة كله رأيٌ وهو عندي سواءٌ وإنما الحجة في الأثار.ذكره ابن عبد البر في الجامع

ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు: "ఇమామ్ అవ్‌జాయి, ఇమామ్ మాలిక్, ఇమామ్ అబూహనీఫా (రహ్మ.లై) లలో ఎవరేం చెప్పినా అది వారి అభిప్రాయం మాత్రమే. నా దృష్టిలో వారందరి స్థాయి ఒక్కటే. ప్రామాణికమైనదీ, అంతిమమైనదీ ఏదైనా ఉందంటే అది సున్నతె రసూల్ (సఅసం) మాత్రమే' ఇబ్నె అబ్దుల్ బర్ జామెలో దీనిని ప్రస్తావించారు.

1. హఖీఖతుల్ ఫిఖా 74
2. మొదిటిభాగం 216

teluguislam.net


# మహనీయ ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రభోధించారు.

قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ:

كُلُّ مُحْدَثَةٍ بِدْعَةٌ وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ وَكُلُّ ضَلَالَةٍ فِي النَّارِ

'(ధర్మంలో) ప్రతి కొత్త విషయం బిద్అతే,
ప్రతి బిద్ అత్ మార్గ భ్రష్టత.
ప్రతి మార్గ భ్రష్టతకు మార్గాంతరం నరకం.
(నసాయి)

# تعريف البدعه

# బిద్అత్ నిర్వచనం

**66**వ అంశం : బిద్అత్ అంటే ఏదైనా కొత్త వస్తువును సృష్టించటం లేక ఆవిష్కరించటం అని అసలు అర్థం

**67**వ అంశం : షరీయత్ పరిభాషలో బిద్అత్ అంటే - ధర్మంలో పుణ్యార్జన ఉద్దేశ్యంతో సున్నత్‌తో ఏ మాత్రం సంబంధం లేని వస్తువును కల్పించటం అని భావం.

**عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ أَمَّا بَعْدُ فَإِنَّ خَيْرَ الْحَدِيثِ كِتَابُ اللّٰهِ وَخَيْرُ الْهُدَى هُدَى مُحَمَّدٍ وَشَرَّ الْأُمُورِ مُحْدَثَاتُهَا وَكُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ (رواه مسلم)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ జాబిర్ (ర.అ) తెలిపారు: " దైవస్తోత్రం తరువాత (గుర్తుంచుకోండి) అత్యుత్తమమైన విషయం దైవగ్రంథం, మరి ఆ తరువాత అత్యుత్తమమైన మార్గం - దైవప్రవక్త (సఅసం) మార్గం. కాగా; అత్యంత నికృష్టమైన పని ధర్మంలో కొంగ్రొత్త విషయాన్ని సృష్టించే పని. ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు సోపానం"[1] - దీనిని సహీహ్ ముస్లిం ఉల్లేఖించారు.

**عَنِ الْعِرْبَاضِ بْنِ سَارِيَةَ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَإِيَّاكُمْ وَالْأُمُورَ الْمُحْدَثَاتِ فَإِنَّ كُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ (رواه ابن ماجة) ( صحيح)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ ఇర్‌బాజ్ బిన్ సారియ(ర.అ) చెప్పారు. ధర్మంలో కొత్తపుంతలు తొక్కే విషయంలో జాగ్రత్త పడండి. ఎందుకంటే ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు తార్కాణం"[2]-దీనిని ఇబ్నెమాజ-సహీహ్ అని ఉల్లేఖించారు.

1. సహీహ్ ముస్లిం-కితాబుల్ జమాఅతి: బాబున్ రఫ్వుస్సౌతి బిల్ ఖుతుబతి
2. సహీహ్ సునన్ ఇబ్నెమాజ: లిల్ అల్ - బానీ (మొదటి భాగం 40)

teluguislam.net



# ذم البدعة

# బిద్అత్ ఖండించదగినది

**68వ అంశం : బిద్ అతులన్నీ స్పష్టమైన మార్గభ్రష్టతకు సోపానం.**

**69వ అంశం : మంచి బిద్అతులన్నీ, చెడు బిద్అతులనీ వర్గకరించటం కూడా సంప్రదాయానికి విరుద్ధమే.**

**عَنْ جَابِرِ بْنِ عَبْدِ اللّٰهِ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ اَمَّا بَعْدُ فَإِنَّ خَيْرَ الْحَدِيثِ كِتَابُ اللّٰهِ وَخَيْرُ الْهُدَى هُدَى مُحَمَّدٍ وَشَرُّ الْاُمُورِ مُحْدَثَاتُهَا وَكُلُّ بِدْعَةٍ ضَلَالَةٌ (رواه مسلم)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ జాబిర్ (ర.అ) తెలిపారు: " దైవస్తోత్రం తరువాత (గుర్తుంచుకోండి) అత్యుత్తమమైన విషయం ఏదైనా ఉంటే అది దైవగ్రంథం. మరి దాని తరువాత అత్యుత్తమమైన మార్గం ఏదన్నా ఉందంటే అది దైవప్రవక్త (సఅసం) మార్గం. కాగా; అత్యంత నీచమైన పని ఏదంటే ధర్మంలో కొంగ్రొత్త విషయాన్ని సృష్టించే పని. ఇలాంటి ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు సోపానం"[1] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

**عن العِرْبَاضِ بْنَ سَارِيَةَ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وَإِيَّاكُمْ وَالْاُمُورَ الْمُحْدَثَاتِ فَإِنَّ كُلَّ بِدْعَةٍ ضَلَالَةٌ (رواه ابن ماجة) (صحيح)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ ఇర్బాజ్ బిన్ సారియ (ర.అ) చెప్పారు. "ధర్మంలో కొత్తపుంతలు ఒ క్కే విషయమై కదు జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ప్రతి కొత్తపోకడ మార్గ విహీనతకు బాట వేస్తుంది."[2]–(ఇబ్నెమాజ 42 సహీహ్) (ఇర్వావుల్ గలీల్ 2455)

**قال عبدالله بن عمر رضى الله عنهما: كل بدعة ضلالة وإن رآها الناس حسنة (رواه الدارمي)**

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర.అ) ఇలా అన్నారు: "బిద్ అతులన్నీ –పైకి అవి ప్రజలకు మంచివిగా అనిపించినప్పటికీ–మార్గభ్రష్టతే"[3] – దీనిని దారిమి ఉల్లేఖించారు.

**70వ అంశం : బిద్అతీని సమర్థించేవాడు దైవ శాపగ్రస్తుడు.**

**عن علي قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ لَعَنَ اللّٰهُ مَنْ ذَبَحَ لِغَيْرِ اللّٰهِ وَلَعَنَ اللّٰهُ مَنْ سَرَقَ مَنَارَ الْاَرْضِ وَلَعَنَ اللّٰهُ مَنْ لَعَنَ وَالِدَهُ وَلَعَنَ اللّٰهُ مَنْ آوَى مُحْدِثًا (رواه مسلم)**

---

1. సహీహ్ ముస్లిం, కితాబుల్ జుము అతి: బాబున్ రఫ్వుస్సౌతి బిల్ ఖుతుబతి
2. సహీహ్ సునసె ఇబ్నెమాజు : లిల్ అల్ – బానీ (మొదటి భాగం 40)
3. కితాబుల్ అస్మా ఫీ జమ్మెల్ ఇబ్తెదాయి (పేజి నం. 17)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అలీ (ర.అ) చెప్పారు: "దైవేతరుని పేర పశువును జిబహ్ చేసే, భూమి సరిహద్దులను మార్చివేసే, తన తండ్రిని శపించే, బిద్అతీకి ఆశ్రయమిచ్చే ప్రతి వ్యక్తినీ అల్లాహ్ ధూత్కరించాడు"[1] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 71వ అంశం : కాల్పనికమైన ఆచరణ దైవసన్నిధిలో ధూత్కరించబడుతుంది.

عَنْ عَائِشَةَ رَضِيَ اللّٰهُ عَنْهَا قَالَتْ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ أَحْدَثَ فِي أَمْرِنَا هٰذَا مَا لَيْسَ فِيهِ فَهُوَ رَدٌّ(متفق عليه)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అయిషా (ర.అ) చెప్పారు: " ఎవరయినా ధర్మంలో లేని ఏదైనా పనిని చేస్తే అది దైవసమక్షంలో ధూత్కరించబడుతుంది".[2]– దీనిని బుఖారీ మరియు ముస్లిం ఉల్లేఖించారు.

## 72వ అంశం : బిద్అతుకు ఒడిగట్టేవాడు, దానిని మానుకోనంతవరకూ అతని పశ్చాత్తాపం స్వీకరించబడదు.

عن أنس بن مالك قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إن الله حَجَبَ التَّوبَةَ عَنْ كُلِّ صَاحِبِ بِدعَةٍ حتى يدع بدعَتَهُ(رواه الطبراني)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (ర.అ) తెలిపారు. "బిద్ అతుకు పాల్పడేవాడు, ఆ బిద్అతును విడనాడనంతవరకూ అల్లాహ్ అతని పశ్చాత్తాపం (తౌబా) ను స్వీకరించడు" – (తబ్రానీ 4353)[3]

## 73వ అంశం : ఎట్టి పరిస్థితిలోనూ బిద్అత్‌కు దూరంగా ఉండాలి.

عن الْعِرْبَاضِ رضى الله عنه قَالَ قَالَ رَسُولُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ: إِيَّاكُم وَالبدع (رواه ابن أبي عاصم في كتاب السنة) (حَسَنٌ)

హజ్రత్ ఇర్‌బాజ్(ర.అ) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు."ప్రజలారా! బిద్అత్‌లకు దూరంగా ఉండండి"– దీనిని అబూ ఆసిమ్‌గారు "కితాబుస్సున్న"లో ఉల్లేఖించారు.[4]

## 74వ అంశం : ప్రళయ దినాన 'బిద్అతీ' కౌసర్ సరస్సు జలానికి నోచుకోలేదు.

1. కితాబుల్ అజాహి: బాబున్ తహ్రీమ్ ముజ్జబహి లిగైరిల్లాహి
2.అల్లూలు వల్ మరజాన్: (రెండవ భాగం1-20)
3. సహీహ్ అత్తర్గీబ్ వత్తర్హీబ్ 52
4.కితాబుసున్న: లిల్ అల్‌బాని (మొదటిభాగం 34)

teluguislam.net



**75వ అంశం**:ప్రళయ దినాన దైవప్రవక్త(సఅసం)బిద్అతీలను తీవ్రంగా అసహ్యించుకుంటాడు.

**عَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ قَالَ النَّبِيُّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ إِنِّي فَرَطُكُمْ عَلَى الْحَوْضِ مَنْ مَرَّ عَلَيَّ شَرِبَ وَمَنْ شَرِبَ لَمْ يَظْمَأْ أَبَدًا لَيَرِدَنَّ عَلَيَّ أَقْوَامٌ أَعْرِفُهُمْ وَيَعْرِفُونِي ثُمَّ يُحَالُ بَيْنِي وَبَيْنَهُمْ فَأَقُولُ إِنَّهُمْ مِنِّي فَيُقَالُ إِنَّكَ لَا تَدْرِي مَا أَحْدَثُوا بَعْدَكَ فَأَقُولُ سُحْقًا سُحْقًا لِمَنْ غَيَّرَ بَعْدِي (متفق عليه)**

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రబోధించారని హజ్రత్ సహ్ల్ బిన్ సాద్ (ర.అ) తెలిపారు: "నేను కౌసర్ సరస్సు (హౌజె కౌసర్) వద్ద మీకు తారసపడతాను. అక్కడి కొచ్చిన ప్రతి ఒక్కడూ (కౌసర్) జలం సేవిస్తాడు. ఒకసారి ఆ నీరు త్రాగిన వారికి ఇక ఎన్నడూ దాహం అవదు. మరి కొంతమంది కూడా అక్కడి కొస్తారు. వారిని నేను గుర్తుపడతాను. (వారు నా అనుచర సమాజమని నేను తలపోస్తాను). వాళ్లు కూడా నన్ను తమ ప్రవక్తగా గుర్తుపడతారు. మరయితే వాళ్లు నా దగ్గరికి రాకుండా అడ్డుకోవటం జరుగుతుంది. 'వాళ్లు నా అనుచర వర్గం (వాళ్లను రానివ్వండి)' అని నేనంటాను. ' ఓ ముహమ్మద్ ! మీ తదనంతరం వీళ్ళు ఎలాంటి కొత్తవిషయాలు ప్రవేశపెట్టారో మీకు తెలియదు' అని నాకు తెలియజేయబడుతుంది. అప్పుడు, 'దూరమైపోండి. నా తదనంతరం ధర్మం రూపు రేఖలను మార్చివేసిన వారు నాకు దూరమై పోండి' అని నేనంటాను"[1] – దీనిని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

**76వ అంశం : బిద్ అత్‌ను ప్రవేశపెట్టేవారు దైవం చేత, దైవదూతల చేత, ప్రజల చేత ధూత్కరించబడతారు.**

**عَنْ عَاصِمٍ قَالَ قُلْتُ لِأَنَسٍ أَحَرَّمَ رَسُولُ اللَّهِ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ الْمَدِينَةَ قَالَ نَعَمْ مَا بَيْنَ كَذَا إِلَى كَذَا لَا يُقْطَعُ شَجَرُهَا مَنْ أَحْدَثَ فِيهَا حَدَثًا فَعَلَيْهِ لَعْنَةُ اللَّهِ وَالْمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ (متفق عليه)**

హజ్రత్ ఆసిమ్(ర.అ) ఇలా తెలియజేస్తున్నారు: "దైవప్రవక్త (సఅసం) మదీనా (నగరము)ను హరమ్ (పవిత్ర క్షేత్రం, నిషిద్ధ స్థలం)గా ఖరారు చేశారా?" అని నేను హజ్రత్ అనస్ (ర.అ) ను అడిగితే, "ఫలానా చోటి నుండి ఫలానా చోటు వరకు చెట్లు నరకరాదనీ, ఇంకా ఏ వ్యక్తయితే ఇక్కడ ఏదన్నా బిద్అత్‌ను ప్రవేశపెడతాడో అతన్ని దైవం, దూతలు, సమస్త జనులు శపిస్తారని దైవప్రవక్త (సఅసం) ప్రవచించారు" అని ఆయన వివరించారు[2] – దీనిని బుఖారీ, ముస్లిం ఉల్లేఖించారు.

1. అల్లూలూ వల్ మరజాన్ : (రెండవ భాగం 1476)
2. అల్లూలూ వల్ మరజాన్: (మొదటి భాగం 865)

## 77వ అంశం : బిద్అత్‌ను ప్రవేశపెట్టిన వారిపై పాపభారం తడిసి మోపెడు.

عن كثير بن عبد الله بن عمرو بن عوف المزني حدثني أبي عن جدي أن رسول الله صلى الله عليه وسلم قال من أحيا سنة من سنتي فعمل بها الناس كان له مثل أجر من عمل بها لا ينقص من أجورهم شيئا ومن ابتدع بدعة فعمل بها كان عليه أوزار من عمل بها لا ينقص من أوزار من عمل بها شيئا(رواه ابن ماجة) (صحيح)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని తన తాతగారు తన తండ్రికి చెప్పగా, తాతగారి కథనం ఆధారంగా తన తండ్రి తనతో చెప్పారని హజ్రత్ కసీర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఔఫ్ ముజనీ తెలియజేశారు: దైవప్రవక్త (సఅసం) గారి ప్రవచనం ఇది. " ఎవరయినా నా సంప్రదాయం (సున్నత్) ద్వారా ఏదేని సున్నత్‌ను పునరుద్ధరిస్తే, ప్రజలు ఆ సున్నత్‌ను పాటించసాగితే, దాని ఫలితంగా ప్రజలందరికీ లభించే పుణ్యానికి సమానమైన పుణ్యం సున్నత్‌ను పునరుద్ధరించిన వ్యక్తికి కూడా లభిస్తుంది. కాగా; ఆ సున్నత్‌ను పాటించే జనుల పుణ్యంలో ఎలాంటి కోత విధించబడదు. మరి అలాగే ఎవరయినా బిద్అత్‌ను జారీ చేస్తే ఆ బిద్అతును ప్రజలు అనుసరించసాగితే, ఈ ప్రజలందరి పాపభారం బిద్అత్ మూల పురుషునిపై వేయబడుతుంది. కాగా; ఈ బిద్అత్‌ను అనుసరించిన వారి పాపంలో ఏమైనా తగ్గింపు జరుగుతుందా అంటే అలాంటిదేదీ జరుగదు. (వాళ్లు కూడా పూర్తి శిక్షను చవిచూడవలసి ఉంటుంది)" [1] – (ఇబ్నెమాజ సహీహ్ 209)

عن أبي هريرة أن رسول الله صلى الله عليه وسلم قال من دعا إلى هدى كان له من الأجر مثل أجور من تبعه لا ينقص ذلك من أجورهم شيئا ومن دعا إلى ضلالة كان عليه من الإثم مثل آثام من تبعه لا ينقص ذلك من آثامهم شيئا (رواد مسلم)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూహురైర (ర.అ) చెప్పారు: "ఎవరయితే ప్రజలను సన్మార్గం వైపుకు పిలుపు ఇచ్చాడో అతనికి, ఆ సన్మార్గాన్ని అవలంబించిన వారందరికీ లభించే పుణ్యానికి సమానంగా పుణ్యం లభిస్తుంది. మరి సన్మార్గాన్ని అవలంబించిన వారికి లభించవలసిన పుణ్య ఫలంలో ఎలాంటి తగ్గింపు చేయబడదు. అలాగే ఎవరయినా ప్రజలను అపమార్గం వైపుకు ఆహ్వానిస్తే, ఆ అపమార్గాన్ని అవలంబించే వారి పాపభారమంతా ఆ వ్యక్తిపై వేయబడుతుంది. మరి ఈ పాపానికి పాల్పడిన వారి పాపంలో ఎలాంటి తగ్గింపు ఉండదు[2] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 78వ అంశం : హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర.అ) గారు బిద్అతీ చేసిన సలాంకు బదులు పలికేవారు కాదు.

عن نافع أن ابن عمر جاءه رجل فقال إن فلانا يقرأ عليك السلام فقال له إنه بلغني أنه قد أحدث فإن كان قد أحدث فلا تقرئه مني السلام (رواه الترمذي)

1. సహీహ్ సుననె ఇబ్నెమాజు : లిల్ అల్ – బానీ (మొదటి భాగం 173)
2. సహీహ్ ముస్లిం, కితాబుల్ ఇల్మ్– బాబు మన్‌సన్న సున్నతన్ హాసనతన్

teluguislam.net



హజ్రత్ నాఫె (రహ్మ.లై) కథనం – ఒక వ్యక్తి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) దగ్గరకు వచ్చి, "ఫలానా వ్యక్తి మీకు 'సలాం' చెప్పాడు" అని అన్నాడు. దానికి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి), "అతడు ఒక బిద్అత్‌ని సృష్టించాడని నేను విన్నాను. అదే నిజమయితే అతనికి నా తరపున సలాం అందజేయకు" అని చెప్పారు. [1]–

(తిర్మిజీ 2152 హసన్ )

**79వ అంశం : బిద్అతులను అవలంబించేవారు సున్నతులకు దూరం చేయ బడతారు.**

**عَنْ حَسَّانَ قَالَ : مَا ابْتَدَعَ قَوْمٌ بِدْعَةً فِي دِينِهِمْ إِلاَّ نَزَعَ اللّٰهُ مِنْ سُنَّتِهِمْ مِثْلَهَا ، ثُمَّ لاَ يُعِيدُهَا إِلَيْهِمْ إِلَى يَوْمِ الْقِيَامَةِ(رواه الدرمي)**

హజ్రత్ హస్సాన్ బిన్ ఉతైబ (రహ్మ.) తెలియజేశారు: " ఎవరయితే ధర్మంలో ఏ మేరకు బిద్అతును అవలంబిస్తారో ఆ మేరకు అల్లాహ్ వారి నుండి సున్నతును లేపుకుంటాడు. మరి ఆ సున్నత్ ప్రళయం వరకూ వారికి వాపసు చేయబడదు"[2] దీనిని దారిమీ ఉల్లేఖించారు.

**80వ అంశం : ఇతరత్రా పాపకార్యాల కన్నా షైతాన్ బిద్అత్ ఎంతో ప్రీతికరం.**

**قال سفيان الثوري رحمه الله تعالى: البدعة أحب إلى إبليس من المعصية يتاب منها والبدعة لايتاب منها(رواه في شرح السنة)**

హజ్రత్ సుఫియాన్ సౌరీ (రహ్మ.లై) ఇలా అంటున్నారు: "షైతాన్‌కు పాపకార్యం కన్నా బిద్అత్ ఎంతో ఇష్టకరమైనది. ఎందుకంటే పాపం చేసి పశ్చాత్తాపం చెందటం జరుగుతుంది. కాని బిద్అత్ చేసి పశ్చాత్తాపం చెందటం జరుగదు."[3] – ఈ ఉల్లేఖనం 'షరహుస్సున్న 'లో ఉంది.

**వివరణ:** 'బిద్అత్' అనేది పుణ్యార్జన ఉద్దేశ్యంతో చేయబడుతుంది. కాబట్టి బిద్అతుకు పాల్పడేవాడు దాని గురించి పశ్చాత్తాపం చెందడు సరికదా అసలా ఆలోచనను కూడా మనసులో రానీయడు.

**81వ అంశం : హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్(రజి) బిద్అతీలను మస్జిదు నుండి గెంటివేశారు.**

**عن ابن مسعود رضي الله عنهما أنه سمع قوما إجتمعوا في مسجد يهللون ويصلون على النبي صلى الله عليه وسلم جهرا فقام إليهم فقال ماعهدنا ذلك في عهده صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ وما أراكم إلا مبتدعين ومازال يذكر ذلك حتى أخرجهم من المسجد (رواه أبونعيم)**

---

1. మిష్కాతుల్ మసాబీహ్ : లిల్ అల్ – బానీ (మొదటి భాగం 116)
2. మిష్కాతుల్ మసాబీహ్ : లిల్ అల్ – బానీ (మొదటి భాగం 118)
3. షర్‌హుస్సున్న (మొదటి భాగం 216)

కొంత మంది కలిసి సామూహికంగా మస్జిద్‌లో హెచ్చుస్వరంతో స్మరణ చేస్తున్నారనీ, దురూదె షరీఫ్ పఠిస్తున్నారనీ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ (రజి) గారికి తెలిసింది. ఆయన హుటాహుటిన వారి దగ్గరకు వచ్చి ఇలా అన్నారు: " మేము దైవప్రవక్త (సల్లల్లాహు అలైహివసల్లం) కాలంలో ఎవరినీ ఈ విధంగా స్మరణ చేస్తుండగా, దురూదె షరీఫ్ పఠిస్తుండగా చూడలేదు. కనుక నేను మిమ్మల్ని బిద్అతీలుగా భావిస్తున్నాను". ఇలా పదే పదే పలుకుతూ ఆయన వాళ్లను మస్జిద్ నుండి బయటకు గెంటేశారు. దీనిని అబూ నయీమ్ ఉల్లేఖించారు.

## 82వ అంశం : హదీసువేత్తల దృష్టిలో బిద్అతీ ఉల్లేఖించిన హదీసు స్వీకార యోగ్యం కాదు

عَنْ ابْنِ سِيرِينَ قَالَ لَمْ يَكُونُوا يَسْأَلُونَ عَنْ الْإِسْنَادِ فَلَمَّا وَقَعَتْ الْفِتْنَةُ قَالُوا سَمُّوا لَنَا رِجَالَكُمْ فَيُنْظَرُ إِلَى أَهْلِ السُّنَّةِ فَيُؤْخَذُ حَدِيثُهُمْ وَيُنْظَرُ إِلَى أَهْلِ الْبِدَعِ فَلَا يُؤْخَذُ حَدِيثُهُمْ (رواه مسلم)

హజ్రత్ ముహమ్మద్ బిన్ సీరీన్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు; "మొదట్లో జనులు హదీసును అందజేసిన వారి గురించి ప్రశ్నించేవారు కారు. కాని ఉపద్రవం (బిద్అతుల, కాల్పనిక ఉల్లేఖనాల ఉపద్రవం) వ్యాపించిన మీదట ప్రజలు హదీసును అందజేసేవారి పుట్టుపూర్వోత్తరాలను గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నించసాగారు. హదీసును గురించి చెప్పేవారు సున్నతుల యెడల శ్రద్ధాభక్తులు గలవారయితే ఈ హదీసును స్వీకరించవచ్చునీ, ఒకవేళ వారు బిద్అతీలయితే వారు చెప్పే హదీసులను స్వీకరించకూడదని సూత్రీకరించుకున్నారు.[1] – దీనిని ముస్లిం ఉల్లేఖించారు.

## 83వ అంశం : వ్యధాభరితమైన యాతనకు సోపానమైన బిద్అత్

سُئِلَ الإمام مالك رحمه الله تعالى:يَاأَبَا عبدالله! مِنْ أَيْنَ أُحْرِمُ ؟ قَالَ :مِن ذي الحليفة مِنْ حَيْثُ أَحْرَمَ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ فقال إني أريد أن أُحْرِمَ مِنَ المَسجِد مِن عند القبر قال:لَا تَفْعَلْ وإنِّي أخشى عَلَيْكَ الفِتْنَةَ فقال: وَأَيُّ فِتْنَةٍ فِي هَذِهِ؟ إِنَّمَا هِيَ أَمْيَالٌ أَزِيدُهَا قال:وأي فتنة أعظم من أن ترى أنك سبقت فضيلة قصر عنها رسول الله صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ؟ إني سمعت الله يقول: {فَلْيَحْذَرْ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَنْ تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ }(رواه في الإعتصام الشاطبي)

హజ్రత్ ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) గారితో, "ఓ అబూ అబ్దుల్లాహ్! నేను ఇహ్రామ్ దీక్ష ఎక్కడి నుంచి బూనాలి?" అని ఒకరు అడిగితే, " జుల్ హులైఫా నుండి, దైవప్రవక్త (స) అక్కడి నుండే (ఇహ్రామ్) దీక్ష బూనారు" అని ఇమామ్ మాలిక్ (ర.లై) బదులిచ్చారు. " నేను మస్జిదె నబవీలో 'రౌజె రసూల్' (స్థానం) నుండి దీక్ష బూనదలిచాను" అని ఆ వ్యక్తి అన్నాడు. "అలా చేయకు. నువ్వు ఉపద్రవానికి లోనవుతావేమోనని నాకు భయంగా ఉంది"

1. ముఖద్దమతుల్ ముస్లిం : బాబు బయానిల్ అస్నాది మినద్దీని

teluguislam.net


అని ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) అతన్ని హెచ్చరించారు. "ఇందులో ఉపద్రవం అనదగిన దేముందీ? నేను కొన్ని మైళ్లు ముందుగానే (ఇహ్రామ్) సంకల్పం చేసుకున్నాను. అంతేగా!" అని వ్యక్తి సంజాయిషీ ఇవ్వడంతో ఇమామ్ మాలిక్ (రహ్మ.లై) ఈ విధంగా స్పందించారు: "ఇంతకన్నా పెద్ద ఉపద్రవం ఇంకేం కాగలదు? ఇక్కడి నుండే ఇహ్రామ్ సంకల్పం చేసుకుని నీవు ప్రవక్త (సఅసం) ను మించి పోవాలనుకుంటున్నావు. ప్రవక్త (స) సయితం చేయలేక పోయిన పనిని నీవు చేయగలిగాననిపించుకో దలుస్తున్నావు. ఎవరయితే దైవప్రవక్త (స) ఆదేశాన్ని త్రోసిరాజన్నారో వారు ఏదైనా ఉపద్రవంలోనో లేక ఏదైనా వ్యధాభరితమైన శిక్షకో లోనయ్యే విషయమై భయపడాలి అన్న దైవవాక్కును గురించి నేను విన్నాను."[1]– ఈ ఉల్లేఖనం "అల్ ఏతెసామ్" లో వుంది.

## 84వ అంశం : ధర్మం విషయంలో సొంత అభిప్రాయాలు, మనోవాంఛల ప్రకారం నడుచుకోరాదు.

عَنْ أبي بَرْزَةَ الأسلمي رضى الله عنه قال قال رسول الله صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ إنَّ ممَا أخْشَى عَلَيْكُمْ بعدي بُطونِكُمْ وَفُرُوجِكُمْ وَمُضِلَّاتِ الهَوَى(رواه ابن أبي عاصم في كتاب السنة)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హ్రజత్ అబూబర్జహ్ (రజి) చెప్పారు. " నేను నా తదనంతరం మీ గురించి-కడుపు, మర్మాంగం మరియు పెడదారి తీసే కోర్కెల విషయంలో భయపడుతున్నాను (వీటి మూలంగా మీరు ఎక్కడ అపమార్గానికి లోనవుతారోనని!)[2] – దీనిని ఇబ్నె అబూఆసిమ్ 'కితాబుస్సున్న' లో ఉల్లేఖించారు.

## 85వ అంశం : బిద్అతీ చేసిన సత్కార్యమేదీ స్వీకారయోగ్యమవదు.

**عن الفضيل بن عياض رحمه الله تعالى قال: إذا رأيت مبتدعا في طريق فخذ في طريق آخر ولايرفع لصاحب بدعة إلى الله تعالى عزوجل عمل ومن أعان صاحب بدعة فقد أعان على هدم الدين (رواه في خصائص أهل السنة)**

హ్రజత్ పుజైల్ బిన్ అయాజ్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు. "బిద్అతీ మీకు ఎదురుగా రావటం చూస్తే ( ఆ దారి వదలి) మరో దారి గుండా వెళ్ళండి. బిద్ అతీ చేసే ఏ పుణ్యకార్యం కూడా దైవసన్నిధిలో స్వీకరించబడదు. ఎవరయితే బిద్అతీకి సహాయం చేశారో వారు ధర్మాన్ని రూపుమాపడానికి సహాయపడినట్లే" ఈ ఉల్లేఖనం "ఖసాయసె అహ్లె సున్న (పేజి నం.22)" లో ఉంది.

---

1.అల్ ఖౌలు అస్మా ఫీ జమ్మెల్ ఇబ్తెదాయి (పేజి నం. 21, 22)

2. కితాబుస్సున్న లిల్ అల్‌బానీ (మొదటిభాగం 13)

# الاحاديث الضعيفة والموضوعة

# బలహీనమైన, కాల్పనికమైన హదీసులు

**عن معاذ أن النبي صلى الله عليه وسلم حين بعثه إلى اليمن قال له : « كيف تقضي إذا عرض عليك قضاء ؟ قال : أقضي بما في كتاب الله ، قال : فإن لم يكن في كتاب الله ؟ قال : بسنة رسول الله صلى الله عليه وسلم ، قال : فإن لم يكن في سنة رسول الله ؟ قال : أجتهد رأيي لا آلو ، قال : فضرب رسول الله صلى الله عليه وسلم صدره » وقال : « الحمد لله الذي وفق رسول رسول الله لما يرضي رسول الله صلى الله عليه وسلم »**

1. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ (రజి) కథనం ప్రకారం; దైవప్రవక్త (సఅసం) ఆయన్ని (పాలకునిగా చేసి) యమన్‌కు పంపిస్తున్నప్పుడు ఇలా ఉపదేశించారు: " ముఆజ్! నీ దగ్గరకు వివాదాలు వస్తే నువ్వు వాటికి సంబంధించిన తీర్పులు ఎలా ఇస్తావు?" దీనికి హజ్రత్ ముఆజ్ (రజి), 'దైవగ్రంథం ప్రకారం' అని బదులిచ్చారు. "ఒకవేళ ఆ సంగతి దైవగ్రంథంలో లేకుంటే...?" అని దైవప్రవక్త (సఅసం) ప్రశ్నించగా, 'అప్పుడు దైవప్రవక్త (స) విధానాన్ని అనుసరిస్తాను' అని హజ్రత్ ముఆజ్ (రజి) సమాధానమిచ్చారు. "ఒకవేళ దైవప్రవక్త (స) విధానంలో కూడా సమస్యకు పరిష్కారం లభించకపోతే ఏం చేస్తావు?" అని మహాప్రవక్త (సఅసం) ప్రశ్నించగా, ' అప్పుడు నేను నా వివేచనను తెలివి తేటల్ని ఉపయోగించి విషయావగాహనకు వస్తాను. ఈ విషయమై ఎలాంటి అలసత్వాన్నీ చూపను' అని హజ్రత్ ముఆజ్ బదులిచ్చారు. ఉల్లేఖకుని కథనం ప్రకారం దైవప్రవక్త (సఅసం) ఆయన రొమ్ముపై చేయి చరచి ఇలా అన్నారు. దైవప్రవక్త (సఅసం) ప్రతినిధికి ఇలాంటి సద్బుద్ధినొసగిన శక్తిమంతునికే సకల స్తోత్రాలు. దీంతో దైవప్రవక్త (స) కూడా ప్రసన్నులయ్యారు."

వివరణ: ఈ హదీసు నిరాధారమైనది, త్రోసిపుచ్చదగినది. వివరాల కోసం "అహాదీసుజ్జయీఫ వల్ మవ్‌జూఅ (రచన: అల్లామా నాసిరుద్దీన్ అల్-బానీ) గ్రంథం రెండవ సంపుటిలో 881 వ హదీసును చూడండి.

## اختلاف أمتي رحمة

2. " నా అనుచర సమాజంలో గల అభిప్రాయభేదం కారుణ్యానికి చిహ్నం".

వివరణ: ఈ హదీసుకు ఎలాంటి ఆధారం లేదు. వివరాల కోసం " అహదీసుజ్జయిఫ వల్ మవ్‌జూ అ" గ్రంథం – మొదటి సంపుటిలోని 57వ హదీసును చూడగలరు.

**إنها تكون بعدي رواة يروون عني الحديث فاعرضوا حديثهم على القرآن فما وافق القرآن فخذوا به وما لم يوافق القرآن فلا تأخذوا به**

teluguislam.net

3. " నా తరువాత జనులు హదీసులు వివరిస్తారు. వారు వినిపించిన హదీసులను ఖురాన్ ద్వారా పరికించండి. ఖురాన్ అనుగుణంగా ఉంటే స్వీకరించండి. ఒక వేళ హదీసు గనక ఖురాన్ కనుగుణంగా లేక పోతే స్వీకరించకూడదు."
వివరణ: ఈ హదీసు బలహీనమైనది. వివరాలకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్జూఅ" గ్రంథం:- మూడవ సంపుటిలోని 1087 వ హదీసును చూడండి.

**أصحابي كالنجوم بأيهم اقتديتم اهتديتم**

4. "నా సహచరులు నక్షత్రాల్లాంటివారు. వారిలో ఏ ఒక్కరిని అనుసరించినా సన్మార్గం పొందుతారు.
వివరణ: ఈ హదీసు కల్పించబడినది. దీనికి సంబంధించిన తప్సీళ్ళకోసం "అహదీసుజ్జయీఫ వల్ మవ్జూఅ" గ్రంథం - మొదటి సంపుటిలోని 58వ హదీసును గమనించండి.

**أهل بيتي كالنجوم بأيهم اقتديتم اهتديتم**

5. "నా ఇంటివారలు నక్షత్రాల్లాంటివారు. వారిలో ఏ ఒక్కరిని అనుసరించినా సన్మార్గం పొందుతారు".
వివరణ: ఈ హదీసు బూటకం. తప్సీళ్లకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం - మొదటి సంపుటి లోని 62వ హదీసును పరిశీలించండి.

**يكون في أمتي رجل قال له محمد بن إدريس أضر على أمتي من إبليس ، و يكون في أمتي رجل يقال له أبوحنيفة هو سراج أمتي**

6. "నా ఉమ్మత్‌లో ఒక వ్యక్తి ఉంటాడు. అతనిపేరు ముహమ్మద్ బిన్ ఇద్రీస్ (అంటే ఇమామ్ షాఫయి). అతడు నా అనుచర సమాజం పాలిట ఇబ్లీస్ కన్నా ఎక్కువ హానికరమైన వాడు. ఇంకా నా అనుచర సమాజంలో అబూహనీఫా అనే వ్యక్తి ఉంటాడు. అతడు నా అనుచర సమాజానికి దీపం వంటివాడు.
వివరణ: ఈ హదీసు కాల్పనికమైనది. ప్రజలు తమ ఇమాముల పట్ల మితిమీరిన ప్రేమాభిమానాల మూలంగా చాలా పెద్ద విషయాలను తమకోసం సులువు చేసుకున్నారు. వివరాలకై "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం -రెండవ సంపుటిలోని 570వ హదీసును చూడండి.

**اتبعوا العلماء فإنهم سرج الدنيا و مصابيح الآخرة**

7. "పండితులను (ఉలమాలను) అనుసరించండి. ఎందుకంటే వారు ఇహలోకపు దీపాలు, పరలోకపు లాంతర్ల వంటివారు".
వివరణ: ఈ హదీసు ఒక కల్పన, తప్సీళ్ల కోసం "అహదీసుజ్జయీఫ వల్ మవ్ జూ అ" గ్రంథం - మొదటి సంపుటిలోని 378వ హదీసును చూడండి.

# تفہیم السنة

1. توحید کے مسائل
2. اتباع سنت کے مسائل
3. طہارت کے مسائل
4. نماز کے مسائل
5. جنازے کے مسائل
6. درود شریف کے مسائل
7. دعا کے مسائل
8. زکوٰۃ کے مسائل
9. روزوں کے مسائل
10. حج اور عمرہ کے مسائل
11. جہاد کے مسائل
12. نکاح کے مسائل
13. طلاق کے مسائل
14. جنت کا بیان
15. جہنم کا بیان
16. شفاعت کا بیان
17. قبر کا بیان
18. علامات قیامت کا بیان
19. قیامت کا بیان
20. دوستی اور دشمنی
21. فضائل قرآن مجید
22. تعلیمات قرآن مجید
23. فضائل رحمۃ للعالمین ﷺ
24. حقوق رحمۃ للعالمین ﷺ
25. مساجد کا بیان
26. لباس کا بیان
27. امر بالمعروف اور نہی عن المنکر کا بیان
28. کبیرہ گناہوں کا بیان

حدیث پبلیکیشنز حیدرآباد، انڈیا۔

teluguislam.net

## మా ప్రచురణలు

1. ఏక దైవారాధన (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ) - ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ
2. ఖుర్‌ఆన్ హదీసుల వెలుగులో ప్రవక్త(స) విధానం (తెలుగు, ఇంగ్లీష్, హిందీ) "
3. శుచీ శుభ్రతల ఆదేశాలు (ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ) - ముహమ్మద్ ఇక్బాల్ కైలానీ
4. నమాజ్ ఆదేశాలు (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ) "
5. ఇస్లాంలో జనాజా ఆదేశాలు (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
6. దురూద్ శుభాలు (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
7. ప్రార్థనల పుస్తకం (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
8. జకాత్ పుస్తకం (ఉర్దూ, ఇంగ్లీష్) "
9. ఉపవాసాల ఆదేశాలు (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
10. మస్నూన్ హజ్జ్-ఉమ్రా విధానం (తెలుగు, ఉర్దూ) "
11. నికాహ్ ఆదేశాలు (తెలుగు, ఉర్దూ) "
12. తలాఖ్ ఆదేశాలు (తెలుగు, ఉర్దూ) "
13. స్వర్గ సందర్శనం (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
14. నరక విశేషాలు (తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్) "
15. షిఫా అత్ ఆదేశాలు (తెలుగు, ఉర్దూ) "
16. సమాధి సంగతులు (తెలుగు, ఉర్దూ) "
17. ప్రళయ సంకేతాలు (ఉర్దూ) "
18. ప్రళయ విశేషాలు (ఉర్దూ) "
19. ఇస్లాంలో స్నేహం - విరోధం (ఉర్దూ) "
20. దివ్యఖుర్‌ఆన్ ప్రాశస్త్యం (ఉర్దూ) "
21. ఖుర్‌ఆన్ బోధనలు (ఉర్దూ) "
22. కారుణ్య ప్రవక్త (స) విశిష్టత (ఉర్దూ) "
23. కారుణ్య ప్రవక్త (స) వారి హక్కులు (ఉర్దూ) "
24. ఇస్లాంలో మస్జిదుల వ్యవస్థ (ఉర్దూ) "
25. వస్త్రధారణ నియమాలు (ఉర్దూ)
26. మంచిని పెంపొందించటం - చెడులను నిర్మూలించటం (ఉర్దూ) "
27. మస్నూన్ నమాజ్ (తెలుగు) - హాఫీజ్ యం.డి. అబ్దుర్రౌఫ్ ఉమరి
28. ఇస్లాం మూల సూత్రాలు (తెలుగు) - ముహమ్మద్ బిన్ అబ్దుల్ వహాబ్ (రహ)
29. ఇస్లామీయ విశ్వాసాలు (తెలుగు) - అల్లామా ఇబ్నె తైమియ (రహ)
30. ప్రవక్త విధేయతే పరమావధి (తెలుగు) - అల్లామా ఇబ్నె బాజ్ (రహ)
31. పరలోకం (తెలుగు) - INGC (రియాద్)

హదీస్ పబ్లికేషన్స్, హైదరాబాద్

# ఇదే మా సందేశం

وَمَآ ءَاتَـٰكُمُ ٱلرَّسُولُ فَخُذُوهُ وَمَا نَهَىٰكُمْ عَنْهُ فَٱنتَهُوا۟

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన అనుచర వర్గానికి దేని గురించి ఆదేశించారో, దేనిని స్వయంగా ఆచరించి చూపించారో, మరి దేన్ని అనుమతించారో దాన్ని యథావిధిగా ఆచరించాలి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "దైవప్రవక్త (స) మీకు ఇచ్చిన దానిని పుచ్చుకోండి. ఇంకా ఆయన మిమ్మల్ని వారించిన దానికి దూరంగా ఉండండి." (59:7)

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُقَدِّمُوا۟ بَيْنَ يَدَىِ ٱللَّهِ وَرَسُولِهِۦ

దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తన జీవిత కాలంలో చేయని దానిని మీరు మీ ఇష్టానుసారం చేసి కొత్త పుంతలు తొక్కకండి. అలా చేస్తే మీరు దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) విధానాన్ని నిర్లక్ష్యం చేసినవారవుతారు. దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా హెచ్చరించాడు: "విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను మించిపోయే యత్నం చేయకండి." (49:1)

يَـٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ أَطِيعُوا۟ ٱللَّهَ وَأَطِيعُوا۟ ٱلرَّسُولَ وَلَا تُبْطِلُوٓا۟ أَعْمَـٰلَكُمْ

మహనీయ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి విధానము ఆదర్శనీయం, అనుసరణీయం. దాన్ని కాదని ఇతరత్రా విధానాలను అనుసరించి, ఇతరుల అభిప్రాయాలను ప్రమాణంగా తీసుకొని మీ సదాచరణలను పాడుచేసుకోకండి. ఈ విషయాన్నే పరమ ప్రభువు తన గ్రంథంలో ఇలా పేర్కొన్నాడు: "ఓ విశ్వసించిన వారలారా! అల్లాహ్‌కు, మరియు ఆయన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు విధేయత చూపండి. ఇంకా, మీ ఆచరణలను వృధా చేసుకోకండి. (47:33)

మా సందేశంతో ఏకీభవించే వారంతా మాతో సహకరించాలని కోరుతున్నాము.

హదీస్ పబ్లికేషన్స్, హైదరాబాద్